# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

★★★★★

**గురువారము, 14 సెప్టెంబర్, 2000**

**వాల్యూం -VIII, నంబరు -2**

**శకసంవత్సరము - 1922, భాద్రం - 23**

THURSDAY, THE 14th SEPTEMBER, 2000
VOL - VIII, NO. - **2**
23 - BHADRA, 1922 - S.E.

**#**


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |

| | | |
|---|---|---|
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి  బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ పి. రాములు<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ<br>శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ ఎస్. వి. రామిరెడ్డి<br>శ్రీమతి  వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి  ఇందిరాగాంధి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

## ( మూడవ సమావేశము : ఇరవై ఆరవ రోజు )

**గురువారము, 14 సెప్టెంబర్, 2000**
**సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానములు
2. స్వల్పవ్యవధి ప్రశ్న
3. సభాకార్యక్రమము
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సంతాప ప్రతిపాదన
   మాజీ సభ్యుని మృతిపట్ల

7. ప్రభుత్వ బిల్లు

2000, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను) (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

8. 2000–2001 సం . నకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం . | XLV | శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం మరియు పర్యావరణం |
| అభ్యర్థన నెం . | XXXVIII | చిన్న తరహా నీటిపారుదల |
| అభ్యర్థన నెం . | XXXIX | విద్యుచ్ఛక్తి అభివృద్ధి |
| అభ్యర్థన నెం . | XXXVII | నీటిపారుదల |

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

అ. విజయనగరం జిల్లాలోని తోటపల్లి రెగ్యులేటరీను రిజర్వాయర్–కమ్–బ్యారేజీగా మార్చుటను గురించి

ఆ. హైదరాబాద్ నగరపాలక సంస్థలో ఫైళ్లు గల్లంతగుటను గురించి

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

Madam Speaker: Question No.(171)1293 is postponed at the request of the Member.

## పోలీసుశాఖలో ఎస్.సి., ఎస్.టి. బ్యాక్‌లాగ్ భర్తీ

**క్వశ్చన్ నెం .172(973)**

శ్రీ పొన్నాల లక్ష్మయ్య (జనగామ): గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) పోలీసు శాఖలో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారి బ్యాక్‌లాగ్ ఖాళీలు ఎన్ని వున్నాయి?

బి) ఈ ఖాళీలను భర్తీ చేయడానికి తీసుకున్న చర్యలేమిటి?

**హోంశాఖ మంత్రి( శ్రీ టి .దేవేందర్ గౌడ్):**

ఎ) అధ్యక్షా, పోలీసు శాఖలో 15 షెడ్యూలు కులాలు, 13 షెడ్యూలు తెగల వారి బ్యాక్‌లాగ్ ఖాళీలున్నాయి.
బి) సాధ్యమైనంత త్వరలో ఈ పోస్టులను భర్తీ చేసేందుకు నియామక ఏజన్సీలైన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్/ జిల్లా కలెక్టర్లకు పై బ్యాక్‌లాగ్ ఖాళీలను తెలియజేయడమైనది.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- మేడమ్, చాలా సంతోషం, ఎన్నో రోజుల తర్వాత నేను వేసిన 15,20 ప్రశ్నలకుగాను ఈరోజు ఒక ప్రశ్నకు అసెంబ్లీలో సమాధానం వస్తోంది, మిగతా వాటికి 21 రోజుల్లో వ్రాతపూర్వకంగా సమాధానం ఇవ్వవలసి వుండగా , వాటికి సంబంధించి సమాధానాలు రాలేదు. వాటి గురించి కూడా సమాధానాలు వచ్చేలా చూడాలని కోరుతున్నాను. పోలీసు శాఖలో ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి కేవలం 28 ఖాళీలు మాత్రం బ్యాక్‌లాగ్ వున్నాయని మంత్రిగారు చెప్పారు. ఈ బ్యాక్‌లాగ్ వేకన్సీస్ ఎప్పటినుంచి వున్నాయి? అలాగే గతంలో ఫిలప్ చేసిన వాటిల్లో, పి.సి.లు, ఎస్.ఐ లు, డిఎస్‌పి లకు సంబంధించి సెలెక్షన్ ప్రాసెస్‌లో మీరు అవలంబించిన పద్ధతి ఏమిటి? మీరు ఏ మేరకు ఖాళీలను నింపగలిగారు? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- మేడమ్ స్పీకర్, ఇవి రెగ్యులర్‌గా వస్తున్న పోస్టులే ఖాళీలు ఏర్పడ్డాయి. అదేవిధంగా వారు చెప్పినట్లుగా సెలెక్షన్స్‌కు సంబంధించి కొన్ని ప్రొసిజర్స్ వున్నాయి. డిఎస్‌పి.లకుగాని, మిగతా వాటికి పోలీస్ సెలెక్షన్ కమిటీలున్నాయి. మినిస్టీరియల్ పోస్టులకు సంబంధించి జిల్లాల్లోని డిఎస్‌సి లు గాని, డిఫరెంట్ ఏజన్సీస్‌వాళ్లు రిక్రూట్ చేస్తారు. It is a laid down procedure. ఇంతకుముందున్న ప్రొసిజరే, కొత్తగా ఏ ప్రొసిజర్ లేదు. ప్రొసిజర్ ప్రకారమే ఫాలో అవుతున్నారు, వాటి ప్రకారమే నియామకాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎ.వివేకానందరెడ్డి(నెల్లూరు):- అధ్యక్షా, పోలీసు వ్యవస్థలో క్లాస్-4 అంటే అటెండర్స్‌ను నియమించే ఆలోచన ఏమైనా వుందా? ఎందుకంటే ఇపుడున్న పోలీసు కానిస్టేబుల్స్‌లో ఎం .ఎ .లు, పి.హెచ్‌డి.లు చేసిన వారు కూడా వున్నారు. వారు డిఎస్‌పి ల ఇళ్లల్లో , ఎస్.పి.ల ఇళ్లల్లో అటెండర్స్‌గా పని చేస్తున్నారు, ఆవిధంగా పని చేసే విధానానికి స్వస్తి చెప్పే అవకాశం ఏమైనా వుందా? పోలీసు శాఖలో ఉన్నతాధికార్ల ఇళ్లలో వారి సొంత పనులను చేసి పెట్టడానికి అటెండర్స్‌ను నియమిస్తారా?

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి(మడకసిర):- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, ఎస్.సి.లకు సంబంధించి 15, ఎస్.టి.లకు సంబంధించి 13 బ్యాక్‌లాగ్ వున్నాయని చెప్పారు. నేను మంత్రిగారిని అడిగేదేమంటే, పి.సి.లకు, ఎస్.ఐలకు, డిఎస్‌పి లకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వుంది . కేటగిరివైజ్‌గా ఏఏ దాంట్లో ఎన్నెన్ని వేకెన్సీలున్నాయో చెప్పగలుగుతారా? ఇపుడు మీరు చెప్పింది కేవలం కానిస్టేబుల్స్ సంబంధించిందా? మాదృష్టికి వచ్చిందేమంటే, కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి. బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు ఫిక్సుడ్ రిజర్వేషన్ వుంది. ఆవిధంగా చేసిన తర్వాత మిగతా వాటిని ఓ.సి.కింద పెడతారు. ఓ.సి. కింద అందరూ కూడా అర్హులే, వాళ్లు బి.సి. కావచ్చు, ఎస్.సి., ఎస్.టి . కావచ్చు . కాని మాకు వచ్చినటువంటి ఇన్ఫర్మేషన్‌ను వెరిఫై చేయమంటున్నాం, తప్పులు జరుగుతున్నాయి . మొత్తం ఏమి చేశారంటే, బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్ ఫిక్స్ చేసి మిగతా వాటిని ఓ.సి.కు పెడుతున్నారు, అది తప్పు. పొందిన మార్కులను బట్టి, పర్సెంటేజ్‌ను బట్టి ఓ.సి.లో ఎవరు వచ్చినా వాళ్లకు ఇవ్వవలసివుంది. తర్వాత రిజర్వేషన్‌ను యధాప్రకారం ఫాలో కావలసి వుంటుంది. ఆవిధంగా ఫాలో కావడం లేదు. కేవలం మీ డిపార్టుమెంటులోనే కాదు, అన్ని డిపార్టుమెంట్లలో ఇదేవిధంగా అన్యాయం జరుగుతోంది. అది జరుగకుండా మీరు చర్యలు

తీసుకుంటారా? ఈవిధంగా గతంలో అనంతపురం జిల్లాలోనే జరిగింది. ఈవిధంగా జరిగాయో లేదో మీరు ఎంక్వైరీ చేసి Will you please pass on the information to us?

శ్రీ టి .దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ, పోలీసు అధికారుల ఇళ్లల్లో పని చేస్తున్న పి.సి.లకు బదులు అటెండర్లను ఇస్తారా? అని అడిగారు. ఏ అధికారి అయినా ఎలిజిబిలిటీ వుంటేనే ఆవిధంగా పెట్టుకుంటారు, అర్హత లేకపోతే పెట్టుకోవడానికి వీలులేదు. అన్‌అఫీషియల్‌గా పెట్టుకుంటే వెరిఫై చేస్తాము . మీరు అన్నట్లుగా కొన్ని ఆరోపణలు వస్తున్నాయి, అది వాస్తవం కాదని అనను. చాలావరకు ఇవి మా నోటీసుకు వస్తున్నాయి, కంట్రోలు చేయడానికి ఆలోచిస్తున్నాము.

రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, రిజర్వేషన్ గురించి చెప్పారు. ఆయనతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను, ఆవిధంగా జరుగుతున్న విషయాన్ని నేను చూశాను. నేను జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా వున్నపుడు డిఎస్‌సి కి అధ్యక్షులుగా వుండేవాన్ని, ఆ టైములో ఈవిధానం లోపభూయిష్టంగా వుందని చెప్పిన వ్యక్తుల్లో నేను ఒకణ్ణి . దాన్ని నేను అంగీకరించకపోతే కొంతమంది అధికారులు ఆర్గ్యుమెంట్ కూడా చేశారు. Reservation is only for reservation, మిగతా అన్నీ కూడా ఓ.సి.కిందకు వస్తాయని చెప్పారు. కాని అది తప్పు, ఎపిపిఎస్‌సి నుంచి కూడా క్లారిఫికేషన్ ఇప్పించాం ఆ టైములో. కొన్ని డిపార్టుమెంట్లలో జరుగుతోంది, మాకు రెప్రజెంటేషన్స్ కూడా ఇస్తున్నారు. ఈమధ్యలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో జరిగినపుడు కూడా వారిని పిలిపించి చెప్పాను. ప్రొసిజర్ ఏదైతే వుందో దాని ప్రకారం చేయమన్నాను. ఓ.సి. కింద అందరూ అర్హులే, ఓ.సి.లో ఫిలప్ అయిన తర్వాత రిజర్వేషన్ మొదలుకావాలి, అది నార్మల్ ప్రొసీజర్. అనంతపూర్‌లో జరిగిన దాన్ని వెరిఫై చేసి రెక్టిఫై చేస్తాం . భవిష్యత్తులో ఈవిధంగా జరగకుండా చూస్తాం. పి .సి.లు గాని, మిగతా కేటగిరీలలో ఏమైనా వేకన్సీలున్నాయా అని అడిగారు రెగ్యులర్‌గా రిక్రూట్‌మెంట్ జరుగుతోంది, ఆ సంవత్సరంలో వేకన్సీలు వస్తే, ఆ సంవత్సరం రిక్రూట్‌మెంట్ చేయడం జరుగుతోంది, కాబట్టి బ్యాక్‌లాగ్ లేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

ఉ.8.40

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి:- మంత్రిగారు మాట్లాడుతూ, తప్పులు జరుగుతున్నాయి, పొరపాట్లు జరుగుతున్నాయన్నారు. మా రిక్వెస్ట్ ఏమంటే ఈవిధంగా కేవలం అనంపురం జిల్లాలోనే జరగడం లేదు, అన్ని చోట్ల జరుగుతోంది. కాబట్టి ఒక అయిదు లేకుంటే పది సంవత్సరాలను తీసుకుని, అప్పటి నుంచి ఎక్కెడెక్కడ పొరపాట్లు జరిగాయో, ఆవిధంగా జరగడం వల్ల అవకాశాలు కోల్పోయిన వారికి తిరిగి అవకాశం కల్పించేలా, వెరిఫై చేసి చర్యలు తీసుకోవాలి. అన్ని డిపార్టుమెంట్లలో జరుగుతోంది, ఇది నాకు సంబంధం లేదని చెప్పకండి, అన్ని చోట్ల అన్యాయం జరిగింది, ఇది నిజం, మీ ప్రభుత్వంలోనే కాదు, గతంలో కూడా ఈవిధంగా జరిగింది, ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల రైట్స్‌ను కాపాడాలి. భవిష్యత్తులో ఆవిధంగా చూడాలని కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి. , బి.సి.లలో కూడా 90 శాతం మార్కులు తెచ్చుకున్న వారున్నారు, వీరిలో నెంబర్ వన్ ర్యాంకు తెచ్చుకున్న వారికి రిజర్వేషన్ అవసరం లేదు, అటువంటి వారిని కూడా తీసుకొచ్చి రిజర్వ్‌డ్ కేటగిరీలో పడేస్తున్నారు, ఇది సమంజసం కాదు. ఏదైతే మొత్తం జరిగిందో, ఆ కూపీని లాగి ఏఏ డిపార్టుమెంట్లలో ఈవిధంగా జరిగిందో వెరిఫై చేయాలి. ఈవిధంగా చేసిన తర్వాత తేలిన పోస్టులను ఎస్.సి., ఎస్. టి., బి.సి.లకు ఇవ్వాలి. ఇప్పటికీ ఈవిధమైన అన్యాయం కొనసాగుతోంది. మీకు పర్సనల్ ఇంట్రెస్ట్ వుంది కాబట్టి ఫైట్ చేసి వుండవచ్చు, మీరు రిజర్వేషన్లను నమ్ముతారు కాబట్టి జడ్.పి .ఛైర్మన్‌గా చేసి వుండవచ్చు .చాలా చోట్ల ఇంప్లిమెంట్ కావడం లేదు కాబట్టి మళ్లీ స్పష్టంగా గైడ్‌లైన్స్‌ను ప్రతి రిక్రూటింగ్ ఆఫీసర్‌కు పంపించవలసిన అవసరం వుంది . ఎక్కడైతే వాయిలేట్ చేస్తారో ఆ రిక్రూటింగ్ ఆఫీసర్ల మీద చర్యలు తీసుకోండి, వారిని సస్పెండ్ చేయండి, లేదా ఇంక్రిమెంట్లు కట్ చేయండి, ఇద్దరి ముగ్గురి మీద ఈవిధంగా స్టెర్న్ యాక్షన్ తీసుకుంటే అది ఉపయోగకరంగా వుంటుంది. కావున మంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ బి.జనార్ధన్(చెన్నూరు):- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, వేకెన్సీలున్నాయని క్లియర్‌గా చెప్పారు. ఎప్పటి నుంచి ఈ వేకెన్సీలు పెండింగులో వున్నాయి, ఏ కేటగిరీ పోస్టులు ఖాళీగా వున్నాయి, ఈఖాళీలున్నప్పటి నుంచీ వాటికి సంబంధించి ఎగ్జామ్స్ లేక టెస్టులు ఏమైనా నిర్వహించారా? నిర్వహిస్తే ఎందుకు ఫిలప్ చేయలేదో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి.రాములు:- అధ్యక్షా, ఈ పోలీసు శాఖలో ఆయా కేటగిరీల్లో వున్న ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగులు ఎవరైతే వున్నారో వారికి ప్రమోషన్స్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ సౌకర్యాన్ని పోలీసు శాఖ అమలుచేస్తోందా? ఒకవేళ ఇటువంటిది అమలులో లేకపోతే భవిష్యత్తులో ఎస్.సి., ఎస్.టి. ఉద్యోగులకు అన్ని కేటగిరీలలో ప్రమోషన్లకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపరిచి వారికి పదోన్నతి సౌకర్యం కల్పిస్తారా?

శ్రీ జి.నగేష్ :- అధ్యక్షా, గత నవంబర్,1999లో స్టేట్ లెవెల్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా దాదాపు రాష్ట్రంలో 2285 పోస్టులను నోటిఫై చేశారు. నోటిఫికేషన్‌లో షెడ్యూల్డ్ ఏరియాలో వున్నటువంటి సివిల్ కానిస్టేబుల్స్ పోస్టులు ఏవైతే వున్నాయో, ఆ పోస్టుల్లో 75శాతం ట్రైబ్స్‌కు చెందాలని చెప్పి నోటిఫికేషన్‌లో ప్రత్యేకంగా మెన్షన్ చేయడం జరిగింది. కాని చివరికి రిక్రూట్‌మెంట్ జరిగి రిజల్ట్స్ వచ్చేసరికి తెలిసిందేమంటే ప్లెయిన్ ఏరియాల్లో రిక్రూట్‌మెంట్ చేసిన విధంగా 6శాతం మాత్రమే మాజిల్లాలో ట్రైబ్స్‌కు సంబంధించి రిక్రూట్‌మెంట్ జరిగింది. నోటిఫికేషన్ ప్రకారం జరుగలేదు. దీనికి సంబంధించి 1988లో జారీ చేయబడిన జీ.ఓ .నెం .109 వుంది, రాజ్యాం గంలో ఐదవ షెడ్యూల్ కూడా వుంది. ట్రైబ్స్‌కు సంబంధించి 75శాతం రిక్రూట్‌మెంటు జరుగలేదు కాబట్టి మా జిల్లాలో ఆ 75 శాతం పోస్టులు భర్తీ చేస్తారా? అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన యువకుల్లో చాలామంది నిరుద్యోగులున్నారు. తాము నిర్లక్ష్యం చేయబడుతున్నామనే భావన వారిలో వుంది . ఇది వాస్తవం కాదా? వారికి సంబంధించిన పోస్టులను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రమోషన్లలో చాలావరకు ఎస్. సి., ఎస్.టి. ఆఫీసర్స్, మిగిలిన క్లాస్-4 వాళ్లకు అన్యాయం జరిగిందని చెప్పి వాళ్లు అప్పీల్ చేసుకుంటే ఆ అప్పీళ్లను పరిశీలించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు, ఇది వాస్తవం కాదా? అని అడగుతున్నాను. ఇన్‌ఫ్లూయన్స్ వున్నవారే ఉన్నత పదవులకు పోతున్నారు, ఎస్.సి., ఎస్.టి.లు, దళితులు పైకి రాకుండా అణచివేయబడుతున్నారు, ఇది వాస్తవమా కాదా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, మేడమ్, ప్రభుత్వోద్యోగాలలో రాజ్యాంగ స్ఫూర్తి మేరకు రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నాం . అక్కడక్కడ పొరపాట్లు జరుగుతున్నాయి, వాటిని రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఈరోజు రాష్ట్రంలోని దళితులందరూ ఒక అభిప్రాయంతో వున్నారు. అనేక ప్రాధాన్యతా రంగాలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం, లేదా ప్రైవేటైజేషన్ చేసే ప్రక్రియ రాష్ట్రంలో కొనసాగుతోంది . ఈసందర్భంగా ప్రైవేటు సెక్టారులో కూడా మన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా మన రాష్ట్రంలో రిజర్వేషన్‌ను అమలు చేయడానికి, ఎస్.సి., ఎస్.టి., బి.సి.లను రకించడానికి ప్రభుత్వం ఇనీషియేషన్ తీసుకొని ఒక చ ట్టాన్ని తీసుకరావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? ఆవిధంగా ఒక చట్టాన్ని తీసుకొచ్చి ఆదర్శవంతంగా వుండడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? ఈవిషయం గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం .ఎ.వేమ :- అధ్యక్షా, ఈ ఎస్.సి., ఎస్.టి. లమీద జరుగుతున్న అత్యాచారాలకు సంబంధించి విచారించే అధికారులు ఎవరైతే వున్నారో, ఆ అధికారులుగా ప్రత్యేకించి దళిత వర్గాల వారిని నియమించడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ, రిజర్వేషన్ గురించి చెప్పారు. రోస్టర్ ఫాలో అయ్యారా లేదా, ఫాలో కాకపోతే గత అయిదు, పది సంవత్సరాలను తీసుకుని రెవ్యూ చేయమన్నారు. తప్పనిసరిగా చేస్తాం, అన్ని డిపార్టుమెంట్లలో వెరిఫై చేస్తాం, గతంలో ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో ఈవిధంగా జరిగినపుడు దాన్ని సి.ఎం .గారి దృష్టికి కూడా తీసుకెళ్లాం . జనరల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమని చెప్పాము. కొంతమంది డెలిబరేట్‌గా చేస్తున్నారని అనను కాని, రూల్స్ తెలియక చేసి వుండవచ్చు . బి.సి.లకు 25శాతం, అదేవిధంగా ఎస్.సి, ఎస్..టి.లకు రిజర్వేషన్ ప్రకారం ఇచ్చిన తర్వాత మిగతా అంతా కూడా ఓ.సి. అని అంటున్నారు, నిజానికి అది రిజర్వేషన్ కాదు. దీనికి సంబంధించి హైకోర్టు, సుప్రీంకోర్టు రూలింగ్స్ కూడా వున్నాయి. రూల్ ఆఫ్ రిజర్వేషన్ మీద చాలా స్పష్టత వున్నా, చాలామందికి ఈవిషయంలో క్లారిటీ లేకపోవచ్చు. జి.ఎ.డి.వాళ్లు అందరికీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలి, ఆవిధంగా ఇచ్చారని అనుకున్నాను. ఈరోస్టర్స్ ఫాలో అయ్యే విషయం గురించి ప్రత్యేకంగా ఒక సమావేశం ఏర్పాటు చేసి రెవ్యూ చేస్తాను.

జనార్ధన్‌గారుమాట్లాడుతూ, ఏఏ కేటగిరీల్లో ఖాళీలున్నాయని అడిగారు. 10 జూనియర్ అసిస్టెంట్స్, 8 టైపిస్టులు, 3 అటెండర్స్, 2 స్టెనోలు, ఒక సీనియర్ స్టెనోగ్రాఫర్, ఒక కుక్ పోస్టు , ఈవిధంగా 15 ఎస్‌సి., 13 ఎస్.టి. పోస్టులు ఖాళీగా వున్నాయి. కానిస్టేబుల్ పోస్టులకు రెగ్యులర్‌గా రిక్రూట్‌మెంటు జరుగుతోంది కాబట్టి బ్యాక్‌లాగ్ లేదు. అదేవిధంగా రాములు గారు మాట్లాడుతూ, ప్రమోషన్లలో రిజర్వేషన్లు కావాలని అడిగారు. నాకు తెలిసినంతవరకు ప్రమోషన్ల విషయంలో ఎస్.సి., ఎస్.టి.లు డిప్రైవ్ అయినట్లు లేదు. ప్రత్యేకంగా వారి దృష్టికి వచ్చిన విషయాలు ఏవైనా వుంటే, వాటిని నాకు తెలియజేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నగేష్ గారు మాట్లాడుతూ, ఏజన్సీ ఏరియాలో నోటిఫికేషన్‌లో స్పష్టంగా మెన్షన్ చేసినప్పటికీ 75శాతం ట్రైబ్స్‌ను రిక్రూట్ చేయలేదని చెప్పారు. ఆవిషయం గురించి కచ్చితంగా కనుక్కుంటాను, ఆ జీ.ఓ.ను వాయిలేట్ చేయడానికి వీలులేదు. జరిగిన దాన్ని రెక్టిఫై చేస్తాను.

అదేవిధంగా నర్సింహులు గారు కూడా ప్రమోషన్లలో రిజర్వేషన్స్ గురించి అడిగారు, ఇంతకుముందే ఈవిషయం గురించి చెప్పాను. మనం ఏ పాలసీని ఎడాప్ట్ చేసుకున్నామో అది క్లియర్‌కట్‌గా వుంది. పొరపాటు జరిగిన వాటిని రెక్టిఫై చేస్తున్నాం . ధర్మాన ప్రసాద్‌గారు ఒక విషయం గురించి చెప్పారు. ఈవిషయం గురించి సొసైటీ డిస్‌కస్ చేయాలి, ప్రైవేటైజేషన్ వల్ల రిజర్వేషన్స్ పోతాయని బలహీన వర్గాల వారు ఆందోళన చెందుతున్నారు. కేవలం గవర్నమెంటు లోనే రిజర్వేషన్ వుంది, ప్రైవేటు సెక్టారులో లేదని అంటున్నారు. ఎలా చేస్తే బాగుంటుందో అందరూ కూర్చొని చర్చించాలి, పొలిటికల్ పార్టీలు కూడా చర్చించాలి. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో వారి రైట్స్ కాపాడవలసిన అవసరం వుంది. దీనిపై అందరూ ఆలోచించాలి. దీనికి సంబంధించి ప్రస్తుతానికి ప్రభుత్వం దగ్గర ఎటువంటి పాలసీ లేదు. వేమ గారు కూడా సిమిలర్ విషయం అడిగారు. రిజర్వేషన్స్ విషయంలో ఎక్కడైనా అన్యాయం జరిగినా, పొరపాట్లు వున్నా, డీవియేషన్స్ వున్నా, గౌరవసభ్యులు నాదృష్టికి తీసుకొస్తే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ఉ.8.50

అది ఎక్కడా పొరపాటు జరుగకుండా జాగ్రత్త తీసుకుంటామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్ః అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు చాలా డీటెయిల్డ్‌గా చెప్పారు. చిన్న రెక్వెస్ట్ బ్యాక్‌లాగ్ వెకెన్సీస్ గురించి చెప్పారు. డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ప్రాబ్లమ్స్ గురించి చెప్పారు. నా పర్సనల్ రెక్వెస్ట్ ఏమిటంటే మన అసెంబ్లీలో ముప్పై రోజుల నుంచి పోలీసు వారు పనిచేస్తున్నారు. వారికి టిఎ,డిఎలు ఇంతవరకు ఇవ్వలేదు. ఇక్కడున్న వారికే ఇవ్వలేదు. ఆలు లేదు, చూలు లేదు, కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా అవుతుంది. ఇక్కడున్న వారికి ఇస్తున్నారా? లేదా?

శ్రీ ఎమ్ . నర్సింహులుః అధ్యక్షా ముఖ్యంగా ఈ బాక్‌లాగ్ పోస్టులున్నాయన్న మాట సంవత్సరాల తరబడి చెబుతూనే ఉన్నాము. అవి ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఉన్నాయి? అన్ని డిపార్ట్‌మెంట్లలో ఎన్ని పోస్టులున్నాయి? దీని గురించి ఎన్ని రోజులలో చెప్పగలుగుతారు? ఇన్ని ఉన్నాయని తెలిశాక రిక్రూట్‌మెంట్ చేయడం సమంజసంగా ఉంటుంది. మంత్రిగారు పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కొద్దిగా ఉన్నాయంటున్నారు. చాలా డిపార్టుమెంట్సులో ఖాళీలున్నాయి. వీటి విషయంలో ప్రత్యేకమైన చర్చ పెట్టండి. అన్ని డిపార్ట్‌మెంట్లలో ఉన్న పోస్టులను ఇన్ని రోజులలో పూర్తి చేస్తామని చెప్పండి. ముఖ్యంగా చదువుకున్న నిరుద్యోగులకు , ఎస్‌సి, ఎస్‌టి, బిసి బలహీన వర్గాల యువకులకు మేలు జరుగుతుంది. దయచేసి ప్రభుత్వం ఆలోచన చేయాలి.

మేడమ్ స్పీకర్ః సోషల్ వెల్ఫేర్ డిమాండ్సులో డిస్కస్ చేయండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః నాగేందర్ వేసినది సెపరేట్ క్వశ్చన్. ఆయనకు ఎవరు చెప్పారో, ఏమో తెలియదు. నర్సింహులుగారు బాక్‌లాగ్ పోస్టుల గురించి అడిగారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు సంబందించినంత వరకు, ఇంతకుముందే చెప్పాను. ఇతర డిపార్ట్‌మెంట్స్ గురించి అడిగారు. అది నా దగ్గర సమాధానం లేదు. డిమాండ్సులో డిస్కషన్ చేసినప్పుడు, దాని ప్రసావన తీసుకోవచ్చు.

శ్రీ ఎన్.ఇంద్ర సేనారెడ్డిః మన గవర్నమెంట్ వారు ఇక్కడ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్సుకు డబ్బులిస్తున్నారు. ఇచ్చిన డబ్బుని అక్కడ నిలబడ్డ వారికి ఇవ్వకుండా వెల్ఫేర్ అసోసియేషన్‌కు, దానికి, దీనికి డైవర్ట్ చేస్తున్నారు. గత సంవత్సరం ఒకసారి మాత్రమే ఇచ్చారు. మీరు ఇచ్చే డబ్బులు వారికి నేరుగా డ్యూటీలో ఉన్నవారికి చెందేట్టుగా చూడండి.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః ఈ అడ్వయిజ్ ఐ విల్ వెల్ టేకెన్. ఆ విధంగా చేసేలా చూస్తాను.

## రాజమండ్రిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుట

ప్రశ్న నెం .173(1065)

సర్వశ్రీ జి.బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి), గద్దె బాబురావు(చీపురుపల్లి), శ్రీమతి పి.వరలక్ష్మి(విశాఖపట్నం), సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి, ఎస్.చంద్రమోహన్ రెడ్డి(సర్వేపల్లి), కె.కోటేశ్వరరావు, సి.ముత్యంరెడ్డి(దొమ్మాట), రమేష్ రాథోడ్ (ఖానాపూర్): గౌరవనీయులైన పర్యాటక శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా?

ఎ. తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రిని పర్యాటక కేంంగా అభివృద్ధి చేసే ఏదేని ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నదా?

బి. అయితే, ఇందుకు సంబంధించి ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాలేమిటి?

˘ **ఎర్యాటక శాఖా మంత్రి (శ్రీ ఇ.పెద్దిరెడ్డి)**

ఎ. అవునండి.

బి. జిల్లా పర్యాటక ప్రణాళిక క్రింద రాజమండ్రి డివిజనుకు రు.55,30,000/-ల మొత్తాన్ని మంజూరు చేయడమైంది. పర్యాటక శాఖ, రాజమండ్రి డివిజన్‌లో పనులను చేపట్ట డానికి తూర్పుగోదావరి జిల్లా కలెక్టరుకు మంజూరైన మొత్తంలో 50 శాతాన్ని

విడుదల చేసింది. ఈ క్రింద తెలిపిన అభివృద్ధి కార్యకలాపాలతో రాజమండ్రిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి ఏపిటిటిడిసి వద్ద ఒక ప్రతిపాదన ఉన్నది.

1. రిసార్టులు, ఎమ్యూజిమెంట్ పార్క్, వాటర్ స్పోర్ట్స్ సెంటర్, మ్యూజికల్ ఫౌంటెన్, లాండ్‌స్కేప్ గార్డెన్లు, ఫిషింగ్ డెక్స్, మొదలైన వాటిని అభివృద్ధి పరచడం కోసం ప్రయివేటు ఔత్సాహికుల నుండి పెట్టుబడిని తగురీతిగా కోరుతూ రాజమండ్రిలో పిచ్చుకలంకలో 75 ఎకరాల భూమిని కేటాయించడమైంది.

2. రాజమండ్రిలో సర్ ఆర్థర్ కాటన్ మ్యూజియం దగ్గర 30 గదులతో హోటల్‌ను నిర్మించడానికి 2.5 ఎకరాల భూమిని సేకరించడమైంది.

3. ఏపిటిటిడిసి ప్రయివేటు ఔత్సాహికుల ఉమ్మడి రంగం క్రింద రాజమండ్రి, కూనవరం మధ్య క్రూయిసీని ప్రవేశపెట్టే ప్రతిపాదన ఉన్నది.

శ్రీ జి.బుచ్చయ్యచౌదరిః అధ్యక్షా , ఇన్నాళ్లకైనా నెగ్లెక్ట్ చేయబడిన రెండు గోదావరి జిల్లాలకు రాజమండ్రిని కేంద్రంగా, యాత్రా అభివృద్ధి కేంద్రంగా ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషం . ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ప్రకృతి అందాలు, కోనసీమ సుందర దృశ్యాలు రాష్ట్ర వ్యాప్తంగా అందరికీ తెలిసినవే. రాజమండ్రిలో ప్రసిద్ధిగాంచిన రాళ్లపల్లి సుబ్బారావు మ్యూజియం, సారంగధర మెట్ట, దామెర్ల రామారావుగారి ఆర్ట్స్ గ్యాలరీ, కడిపిలంకలో పూలతోటలు చాలా ఉన్నాయి. కడిపిలంక పూల తోటలకు రాష్ట్ర వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా పేరున్నది. వీటికి ఒక ప్యాకేజి ఏర్పాటు చేయాలి. ద్రాక్షారామం, అన్నవరం, మారేడుమిల్లి ఫారెస్ట్ ఏరియాలో ఎన్నో ప్రకృతి సుందర దృశ్యాలున్నాయి. రాజమండ్రి పట్టణంలో గోదావరి గట్టును, ట్యాంక్‌బండ్‌లాగా, ఐదు కి.మీ. ల ప్రాంతం అభివృద్ధి చేసే అవకాశం ఉందా, లేదా? ఈ మొత్తాన్ని సమగ్రమైన పాకేజ్ చేస్తే పిచ్చుకలంక కేంద్రంగా డివిజినల్ ఆఫీసును ఏర్పాటు చేసి ఉభయ గోదావరి జిల్లాల కేంద్రంగా చేసే అవకాశం ఉందా? సమగ్రమైన ప్రణాళికను పెట్టి ఎన్ని రోజులలో చేస్తారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.ఎస్.రావ్ ః రాజమండ్రిని యాత్రాస్థలంగా , పర్యాటకస్థలంగా డెవలప్ చేయవలసిన అవసరం ఉంది. అయితే మంత్రిగారు చెప్పినట్టుగా రు.50లక్షలతో అక్కడ పర్యాటక స్థలంగా మార్చే అవకాశాలు చాలా తక్కువ. గోదావరికి ఈస్ట్ బ్యాంక్‌మీద రాజమండ్రి, వెస్ట్ బ్యాంక్ మీద కొవ్వూరు ఉంది. అక్కడ మూడు బ్రిడ్జెస్ ఉన్నాయి. ఒక రైల్వే బ్రిడ్జ్ వంద సంవత్సరాలక్రితం కట్టింది. అది ఆంధ్రప్రదేశ్‌కు ఒక మాన్యుమెంట్‌గా ఉంచాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు. దానిని పెడస్ట్రియన్ బ్రిడ్జ్‌గా మార్చాలి. కొవ్వూరును యాత్రా స్థలంగా డెవలప్ చేయాలి. అక్కడ గోపాద క్షేత్రం ఉంది. వందలాది మంది భక్తులు వస్తారు. పర్యాటక ప్రదేశం ఏమి లేదు. గోపాద క్షేత్రాన్ని ఒక మినీ ప్రాజెక్ట్ క్రింద డెవలప్ చేయాలని కోరుతున్నాను. పెడస్ట్రియన్ బ్రిడ్జ్‌ని డెవలప్ చేసి, కొవ్వూరును యాత్రికుల స్థలంగా డెవలప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి.బాబూరావుః అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారు ఈ పర్యాటక ప్రణాళిక క్రింద రు.55,33,000లు మంజూరు చేశామన్నారు. దీనిలో యాభై శాతాన్ని ఇప్పటికే ఇచ్చామన్నారు. ఇది పూర్తిగా ఖర్చు అయిందా? దేని మీద ఖర్చు పెట్టారు? మిగిలిన దానిని ఎప్పుడు రిలీజ్ చేస్తారు? రాజమండ్రికి గోదావరి దావరా లాంచి సర్వీసు ఉంది. గోదావరి నదిలో సుమారు 14,15 గంటలు, మధ్యలో 2,3 టూరిజమ్ స్పాట్స్‌లలో ఆపడం, దీనిని టూరిజమ్ శాఖ లాంచి ద్వారా రాజమండ్రి నుంచి భద్రాచలంకి యాత్రికులను తీసుకువెళ్లడానికి సౌకర్యం కల్పిస్తారా? అక్కడ దానవాయిపేట పార్క్, ఆనంద్ గార్డెన్స్ ను టూరిజమ్

శాఖ క్రింద తీసుకుంటామన్నారు. దానిని ఆ విధంగా తీసుకున్నారా? తీసుకుంటే ఎంతవరకు అభివృద్ధి చేశారు? మనం ఈ ప్రణాళికలు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? హోటల్ కడతామని ఒక సైట్ ఏర్పాటు చేశారు. సర్ ఆర్థర్‌కాటన్ మ్యూజియం దగ్గర ఆ సైట్‌ను ఏర్పాటు చేశారు. హోటల్‌ను మొదలు పెట్టారా? అది మీ శాఖ చేస్తుందా? ప్రయివేటు వారికి ఇచ్చారా? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

ఉ 9.00

శ్రీ ఇ. పెద్దిరెడ్డిః గౌరవ సభ్యులు కోరినట్లుగా తూర్పు గోదావరి జిల్లాలోని రాజమండ్రి, కాకినాడ వాటి సమీపంలో గల పిచికలంక ఐల్యాండ్, రోప్‌ల్యాండ్, కోనసీమ కానీ, రిలేటెడ్ టెంపుల్స్ అన్నిటినీ అభివృద్ధి చెయ్యాలని పర్యాటక శాఖ ఆలోచిస్తున్నది.పిచికలంకకు ప్రాధాన్యతనిచ్చి, మినిమం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ప్రభుత్వం చేపడుతూనే దానిని టోటల్‌గా కాన్‌సెప్ట్ ప్లాన్స్ డెవలప్ చెయ్యడానికి ఇప్పటికే అడ్వర్టయిజ్ చేశాము. దానికి గాను ఏడుగురు ఔత్సాహికులు ఇంట్రెస్ట్‌ను చూపారు. ఆ ప్రతిపాదనలు, కాన్‌సెప్ట్ ప్లాన్ తయారవుతున్నాయి. వీలయినంత వరకూ ఒప్పందం కుదుర్చుకుని, పిచికలంకను ప్రత్యేకంగా పర్యాటక కేంద్రంగా తూర్పుగోదావరి జిల్లాలో అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలను తీసుకుంటున్నాము. హోటల్ నిర్మాణం కోసం జాయింట్ వెంచర్‌లో తీసుకుని తొందరలోనే అది కూడా అడ్వర్టయిజ్ చేస్తాము. పని మొదలు పెడుతున్నాము. బ్రిడ్జిని కూడా ఒక మాన్యుమెంట్‌గా చిరకాలం నుంచి ఉంది కనుక దానిని కాపాడాలి. సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించిన పని అయినా, పర్యాటకులను దృష్టిలో పెట్టుకుని అదొక మాన్యుమెంట్‌గా ఉంచడానికి పాసిబిలిటీని వర్కవుట్ చేసి, ఆ ప్రయత్నం కూడా చేయడం జరుగుతుంది. గద్దె బాబూరావుగారు చెప్పిన ఇండికేషన్స్‌కు రిలీజ్ చేయడం జరిగింది. ఎప్పుడు వారు ఖర్చు చేస్తే, అప్పుడు ఇవ్వడానికి వారికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాము. చిరకాలంగా ఇంకా ఎక్కడయినా ఆ జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలు ఉంటే వాటిని కూడా వర్కవుట్ చేసి, కాన్‌సెప్ట్ ప్లాన్ తయారు చేసి, చట్ట ప్రకారం ముందుకు తీసుకుపోయే అవకాశం ఉంది. టూరిజం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్లందరూ బోర్డ్స్‌ను ఏర్పాటు చేసి, కాన్‌సెప్ట్ ప్లాన్స్ వారి ఆధ్వర్యంలో తయారు చేయించి, ఫీజిబిలిటీ ఉండే అవకాశాన్ని చూసుకుని ప్రయివేటైజేషన్ ద్వారా కానీ దానికి అవకాశం లేని చోట కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వపరంగా కనీస అమినిటీస్ ఇచ్చి, టూరిజాన్ని ప్రమోట్ చెయ్యాలనే ఆలోచనలో ఈ ప్రభుత్వం ఉంది.

## ఆప్కో ఆర్థిక సంక్షేమం

ప్రశ్న నెం .174(643 )

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు, (ఎల్లవరం): గౌరవనీయులైన చేనేత, జౌళి పరిశ్రమల శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియచేస్తారా?

(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేతకారుల సహకార సంఘం (అప్కో) ప్రాథమిక చేనేతకారుల సహకార సంఘాలు ఆర్థిక సంక్షోభంలో పడి ఉత్పత్తి కూడా తగ్గిపోయిన మాట నిజమేనా?

(బి) సుమారు రు. 25 కోట్ల భారీ మొత్తం రాష్ట్రప్రభుత్వ శాఖల నుండి వసూలు కావలసి ఉన్న మాట కూడా నిజమేనా?

(సి) అపెక్స్ చేనేత సంస్థ, ప్రాథమిక సంఘాలు ప్రస్తుత సంక్షోభం నుండి బయటపడడానికి వీలుగా బకాయిలను చెల్లించవలసినదిగా ఆప్కో ఛైర్మన్‌ను ప్రభుత్వ శాఖలను అభ్యర్థించిన మాట కూడా నిజమేనా?

(డి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం ప్రస్తుతం తీసుకున్న చర్య ఏమిటి?

**చేనేత, జౌళి పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ పి. భూమన్న)**

(ఎ) అవునండీ.

(బి) లేదండీ. వస్త్రాల బకాయిలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి రు. 1.81 కోట్ల మొత్తం రావలసి ఉన్నది.

(సి) ప్రభుత్వం సంక్షేమ శాఖలు/ఏజెన్సీల ద్వారా వస్త్రాల బకాయిలను పరిష్కరించే విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తున్నది. బకాయిలను చెల్లించడం కోసం ప్రణాళికా పథకాల క్రింద పెండింగ్ బిల్లులను తిరిగి సమర్పించవలసిందిగా ప్రభుత్వం శాఖాధిపతులను ఆదేశించింది.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వర రావు: చేనేత సహకార రంగానికి బకాయిలు ఉన్నాయా అంటేఅవును అని చెప్పారు. కానీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుంచి రు. 6 కోట్ల 22 లక్షలు, ట్రయిబల్ వెల్ఫేర్ నుంచి రు. 1 కోటి 85 లక్షలు, ఆంధ్ర ప్రదేశ్ విద్యా విధాన పరిషత్ నుంచి రు. 45 లక్షలు, మునిసిపాలిటీల నుంచి రు. 24 లక్షలు, మెడికల్ ఎడ్యుకేషన్ నుంచి రు. 30 లక్షలు బకాయిలు ఉన్న మాట వాస్తవమేనా? ఈ బకాయిలు ఎప్పటి నుంచీ ఉన్నాయి? వసూలు చెయ్యడానికి ఆ డిపార్ట్‌మెంట్స్‌కు ఎప్పుడు ఆదేశాలు జారీ చేశారు? వసూలు చెయ్యడానికి తీసుకున్న చర్య లేమిటి?

శ్రీ పి. భూమన్న: ఆప్కో అనేది ఒక కార్పొరేట్ బాడీ. ఇది కోఆపరేటివ్ సొసైటీ యాక్ట్, 1964 క్రింద రిజిస్టర్ చెయ్యబడింది. మేనేజిమెంట్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ స్వాధీనంలో ఉంది. ప్రతి జిల్లాలో ఒక బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ వీవర్స్ సొసైటీల నుంచి ఎన్నుకోబడిని మేనేజ్‌మెంట్ ఉంటుంది. గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారం ఆయా శాఖల నుంచి బకాయిలు ఉన్న మాట నిజమే. చర్యలు తీసుకుని రు. 10 కోట్ల 57 లక్షలు వసూలు చెయ్యడం జరిగింది. రు. 1 కోటి 81 లక్షలు ఇంకా మిగిలి ఉంది. 10 సంవత్సరాల నుంచి డిస్క్రిపెన్సీ ఉంటే, రీకన్సీలియేషన్ కాకపోవడం వల్ల ఆ రకంగా ఉంది. వెంటనే ఆ డబ్బు కూడా తిరిగి రాబట్టడానికి సత్వర చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): అధ్యక్షా, మానవుడికి కావలసినది కూడు, గూడు, గుడ్డ అనేవి ముఖ్యమని అందరికీ తెలిసిందే. కూడు పెట్టే రైతు, గుడ్డనిచ్చే కార్మికుడు ఈ నాడు సమాజంలో దీనావస్థలో ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ ప్రశ్న చేనేత కార్మికులకు సంబంధించినది. ఆప్కోకి రాష్ట్రప్రభుత్వంలో వివిధ శాఖలు చెల్లించవలసిన బకాయిల గురించి ప్రధానంగా ఈ ప్రశ్న ఉంది. కానీ నా ప్రశ్న ఏమంటే మాస్టర్ వీవర్స్ యొక్క ప్రయోజనాల కంటే, చేనేత కార్మికుడికి జరిగే ప్రయోజనాలను గురించి మీ ద్వారా ఒక్క మాట అడగదలుచుకున్నాను. అనాదిగా వస్తున్న ఈ సమస్య ప్రభుత్వాలు మారినా పరిష్కారం కనిపించడం లేదు అనే విషయం మీ దృష్టికి వచ్చిందా? దీని గురించి ప్రభుత్వ యోచన ఏమిటి? మీ ద్వారా తెలుసుకోదలుచుకున్నాను. ఈ బకాయిలు చెల్లిస్తే సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం ప్రభుత్వానికి ఉందా?

శ్రీ బి. దుర్గాప్రసాద రావు(గూడూరు): ప్రధానంగా బోగస్ సొసైటీలు చాలా ఉన్నాయి. వాటి ద్వారా ప్రొక్యూర్‌మెంట్ ఆర్డర్స్ తీసుకుని, కార్మికులకు తగిన ఉపాధి కల్పించడానికి, వారి సంక్షేమాన్ని ఆలోచించి, ఒక ఎంక్వయిరీని గతంలో వేయడం జరిగింది. ఆ బోగస్ సొసైటీల మీద వచ్చిన ఎంక్వయిరీ రిపోర్టు ఏమిటి? దాని మీద తీసుకున్న చర్య ఏమిటి? అంతే కాకుండా

సెంట్రల్ గవర్నమెంట్ నుంచి స్టేట్ గవర్నమెంట్‌కు కూడా కొన్ని ట్రెయినింగ్ సెంటర్స్ పెట్టారు. అవన్నీ కూడా తాత్కాలికంగా ఓపెన్ అయినాయి. వాటి పని తీరు ఎట్లా ఉంది? వాటిని రివైవ్ చెయ్యడానికి టైం బౌండ్ ప్రోగ్రామ్ ఫిక్స్ చేస్తారా?

శ్రీ కె. హనుమంత రావు(నూజివీడు)ః చేనేత పరిశ్రమకు చెందిన ఆప్కో సంస్థ ద్వారా చేనేత తయారయిన బట్ట అంతా కూడా అమ్ముకోవడం జరుగుతోంది. అటువంటి పరిస్థితులలో ఈ ఆప్కో సంక్షోభంలో ఉందనే విషయం ప్రభుత్వ దృష్టిలో ఉందా?అయితే ఈ బకాయిలు ఇన్ని సంవత్సరాలుగా ఆగడం వల్ల ప్రయిమరీ సొసైటీలలో గల చేనేత కార్మికులకు పని చూపే పరిస్థితి సంఘాలలో లేని మాట నిజమేనా? ఈ సంఘాలన్నీ కూడా లక్షలాది మంది చేనేత కార్మికుల యొక్క స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని, పని ఇవ్వడానికి ఏమయినా ప్రయత్నం చేస్తున్నదా? వ్యవసాయం తరువాత లక్షలాది మంది చేనేత కార్మికులు పని చేసే సంస్థలో ఆ పరిశ్రమ బాగోగులను గురించి ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమయినా ఉన్నాయా? అవి దృష్టిలోకి రాకపోతే, చాలా ఇబ్బందులకు గురి అయి, చేనేత కార్మికుల పరిస్థితి మరింత అధ్వానంగా ఉంటుంది. వీరి కోసం ఏర్పాటయిన ఆప్కోలో కొన్ని డిపోలు ఎత్తివేస్తున్న విషయం మీ దృష్టికి వచ్చిందా? ఇది వాస్తవమేనా? ఈ బకాయిలు ఎప్పటిలోగా కడతారు. వారికి పని కల్పించే విషయంలో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.
ఉ.9 10

శ్రీ ఎన్ . నర్సింహయ్య(నక్రెకల్) :– గౌరవ మంత్రిగారు ఒ క కోటి రుపాయలకు పైగా బకాయలు వున్నాయని చెపుతున్నారు . సమాధానం సమగ్రంగా, వాస్తవంగా లేదు అనపిపిస్తున్నది . మళ్లీ ఒకసారి చూడాలని కోరుచున్నాను . 47 ఆప్కో కేంద్రాలను మూసివేస్తున్నిట్లుగా వార్తలు వచ్చాయి – ఆదేశాలు వచ్చాయి అంటున్నారు . ఇది వాస్తవిమా? ఇన్ని కేంద్రాలు వుండగా, చేనేత కార్మికులు తయారు చేసిన బట్టలు అమ్మలేక డబ్బులు ఇవ్వలేకుండా వుండడం వల్ల వారు అర్థాకలి చావులు చస్తున్నారు .

శ్రీ కలిదిండి రామచంద్రరాజు (ఉండి) :– అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న వివిధ డిపార్టుమెంట్లన్ని కూడా ఈ బట్టలను కొనాలి . పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించిన బట్టలను ఆప్కో నుంచి ప్రొక్యూర్ చేయాలని జీవో వుంది . దానిని అమలు చేస్తున్నదా? మొత్తం డిపార్టుమెంటుల్లో గవర్నమెంటు కొంటున్నది . ఆప్కో అంటె, చేనేత సహకార సంఘాల నుంచి ప్రొక్యూర్ చేసి, అమ్మి చేనేత సహకార సంఘాలకు ఆర్థికంగా పరిపుష్టి కలిగించడానికి ఆప్కోకు అవకాశం వుంది . అందుచేత ప్రభుత్వం చేత అన్ని డిపార్లుమెంటుల నుంచి కొనుగోలు చేయడానికి ఏక్షన్ తీసుకున్నారా?

శ్రీ డి. ప్రసాదరావు (నర్సన్నపేట ):– సంఘాలు ఉత్పత్తి చేస్తే దానిని మార్కెట్ చేసి, సంఘాలకు తిరిగి చెల్లించే సదుపాయం ఆప్కో కలిగిస్తున్నది . 18 మాసాలూ సంఘాలకు వారు ఉత్పత్తిచేసి అమ్మినదానికి డబ్బులు చెల్లించలేదు . జిల్లాస్థాయిలో సెంట్రల్ డిపోస్ , ఇతర ఆర్థిక సంస్థలు రెంటు ఫెసిలిటి కల్గిస్తున్నాయి . కోపరేటివ్ సంఘాలు, బ్యాంకులు తీసుకున్న లోన్సుకు ఇంటరెస్టు భారీ ఎత్తున పెరిగింది . ఏక్టివిటి పడిపోయింది . వడ్డీ కూడా చెల్లించలేని పరిస్థితి వుంది . దీనికి కారణం ప్రభుత్వం అని మేము భావిస్తున్నాము . లెక్కలు చేస్తున్నారు – భావ్యం కాదు . ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి . ఒరిస్సాలో లాస్టు ఇయర్ ఫ్లడ్ వస్తే, 6 కోట్ల రూపాయలు విలువైన వస్త్రాలను ఇప్పించారు . కాని పేమెంటు ఇవ్వలేదు . ఇంటరెస్టు ఎవరు కడతారు? పేద, బలహీనవర్గాలకు చెందిన వారు, అంతంత మాత్రంగా బ్రతుకులు వెళ్లదీస్తున్నారు . 18 మాసాలు నుంచి పేమెంటు ఇవ్వలేదు . అంటే, మీకు సిగ్గుచేటుగా లేదా అని అడుగుచున్నాను . ముఖ్యమంత్రిగారితో మాట్లాడండి? వెంటనే చర్యలు తీసుకోండి . ఈనాడు ప్రభుత్వం యొక్క మొండి వైఖరివల్ల వారు నిర్వీర్యం అవుతున్నారు . వారు సంఘటిత పోరాట శక్తి

కోల్పోయారు . దీనిని మీరు ఆషామాషీగా తీసుకుంటే, బాగుండదు . ఖచ్చితంగా వర్కు ఇవ్వండి, వారికి మొత్తం బకాయిలు ఇవ్వండి? వారికి ఏవిధంగా నిర్ణయాలు తీసుకోబోతున్నారో స్పష్టంగా చెప్పాలని కోరుచున్నాను . వారు చాలా ఆవేదన చెందుతున్నారు .

శ్రీ పి . భూమన్న :- అధ్యక్షా, రాష్ట్రంలో 598 సొసైటీస్, నడుస్తున్నాయి . నిజమైన వీవర్స్‌ను ఐడెంటిఫై చేసి వారికి ఫొటో కార్డులు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నాము . బోగస్ మెంబర్సును తీసివేయడం జరుగుతుంది . 9 వేల మంది వీవర్స్‌ను ఐడెంటిఫై చేశారు . నిజమే ఆప్కో , దాదాపు 3 – 4 సంవత్సరాల నుండి లాస్‌లో నడుస్తున్నది . ప్రతిసంవత్సరం 55 – 6౦ కోట్లు అమ్మకాలను జరుపుతోంది . దానికి ఆదాయం సుమారు 7 కోట్లవరకు వస్తున్నది . దాని ఎక్సుపెండిచరు దాదాపు 24 కోట్ల వరకు వుంటుంది ప్రతిసంవత్సరం . సాలరీస్ ప్రతినెలా 13 కోట్లు ఎక్సుపెండిచరు వస్తున్నది . ఈవిధంగా ప్రతిసంవత్సరం ఆప్కో ఏవరేజ్‌గా 10 కోట్లు లాసులో నడుస్తున్నది . కాబట్టి, దాని లాసును అరికట్టడానికి చర్యలు తీసుకుంటున్నాము . దాదాపు 18౦౦ స్టాఫ్ వుంది . 538 మంది సర్‌ప్లస్ స్టాఫ్ వున్నారు . వారికి విఆర్ ఎస్ . ఇంప్లిమెంటు చేయాలని గవర్నమెంటు చర్యలు తీసుకుంటున్నది . ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటె, లాసును అరికట్టడానికి, అదేవిధంగా అన్ వయబుల్ యూనిట్స్, షాప్స్ ఏవైతే వున్నాయో వాటిని మూసివేసి, ఆప్కో లాభాల దిశలో పయనించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతోంది . అవిధంగా ప్రైమరీ వీవర్సి సొసైటీస్ – నేత కార్మికులు వున్నారో, నిజంగా ఆప్కో చెల్లించవలసిని బకాయలు రు . 26 కోట్లు వారికి చెల్లించాల్సిన అవసరం వుంది . కాబట్టి, ఆ రూ. 26 కోట్లు చెల్లించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు చేపడుతున్నది . అతి తొందరగా వారికి డ్యూస్ చెల్లించడానికి చర్యలు చేపడుతున్నారు . చేనేత కార్మికుల కోసం ప్రొక్యూర్‌మెంటు ఆర్డర్స్‌ను మొన్ననే ఇష్యూచేశారు . 24 కోట్ల కోసం ఆప్కో నుంచి ప్రైమరి వీవర్స్ సొస్తైటీకి ఆ విధంగా ప్రొక్యూర్‌మెంటు ఆర్డర్స్‌ను ఇష్యూ చేశారు . దీని గురించి ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకుంటున్నది . లాభాల దిశగా పయనించేవిధంగా ప్రయత్నంచేస్తున్నాము . డ్యూస్ అతిత్వరలో చెల్లించడానికి కూడా చర్యలు చేపడుతున్నాము .

## తరతరాల తెలుగు జాతి మ్యూజియం

ప్ర . నెం .175(1367)

శ్రీ ఎం . బుద్ధప్రసాద్ (అవనిగడ్డ) : గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తలెలియచేస్తారా?

ఎ. అప్పటి భారత రాష్ట్రపతి శ్రీ ఫకృద్దిన్ అలీ అహ్మద్‌గారు 1975వ సంవత్సరంలో 'తరతరాల తెలుగు జౌతి మ్యూజియం ' కోసం శంకుస్థాపనచేసిన మాట వాస్తవమేన,

బి . ఆ భవన నిర్మాణం పూర్తి అయిన తరువాత దానిని తెలుగు విశ్విద్యాలయానికి అప్పగించిని మాట కూడా వాస్తవమేనా?

సి . అయితే, సదరు మ్యూజియం ఎప్పటి నుండి పనిచేయడం ప్రారంభిస్తుంది?

**ఉన్నత విద్యాశాఖమంత్రి :- (శ్రీ కరణం రామచంద్రరావు )**

ఎ . అవునండి .

బి . లేదండి . తరతరాల తెలుగు జాతి – మ్యూజియం కోసం ఏ భవనాన్ని నిర్మించలేదు . మ్యూజియంకు కేటాయించిన భూమిలో కొంత భాగాన్ని తెలుగు విశ్వ విద్యాలయానికి బదిలీచేయడమయింది . ఆ భూమిలో విశ్వవిద్యాలయం తను నిధులతో భవనాలను నిర్మించింది .

సి . 'తరతరాల తెలుగు జాతి ' అనే పేరుతో హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం భవనంలో మ్యూజయంను ఏర్పాటుచేయడమయింది .

శ్రీ ఎం . బుద్ద ప్రసాద్ :– 2,5oo సంవత్సరాల నాటి మన తెలుగు జాతి చరిత్ర ప్రతిబింబించేవిధంగా తరతరాల తెలుగు జాతి మ్యూజియంను హైదరాబాదులో నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వం భావించి అప్పటి రాష్ట్రపతి శ్రీ ఫకృద్దిన్ అలీ అహ్మద్ గారి అమృత హస్తాలతో 1975లో సెప్టెంబరు 13న , హైదరాబాదులోని పబ్లిక్ గార్డెన్సులో తరతరాల తెలుగు జాతి మ్యూజియంకు శంకుస్థాపన చేశారు . ఈనాటికి 25 సంవత్సరాలు అయింది . ఈ సందర్భంలో ఆ మ్యూజియం నిర్మాణం కోసం కాళాభిమానులైన అప్పటి రెవిన్యూ మంత్రి శ్రీ పి . నర్సారెడ్డిగారి అధ్యక్షతన కమిటీగా ఏర్పడి, 5 లక్షలు సేకరించి ప్రభుత్వానికి ఇచ్చారు . 1976 మార్చి 17న ఇదే శాసనసభలో it was stated that " the Exhibition organised during the World Telugu Conference has drawn great appreciation from the people who visited the exhibition. It was therefore proposed to establish a permanent museum to depict social literacy and cultural life of the Telugus. The foundation stone for the museum has also been laid by the President of India. An amount of Rs.8 lakhs has been provided during the year 1976-77 towards the construction of the museum." ఆరోజు చెప్పడం జరిగింది . 8 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం జరిగింది మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో తరతరాల తెలుగు జాతి మ్యూజియం కోసం ఏ భవనం నిర్మించలేదాని చెప్పారు . అది వాస్తవంకాదని తెలియచేసుకుటున్నాను . ఆ మ్యూజియం నిర్మాణం జరిగింది . చాలా కాలం అయింది . ఎప్పటికప్పుడు ఆ మ్యూజియంను భవనాన్ని దశల వారిగా నిర్మాణం చేయాలని ఫొటోలతో సహా ఈనాడుతో సహా అన్ని పత్రికల్లో వ్యాసాలు వచ్చాయి . కాని, ఇవాళ ఆ మ్యూజియం నిర్మాణం జరగలేదని చెపుతున్నారు . నాకు తెలిసినంతవరకు శ్రీ ఎన్‌టి . రామారావుగారు ముఖ్యమంత్రి అయిన నాటికి నిర్మాణం పూర్తి అయింది . 1985లో తెలుగు విశ్వ విద్యాలయం ఆవిర్భవించింది . అప్పుడు దాని కార్యాలయ భవనాల కోసం దానిని ఉపయోగించుకునారని చెప్పకతప్పదు . అందుచేత, దానిని ఆలోచనచేయవలసిన అవసరం వుంది . మంత్రిగారి సమాధానంలో తెలుగు యూనివర్సిటి , పొట్టి శ్రీరాములు భవనంలో ఏర్పాటుచేయడం జరిగిందని చెప్పారు . మంత్రిగారు రోజు చూస్తుంటారు – అక్కడ తెలుగు విశ్వవిద్యాలయం అని బోర్డు వుంటుంది తప్ప మ్యూజియం గురించి ఎటువంటి బోర్డు లేదని, మనివిచేస్తున్నాను . తెలుగు భాషా సంస్కృతికి సంబంధించిన సమస్య కనుక ఈరోజు మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ మ్యూజియంను ఏర్పాటుచేయాలని ఈసందర్భ ంగా కోరుచున్నాను .

ఉ. 9–20

శ్రీ కరణం రామచంద్రరావు:– అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలు 12–4–1975లో వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, మండలి వెంకటకృష్ణారావు విద్యాశాఖా మంత్రిగా వున్నప్పుడు వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. గౌరవసభ్యులు చెప్పినట్లుగా 13–9–1975న అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌గారు శంకుస్థాపన చేసిన మాట వాస్తవం. 75 సంవత్సరాల తెలుగుజాతి చరిత్రకు సంబంధించిన ఎగ్జిబిషన్ కూడా ఆర్గనైజ్ చేయడం

జరిగింది. ఆ ఎగ్జిబిషన్ కూడా ప్రపంచ మహాసభలకు వచ్చిన వారి మన్ననలు పొందిన మాట యధార్థం. దాని తరువాత అందరు చెప్పినట్లుగా దీనికి ఒక భవనం నిర్మించాలని ఆ ప్రపంచ మహాసభల్లో ఒక తీర్మానం చేయడం జరిగింది. నర్సారెడ్డిగారు గాకుండా కపాడియాగారి అధ్యక్షతన సిటిజన్స్ కమిటీని ఏర్పాటు చేసి 5 లక్షల రూపాయలు వసూలు కూడా చేయడం జరిగింది. దాని తరువాత అప్పుడున్న ప్రభుత్వం పబ్లిక్ గార్డెన్స్‌లో మూడు ఎకరాల స్థలాన్ని ఇవ్వడం జరిగింది. దాని తరువాత సబ్సీక్వెంట్‌గా వచ్చిన ప్రభుత్వాల హయాములో ఆ భవన నిర్మాణం బేస్‌మెంట్ వరకు జరిగింది. తరువాత దానిని ఎవ్వరు పట్టించుకోలేదు. దానికి ప్రత్యేకంగా నిధులు ఇవ్వలేదు. తరువాత తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు తెలుగు భాషా సాహిత్యాన్ని, మన సంసక్కృతిని, కళలను పరిరక్షించాలని పెద్దఎత్తున దానికి ఆలోచన చేయాలనే లక్ష్యంతో ఒక నిర్ణయం తీసుకుని తెలుగు విజ్ఞానపీఠాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మ్యూజియంకు సంబంధించిన స్థలము, డబ్బు ఇంటర్నేషనల్ తెలుగు ఇన్సిటిట్యూట్ ఆధీనంలో వుండింది. ఆ మ్యూజియం కమిటీకి డైరెక్టర్ ఇంటర్నేషనల్ తెలుగు యూనివర్శిటీ, కన్వీనర్‌గా వున్నారు. ఫర్‌దర్‌గా ఆ కార్యక్రమాలలో ఎలాంటి ప్రోగ్రెస్ జరగలేదు. ఈ తెలుగు విజ్ఞానపీఠం కానీ, మిగతా నాట్య అకాడమీ, సంగీత అకాడమీ, ఇలాంటి సంస్థలన్నీ కలిపి తెలుగు యూనివర్శిటీలో మెర్జ్ చేయడం జరిగింది. లయబిలిటీస్, ఎసెట్స్ అన్నీ ఉద్యోగులతో సహా దీనిలో చేరిపోయారు. దాని తరువాత తెలుగు విశ్వవిద్యాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు ఇచ్చింది. ఆ భవన నిర్మాణం తరువాత ఈ మ్యూజియంను కూడా అందులోనే పొందుపరచడం జరిగింది. అప్పుడు కలెక్ట్ చేసిన ఆర్టికల్స్‌ను దీనిలో పొందుపర్చడం జరిగింది. ఈ మ్యూజియంను ఏర్పాటు చేయడానికి రు. 35 లక్షలు ఇవ్వమని కేంద్రప్రభుత్వంలోని కల్చరల్ ఎఫైర్స్ మినిస్టర్‌గారికి ఉత్తరం వ్రాయడం జరిగింది. వారు దానికి ఒప్పుకుని ప్రత్యేక భవనం పెడతామని కూడా చెప్పడం జరిగింది. అప్పుడు జమ చేసిన డబ్బు ఫిక్స్డ్ డిపాజిట్‌లో పెట్టారు. అప్పుడు రు. 5 లక్షలు పెడితే అది ఇప్పుడు రు. 19లక్షలు అయింది. డబ్బు భద్రంగా వున్నది. కేంద్రప్రభుత్వం నుంచి డబ్బు కొరకు కూడా ప్రయత్నం చేస్తున్నాము. అది వచ్చిన తరువాత ప్రత్యేకమైన భవన సముదాయాన్నినిర్మించాలనేదిప్రభుత్వంయొక్క లక్ష్యం.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్):- మేడమ్ స్పీకర్, 'తరతరాల తెలుగు జాతి కీర్తి ' గురించి వారు చాలా చెప్పారు. 1975వ సంవత్సరంలో అప్పుడున్న భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌గారు దానిని ప్రారంబించారు. తరువాత ఈ తెలుగు జాతి కీర్తి కొరకు స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు చేసిన కృషి ఇంతా, అంతా కాదు. ఇక్కడే గాకుండా ఢిల్లీ ఆంధ్రా భవన్ వరకు ఆ భవనాల పేర్లు కూడా మార్చి పెట్టిన ఘనత ఎన్.టి.రామారావుగారికే దక్కింది. ఈ తెలుగు జాతి కీర్తిని ఇంకా, ఇంకా పెంచడానికి ఎన్.టి. రామారావుగారు ట్యాంక్ బండ్ మీద రుద్రమదేవి విగ్రహం నుంచి మొదలు పెట్టి ఎన్నో విగ్రహాలను ప్రతిష్టాపన చేయడం జరిగింది. దానిని ఆదర్శంగా తీసుకోవలసిన అవసరం మనకు వున్నది. కానీ దురదృష్టం ఏమిటంటే ఈ తెలుగుజాతి కీర్తి రాబోయే 2005 వరకు వుంటుందో, పోతుందో అనే భయాందోళన ఈ రోజు పేపరు చూసిన తరువాత నాకు కలిగింది. In today's Deccan Chronicle, I saw one news item, viiz., "Telugu Pride Hits, Exams in English". నేను ఎక్కువగా పోకుండా బ్రీఫ్‌గా చెబుతాను. తెలుగు జాతి కీర్తిని కాపాడడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో చెప్పవలసిన గురుతర బాధ్యత ఈ ప్రభుత్వం పైన వున్నది.

మేడమ్ స్పీకర్:- ప్రశ్న మ్యూజియం పైన గదా?

శ్రీ డి. నాగేందర్:- ఇది కుడా దానితో సంబంధం వున్న అంశమే. నేను ఎందుకు చెబుతున్నానంటే తెలుగు జాతి గౌరవాన్ని గురించి 'దేశ భాషలకన్న తెలుగు జాతి లెస్స ' అని మనం ఎక్కడకు వెళ్లినా చెప్పుకుంటున్న సందర్భాలలో ఈరోజు ఈ ప్రశ్న రావడం నాకు చాలా ఆశ్చర్యకరంగా వున్నది. Prof.D.C.Reddy, Vice-Chancellor, Osmania University has kicked off another controversy deciding to make English the only language in which the students can take examinations for P.G. Courses in Social Sciences. Till now, the students could take exams in English

or can opt for Telugu, Urdu or Hindi language whichever language they like. ఈ రకమైన వాతావరణం యూనివర్శిటీలో వుంటే ఏ రకంగా మనం తెలుగుజాతి కీర్తిని కాపాడగలుగుతామనేది ఒకసారి ఆలోచించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన వున్నది. తరతరాల పరిస్థితి ఏమో కానీ ఇప్పటి పరిస్థితి చూస్తే తెలుగుజాతి కీర్తి వుంటుందో, పోతుందో అనే అనుమానం కలుగుతోంది. దీనిని కాపాడడానికి ఏమి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. ఇది నెసెసరీ. ఈ రోజు దక్కన్ క్రానికల్‌లో మొదటి పేజీలో హెడ్డింగ్‌లో వచ్చింది తమరి ద్వారా పంపించదలచుకున్నాను.

*( Sri D.Nagender sent the newspaper cutting to the Hon'ble Speaker.)*

శ్రీ కరణం రామచంద్రరావు:- అధ్యక్షా, గౌరవసభ్యులు తెలిపిన విషయం రెండు రోజుల క్రితం అసెంబ్లీలో జీరో అవర్‌లో చర్చకు వచ్చింది. సి.పి.ఎం. సభ్యులు, బి.జె.పి.కి సంబంధించిన ధర్మారావుగారు సభలో ప్రస్తావనకు తెచ్చారు. దానికి సంబంధించిన అధికారులకు చెప్పి చర్యలు తీసుకోమని చెప్పాను. అది ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ఈ రోజు క్రానికల్‌లో వచ్చింది కానీ ఈ ఇష్యూ మొన్ననే జీరో అవర్‌లో ప్రస్తావనకు వచ్చింది. దీని మీద ప్రభుత్వం ఇప్పటికే చర్య ప్రారంభించింది.

శ్రీ డి. నాగేందర్:- మేడమ్ స్పీకర్, ధర్మారావుగారు రెండు రోజుల క్రితమే జీరో అవర్‌లో రైజ్ చేసిన మాట వాస్తవం. మంత్రిగారు ఒప్పుకున్నందులకు సంతోషం. ఈ రకమైన వాతావరణం యూనివర్శిటీలో వస్తుందని మేము పసిగట్టి ఇక్కడున్న బి.జె.పి. సభ్యులు రైజ్ చేసిన తరువాత కూడా ప్రభుత్వం చర్య తేసుకోలేదనే ఈ రోజు క్రానికల్‌లో వచ్చిన దాని మీద చెబుతున్నాను. కనీసం హౌస్‌కు ఎస్యూరెన్స్ ఇవ్వండి. తెలుగు జాతి కీర్తిని కాపాడడానికి ప్రభుత్వం ఏమి చేస్తుందో ప్రజలకు చెప్పాలి. At least the Hon'ble Minister should tell us as to what action he is going to take?

శ్రీ ఎం. ధర్మారావు:- అధ్యక్షా, రెండు రోజుల క్రితం ఇదే విషయాన్ని జీరో అవర్‌లో ప్రస్తావనకు వచ్చింది. వైస్ ఛాన్సిలర్ డి.సి. రెడ్డి యూనివర్శిటీ మొత్తం గుత్తాధిపత్యం వహిస్తూ, అతను చెప్పిందే వేదవాక్కు అంటూ ఉస్మానియా యూనివర్శిటీలో పి.జి. ఎగ్జామినేషన్‌ను ఎన్నడూ లేని రీతిలో 53 సంవత్సరాల స్వాతంత్రం తరువాత మరల అన్ని కళాశాలల్లో తెలుగు భాషలో ఎగ్జామ్స్ వ్రాయిస్తూ వుంటే మొట్టమొదటిసారి దానిని ఇంగ్లీషులోకి మార్చిన ఘనత వారికే దక్కింది. వెంటనే ఈ హౌస్ ద్వారా డైరక్షన్ ఇప్పించవలసినదిగా ఆ యొక్క యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్‌ను తక్షణమే తేసి వేయమని, ఎగ్జామినేషన్స్ జి.ఓ.ను ఉపసంహరించుకుని తెలుగులో ఎగ్జామినేషన్స్‌ను వ్రాయడానికి అవకాశం కల్పిస్తూ వెంటనే డైరక్షన్ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

(INTERRUPTIONS)

SRI D.NAGENDER: In fact, I have already moved a privilege motion against Sri D.C.Reddy, Vice-Chancellor, Osmania University.

**ఉ.9.30**

మేడమ్ స్పీకర్: ఇది మ్యూజియంకు సంబంధించిన ప్రశ్న. ఎక్కడ నుండి ఎక్కడికివెళ్లుతున్నాం . మినిస్టర్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్.

శ్రీ కరణం .రామచంద్రరావు: సభ్యుల యొక్క ఆవేదన అర్థం అయింది. ప్రభుత్వపరంగా వి.సి.కి ఆ విషయం తెలియచేయడం జరుగుతుంది డైరక్షన్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ డి.నాగేందర్: మేడమ్ స్పీకర్ ఓన్లీ వన్ క్లారిఫికేషన్

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ నంబర్ 663 ..

(అంతరాయం)

దయచేసి కంప్లీట్ చేయండి.

శ్రీ డి.నాగేందర్: I would like to give privilege motion against the V.C. of Osmania University

మేడమ్ స్పీకర్: మీరు పంపించే ప్రివిలేజ్ మోషన్ తప్పకుండా పరిశీలిస్తాను, ఇవ్వండి.

(శ్రీ డి.నాగేందర్ ప్రివిలేజ్ మోషన్‌కు సంబంధించిన కొన్ని కాగితాలను గౌ.సభాపతికి అందచేయడం జరిగింది)

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ నంబర్ 663

డా.ఎం .వి.మైసూరారెడ్డి: మేడమ్ ఈ క్వశ్చన్‌ను తీసుకోబోయే ముందు ప్రొసీజర్ గురించి మాట్లాడుతాను. ఈ క్వశ్చన్‌కు సంబంధించి మేము కూడ ఆధునిక జైళ్ల సముదాయాల నిర్మాణం గురించి ఇచ్చాం .అయితే మా పేర్లు ఎక్కడా యాడ్ చేయలేదు. ఒకవేళ మేము అడిగాలనుకొంటే, సింగిల్ సప్లిమెంటరీ అంటారు.

మేడమ్ స్పీకర్: ఏమి చేయమంటారు?

డా.ఎం .వి.మైసూరారెడ్డి: మీరు కంట్రోలు చేయాలి మేడమ్. మీరు సబ్జెకుకు ప్రాధాన్యత ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్: ఒకవేళ సభ్యులందరూ కావాలంటే, ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేస్తాను.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: పోస్ట్‌పోన్ కావాలని అడగడం లేదు. ప్రతి రోజూ ఇట్లాగే జరుగుతున్నది. మీరు టైమ్ లిమిట్ పెట్టాలి. ప్రశ్నలకు సంబంధం లేని అనుబంధ ప్రశ్నలు అడుగుతున్నారు. మీరు అలౌ చేస్తున్నారు.

మేడమ్ స్పీకర్: ఎవరు రేయిజ్ చేశారో చెప్పండి

డా.ఎం .వి .మైసూరారెడ్డి: అనుబంధ ప్రశ్నలు వేసేటప్పుడు, ఆ ప్రశ్నకు సంబంధించినదై ఉండాలి. మీరు కంట్రోల్ చేయాలి, లేకపోతే కన్సర్న్డ్ మినిస్టర్ కంట్రోల్ చేయాలి.

## ఆధునిక జైలు సముదాయాల నిర్మాణం

ప్రశ్న నంబరు176 (663)

శ్రీ డి.ఉమామహేశ్వరరావు, శ్రీ కె కోటేశ్వరరావు: గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) హైదరాబాద్ నగరంలోని ముషీరాబాదులో, విశాఖపట్టణంలో సెంట్రల్ ఉన్న జైళ్లు భూములను విక్రయించాలని ప్రభుత్వం భావిస్తున్న మాట వాస్తవమేనా?
(బి) ఈ భూములను విక్రయించగా వచ్చే సైకాన్ని నగరం వెలుపల ఆధునిక జైళ్ల భవన సముదాయాలను నిర్మించేందుకు వినియోగిస్తారా?
(సి) రాష్ట్రంలోని చాలా జైళ్లు కిక్కిరిసి పోయిన మాట కూడ వాస్తవమేనా?
(డి) అయితే రాష్ట్రంలోని జైళ్ల పరిస్థితులను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్య ఏమిటి?

హోంశాఖ మంత్రి (శ్రీ టి.దేవేందర్‌గౌడ్):

(ఎ, బి) అవునండీ
(సి, డి) రాష్ట్రంలోని కొన్ని జైళ్లు కిక్కిరిసి పోయిన మాట వాస్తవమే. 1996-97 నుండి 1999-2000 వరకు గల మధ్య కాలంలో జైళ్ల మరమ్మతులు నవీకరణ, వాటిలోని పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగు పరచడం కోసం 10వ ఆర్థిక సంఘం క్రింద రూ.411 లక్షల మొత్తాన్ని జైళ్ల శాఖకు కేటాయించడం జరిగింది.

శ్రీ డి.ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కారాగారాలలో ఎంతమంది అండర్‌ట్రెయిల్స్ ఉన్నారు? మీర్ మహమ్మద్ వర్సెస్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసు విషయంలో రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన ఆదేశాలను, గైడ్‌లైన్స్‌ను ఇచ్చింది. దాని తరువాత ఎంత మంది ఖైదీలను విడుదల చేయబోతున్నారు? డా.బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీకి సంబంధించి స్టడీ సెంటర్స్ ప్రస్తుతం ఎన్ని సెంట్రల్ జైళ్లల్లో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఏర్పాటు చేయాలనుకొంటున్నారు? ఓపెన్ జైళ్లను రాష్ట్రంలోని అన్ని జైళ్లల్లో ఏర్పాటు చేయబోతున్నారా? అదే విధంగా యోగ, మెడిటేషన్‌ల్లో ప్రిజనర్స్‌కు శిక్షణ ఇచ్చేందుకు ఏదైన ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? జైళ్ల ఆధునీకరణకు మీరు ఏదైన ఒక స్పెషల్ బోర్డును ఏర్పాటు చేస్తారా?

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మొత్తం అన్ని జైళ్లల్లో 13594 మంది ప్రిజనర్స్ ఉన్నారు . డెట్యూన్స్ కానివ్వండి, రిమాండ్ ప్రీజనర్స్ కానివ్వండి దీంట్లో 12,878 మంది పురుషులు కాగా, 716 మంది మహిళా ఖైదీలున్నారు. ప్రస్తుతం రెండు ఓపెన్ జైళ్లుఉన్నాయి . అంబేద్కర్ యూనివర్సిటీ క్లాసెస్ గురించి వారు అడిగారు. మూడు జైళ్లల్లో ఉన్నాయి. ఇంకా ఫర్దర్ గా ఆ ఫెసిలిటీస్ కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంది . అదే విధంగా ప్రిజనర్స్ డెవలప్‌మెంట్ బోర్డును తీసుకొనిరావాలనే ఆలోచన ఉంది, అది ప్రస్తుతం ప్రభుత్వ కన్సిడరేషన్‌లో ఉంది. దానికి సంబంధించి బిల్లును ఈ సెషన్‌లోనే తీసుకొనిరావాలని ప్రయత్నం చేశాం . అయితే కొన్ని కారణాల వల్ల తేలేకపోయాం . తొందరలోనే ఒక చట్టాన్ని చేయాలనుకొంటున్నాం .ఈ బోర్డు ఏర్పాటు అయ్యాక జైళ్లకు సంబంధించి అనేక సంస్కరణలు ముఖ్యంగా ప్రిజన్స్‌ను రిఫర్‌మేటివ్ సెంటర్స్‌గా తీర్చిదిద్దాలని చాల ప్రయత్నం చేస్తున్నాం . కాబట్టి బోర్డు ఏర్పాటు కాగానే చాల మార్పులు తీసుకొనివస్తాం .

# ప్రభుత్వ రంగ సంస్థల పునర్వ్యవస్థీకరణ

LAQ No.177(1116)

Sri K.Haribabu and, Sri N.Indra Sena Reddy: Will the Chief Minister be pleased to state:

(a) Whether there is any proposal with theGovernment to entrust the restructuring processes of Public Secstor Undertakings to Foreign Firms; and

(b) If so, the details thereof?

Deputising the Chief Minister Minister for Finance & Legislative Affairs(Sri Y.Ramakrishnudu):

(a) No, Sir,

(b) Does not arise.

శ్రీ కె.హరిబాబు: అధ్యక్షా, ఈ రోజున ప్రభుత్వరంగ సంస్థలు నష్టాల ఊబిలోకి కూరుకొనిపోయిన మాట మనందరకీ తెలిసిందే. ఈ నష్టాల్లో కూరుకొనిపోయిన ప్రభుత్వరంగ సంస్థలను పునర్వ్యవస్థీకరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా, లేదా? ఉండినట్లయితే, విదేశీ సంస్థలకు అప్పగించే ప్రతిపాదన లేదన్నారు. కనీసం స్వదేశీ సంస్థలతోనైన పునర్వ్యవస్థీకరించే ఆలోచన చేస్తారా? రెండవ ప్రశ్న, ఈ ప్రభుత్వ రంగ సంస్థలయొక్క యాన్యువల్ రిపోర్ట్సు శాసనసభకు సమర్పిస్తారు. అవన్నీ కూడ ఎప్పుడో 1992-93 సంవత్సరాల నాటి లెక్కల్ని శాసనసభకు సమర్పిస్తున్నారు. అంటే ఈ ప్రభుత్వ రంగ సంస్థలయొక్క లెక్కల నిర్వహణ గాని, ఆడిటింగ్ వ్యవస్థ కాని ప్రభుత్వం సరైనటువంటి పద్ధతిలో నిర్వహించబడటం లేదని స్పష్టమవుతున్నది. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కంపెనీస్ యాక్ట్ క్రింద రిజిస్టర్ కాబడతాయి. ప్రతి కంపెనీ మార్చి 31 వతేదీనాటికి లెక్కలు పూర్తి చేసి, సెప్టెంబరు 30 నాటికి జనరల్ బాడీ మీటింగ్ కండక్టు చేసి, దానిని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కి సమర్పించాలి. అటువంటి కఠినమైన నిబంధనలున్నప్పటికీ ఈ ప్రభుత్వ రంగ సంస్థల లెక్కల్ని ఆడిటింగ్ చేయడం లేదు. కాబట్టి అటువంటి ప్రభుత్వ రంగ సంస్థల మీద మీరు తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు మూడు ప్రశ్నలడిగారు. మొదటగా పునర్వ్యవస్థీకరణ గురించి అడిగారు. మనకు ఉన్న పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ అన్నీ కూడ, అందులో కొన్ని పనిచేస్తున్నవి, కొన్ని పనిచేయనవి, కొన్ని పనిచేయలేనివి అని క్యాటగిరైజ చేయడం జరిగింది. దీని మీద క్యాబినెట్ సబ్ కమిటీ ఒకదానిని వేశాం . ఆ కమిటీ వీటిని స్టడీ చేస్తున్నది. ఇప్పటికే కొన్ని సంస్థల కు సంబంధించి స్టడీ పూర్తి చేయడం జరిగింది. అంతేకాకుండా క్యాబినెట్ సబ్ కమిటీ స్టడీ చేశాక క్యాబినెట్‌కు రికమెండేషన్స్ ఇస్తుంది, క్యాబినెట్ వాటి తాలూకు రికమెండేషన్స్ ఎగ్జామిన్ చేశాక కొన్నింటిని ప్రయివైటైజ్ చేయడం, కొన్నింటిని లీజుకు ఇవ్వడం, ఒకవేళ సర్వీస్ ఆర్గనైజేషన్స్ అయితే, వాటిని కంటిన్యూ చేసే విధంగా ప్రభుత్వం చేయగల్గిందంతా

చేయడం జరుగుతుంది . లేకపోతే ప్రయివేట్ సంస్థల ద్వారా వాటిని కంటిన్యూ చేసేటట్లుగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రెండవ ప్రశ్న యాన్యువల్ రిపోర్ట్స్‌కు సంబంధించినది. కంపెనీస్ యాక్ట్ ప్రకారం Annual Report of every Public Enterprise has to be placed before this House.అందుచేత, we are taking all necessary steps in this regard. But so far as the auditing is concerned, what the Hon'ble Member told is hundred per cent correct.అయితే ఆ సంస్థలో ఆడిటింగ్ పూర్తి అవుతున్నది కాని రిపోర్టులను మాత్రం హౌజ్‌లో పెట్టడంలో డిలే అవుతున్నది. వారు చెప్పినట్లుగా ఇంచుమించు అయిదారు సంవత్సరాల క్రిందటి రిపోర్టును హౌజ్‌కు సమర్పిస్తున్నారు. But hereafter, we will see that audited reports are placed before the Houese as per the time schedule. అదే విధంగా, ఆడిట్ సక్రమంగా జరగడం లేదు, ఇన్ టైమ్‌లో జరగడం లేదన్నారు. అయితే ఆడిటింగ్ ఏ సంవత్సరానికి ఆ సంవత్సరమే జరుగుతుంటుది . కాని the problem is with regard to placing before the House. దాని గురించి we will take all necessary steps.

ఉ.9.40

## భద్రాచలం దేవాలయం క్రిందగల దేవదాయ భూములను విక్రయించు ప్రతిపాదన

ప్రశ్న నెంబరు 178(1253)

సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి, డి.శివరాం, జి.బుచ్చయ్యచౌధరీ, జి.నగేష్ : గౌరవనీయులైన దేవాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) భద్రాచలం దేవాలయం క్రింద ఉన్న దేవాదాయ భూములను అమ్మి వేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

(బి) 900 ఎకరాలకు పైగా ఉన్న భూమికి ఎనిమిది నుండి తొమ్మిది కోట్ల రూపాయలు వస్తాయని ఆశించిన మాట కూడా వాస్తమేనా?

(సి) రాష్ట్రంలోని ఇతర దేవాలయాలకు చెందిన భూములను అమ్మివేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

దేవాదాయాశాఖ మంత్రి (శ్రీ డి.శివరామరాజు):

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(సి) లేదండీ. 1987 దేవాదాయ చట్టం (1987 లో 30వ చట్టం)లోని 80వ విభాగం క్రింద, దేవాలయ, ఉత్తమ ప్రయోజనం దృష్ట్యా భూముల అమ్మకాలను సాధారణంగా అనుమతించడం జరుగుతుంది.

డా.డి.శివరాం: అధ్యక్షా, మంత్రిగారు చెపుతున్న సమాధానం చాల తమాషాగా ఉంది. భద్రాచలం రామాలయానికి చెందిన భూములన్నీ అన్యాక్రాంతం అయ్యాయి, చాల భూములు రైతుల ఆధీనంలో ఉన్న మాట వాస్తవం . ఆ భూములన్నీ దేవాలయానికి చెందినవే అని కోర్టు కూడ ఇటీవల టెంపుల్‌కు ఫేవర్‌గా జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. నేను మీ ద్వారా వేసే ప్రశ్న ఏమిటంటే, ఆ ల్యాండ్స్ అన్నీ టెంపుల్ స్వాధీనంలోకి వచ్చాయా? రాకపోయినట్లయితే, మీరు తీసుకొంటున్న చర్య ఏమిటి? అదే విధంగా ఆ భూములను 50,60 సంవత్సరాలుగా సాగుచేసుకొంటున్నారు కాబట్టి, వారికి ఆల్టర్‌నేటివ్‌గా ఏమి చేస్తారు?

మూడవది, మంత్రిగారు ఈ ప్రశ్నకు తావు లేదు, లేదు అని సమాధానం చెప్పకుండా మీరు ఏమి యాక్షన్ తీసుకోబోతున్నారో స్పెసిఫిక్‌గా చెప్పాలి. భద్రాచలంలోనేకాకుండా, మా కందుకూరు, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో కూడ దేవలయాలకు చెందిన పొలాల్ని, భూముల్ని, భవనాల్ని, సత్రాల్ని ఈ రోజు బయట వ్యక్తులు ఆక్యుప్ చేసి ఉంటున్నారు. మా కందుకూరులో ఒక దేవాలయానకి చెందిన సత్రం ఉంది, అయితే దానిని మా తాతలే దానం చేశారని చెప్పి, ఇప్పుడు కొంత మంది ఆక్యుపై చేశారు. ఈ విధంగా అనేక చోట్ల ఆక్యుపై చేసి అమ్ముకోవడానికి ప్రయత్నం చేస్తున్న మాట వాస్తవమేనా? ఇటువంటి భవనాలను, సత్రాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనేందుకు ఎటువంటి చర్యలు తీసుకొంటున్నది? సరైన ఆన్సర్ ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.శివరామరాజు: మేడమ్ స్పీకర్, రాష్ట్రంలోని 10 ప్రధాన దేవాలయాల్లో భద్రాచలం ఒకటి. ఈ దేవస్థానానికి ఉన్న ఆస్థి 163 ఎకరాలు మాత్రమే. దానికి వచ్చే ఆదాయం 95 వేల రూపాయలు. 1887 లో సోమరాజు పురుషోత్తమ దాసు అనే ఒక మహానుభావుడు 917 ఎకరాల్ని భద్రాచలం దేవస్థానానికి దానం చేశాడు. అది 1912 వరకు శిస్తు కట్టని కారణంగా అప్పటి నిజాం ప్రభువు 1912లో అబ్దుల్ హుస్సేన్‌గారికి పట్టా ఇవ్వడం జరిగింది . ఆయన చనిపోయిన తరువాత ఆయన భార్య ఫాతిమా బేగం 1938లో రామచంద్రయ్య, వెంకటరత్నంలు అనే వారికి అమ్మడం జరిగింది. ఆ తరువాత 1940లో ఈ భూములు అన్యాక్రాంతమై, 917 ఎకరాల్ని ఆక్రమించడం జరిగింది . ఆ ఆక్రమణదారుల్ని తొలగించడానికి ప్రయత్నం చేయగా, వారు కోర్టుకు వెళ్లారు. 1950లో కోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. 1957 వరకు వాటిని స్వాధీనపరచుకోలేకపోయాం . 1957లో ఒక నిర్ణయానికి రావడం జరిగింది, దేవస్థానానికి చెందినటువంటి భూములకు గాను కేవలం 246 రూ లు దేవస్థానానికి కట్టమని చెప్పడం జరిగింది. ఆక్రమణదారులు దానిని కూడ కట్టలేదు. 1960లో ఒక ఇ.ఓను కొత్తగా అపాయింట్ చేశారు. ఆయన ఎకరానికి మూడు రూ లు చొప్పున కట్టమని రైతులకు నోటీసు ఇచ్చాడు. ఆ మూడు రూ .లు కూడ కట్టలేదు. కట్టకపోతే, 1971లో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ లో క్రిమినల్ కేసు దాఖలు చేయడం జరిగింది . 1972లో కేవలం 5125 రూ లు కట్టి భూమిని టెంపుల్‌కు స్వాధీనపరచమన్నారు. 1973లో కూడ స్వాధీనపరచకపోతే, డెప్యూటీ కమీషనర్ స్వాధీనపరచుకోవడానికి నోటీసులు ఇచ్చారు .హైకోర్టు డి.సి.ఆర్డర్ ను సస్పెండ్ చేశారు. 1976లో వాళ్లు ఫుల్ బెంచ్‌కు వెళ్లారు మీరు కాంపిటేటివ్ అథారిటీతో తేల్చుకోండని డిపార్టుమెంట్‌కు ఫేవర్‌గా జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది. ఆ తీర్పు అనంతరం 1984లో సెటిల్‌మెంట్ ఆఫీసర్ దేవస్థానానికి పట్టాలిచ్చారు. ఆ సెటిల్‌మెంట్ ఆఫీసర్ ఇచ్చిన పట్టాలు చెల్లవని, 1992లో డైరక్టర్ ఆఫ్ సెటిల్‌మెంట్‌కు అప్పీల్ చేశారు . ఆయన కూడ కొట్టేశారు. మరల కమీషనర్‌కు అప్పీల్ చేసుకున్నారు. ఆయన కూడ 1994 లో దేవస్థానానికి ఫేవర్‌గా ఆర్డర్ ఇచ్చారు. మరల కోర్టుకు వెళ్లారు. కోర్టుకు వెళ్లి రిట్ వేస్తే, ఆ రిట్‌ను కూడ కొట్టివేశారు. ఆ రిట్ మీద అప్పీల్‌కు వెళ్లితే, మరల ఫుల్ బెంచ్ 1998లో జడ్జిమెంట్ ఇవ్వడం, దానితో డి.సి. 1999లో నోటీసులు ఇవ్వడం జరిగింది . 99లో నోటీసులు ఇచ్చిన తరువాత నేను స్వయంగా ఆ ప్రాంతానికి వెళ్లి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి, ఆఫీసర్స్‌తో మీటింగ్ పెట్టాను. నేను వారితో చెప్పాను ఇది దేవస్థానానికి చెందిన భూమి, మీకు హక్కు లేదు అని అంటే వాళ్లు వాలంటరీగా భూములు ఇవ్వడానికి ముందుకు రావడం జరిగింది. దాని ప్రకారం ఇప్పుడు మేము చర్య తీసుకోబోతున్నాం . అశోక్‌గజపతిరాజుగారు, రామకృష్ణుడుగారు తో కూడ ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది.ఎ. ఆ కమిటీ కూడ న్యాయ కోవిదులతో సంప్రదించిన మీదటనే దీనిని సెటిల్ చేస్తాం . అయితే ఇదాంతా షెడ్యూల్ ఏరియా కాబట్టి ఎవరూ కొనడానికి అవకాశం లేదు . కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని మేము తప్పనిసరిగా న్యాయంచేస్తామని మనవి చేసుకొంటున్నాను. ఈ లోపల 1998లో ఆ కమీషనర్‌గారు పొగాకు బోర్డుకు ఎకరం లక్ష రూపాయల చొప్పున నాలుగున్నర ఎకరాలని అమ్మడం జరిగింది...

శ్రీ జె.సిదివాకర్‌రెడ్డి: అమ్మా, ఇక ఎండోమెంట్స్‌కు సంబంధించిన డిమాండ్స్ పాస్ చేసుకొంటే సరిపోతుంది వాళ్లు చాల డిటేల్‌గా చెప్పారు.

శ్రీ డి.శివరామరాజు: వద్దంటే మానేస్తాను. శివరాంగారు భద్రాచలం ల్యాండ్స్ గురించి అడిగారు కాబట్టి మొత్తం చెపుతున్నాను.

మేడమ్ స్పీకర్: సభ్యులు బహుశా పూర్తిగా సాటిసిఫై అయి ఉంటారు.

ఉ.9.50

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- మేడమ్ స్పీకర్, మన హౌసులో కొన్ని సాంప్రదాయాలున్నాయి. ఎవరైనా సభ్యులు ఏదైనా ప్రశ్న వేసినపుడు దానికి స్టాటిస్టికల్ వివరాలుంటే వాటిని టేబుల్ మీద సబ్మిట్ చేయడం జరుగుతుంది. అందరికీ ఇస్తారు. 'లెంగ్దీ స్టేట్మెంట్సు ' అయితే అవి కూడా సబ్మిట్ చేస్తారు గాని ఈ రకంగా చెప్పి, హౌసు టైము హరించడం పద్ధతి కాదు. ఛైర్‌లో ఉన్న తమరు మంత్రులకు ఆర్డరు వేసి, ఈ రకంగా చేయాలని చెప్పండి. లేకపోతే మేమేదో కోఆపరేట్ చేయడం లేదని పదే పదే అనడం, మేము ఉపోద్ఘాతం చెప్పామనడం జరుగుతుంది.

శ్రీ డి. శివరామరాజు :- సప్లిమెంటరీ సమాధానాలు టేబుల్ మీద పెట్టడానికి అవకాశం లేదు. నాకు 20 సంవత్సరాల అనుభవం ఉంది. ఆన్సర్ పెడతాము. సప్లిమెంటరీ వివరాలు అడిగేరు, రాష్ట్రంలో ఉన్న దేవాలయాల ఆస్తిపాస్తులు గురించి. దానికి సమాధానం అక్కరలేదా? Once the question is raised in the House, it becomes the property of the House. ప్రశ్నకు సమాధానం చెప్పనక్కర్లేదా? రాజమండ్రి గురించి, ఇతర దేవాలయాల గురించి అడిగేరు. దేవాలయాలకు లాభం ఉంటేనే భూముల అమ్మకం గురించి చర్య తీసుకుంటాము. నష్టం వచ్చే పద్ధతులలో చేయము. అన్యాక్రాంతం అయ్యే ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా న్యాయపరంగా చర్యలు తీసుకుంటాము.

MADAM SPEAKER : Question No.1356 is postponed at the request of the Member.

## డ్రైవింగ్ లైసెన్సు పొందుటకు కనీస విద్యార్హతలు

ప్రశ్న నెం. 180(1184)

సర్వశ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ,(సోంపేట), కె. అచ్చన్నాయుడు,(హరిశ్చంద్రాపురం), చల్లా రామకృష్ణారెడ్డి.(కోయిలకుంట్ల) గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. రాష్ట్రంలో డ్రైవింగు లైసెన్సును పొందడానికి కనీస విద్యార్హతలు నిర్ణయించలేదన్న విషయం వాస్తవమేనా?

బి. అయితే, డ్రైవింగు లైసెన్సును పొందడానికి కనీస విద్యార్హతలు నిర్ణయించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

సి. ప్రతి జిల్లాలో డ్రైవింగు స్కూలును ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

డి. అయినచో, అందుకు సంబంధించిన వివరము లెవ్వి?

రవాణా శాఖ మంత్రి (శ్రీ బి.వి. మోహనరెడ్డి ):-

ఎ. అవునండీ.
బి. లేదండీ.
సి. లేదండీ.
డి. ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు :- అధ్యక్షా, డ్రైవింగు లైసెన్సు పొందడానికి కనీస విద్యార్హతలు లేకపోవడం వల్ల అవగాహనా లోపం వల్ల ట్రాఫిక్ నిబంధనలు సరిగా పాటించకపోవడం వల్ల ఎక్కువ యాక్సిడెంట్సు జరుగుతున్నాయి. ఎక్కువగా లారీలలో వెళ్లి, అమాయక ప్రజలు యాక్సిడెంట్సులో చనిపోతున్నారు. అయితే మంత్రి గారు సమాధానంలో ఈ లైసెన్సు పొందడానికి విద్యార్హతలు అవసరం లేదని చెప్పారు. ఇకనైనా మంత్రి గారు చొరవ తీసుకుని, ట్రాఫిక్ నియమనిబంధనలను తెలుసుకోవడం కోసం కనీసమైన విద్యార్హతలను పెడితే బాగుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి.వి. మోహనరెడ్డి :- అధ్యక్షా, మోటారు వెహికిల్ యాక్టు కేంద్రప్రభుత్వం వారిది. వారు చెప్పినట్లు కనీస విద్యార్హతలు ఉండాలని ఆ యాక్టులో ఎక్కడా లేదు. గౌరవ సభ్యులు అడిగేరు కనుక ఒక ప్రపోజల్ కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుంది.

## సిమెంటు కంపెనీల నుండి మైనింగ్ సెస్సు వసూలు

ప్రశ్న నెం . 79(350 Q)

✓ సర్వశ్రీ వై.ఎస్. రాజశేఖరరెడ్డి,(పులివెందుల), డి. జగన్మోహనరావు, కె.ఆర్. సురేష్‌రెడ్డి, (బాలకొండ), కన్నా లక్ష్మీనారాయణ, టి. జీవన్‌రెడ్డి,(జగిత్యాల), డి.ఎస్. రెడ్యానాయక్,(డోర్నకల్), కె.పి. కొండారెడ్డి,(మార్కాపూర్), బసవరాజు సారయ్య.(వరంగల్): గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. జంట నగరాలలోని బస్‌బేలను ఆటో రిక్షాలు, అమ్మకందారులు ఆక్రమించుకోవడం వల్ల వృద్ధులు, మహిళలు, పిల్లలకు అనేక ఇబ్బందులు కలుగుతున్న విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగు డైరెక్టరుకు తెలుసా?

బి. బస్సులు ఆగేందుకు ప్రత్యేకించిన ప్రదేశాలలో సిబ్బంది బస్సులను ఆపడం లేదనే విషయం కూడా మేనేజింగు డైరెక్టరుకు తెలుసా? ప్రయాణీకులకు అసౌకర్యం కలిగిస్తూ ఫ్రీక్వెన్సీని కూడా పాటించని విషయం కూడా నిజమేనా?

సి. వీటన్నింటి మూలంగా ప్రయాణీకులు పబ్లిక్ రంగం రవాణా వైపు మళ్లుతున్నారనే విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు తెలుసా?

డి. అయితే, ప్రత్యేకించిన పాయింట్లలో బస్సులను ఆపేందుకు, బస్సు బే లను క్లియర్ చేసేందుకు తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ బి.వి. మోహనరెడ్డి):-**

ఎ. అవునండీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు ఆగేందుకోసం జంటనగరాలలో ప్రత్యేకించిన కొన్ని ప్రదేశాలను ఆటో రిక్షాలు, అమ్మకందారులు అనధీకృతంగా ఆక్రమించుకుంటున్నారు. ఫలితంగా ప్రయాణీకులకు అసౌకర్యం కలుగుతున్నది.

బి. నుండి డి.
ఒక వివరణను సభా సమక్షంలో ఉంచడమయినది.(అనుబంధము-1)

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, హైదరాబాదు సిటీ మెగాసిటీ అయినాక సామాన్య ప్రజలకు జనరల్ మోడ్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టు, పబ్లిక్ ట్రాన్సుపోర్టు ఎపిఎస్ఆర్‌టిసి ద్వారా జరుగుతోంది. గతంలో లైట్ రైల్ ట్రాన్స్‌పోర్టు సిస్టం ఎన్విసేజ్ చేశారు. దానిని ఇంతవరకూ గ్రౌండ్ చేయలేదు. The pressure on RTC busses is increasing day by day. సాధారణంగా హైదరాబాదులో ఈ బస్సులు ఆపడానికి 'బే' లను మార్క్ చేసి ఉంచినప్పటికీ బస్సులను అక్కడ ఆపడం లేదు. దానికి ప్రధానమైన కారణాలు లోకల్ ఆటోలు ఆపడం . అంతేకాకుండా ఎక్కువ బసెస్ ఓవర్ క్రౌడెడ్‌గా ఉండటం వల్ల బస్సు స్టాప్పు వదిలి ముందుకు పోతున్నారు. మంత్రి గారిని అడిగేది, ఈ ఎపిఎస్ఆర్టీసీలో రోజుకు ఎంతమంది పాసింజర్సు ప్రయాణం చేస్తున్నారు? ఈ సంఖ్య నెలనెల సంవత్సరం సంవత్సరం ఎంత పెరుగుతోంది? ఈ పెరిగిన డిమాండును ' కోపప్ ' చేయడానికి అదనపు బస్సులను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు? రెండవది, ఈ బస్సు షెల్టర్సులో రిటైరైన స్టాఫ్‌ను డెప్యూట్ చేస్తూ ట్రాఫిక్‌ను రెగ్యులేట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రోజు మీరు కొన్ని సందర్భాలలో చెబుతున్నారు, 'ఆర్టీసీ ఓవర్ స్టాఫ్ ' అని. బస్సు డిపోలలో చాలామంది ఎక్కువ పని లేకుండా కూర్చుంటున్నారు. అటువంటి వారిని ఐడెంటిఫై చేసి, బస్సు స్టాప్స్‌లో పెడితే వారు డ్రైవర్సుతో కోఆర్డినేట్ చేయడానికి సౌకర్యంగా ఉంటుంది.అలాగే బస్సులను స్టాపుల్లో ఆపడానికి పోలీసు అసిస్టెన్సు తీసుకుంటారా?

హైదరాబాదు 'సిటీ ఆఫ్ హిల్స్ '. అనేకచోట్ల అప్స్ అండ్ డౌన్సు ఉన్నాయి. హిల్ ఏరియా ఉంది. ఒక పాత బస్సును గుట్టలున్న ప్రాంతంలో పంపిస్తే ...It is causing lot of inconvenience to the passengers and also to the other vehicular traffic. కాబట్టి ఈ గుట్టలున్న ప్రాంతాలలో కొత్త బస్సులను వేస్తే ట్రాఫిక్ మూవ్‌మెంటు ఇబ్బంది లేకుండా ఉంటుంది. దానికి తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ బి.వి. మోహనరెడ్డి :- అధ్యక్షా, ముందే జవాబులో చెప్పాను. కొన్ని ఏరియాస్‌లో 'బస్సుబే ' లలో బస్సులు ఆగనందువల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి కారణం ఆటోలు, తోపుడు బండ్లు. ఈ ఇన్‌కన్వీనియెన్సును ఒప్పుకుంటున్నాను. దానికి అనేక చర్యలు చేపట్టడం జరిగింది. గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా 'నో పార్కింగ్' అని 500 బోర్డులను ఇప్పటికే ఏర్పాటు చేశాము. పోలీసుల సహకారం తీసుకుంటున్నాము. పెనాల్టీలు వేయడం, ఆటోలు తోపుడు బండ్లు ఆటంకాలు కల్పిస్తే ఫైను వేస్తున్నారు. బస్సు బే లలో ప్రైవేటు ఆటోలు, తోపుడు బండ్లు నిలపకుండా ఉండటానికి, బస్సులు సకాలంలో వచ్చి, సరైన ప్రదేశంలో ఆపడానికి 60 మంది హోం గార్డులను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే పాసింజర్సును గైడ్ చేయడానికి ఆర్టీసీలో రిటైర్ అయిన వారిని ట్రాఫిక్ సూపర్‌వైజర్లుగా వేయడం జరిగింది. వారికి గౌరవ వేతనం మాత్రమే ఇస్తున్నాము తప్ప ఎంప్లాయిమెంటు కాదు. డ్రైవర్సు, కండక్టర్లకు మా ట్రైనింగ్ కళాశాలలో శిక్షణ ఇస్తున్నాము. బస్సు టైము మెయిన్‌టైన్ చేయాలని, పాసింజర్సుకు ఇన్‌కన్వీనియెన్సు కలగకుండా ట్రైనింగు ఇచ్చి, ట్రాఫిక్ పోలీసులతో ట్రైనింగు ఇవ్వడం జరిగింది.

ఉ 10 .00

ఇదే కాకుండా క్విక్ రెస్పాన్సిబిలిటీ పథకాన్ని పెట్టి బస్ బేలలో ఆటంకాలు వుంటే వెంటనే ఆర్ అండ్ బి వారికి ఫోన్ చేస్తే 48 గంటలలో వాటిని తొలగించే కార్య క్రమం చేపట్టడం జరుగుతుంది . ప్రత్యేకించి బస్‌స్టాపులలో కండక్టర్లు, డ్రైవర్లు బస్‌లు ఆపకపోతే వెంటనే డిపో మేనేజరు , వారిని ఆ రూట్లలో విరమింపజేసి బస్‌బేలలో ఆటోలు, తోపుడుబండ్లు లేకుండా వుండేట్లుగాను, ప్రయాణీకులు బస్సులు సక్రమంగా ఎక్కేవిధంగా చర్యతీసుకొనేట్లు వారికి పనిష్‌మెంట్‌గా ఇవ్వడం జరుగుతోంది . ఇది కాక స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆర్ఎం , ట్రాఫిక్ ఇనస్పెక్టరు, ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి ఆటంకం లేకుండా చేయడం జరుగుతోంది . ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో 370 కాలనీలలో బస్‌లు సక్రమంగా నడిచేట్లు చూస్తున్నాము . ఇది కాకుండా సిటి కో ఆర్డినేటర్ కమిటీ వుంది . ఇందులో మునిసిపల్ కమీషనర్, పోలీస్ కమీషనర్, రీజనల్ మేనేజర్ ఆర్‌టిసి, ఎండి మెట్రో వాటర్ వర్క్స్, చీఫ్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీ, ప్రతి గురువారం జంటనగరాలలో తిరిగి ప్రజల సమస్యలు తీర్చడమే కాక ఏదయినా కంప్లయింట్ వచ్చినపుడు యాక్షన్ తీసుకోవడం జరుగుతోంది . ఇంతేకాక ఫేస్ టు ఫేస్ కార్యక్రమంలో ప్రతి బుధవారం సాయంత్రం 6, 7 గంటల మధ్య కంప్లయింట్స్ వస్తే కూడా చర్య తీసుకోవడం జరుగుతోంది .

సురేష్ రెడ్డిగారు అడిగినట్లు సిటీలో 2420 బస్సులను తిప్పుతున్నాము నాలుగు డివిజన్లు 21 డిపోల ద్వారా ప్రతిరోజూ 2420 బస్సులను తిప్పుతున్నాము వీటిపై రు 33,500 ఆదాయం వస్తున్నది, రోజూ 30 లక్షల ప్రయాణీకులను తిప్పడం జరుగుతోంది . ఈ సంవత్సరం ఇంకా 200 బస్సులు తీసుకోవడం జరుగుతుంది కాబట్టి ప్రయాణీకులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండేవిధంగా అన్నిచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

**శ్రీ కె ఆర్ . సురేష్ రెడ్డి** ః అధ్యక్షా, మంత్రిగారు చాలా వివరంగా, సుదీర్ఘంగా సమాధానం చెప్పారు . చాలా సంతోషం . మీరు చెప్పిన దాంట్లో క్లారిటీ రాలేదు ఈరోజు జంటనగరాలలో ప్రయాణీకుల సంఖ్యకు మ్యాచ్ అయేవిధంగా బస్సులు ఉన్నాయా ? ఈ పర్సంటేజి ఏవిధంగా ఉంది ఆటోలు బస్‌స్టాపులలో ఎందుకు ఆగుతున్నాయంటే, మీ చార్జీల కంటే వారి చార్జీలు తక్కువగా వున్నందున ప్రయాణీకులు అటువైపు వెళుతున్నారు . మీరు ఈ కాంపిటీటివ్‌నెస్‌ను తట్టుకోడానికి ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు ?

**శ్రీ బి . వి . మోహన్ రెడ్డి** ః ప్రస్తుతం 2400 బస్సులు నడుపుతున్నాము . ఇవి కాక ఈఇ సంవత్సరం 200 బస్సులు తీసుకొంటున్నాము . ఆటోలు, ఇతర వాహనాలు కొన్నిచోట్ల వున్నా కూడా చాలావరకు తగ్గింది . దీనిమీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది .

SRI ASADUDDIN OWAISI; Madam Speaker, I want to pose only two questions to the Hon'ble Minister to which I hope he will give brief answer. Sir, my first point is that the RTC buses are not stopping at their respective bus stops. The drivers are stopping wherever they want, either in the middle of the road or at a considerable distance from the bus stop, with the result, there has been heavy increase in the number of accidents. What measures the Government are planning to initiate to curtail such incidents in future?

Sir, my second point is, there are no busshelters in the Charminar area, despite the fact that the people have submitted many representations. Nearly 10,000 people daily travel from this area and they are facing lot of hardships due to lack of bus shelters in the Charminar area.

శ్రీ డి . ఎస్ రెడ్యానాయక్ : అధ్యక్షా, హైదరాబాదు సిటీలో బస్సులు తక్కువగా ఉండడం వలన బస్‌స్టాపులలో వందలాదిమంది, పిల్లలు, ఆడవారు, మగవారు ఉదయం 9 గంటల నుండీ 10 . 30 వరకు చాలా ఎక్కువగా ఉంటున్నారు . బస్సులు అంతకు ముందు స్టేజి వద్ద ఫుల్ అయి స్టాపులలో ఆపకుండా వెళుతున్నారు .. కనుక ఆ సమయంలో బస్సుల సంఖ్య పెంచుతారా ? ఉదయం 4 గంటల నుండి 6 గంటల వరకు బస్‌స్టాపుల వద్ద బస్సులను ఆపకుండా తీసుకొని పోతున్న సిబ్బందిపై ఎటువంటి చర్యలు తీసుకొంటారు ?

శ్రీ కె . పి . కొండా రెడ్డి : అధ్యక్షా, తెల్లవారుజామున ప్రతిరోజు 4 గంటల నుం డి 6 గంటల వరకు ప్రతిచోటు నుండి ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపకుండా ఇష్టం వచ్చినచోట ఆపుతున్నారు . దీనిపై మంత్రిగారు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ బి . వి . మోహన్ రెడ్డి : బస్‌స్టాపులలో బస్సులు సక్రమంగా ఆపడానికి సంస్థ ఉన్నతాధికారులు అన్నిచర్యలు తీసుకోవడం జరుగుతున్నది . ఇది కాక రిటైర్డ్ ఎంప్లాయీస్‌ను, హోంగార్డులను కూడా నియమించి ఏదయినా కంప్లయింట్ వచ్చినపుడు 45 గంటలలో చర్యలు తీసుకోవడం జరుగుతున్నది . ఈ చర్యల వలన సత్ఫలితాలు వస్తున్నాయి . చార్మినార్ దగ్గర డిపో నిర్మించే విషయంలో స్థలం విషయంలో కొని ఇబ్బందులు కలుగుతున్నాయి . స్థలం దొరికిన వెంటనే కార్పొరేషన్ సహకారంతో కట్టిస్తాము .

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ : అధ్యక్షా, ఈ బస్సులను జాతీయం చేసి వీటి సంఖ్యను 39 నుండి 2640 వరకు పెంచినందుకు చాలా సంతోషం . ఇందులో పనిచేసి రిటైరయిన సిబ్బంది తమకు ఉచితంగా బస్‌పాసు ఇవ్వాలని కోరుతున్నారు . వారు ఎంతో కష్టపడి సంస్థ అభివృద్ధికి దోహదం చేసినవారు . ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న మాదిరిగా ఈ ఆరువేల మందికి ఉచిత ప్రయాణ సౌకర్యం కలిగించే అవకాశం ఉందా ? మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ బి . వి . మోహన్ రెడ్డి : గౌరవసభ్యులు చెప్పిన విషయం పరిశీలించడం జరుగుతుంది .

## ప్రతిభ విద్యార్థి వేతనం పథకం క్రింద విద్యార్థులకు విద్యార్థి వేతనం

**స్వల్పవ్యవధి ప్రశ్న నెం 180 -ఎ (1641 - హెచ్ .)**

శ్రీ కె . అచ్చన్నాయుడు: గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రిది సమాచారం తెలియజేస్తారా ?

ఎ ) ప్రతిభ స్కాలర్‌షిప్ పథకం క్రింద కొద్దిమంది విద్యార్థులకు మాత్రమే స్కాలర్‌షిప్స్ మంజూాయిన మాట నిజమేనా

బి) అయితే, స్కాలర్‌షిప్స్ మంజూరయిన విద్యార్థుల సంఖ్య ఎంత ?

సి) ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులయిన విద్యార్థులందరికీ ఈ సదుపాయాన్ని విస్తరింపజేస్తుందా ?

డి) అయితే, ఎప్పుడు ఈ సదుపాయాన్ని విస్తరింపజేస్తారు ?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ కరణం రామచంద్ర రావు):**

ఎ ) విద్యలో ప్రమాణికతను, శ్రేష్టతను ప్రొత్సహించడం కోసం 7వ తరగతి, 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్లలోనూ సిబిఎస్ఇ, ఇసిఎస్ ఇ లలో సెంట్రల్‌బోర్డు నిర్వహించిన టెన్ ప్లస్ టు ఎగ్జామినేషన్లలోనూ, ఉమ్మడి ప్రవేశ పరీక్షలలోను అత్యున్నత ర్యాంకును సాధించిన విద్యార్థులకు 'ప్రతిభ ' ప థకం క్రింద స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయడమయింది . వీటిని 28.6.1999 తేదీగల ఎంఎస్ నెం 207 జివోలో నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం, మంజూరు చేయడం జరుగుతున్నది .

బి) 1999-2000 సంవత్సరంలో వివిధ కేటగిరీలలో మొత్తం 1981 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడమయింది .

సి) అవునండీ . ఈ విషయంపై మార్గదర్శకాల ప్రకారం మంజూరు చేయడమవుతున్నది ఇందుకు సంబంధించి 28.6.1999 తేదిగల ఎంఎస్ నెం 207 లో ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి .

డి) ప్రతి సంవత్సరం ఉమ్మడి ప్రవేశ పరీక్షలు, అడ్మిషన్ ప్రక్రియ అయిన తర్వాత ఈ స్కాలర్‌షిప్స్‌ను మంజూరు చేయడమవుతుంది .

ఉ.10.10

**శ్రీ కె.అచ్చన్నాయుడు :** అధ్యక్షా, రాష్ట్రంలో విద్యార్థుల యొక్క ప్రతిభను ప్రోత్సహించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రతిభ స్కాలర్‌షిప్' పథకానికి 1999-2000 సపంవత్సరంలో 1981 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. అయితే 1999-2000 సంవత్సరంలో మీరు ఎంపిక చేసిన 1981 మంది విద్యార్థులకు పారితోషికం ఇవ్వని మాట వాస్తవమేనా? ఇవ్వని పక్షంలో వారికి ఎప్పటిలోగా ఈ పారితోషికాన్ని ఇస్తారు?

**శ్రీ నోముల నరసింహయ్య :** అధ్యక్షా, గౌరవ మంత్రిగారు, 'ప్రతిభ వున్న విద్యార్థులకు మాత్రమే మంజూరు చేసిన మాట వాస్తవమేనా' అంటే సంఖ్య గురించి వివరంగా చెప్పలేదు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంతమందికి ఇస్తున్నారు, ఎంతమంది లెఫ్ట్ ఓవర్ అయ్యారు అనేది చెప్పడంలేదు. వారికి పారితోషికం ఇవ్వడంలో ఇంత ఆలస్యం చేయడంవల్ల ప్రతిభను ప్రోత్సహించకపోవడమే కాకుండా వారిని ఇబ్బంది పెట్టే పరిస్థితి కూడా వస్తోంది. సకాలంలో ఇవ్వకపోవడంవల్ల వారికి నష్టం జరుగుతోంది. ఇది ఆలోచించమని మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కరణం రామచంద్ర రావు :** అధ్యక్షా, ప్రతిభ ఆధారంగా ప్రతి క్యాటగిరీలో సంఖ్యను నిర్దేశించడం జరిగింది. దాని ప్రకారంగానే ఇస్తాము. అప్లికేషన్స్ రాకపోవడం అనే సమస్య ఇందులో రాదు. 7 వ తరగతిలో ప్రతి జిల్లాకు 20 మందికి, ఎస్.ఎస్.సి.లో ప్రతి జిల్లాకు 30 మందికి, ఇంటర్మీడియట్‌కు సైన్స్ గ్రూప్‌లో 20 మందికి, హ్యూమానిటీస్‌లో 20 మందికి, ఎంసెట్‌లో 70 మందికి, ఎంసెట్ మెడిసిన్‌లో 30 మందికి, ఎం .బి.ఎ. సెట్‌లో 30 మందికి, ఎం .సి.ఎ. సెట్‌లో 30 మందికి, ఇ-సెట్‌లో 30 మందికి, ఎడ్‌సెట్‌లో 50 మందికి, లాసెట్ క్యాటగిరీ-1 లో 30 మందికి, లాసెట్ క్యాటగిరీ-2 లో 30 మందికి, పి.జి.సెట్‌లో 10 మందికి, సి.ఇ.ఇ.పి. లో 50 మందికి, డైట్‌సెట్‌లో 30 మందికి ---- ఈ విధంగా 2,460 మంది ప్రతిభ కలిగిన విద్యార్థులకు మాత్రమే ఇవ్వడం జరుగుతోంది.

ప్రతిభను మార్కుల ఆధారంగానే నిర్ణయిస్తారు. అదే విధంగా ఆల్ ఇండియా ఎగ్జామినేషన్స్‌లో సిబిఎస్ఇ 10వ తరగతిలో 30 మందికి, ఐ.సి.ఎస్.ఇ. 10వ తరగతిలో 20 మందికి, సి.బి.ఎస్.ఇ. 12వ తరగతిలో 30 మందికి, ఐ.ఎస్.ఇ.12 వ తరగతిలో 20 మందికి, ఐ.ఐ.టి.లో 30 మందికి, ఐ.ఐ.ఐ.టి.లో 10 మందికి, ఎ.ఐ.ఐ.ఎం .ఎస్.లో 10 మందికి -- ఈ విధంగా మొత్తం 3,510 మందికి ఈ ప్రతిభ అవార్డులను ఇవ్వడం జరుగుతోంది. మెరిట్ ఆధారంగానే ఈ అవార్డులను ఇవ్వడం జరుగుతోంది. గౌరవ సభ్యులు అచ్చన్నాయుడుగారు అడిగిన ప్రశ్నకు -- మొట్టమొదటిసారిగా గత సంవత్సరం శాంక్షన్ చేయడం జరిగింది. 1981 మంది విద్యార్థులకు పారితోషికం ఇచ్చే విషయం ఖరారైపోయింది, జి.ఒ.ఎంఎస్. నెం 107, తేది 20-7-2000 ప్రకారం వారికి డబ్బు కూడా రిలీజ్ చేయడం జరిగింది. వేరియస్ ఇంప్లిమెంటింగ్ ఏజన్సీలకు డబ్బులను ఇచ్చాము, వారు ప్రస్తుతం డిస్ట్రిబ్యూషన్‌లో వున్నారు. డిస్ట్రిబ్యూషన్ ఇంకా పూర్తి కాలేదు.

## సభాకార్యక్రమము

MADAM SPEAKER: Now let us go to the Zero Hour.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, జీరో అవర్‌లోకి వెళ్లే ముందు ఒక చిన్న ఇన్‌ఫర్మేషన్ కావాలి. అనంతపురం జిల్లాలో రైతులు తమ పంటలకు 'మోనోక్రోటాఫాస్' కొట్టాలని అంటున్నారు. పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్విరాన్‌మెంటల్ ప్రాబ్లమ్ వస్తుంది, కొట్టవద్దని అంటున్నారు. అది కొంచం ప్రాబ్లమ్‌గా వుందని చెబుతున్నారు. రైతులు అదే కావాలని అంటున్నారు. అందుచేత ప్రభుత్వం ఆఫీసర్స్‌ను పిలిచి, ఇక్కడ లీడర్లను పిలిచి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది కాబట్టి ప్రభుత్వం దాని గురించి చెప్పాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, we have already got information on this. We wanted to interact with the Floor Leaders. I will fix time. Let them know so that there is some interaction and some decision can be arrived at.

మేడమ్ స్పీకర్ : నౌ జీరో అవర్

**(తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం)**

**శ్రీ ఎం .నరసింహులు (ఆలేరు) :** అధ్యక్షా, నిన్న కాంగ్రెస్ సభ్యులు బి.గోవర్ధన రెడ్డిగారు నన్ను ★★** అని సంబోధించారు. అందుచేత దానిపై మాట్లాడేందుకు నాకు పర్మిషన్ ఇవ్వాలి.

**మేడమ్ స్పీకర్ :** నేను రికార్డులను పరిశీలిస్తాను.

**(తిరిగి అంతరాయం)**

నేను చెప్పేది వినండి.

** Expunged as ordered by the Chair.

(ఈ దశలో తెలుగుదేశం సభ్యులు శ్రీ ఎం .నరసింహులు, పి.బాబూ మోహన్, శ్రీ రమేష్ రాథోడ్, శ్రీ మాతంగి నర్సయ్య, శ్రీ పి.డేవిడ్ రాజు, శ్రీ పి.రాములు, శ్రీ జె.బాబాజీరావు, శ్రీ ఎన్.స్వామిదాసు 'వెల్' లోకి వచ్చి 'దళితులపై కాంగ్రెస్ దౌర్జన్యం--నశించాలి' అని నినాదాలు చేసారు)

**శ్రీ ఎం .నరసింహులు :** అధ్యక్షా, వారు ఏ విధంగా అవమాన పరిచారో ఇక్కడున్న అందరికీ తెలుసు. ఇది మొత్తం దళిత జాతినే అవమానపరచిన విషయం, దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం కాబట్టి మాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి, ఆయనపై చర్య తీసుకోండి.

మేడమ్ స్పీకర్ : నేను చెప్పేది వినండి ......... నరసింహులుగారూ నేను చెప్పేది ఒకసారి వినండి....... మీరు మీ మీ సీట్లలో కూర్చోండి. నన్ను చెప్పనివ్వండి. నిన్న రాత్రి 9.30 గంటల వరకు మనం హౌజ్‌లోనే కూర్చున్నాము కదా?

**(తిరిగి అంతరాయం)**

ప్లీజ్, నన్ను చెప్పనివ్వండి.

ఉ.10.20

మేడమ్ స్పీకర్ :- నేను చెప్పింది వినండి. నిన్న మీరేదైతే పాయింట్ రెయిజ్ చేశారో, దాని విషయమై రికార్డులు వెరిఫై చేసి చెపుతాను. నిన్న రాత్రి సభ గం .9.30 ని.ల వరకు జరిగింది. నేడు ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయినప్పటి నుండి ఇక్కడే ఉన్నాము. ఇంతవరకు రికార్డులను పరిశీలించలేదు. నన్ను రికార్డులను పరిశీలించనీయండి. దయచేసి సభ్యులు తమ తమ స్థానాల్లో కుర్చోండి.

(అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి గారు మాకు చాలా సలహాలు ఇస్తుంటారు. మీ గౌరవ సభ్యులకు కూడా సలహాలిస్తే సంతోషిస్తాము. హౌజ్‌ని ఆర్డర్‌లోకి తేవడానికి స్పీకర్ గారితో సహకరిస్తారని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు :- మేము చెప్పేది వినండి. మాకు రెండు నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. రికార్డులు ఎప్పటిలోపు పరిశీలిస్తారో చెప్పండి.

మేడమ్ స్పీకర్ :- నన్ను రికార్డులు వెరిఫై చేయనీయండి. జీరో అవర్ అయిన పిదప నేను వెళ్లి వెరిఫై చేస్తాను. దయచేసి సభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ పి. డేవిడ్‌రాజు(సంతనూతలపాడు):- హౌజ్‌ని అడ్జర్న్ చేయండి. మీరు వెంటనే రికార్డులు పరిశీలించండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- జీరో అవర్ అయిపోయిన తరువాత, నేను వెరిఫై చేస్తాను. దయచేసి మీరందరూ కూర్చోండి. ( విప్స్‌ని ఉద్ధేశించి) వారిని కూర్చోపెట్టండి. మినిస్టర్ ఫర్ లెజిస్లేటీవ్ అఫైర్స్.

(అంతరాయం)

SRI Y.RAMAKRISHNUDU: I appeal to the Hon'ble Members to resume their seats. No, this is not good. No member is supposed to come to the well;. That is very clear.

మేడమ్ స్పీకర్ :- ఇది పద్ధతి కాదు. నన్ను రికార్డులను వెరిఫై చేయనీయండి.

(అంతరాయం)

SRI Y.RAMAKRISHNUDU: I appeal to the Hon'ble Members to resume their seats. No member is supposed to come to the Well. That is very clear. అటువంటిది వస్తే డెఫినెట్‌గా యాక్షన్ తీసుకొంటాము. If any member has got a point, he can raise it from his seat and can insist on it. ఇక్కడ ఉన్నది ఒక సెన్సిటీవ్ ఇష్యూ. పర్సనల్ అలిగేషన్ చేశారని సభ్యులు అంటున్నారు. వారు ఏమి చెపుతారో ఒక్కమారు వినండి. తరువాత we can go to Zero Hour.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- నన్ను రికార్డులు వెరిఫై చేయనీయండి.

శ్రీ జె.సి.దివాకరరెడ్డి :- మీరు వినాలి మేడమ్. ఒక చిన్న సజషన్ ఇస్తాను.

(అంతరాయం)

శ్రీ ఎమ్. నర్సింహులు :- అధ్యక్షా, వారి సాంప్రదాయం చూడండి. నా జీవితంలో నేను ఎవర్ని గురించి మాట్లాడలేదు. ఎవరికీ వ్యతిరేకం కాదు. నేను ఎవర్నీ అనాల్సిన పనిలేదు. ఒక దళితుడిగా 1983వ సంవత్సరం నుండి ఆలేరు నియోజకవర్గం నుండి ఈ సభకి ఎన్నికౌతూ వస్తున్నాను. రాజకీయాలలో అనేక ఆటుపోట్లు వచ్చినా, నేను ఇండిపెండెంట్‌గా కూడా గెలిచాను.

సమాజంలో ఉండే అన్యాయాలను, దుర్మార్గాలను అరికట్టాల్సిన ఈ సభలోనే నన్ను పట్టుకొని ★★** అని అన్నారు. అంటే తెలంగాణా గ్రామాలలో ఉండే దళిత జాతి నేడు ఏ విధమైన పరిస్థితుల్లో ఉందో మీరు అర్థం చేసుకోవాల్సి ఉంది. అంతేకాదు, ఇది నా ఒక్కడికి సంబంధించిన సమస్య కాదు. రెండుకోట్ల మంది దళితుల ఆత్మగౌరవానికి సంబంధించినది. ఈ చట్ట సభలో నన్ను పట్టుకొని, కుల అహంకారముతో, కుల రాజకీయ ముద్రవేసి నన్ను అవమానపరిచారు. రాత్రి నేను నిద్రపోలేదు. నేను నిద్రపోలేదంటే నమ్మండి.

SRI DHARMANA PRASADA RAO: It is a wrong precedent, Madam.

శ్రీ డి. శ్రీనివాస్ :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

(అంతరాయం )

ఉ.10.30

నిజంగా చాలా దురదృష్టకరం . నిన్నటి రోజున ఈ సంఘటన జరిగినపుడు అటువంటి విధంగా మాట్లాడటం మంచిది కాదు. రికార్డ్సు వెరిఫై చేసి అలాంటి పదాలు ఉంటే విత్‌డ్రా చేసుకోవాలి. లెజిస్లేటివ్ మినిస్టరు గారు రూల్సు పాటించే విషయం గురించి చెప్పారు. ఎవరైనా సరే పోడియంలోకి వెడితే యాక్షను తీసుకుంటామన్నారు. ఏ విధంగానో నాకు అర్థం కావడం లేదు. ఇపుడు అవకాశం ఇస్తే 'దళిత' అనే పదాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తూ, కులమతాల పేరుతో అసెంబ్లీలో యిలా మాట్లాడటం సబబా? మీరు చెపుతున్నారు కాబట్టి మీతో ఏకీభవిస్తాను. మీరు కూడా ఒక దళిత సభ్యురాలిగా ఆ ఛైర్‌లో స్పీకరుగా కూర్చున్నారు. మీ యొక్క రూలింగును కూడా వాళ్లు గుర్తించకపోతే ఎలా? మీరు రికార్డులను చూసి దానిపైన యాక్షను తీసుకోండి. మీరు దయచేసి రికార్డులు వెరిఫై చేసి , ఆయన వెంకట రెడ్డిగారిని ★★ అన్న మాటలను కూడా చూసి తప్పు మాటలు అన్నట్లయితే , ఎవరి తప్పు వున్నా వారి మాటలను విత్ డ్రా చేసుకోమనండి

శ్రీ వై.రామకృష్ణుడుః- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పారు. ఇందాక వారు వెల్ లోకి వచ్చినప్పుడు నేను క్యాటగారికల్‌గా ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీస్, ఎవరు వెల్‌లోకి వచ్చినా, వారి మీద తగు చర్యలు తీసుకొనే విధంగా రూల్స్ వున్నాయని చెప్పాను. అదేవిధంగా యిది చాలా సెన్సిటివ్ ఇష్యూ. దీని మీద ఒక సభ్యుడు ఆందోళన చెందుతున్నప్పుడు ఒక నిముషం అతనికి టైము యివ్వడంలో తప్పులేదు. అనేక సందర్భాలలో రాజశేఖర రెడ్డిగారు వారందరూ మాట్లాడుతున్నప్పుడు వెల్‌లో నుంచి తిరిగి బయటకు వెళ్లినప్పుడు వారికి కూడా అవకాశం యివ్వడం జరిగింది. అదేవిధంగా అసలు వెల్‌లోకి రావడం సంప్రదాయం కాదు. కాకపోతే సెన్సిటివ్ యిష్యూమీద సభ్యులు ఆందోళన చెందుతున్నప్పుడు వారికి చెప్పుకునే అవకాశం యివ్వాలి.

మేడమ్ స్పీకర్ ః- రికార్డులన్నీ వెరిఫై చేసి చూసి చెబుతాను.

(అంతరాయం )

---

** Expunged as ordered by the Chair

శ్రీ కె. వెంకట రెడ్డి (నల్గొండ):- నరసింహులు గారు చేసిన వ్యాఖ్యల మీద నేను వివరణ ఇస్తూ ఉంటే, పొరబాటున ఒక మాట అంటే దానిని గురించి రాజీనామా అడిగితే, నన్ను అతను ★★[**] అన్నారు. దాని మీద కూడా రికార్డులు పరిశీలించండి. అతను నన్ను అన్నందుకు క్షమాపణ అడగాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, ఇది చాలా సున్నితమైన సమస్య. ఇక్కడ ఉన్నవాళ్లందరూ దానిని విన్నారు. అది ఎలక్ట్రానిక్ మీడియాలోకి కూడా వెళ్లింది. న్యూస్ పేపర్సులో కూడా వచ్చింది. బహుశా న్యూస్ పేపర్సు చూసిన వాళ్లకు అవగతం అవుతుంది. పెద్దలు మాట్లాడుతూ ఈ 'దళిత' అనే దానిని ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అంత అనుభవం గల వారు ఆ మాట మాట్లాడతారని నేను అనుకోలేదు. ఈ రోజు వరకూ సోషల్‌గా, పొలిటికల్‌గా, ఎకనామికల్‌గా , అన్ని రకాలుగా ఎక్స్‌ప్లాయిట్ చేయబడ్డ దళితులు ఇంకొకర్ని ఎక్స్‌ప్లాయిట్ చేసే పరిస్థితి ఇంతవరకూ రాలేదు. పెద్దలు ఆ మాటలను విత్ డ్రా చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది సున్నితమైన ఇష్యూ. సభ్యుల ఆందోళనను పరిగణనలోకి తీసుకుని, వెంటనే రికార్డులను వెరిఫై చేసి, అందులో ఆ పదం ఉన్నట్లయితే ఏమి చర్యలు తీసుకుంటారో అవి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్:- గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ నా మాటలను వక్రీకరిస్తున్నారు. నేనేమన్నానంటే దళితుల పైన ఎక్స్‌ప్లాయిటేషను జరిగితే I am the first man to fight. ఒక బి.సి.కి చెందిన వ్యక్తిగా నేను కూడా దళితులు కావడాన్ని ఈ విధంగా ఎక్స్‌ప్లాయిట్ చేసి మాట్లాడటం మంచిది కాదు. ఒక దళిత స్పీకరుగా ఉండే మీరు డైరెక్షను ఇచ్చిన తర్వాత రూలింగు ఇచ్చి, రికార్డ్సు వెరిఫై చేసి, యాక్షను తీసుకుంటామన్న తర్వాత ఈ విధంగా మాట్లాడటం మంచిది కాదు.

మేడమ్ స్పీకర్ :- నేను జీరో అవర్ తర్వాత రికార్డ్సును వెరిఫై చేస్తాను.

శ్రీ కడియం శ్రీహరి :- దయచేసి మీరు ముందుగా రికార్డ్సును వెరిఫై చేసి, అందులో ఉన్న విషయాలను తెలుసుకుని, తదుపరి మీ డైరెక్షను ఇవ్వండి. ఎందుకంటే ఇది సున్నితమైన సమస్య. అందరి హృదయాలను గాయపరిచే సమస్య కనుక వెరిఫై చేసిన తర్వాతనే మిగతా ప్రొసీడింగ్సును నడిపించండి. దయచేసి మా ఆవేదనను అర్థం చేసుకోండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, శ్రీహరి గారి మాటలతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. I support totally what Mr.Srihari says. ఇది సున్నితమైన సమస్య. ఒక దళిత సభ్యుడిని మరొక అగ్రవర్ణానికి చెందిన సభ్యుడు [**] ★★ అన్న పదజాలం వాడి ఉండటం ఏ మాత్రం క్షమించడానికి వీలు లేనిది. తప్పనిసరిగా క్షమాపణ చెప్పుకోవాల్సిన అవసరం నూటికి నూరు పాళ్లూ ఉంది. ఇందులో ఎటువంటి తేడా లేదు. శ్రీహరి చెప్పిన దానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మీరు హౌసును అడ్జర్న్ చేసి, ఎవరినీ అవమాన పరచకుండా తప్పనిసరిగా దానికి ఎవరు కారణమో వారిని క్షమాపణ చెప్పే కార్యక్రమం ఖచ్చితంగా ఉండాలి. ఒకవేళ గౌరవ సభ్యులు ఆ మాటలు అని వుంటే తప్పనిసరిగా చర్య తీసుకోవాలి. దానితోబాటు వెంకటరెడ్డి గారు చెప్పినట్లు ఆయనను నరసింహులుగారు [**] ★★ అన్న పదాలు వుంటే వాటిని కూడా చూడండి . హౌస్‌ను అడ్జర్న్ చేసి రికార్డులను వెరిఫై చేసి చెప్పండి.
ఉ.10.40

[**] Expunged as ordered by the Chair
[**]
[**] Expunged as oredered by the Chair

హౌస్ అడ్జరన్ చేయండి. ఇది సెన్సిటివ్ సమస్య. మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు .We will totally co-operate with you. Please adjourn the House and settle the issue.

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఇది సున్నితమైన సమస్య. ఒకరు అన్నారని ఒకరు అనలేదని సభ్యులు అపోహలో ఉన్నారు. వాళ్లు ఇది అన్నారని, వీళ్లు ఇది అన్నారని, వీటికి ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం ఉన్నది. మనం, మనయొక్క సభా కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవలసిన అవసరం ఉన్నది. నరసింహులు గారు, గోవర్ధనరెడ్డిగారు, వెంకటరెడ్డిగారు ఇంకా ఎవరైనా సభ్యులు ఉన్నట్లయితే మీ చాంబర్సులోకి పిలవండి దానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ మీడియా రికార్డ్సు తెప్పించి చూసి ఆ తరువాత హౌస్‌లోకి రండి. ఈ లోపల ప్యానల్ చైర్మన్ కూర్చోపెట్టి మిగతా కార్యక్రమాలు కొనసాగించాలని నా అభిప్రాయం .

శ్రీ వై . రామకృష్ణుడు:అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు సజెస్టు చేశారు. ఇది చాలా సున్నితమైన సమస్య. దీనికి వెంటనే ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం ఉన్నది. We should not spend to some other line. ఇటువంటి సందర్భంలో ఎప్పుడు రెండు ఆప్షన్సు ఉంటాయి. తమరు ఎవరినన్నా ప్యానల్ చైర్మన్ కూర్చోపెట్టి మీరు, మిగతా లీడర్సు అందరిని పిలిపించి వెరిఫై చేసి వచ్చిన వెంటనే దానిని పరిష్కరించవచ్చు. గౌరవ సభ్యులు ప్రతిపక్ష నాయకులు చెప్పినట్టు హౌస్‌ని 10 నిముషాలు అడ్జరన్ చేసి, ఆ ప్రకారం చేయవచ్చు. It is left to the Chair.

( శ్రీ పి. రాములు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## జీరో అవర్

డా. వై .ఎస్ .రాజశేఖరరెడ్డి:అధ్యక్షా, కార్మిక, ఉపాధి కల్పనా శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను.

చైర్మన్: అందరు వినండి. జీరో అవర్ తరువాత నిర్ణయం తీసుకుంటామని స్పీకర్ చెప్పడం జరిగింది. ముందర జిరో అవర్ కానీయండి.

డా.వై.ఎస్ .రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఆంధ్ర జ్యోతి దిన పత్రికలో గత 3 సంవత్సరాలుగా సిబ్బందికి సక్రమంగా జీతాలు చెల్లించడం లేదు. దీనికి సంబంధించి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పనా శాఖా మంత్రి, ముఖ్య కార్యదర్శి, జాయింటు కమీషనర్‌లతో రెండు మీటింగ్స్ ఏర్పాటు చేయించారు. జాయింటు కమీషనర్, యాజమాన్యాలతో 4 సార్లు మీటింగ్సు ఏర్పాటు చేయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వటైజ్‌మెంట్సుకు సంబంధించి ఆంధ్ర జ్యోతి మేనేజ్‌మెంటుకు ఇవ్వవలసిన కొన్ని కోట్ల రూపాయలు బకాయిలు ఇవ్వకపోవడంవల్ల వారి జీతాలు చెల్లించడం లేదు. మంత్రిగారు తమ గుడ్ ఆఫీసెస్ ప్రభుత్వంలో ఉపయోగించి ఆంధ్రజ్యోతి మేనేజమెంటుకు రావలసిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పించి ఉద్యోగస్థులకు జీతాలు ఇప్పించే ఏర్పాటు చేయించవలసిన అవసరం చాలా వుంది. 5 నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదు. ఇంతకు ముందే మినహాయించిన ఎల్‌ఐసి ప్రిమియం కూడా గడచిన 3 1/2 సంవత్సరాల నుంచి కట్టడంలేదు. ఎల్ .ఐ.సి .లు అన్నీ ల్యాప్స్ అయిపోయినాయి. 1998 మార్చి నుంచి ప్రావిడెంట్ ఫండ్ కట్టడం లేదు. ఇ .ఎస్ .ఐ. కట్టనందువల్ల ఉద్యోగులు వైద్య సౌకర్యానికి నోచుకోలేదు. సంస్థలో ఎవరైనా ఉద్యోగి అకాలంగా మరణిస్తే ఉద్యోగి కుటుంబ సహాయార్ధం మిగతా ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన మొత్తాన్ని కూడా కుటుంబానికి యాజమాన్యం చెల్లించడం లేదు. ఆంధ్రజ్యోతిలో పనిచేస్తున్న చాలామంది ఉద్యోగస్థులు తమ పిల్లలను

స్కూలుకు పంపించే పరిస్థితి కూడా లేదు. I request the Hon'ble Minister to use his Good Offices in the Government and see that the arrears due to them are paid.

కోల్‌వర్కర్సుకు సంబంధించిన 6 వేజ్ బోర్డు ఇప్పటికి 52 మాసాలు ఆలస్యమైనది . దేశం మొత్తంలో 7 లక్షల మంది బొగ్గుగని కార్మికుల సమస్య ఇది. మన రాష్ట్రంలో లక్షా 8వేల సింగరేణి కార్మికులకు సంబంధించిన సమస్య ఇది. 1-7-1996 నుంచి వేజ్‌బోర్డు ఏర్పాటు అయినది. ఇది చాలా చాలా అవసరం . ఉద్యోగుల వేజ్‌బోర్డుకు సంబంధించిన సిటింగ్స్ పూర్తి చేయించండి. Use your Good offices with the Wage Board and see that 1085 workers are helped.

6 వేల మంది వర్కర్సుకి సంబంధించిన నెల్లమర్ల జూట్ మిల్లును గడచిన 9 మాసాలుగా లాకౌట్‌లో ఉన్నది. ఇంతకుముందే ఈ విషయాన్ని మెన్షన్ చేశాము ఇది కూడా చాలా ముఖ్యమైన సమస్య. కార్మిక, ఉపాధి కల్పనా శాఖా మంత్రి ఈ సమస్యలను తప్పనిసరిగా కార్మికులను ఆదుకొనే విధంగా ప్రయత్నం చేయమని కోరుతున్నాను.

శ్రీ సి .కృష్ణయాదవ్: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చెప్పినటువంటి విషయాలన్నీటిని నోటు చేసుకున్నాము. సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆ విషయాన్ని గౌరవ ప్రతిపక్షనాయకులకు తెలియచెప్పడం జరుగుతోంది.

శ్రీ ప్రేమసింగ్ రాథోర్(మహారాజ్‌గంజ్): అధ్యక్షా, హైద్రాబాదు నగరంలో ఆస్తుల రేట్లు సుమారు వెయ్యి రెట్ల దాకా కొన్ని ప్రాంతాలలో పెరిగిపోయాయి. హైద్రాబాదు నగరంలో సుమారు 23 మార్కెట్సు ఉన్నాయి. నా నియోజకవర్గంలో నాలుగు ప్రెస్టేజియస్ మార్కెట్సు ఉన్నాయి . సుల్తాన్‌బజారులో కందస్వామి మార్కెటు, బేగంబజారులో ఫిష్ మార్కెట్, మంగళఘాట్‌లో మంగళఘాట్ మార్కెట్, ఇసామియాబజారులో మోతి మార్కెట్,. ఒక్కొక మార్కెట్ మూడు వేల స్క్వేర్ల గజాల భూముల్లో ఉన్నాయి. బేగంబజారు ఫిష్ మార్కెట్ మాత్రం 30 వేల స్క్వేర్ల ఫీట్‌లో ఉన్నది. మార్కెట్స్ మొత్తం కబ్జాలు అయిపోయాయి. పేరుకు మాత్రమే 12, 15 రూపాయలు కిరాయి కడుతున్నారు. అసలు కిరాయి దార్లు అక్కడ లేరు అంతా ఎన్‌క్రోచ్‌మెంట్సు అయిపోయింది, మెయిన్‌టెన్సు ఏమి లేదు. సుల్తాన్‌బజారులోని కందస్వామి మార్కెట్‌లో 86 షాప్సు ఉన్నాయి. ఒక్కొక షాపుకి 12 రూపాయలు మాత్రమే కిరాయి ఇస్తున్నారు . ఆ షాప్సు ఎలా ఉన్నాయి అంటే అందులోనే నివశిస్తున్నారు, బిజినెస్ చేస్తున్నారు. మంగళఘాట్ మార్కెట్‌లో 1982 నుంచి 21 రూపాయలు కిరాయి వసూలు చేస్తున్నారు. ఎంతమంది మున్సిపల్ అధికారులు దీంట్లో పైసలు తింటున్నారు? తగిన చర్య ఎందుకు తీసుకోవడంలేదో అర్థం కావడం లేదు. బేగంబజారు ఫిష్ మార్కెట్ అధ్వాన్న పరిస్థితిలో ఉన్నది. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖా మంత్రిని సడన్‌గా ఇన్‌స్పెక్షన్ చేయించడం జరిగింది. ఈ పేపర్ చూడండి ముక్కు దగ్గర దస్తీ పెట్టుకున్నారు అంటే ఎంత అధ్వాన్న పరిస్థితిలో ఉన్నదో మీరు ఆలోచించండి.

చైర్మన్: ఆ పేపర్సు పంపించండి.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోర్:అధ్యక్షా, మంత్రిగారు 5 రోజులలో చర్య తీసుకుంటామని అన్నారు ఇప్పటికి 5 నెలలు అయిపోయింది ఏమి చర్య తీసుకుంటున్నారు. ఈ రకంగా ప్రభుత్వ ఆస్థులు కోట్ల రూపాయలు నాశనం అయిపోతున్నాయి. మొహింజాహీ మార్కెట్‌లో గేట్ మూసివేశారు, గేట్ కూడా తీయడం లేదు. వక్ఫ్‌బోర్డుకు సంబంధించిన కోట్లాది రూపాయలు ఆస్థులు ఎన్‌క్రోచ్‌మెంట్సు అయిపోతున్నాయి కాపాడాలి. ముఖ్యంగా మొహింజాహీ మార్కెట్‌లో ఆల్ రహీమ్ ఫర్నీచర్ షాప్ 1500 గజాలు భూమి కబ్జా చేసుకొని ఉన్నాడు

ఉ.10.50

అధ్యక్షా, ఒక్క నయాపైసా కూడా కిరాయి కట్టడం లేదు. ఈరకంగా మొత్తం నాశనమవుతుంది. మంత్రిగారు వచ్చి చూసి అప్పుడే 5 నెలలు అయినది. కనుక మంత్రిగారు దీనిపై వెంటనే ఎటువంటి చర్య తీసుకుంటారో చెప్పాలి.

శ్రీ ఎన్.ఎమ్డి. ఫరూక్: గౌరవసభ్యులు ప్రేమ్‌సింగ రాథోడ్‌గారు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి లిఖితపూర్వకంగా సమాధానం పంపించటం జరుగుతుంది.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోర్: మీరు స్వయంగా చూశారు. అది వాస్తవమా, కాదా చెప్పమనండి.

శ్రీ ఎన్.ఎమ్డి. ఫరూక్: విజిట్ చేశాను, వాస్తవమే. నేను రిటన్‌గా రిప్లై పంపిస్తాను. అల్‌రహీమ్‌గురించి చెప్పారు. దానిపై కూడా యాక్షన్ తీసుకుంటాను.

وہ آفیسر خود اردو سے واقف نہیں ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ایک اچھے اردو دان آفیسر کو ڈپٹی انسپکٹر آف اسکول مقرر کریں۔ جتنے بھی ڈی او ھیں وہ سب تلگو داں ہیں حکومت نے اردو کو دوسری سرکاری زبان بنانے کا اعلان کرتی ہے دوسری طرف حکومت اردو کو جائز سہولتیں نہیں دے رہی ھیں - مجلس اتحادالمسلمین اردو مدارس کو بند کرنے کی پرزور مخالفت کرتی ہے -اگر حکومت اردو مدارس کو بند کرنے کی کوشش کریگی تو ھم خاموش نہیں بیٹھینگے -اقلیتی اردو داں لوگ بھی اس کے خلاف احتجاج کرینگے - حکومت کے بیانات اردو کے تعلق سے صرف اخبارات کی زینت بن کر رہ گئے ھیں - حکومت ہائی ٹیک کی بات کرتی ہے - میں حکومت کو توجہ دلانا چاھتا ھوں کہ ڈی او کو جو احکامات اردو مدارس کو بند کرنے کیلئے دیئے گئے تھے اس کو فوری واپس لے لیئے جائیں -

جناب سی کرشنا یادو - آپ شہر کے اردو مدارس کے بارے میں کہے ہیں میں اس تعلق سے وزیر تعلیم کے علم میں لاؤنگا

جناب سید سجاد - اضلاع کے بارے میں بھی بولیئے -

جناب سی کرشنا یادو - اردو لانگویج کے بارے بولے ہیں میں وزیر تعلیم کے علم میں لادونگا - حکومت ضرور اس مسئلہ کو حل کرنے کی کوشش کریگی -

جناب سید سجاد - حکومت جو ہدایات جاری کی ہے اردو مدارس بند کرنے کے تعلق سے - اس ہدایات کو فوری واپس لے لیا جائے -

جناب سی کرشنا یادو - گورنمنٹ ضرور اس تعلق سے کاروائی کریگی -

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను చెప్పే విషయం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్‌కు సంబంధించినది. ఎలక్ట్రిసిటీలోని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్‌కు సంబంధించి రిటైర్డ్ ఉద్యోగులను, విలేజ్ హెల్పర్స్‌నుండి ఇంజనీర్స్ వరకు తాత్కాలికంగా రిక్రూట్‌చేస్తూ సర్క్యులర్ ఇచ్చారు. ఇది చాలా బాధాకరమైన విషయం. ఇంతకుముందు 1990లోనే 7,062 పోస్టులు ఉంటే వాటిలో 3,013 పోస్టులు ఫిలప్ చేశారు. ఆరోజు అర్హత ఉన్నవారు లేరనే పేరుతో ఆవిధంగా చేశారు. ఈనాడు అర్హత ఉన్నవారు ఉన్నప్పటికీ రిటైర్డ్ ఉద్యోగులను పిలవటంవల్ల ఇప్పటికే తాత్కాలికంగా పనిచేస్తున్న ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు అనేక రకాలుగా నష్టపోతున్నారు. సుప్రీంకోర్టు కూడా డైరెక్షన్ ఇచ్చింది. సంబంధిత డిపార్ట్‌మెంట్‌లో ఎవరైతే పనిచేస్తుంటారో ఖచ్చితంగా వారిని

పర్మనెంట్ ఉద్యోగులుగా తీసుకోవాలని డైరెక్షన్ ఇచ్చింది. ఆ డైరెక్షన్‌కు కాంట్రరీగా చేయటంవల్ల ప్రస్తుతం ఉన్న ఎలక్ట్రిసిటీ వర్కర్స్‌కు అన్యాయం చేసినట్లే అవుతుంది. వారికి కనీస వేతనాలు కూడా ఇవ్వలేని పరిస్థితులు వచ్చాయి. దయచేసి ఆలోచన చేయండి. ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నప్పటికీ వారిని ప్రక్కనబెట్టి రిటైర్డ్ ఎంప్లాయిస్‌ను తీసుకోవటం, ప్రపంచబ్యాంక్ షరతులను ప్రభుత్వం తూచ తప్పకుండా పాటించటమే. " హనుమంతు, హనుమంతు అని ఎవరో అంటే నాపేరు నీకెలా తెలిసిందన్నాడంటూ ఎవరో అడిగారట. నువ్వు చేసే చేష్టలవల్ల తెలిసిందని సమాధానం చెప్పాడట" . ప్రభుత్వం చేస్తు న్న ప్రతి పనీ వరల్డ్‌బ్యాంక్ కండిషనాలిటీస్ ప్రకారంగానే ఉంది. రిటైర్డ్ ఎంప్లాయిస్‌ను తీసుకోకుండా గతంనుండి అందులో పనిచేస్తున్న ఎంప్లాయిస్‌కు అవకాశం ఇవ్వాలని, వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి జె. దుర్గాంబ(మాచెర్ల): అధ్యక్షా, మాచర్ల నియోజకవర్గం గుంటూరు జిల్లాలో ఉంది. ఈమధ్య కురిసిన వర్షాల కారణంగా నా నియోజకవర్గంలోని కారంపూడి మండలంలో ఒక లాడ్జింగ్ కూలిపోయి అపారమైన నష్టం జరిగింది. గోలివాగు విషయంలో కూడా ముప్పు జరిగింది. ముఖ్యమంత్రిగారు స్పందించి వెంటనే నా నియోజకవర్గానికి వచ్చి జరిగిన నష్టాన్ని కళ్లారాచూసి వెంటనే మూడు ప్రాజెక్టులు మంజూరుచేశారు. నాగులేరు ప్రాజెక్ట్, మాచర్ల – చంద్రవంక ప్రాజెక్ట్ మరియు గాలివాగు ప్రాజెక్టులు మంజూరుచేశారు. అదికాక కృష్ణానదిపై బ్రిడ్జ్ ఒకటి కూడా గతంలో శాంక్షన్ చేశారు. నాలుగు పనులు శాంక్షన్ చేసినందుకు నా నియోజకవర్గ ప్రజల తరపున గౌరవ ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. నా నియోజకవర్గ పరిధిలో మరికొన్ని సమస్యలు ఉన్నాయి. అవి మీ ద్వారా గౌరవమంత్రివర్యుల నోటీసుకు తీసుకువస్తున్నాను. మా ప్రాంతం కూడా వాతావరణం, శీతోష్ణస్థితి, వర్షపాతం మొదలగు అంశాలలో రాయలసీమ ప్రాంతాన్ని పోలి ఉంది. తరచుగా ఇక్కడి రైతులు కరువుకోరల్లో చిక్కుకుంటున్నారు. మాచర్ల అప్‌ల్యాండ్. మాచర్ల సరిహద్దుల్లోనే జీవనది అయిన కృష్ణానది ఉంది. అది ఎప్పుడూ ప్రవహిస్తూనే ఉంటుంది. దానిపైనే నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఉంది. ఇన్ని మాకు దగ్గర్లో ఉన్నప్పటికీ మాకు త్రాగునీరు, సేద్యపునీరు అందడంలేదు. మాచర్ల నియోజకవర్గంలో జిత్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ద్వారా వెల్దుర్తికి, అనుపు ద్వారా మాచర్లకు, బొగ్గవాగు ద్వారా దుర్గి మండలాలకు వాటర్ ఇవ్వాలని ఆర్.డబ్ల్యు.ఎస్.కు సంబంధించిన అధికారులు రిపోర్ట్స్ తయారుచేసి ప్రభుత్వానికి పంపారు. కాని ఇంతవరకు ఆ పనులు మొదలుపెట్టలేదు. జేరెంట్ల కూడా అప్‌ల్యాండ్. అక్కడ గోలివాగు అధికారులు పరిశీలించి టేకప్ చేయవలసిన వర్క్స్ గురించి ప్రభుత్వానికి రిపోర్ట్ పంపారు. ఆ వర్క్స్ కూడా అతి త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రివర్యులను కోరుతున్నాను. రెంటచింతల, జేరెంట్ల, పసర్లపాడు, గోలి ప్రాంతాల్లో మొన్న విషజ్వరాలు వచ్చి 30 మంది హాస్పటల్ పాలయ్యారు, ఒక బాలిక మృతిచెందింది. కలుషిత నీరు త్రాగటంవల్ల ఇక్కడ ప్రజలు తరచుగా విషజ్వరాలకు, అనారోగ్యానికి గురవుతున్నారు. కనుక ఇక్కడ కూడా డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఏర్పాటుచేసి ప్రజలను ఆదుకోవాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

మాచర్ల నియోజకవర్గంలో 5 మండలాలు ఉన్నాయి. మాచర్ల, వెల్దుర్తి , దుర్గి, కారంపూడి, రెంటచింతల మండలాలు అవి. రెంటచింతల మండలంలో కొంత ప్రాంతం మాత్రమే మా నియోజకవర్గం క్రింద ఉన్నది. మాచర్ల మార్కెట్‌యార్డ్ ఆదాయం సుమారు రూ.45 లక్షలనుండి రూ.50 లక్షల వరకు ఉంటుంది. నా నియోజకవర్గంలోని కారంపూడి మండలంలోని గ్రామాలు కొన్ని పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్‌లో కలపబడి ఉన్నాయి. ఆ ప్రాంతం అంతా మెట్ట ప్రాంతం, ఇక్కడ ఆదాయం తక్కువ. కనుక గౌరవ మంత్రివర్యులు కారంపూడి మండలంలోని గ్రామాలు మాచర్ల మార్కెట్ యార్డ్ పరిధిలోకి చేరిస్తే దీని ఆదాయం రూ.45 లక్షలనుండి రూ.65 లక్షలకు పెరుగుతుంది. తద్వారా నా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. మార్కెట్ యార్డ్ ఆర్థిక సహకారంతో లింక్ రోడ్లు ఏర్పాటుచేయాలి కనుక కారంపూడి మండలంలోని కొన్ని గ్రామాలను మా మాచర్ల మార్కెట్‌యార్డ్ పరిధిలోకి తీసుకువచ్చి మాకు సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతిరాజు: గౌరవసభ్యులు చాలా డిపార్ట్‌మెంట్స్‌కు సంబంధించిన విషయాలు చెప్పారు. అన్నీ నోట్ చేసుకున్నాను. పరిశీలన కోసం, పరిష్కారం కోసం వివిధ శాఖల దృష్టికి ఈ అంశాలన్నీ తీసుకువెళతాను.
ఉ.11.00

శ్రీ వి. వేణుగోపాలరెడ్డి(కావలి): అధ్యక్షా, కావలి మునిసిపాలిటీలో ఉద్యోగులకు గత 5 నెలలుగా జీతభత్యాలు లేవు. కావలి మునిసిపాలిటి ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. కనీసం రూ.40 లక్షలు ఉద్యోగులకు మునిసిపాలిటి బకాయిలు ఉంది. కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌వారు ప్రొఫెషనల్ టాక్స్ క్రింద వసూలు చేస్తున్న దాంట్లో దాదాపు 95% మునిసిపాలిటీకి చెందాలి. ఈ విషయంలో జి.ఓ. కూడా వచ్చింది. గతంలో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. 1999-2000 సంవత్సరానికి సుమారు రూ.21 లక్షలు కావలి మునిసిపాలిటీకి ప్రొఫెషనల్ టాక్స్ రూపంలో రావాలి. ఈ విషయాన్ని పరిశీలించి టైమ్ ఫిక్స్ చేసుకుని ఆ టైమ్ లోపల కావలి మునిసిపాలిటీకి ప్రొఫెషనల్ టాక్స్ రూపంలో రావలసిన డబ్బు అందించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారిని, ఫైనాన్స్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను. ఆవిధంగా సంబంధిత అధికారులకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి అతి త్వరలో ప్రొఫెషనల్ టాక్స్‌ను కావలి మునిసిపాలిటీకి అందచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎమ్.డి. ఫరూక్: స్పీకర్ సర్, వేణుగోపాలరెడ్డిగారు చెప్పింది నోట్ చేసుకున్నాను. ప్రొఫెషనల్ టాక్స్ మునిసిపాలిటీలకు ఇవ్వాలి. నేను ఫైనాన్స్ మినిస్టర్‌గారితో కూడా మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఎమ్. నరసయ్య(మేడారం): నాకు జీరో అవర్‌లో మాట్లాడటానికి అవకాశం ఇచ్చారు, ధన్యవాదాలు. నా నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో దళితులకు సంబంధించి భూమి విషయం తమద్వారా సభ దృష్టికి తీసుకురాదలచాను. సర్వే నంబర్.241/1లో నాలుగు ఎకరాల 37 గుంటలు ఆనాడు ఒక దళిత కుటుంబం అధీనంలో ఉండేది. ఎలక్ట్రిసిటీ బోర్డ్‌వారు కావాలంటే 1977లో వారు బోర్డుకు అమ్మటం జరిగింది. వారు 37 గుంటల్లోనే ఇళ్లు వేసుకుని ఉన్నారు. 4 ఎకరాలు ఫ్రీగా ఉండేది. వారు ఆనాడు రూ.14,000కు 4 ఎకరాల 37 గుంటలు ఆనాడు వారు రిజిష్టర్ చేయటం జరిగింది. వారికి ఎంత భూమి ఉందీ తెలియదు. అమ్మిన తరువాత భూమి సర్వే చేస్తే తెలిసింది. ఎలక్ట్రిసిటీ బోర్డ్ వారు మొత్తం భూమికి ఫెన్సింగ్ వేశారు. వారు ఎంత భూమి కొనుగోలు చేశారో ఆ మొత్తానికి ఫెన్సింగ్ వేసుకున్నారు. దానిని సర్వే చేస్తే అది 4 ఎకరాలు మాత్రమే ఉంది. 37 కుంటలు దళితుని అధీనంలో ఉన్నది. వారే దానిని ఎంజాయ్ చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ బోర్డ్‌వారినించి దయచేసి ఆ 37 కుంటల భూమి తనకు ఇప్పించమని గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్.టి. రామారావుగారికి 1980లోనే దరఖాస్తు పెట్టుకున్నారు. 37 కుంటలు వీరి అధీనంలోనే ఉంది. అయితే ఎలక్ట్రిసిటీ బోర్డ్ పేరు మీద ఇది రిజిష్టర్ అయిఉంది. వారు 37 కుంటలు ఇప్పించమని ప్రార్థిస్తున్నారు. కావాలంటే మీరు ఇచ్చిన కాంపెన్‌సేషన్‌ను రిటన్ చేయటానికి కూడా వారు సిద్ధంగా ఉన్నారు. ఆ 37 కుంటలు తిరిగి వారికి ఇవ్వమని కోరుతున్నాను. ప్రభుత్వం ఎస్.సి.లకు భూములు కొనుగోలు చేసి ఇస్తున్నారు. కనుక ఆ 37 కుంటలు తిరిగి వారికి ఇవ్వటానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఉండకూడదు. వారు చాలాసార్లు రిప్రజంటేషన్స్ ఇచ్చారు. దానిపై యాక్షన్ తీసుకోలేదు. అది నిజంగా దళితుల భూమి, మీరు ఇచ్చిన పైసలు తిరిగి ఇవ్వటానికి కూడా వారు సిద్ధంగా ఉన్నారు. వారు ఎంజాయ్ చేస్తున్నప్పటికీ వారి పేరు మీద లేదు కాబట్టి వారు ఇళ్లు నిర్మించుకోవాలన్నా లేదా దానిని అమ్ముకోవాలన్నా ఇబ్బందులు ఎదురౌతాయి. ఆ 37 కుంటలు వారు రిజిష్టర్ చేశారు కాబట్టి తిరిగి దానిని ప్రభుత్వాన్ని అర్థించి తీసుకోవాలనుకుంటున్నారు. దయచేసి ఆ భూమిని వారికి ఇప్పించాలని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam, this appears to be a dispute between the Electricity Board and a Dalit Family. As it is before the court, we cannot commit anything. But, we will look into it.

శ్రీ ఎమ్. మారప్ప: అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం దళితులకున్న రిజర్వేషన్లు చిత్తశుద్ధితో అమలుచేయటంలేదు. అవి మొక్కుబడిగా మరాయి. ఈ రాష్ట్రంలో సుమారు 35,000 బ్యాక్‌లాగ్ పోస్ట్‌లు భర్తీచేయటంలేదు. అంతా ప్రైవేటైజషన్, కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు అని చెబుతున్నారు.

ఉ.11.10

కాంట్రాక్ట్ ఉద్యోగాలు అంటున్నారు. టీచర్స్ ఉద్యోగాలలో కూడా కాంట్రాక్ట్‌బేస్‌గా ఇస్తున్నారా? అని అడుగుతున్నాను. ఎస్‌సిలను ఎబిసిడిలుగా విడదీశారు. జీవం లేని జిఒలు ఇచ్చారు. ఎస్‌సిలను సంఘ బహిష్కరణ చేసి దౌర్జన్యాలు చేస్తున్నారు. మహిళలను మానభంగాలు చేయుచున్నారు. దళితుల మానాలకు, ప్రాణాలకు రక్షణ లేదు. ఎస్‌సిలకు ఇచ్చిన రు.210కోట్ల బడ్జెట్‌ను రు.110కోట్లకు తగ్గించారు. 97లో రు.40కోట్లు డైవర్షన్ చేశారు. 95లో రు.60కోట్లు మళ్లించారు. ఎస్‌సి కార్పోరేషన్‌కు కేవలం రు. 60 కోట్లు కేటాయించారు. ఈ జీరో బేస్డ్ బడ్జెట్‌లో ఎస్‌సి ల బ్రతుకులను జీరో చేశారు. తెలంగాణా వారు, వారికి సరైన న్యాయం కలుగలేదని, ప్రత్యేక బడ్జెట్ కావాలని కోరుకుంటున్నారు. రాయలసీమ వారు ప్రత్యేక రాయలసీమ కావాలని కోరుకుంటున్నారు. అలాగే రెండు కోట్ల ఎస్‌సి ప్రజలున్న వారికి కూడా ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుకునే పరిస్థితి వస్తుంది. రెండుకోట్ల జనాభాను దృష్టిలో పెట్టుకొని, సరైన బడ్జెట్ కేటాయింపు జరపాలని కోరుకుంటున్నాను. చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేయండి. చట్టబద్ధత కల్పించండి. రాయలసీమకు, తెలంగాణాకు ఎలా అన్యాయం జరుగుతుందో రెండు కోట్ల ఎస్‌సి జనాభాకు కూడా అలాగే అన్యాయం జరుగుతుంది. వారికి సరైన బడ్జెట్ కేటాయించండి. లేదంటే మేము దీనిని ఉధృతంగా మార్చి ప్రజలలోకి దూరి ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుకునే పరిస్థితి ఆసన్నమైందని, శాసనాలు చేసే శాసనసభలో ఒక శాసనసభ్యుడిగా అడుగుతున్నాను.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా నిజానికి దూరమైన విషయాలు చెప్పారు. అయినప్పటికీ నోట్ చేశాము. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీమతి కొండా సురేఖ(శాయంపేట): అధ్యక్షా, నా నియోజకవర్గంలోని హెడ్ క్వార్టర్‌లో పోయిన సంవత్సరం ఒక కాలేజి శాంక్షన్ అయింది. ఈ సంవత్సరం అడ్మిషన్సు తీసుకొని కాలేజి రన్ చేస్తున్నాము. ఇంతవరకు లెక్చరర్స్‌ను, కాలేజి డెవలప్‌మెంట్ ఫండ్‌ను గవర్నమెంట్ వారు ఇంతవరకు ఇవ్వలేదు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకువెళ్లాను. మీద్వారా పిటిషన్ పంపుతున్నాను. 4,5 రోజులలో లెక్చరర్స్‌ను అలాట్ చేయాలని కోరుతున్నాను. పిల్లల అడ్మిషన్సు రిటర్న్ తీసుకొని వెళుతున్నారు. కాబట్టి తప్పకుండా దీనిపై చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

మొన్న వచ్చిన వరదలలో చాలామంది ఇండ్లు సగం కూలిపోయాయి. కొంతమంది ఇండ్లు మొత్తం కూలిపోవడం జరిగింది. వేల ఎకరాలలో పంట నష్టం జరిగింది. మొత్తం ఇండ్లు కూలిపోయిన వారిని వదిలివేసి, సగం ఇండ్లు కూలిపోయిన వారు నాయకుల అండదండలతో సహాయం పొందుతున్నారు. మొత్తం ఇండ్లు కూలిపోయిన వారికి అన్యాయం జరుగుతోంది. దీనిలో విఎఒలు లాభపడుతున్నారు. ఇవన్నీ సభ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువెళుతున్నాను. వారికి న్యాయం జరిగేలా సహకరించవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీ డి.గోపాల్(సూర్యాపేట)ః అధ్యక్షా, 73లో ఈ రాష్ట్ర ప్రభుత్వం లిడ్‌క్యాప్ వారికి 47 ఎకరాల స్థలాన్ని ఇచ్చారు. ఆ భూమిని వేరే వారికి హాండోవర్ చేసే పరిస్థితిలో ఉంది.బలహీన వర్గాల కుటుంబాల వారు చర్మకారులు. వారు అధోగతి పాలయ్యే పరిస్థితి ఉంది. ఈ వృత్తి మీద చాలా కుటుంబాల వారు ఆధారపడి ఉన్నారు. చర్మకారుల ప్రాణాలు కాపాడాలని, వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

డా. జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాకు సంబందించిన బీద రైతుల గురించి పిటిషన్. శ్రీశైలం ప్రాజెక్ట్ వల్ల అనేక గ్రామాలు ముంపుకు గురయ్యాయి. ఆగ్రామాలలో ఉండే రైతులు తమ విలువైన పొలాలను కోల్పోవడం జరిగింది. తమకు సరైన కంపెన్సేషన్ ఇవ్వాలని కోర్టులలో 11,765 కేసులు వేయడం జరిగింది. గతంలో రు.37.35కోట్లు ఇవ్వడం జరిగింది. ఇంకా 2742 కేసులు పెండింగులో ఉన్నాయి. వాటికి రు.13కోట్లు అవసరం అవుతుంది. వీలైనంత త్వరగా డబ్బు రిలీజ్ చేసి, బీద రైతులను ఆదుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీ డి. రెడ్యానాయక్ః అధ్యక్షా, హరిజన గిరిజనులకు సంబంధించిన విషయం . ఇది చాలా ముఖ్యమైన విషయం . సుప్రీమ్‌కోర్టు, నేషనల్ కౌన్సిల్ ఆదేశానుసారం కేంద్రప్రభుత్వంలో ఉన్న ఉద్యోగస్తులందరికి ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. ఈ క మీషన్ ఆదేశాలు మన రాష్ట్రానికి అందినప్పటికి, దీనిని పాటించకుండా ఉద్యోగస్తుల పట్ల చిన్నచూపు చూస్తున్నారు. సత్వరమే, కేంద్రప్రభుత్వం ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించినట్లుగా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అలాంటి చర్యలను గైకొనవలసిందిగా తమరి ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు )

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావు(కడియం)ః గుంటూరు జిల్లాకు చెందిన శ్రీమతి బొండ్లపాటి సీతమ్మగారిని, థర్డ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, పర్సనల్‌గా ఆస్తుల విషయంలో హెరాస్‌మెంట్ చేస్తున్నారు. కంప్లైంట్ చేస్తే, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ శ్రీ ఎన్.రాజమౌళి శర్మ విచారణ జరిపారు. ఈ ఎంక్వైరీ రిపోర్టు ఇంకా రాలేదు. ఆమె మీద అటువంటి కక్ష సాదింపు జరుగకుండా చర్య తీసుకోవాలని హోమ్‌శాఖామంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను.

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీ ఎమ్.మారప్పః అధ్యక్షా, ఇది సన్నకారు, చిన్నకారు రైతులకు సంబందించిన ఇష్యూ. కర్నూలు జిల్లాలో ఆలూరు బ్రాంచ్ కెనాల్‌కు ఇరిగేషన్ సబ్‌డివిజన్ ఉంది. ఆఫీసులన్నీ అనంతపురంలో ఉన్నాయి. కెనాల్ ఫ్లోయింగ్ ఏరియా కర్నూలు జిల్లాలో ఉంది. నా నియోజక వర్గంలో 14,220 ఎకరాల భూమి ఉంది. చిన్న దానికి, పెద్ద దానికి అక్కడికి వెళ్లాలంటే న్యూసెన్సు క్రియేట్ అవుతుంది. సబ్ డివిజన్‌ను గుంతకల్ నుంచి ఆలూరుకు మార్చాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.రాజయ్యః అధ్యక్షా, వైద్య ఆరోగ్యశాఖ మా ఖమ్మం జిల్లాలో అభాసుపాలౌతున్నది. డిఎమ్‌అండ్ హెచ్ఓ కార్యాలయం పూర్తిగా అవినీతితో ఉంది. డిఎమ్‌అండ్ హెచ్ఓ దొరస్వామి నాయుడు ఐదుగురితో కలిసి కోట్లాది రూపాయల

అక్రమాలు చేస్తున్నాడు. ఆయన మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అతనిని అక్కడి నుండి బదిలీ చేయాలని కోరుతున్నాను. అవినీతి మీద విచారణ చేయించాలని కోరుతున్నాను.

డా.ఆర్.రవీంద్రనాధ్‌రెడ్డి(అలంపూర్): అధ్యక్షా, the petition is addressed to the Hon'ble Minister for Health. ఎపి ఆయుర్వేదిక్ మెడికల్ అసోసియేషన్ వారు పంపడం జరిగింది. Be Indian, buy Indian is a catching slogan. విదేశాలలో ఆయుర్వేదిక్ మెడిసెన్సు మీద క్రేజ్ పెరుగుతుంటే, మన దేశంలో ఇటువంటి చిన్న చూపు చూస్తున్నారు. ఈ పిటిషన్‌లో వివరాలు ఇచ్చారు. మొత్తం ఆయుర్వేదిక్ డిస్పెన్సరీ నడవడానికి రు.10వేలు మాత్రమే ఇస్తున్నారు. అంటే రోజుకు రు.25.57 పైసలు మాత్రమే సరఫరా చేయాలి. ఇది 100 లేక 150 మంది ఔట్ పేషెంట్లకు సర్దాలి. దీనిని రు.30వేలకు పెంచాలని వారి డిమాండ్. 1987లో ఎన్‌టిఆర్‌గారు ఉన్నప్పుడు మండల్ కాన్‌సెప్ట్ తీసుకొచ్చారు. ఇండియన్ ఆయుర్వేదిక్ సిస్టమ్ తీసుకురావాలి. ప్రతి మండలంలో ఒక హాస్పిటల్, డిస్పెన్సరీ ఓపెన్ చేయాలన్నారు.
ఉ.11.20

202 మాత్రమే ఓపెన్ చేశారు . మిగతావి ఓపెన్ చేయలేదు . ఎప్పుడు చర్యలు తీసుకుంటారు . డీటేల్స్ ఇస్తున్నాను . డీప్‌గా పోవడం లేదు . ఎర్రగడ్డలోని ఆయుర్వేద హాస్పిటల్‌ను నిమ్స్ హాస్పిటల్ తరహాలో అవసరం అయింది . ఆ ప్రయత్నాలు జరుగుచున్నాయి . దాంట్లో కేవలం ఇన్‌ఛార్జి డాక్టర్లు మాత్రమే వున్నారు . ఫుల్ ఫ్లెడ్జ్ డాక్టర్సు ఏర్పాటు చేయాలి . ఆయుర్వేదిక్ హాస్పిటల్ బిల్డింగు కన్‌స్ట్రక్టు చేయలేదు . పోస్టు గ్రాడ్యుయేషన్ ను రాష్ట్రప్రభుత్వం ప్రారంభిస్తున్నది . ప్రపోజల్స్‌ను పంపించారు . మీ దగ్గర ఫైలు ఐడిల్‌గా పెండింగులో వుంది . కేంద్రప్రభుత్వానికి పంపిస్తే గ్రాంటు రిలీజ్ అవుతుంది . ఆయుర్వేద డాక్టర్సుకు , అల్లోపతి డాక్టర్సుకు ఈక్వాలిటి వుండాలి . సాలరీస్ అన్ని ఈక్వల్‌గా వుండాలి . డిఎంఎస్ సీట్లను పెంచండి? డిమాండు పెరిగింది . అందుకు పెంచాలని కోరుచున్నాను .

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీమతి వి . సునితా లక్ష్మారెడ్డి ;– గ్రామాల్లో పనిచేసే హెల్పర్స్ గురించి చెబుతున్నాను . వారు చాలా కాలం నుంచి పనిచేస్తున్నా . కాని పర్మనెంటు కాలేదు . నెలకు రు . 600 మాత్రమే వేతంగా ఇస్తున్నారు .. దాని వల్ల వారికి పెరిగిన నిత్యావసరవస్తువులు కారణంగా, ఆ కుటుంబలు బ్రతకడానికి చాలా ఇబ్బంధిగా వుంది . కాబట్టి మీద్వారా ఈ పిటిన్‌ను తమరికి పంపిస్తున్నాను . వారి జీతాలను పెంపచాలని విజ్ఞప్తిచేస్తున్నాను .

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

శ్రీ వై . శివరామిరెడ్డి :– అధ్యక్షా, మా ప్రాంతంలో వున్న టెంపుల్‌లో గత 7 సంవత్సరాల క్రితం దోపిడి జరిగింది . పోలీసు అధికారులు కుక్కలను కూడా కొంతమంది ఇళ్లకు పంపించారు . తరువాత ఇంతవరకు చర్య తీసుకోలేదు . కనీసం ఇప్పటికైనా ఆ బంగారు నగలు దొరికేటట్లు చూడండి?

(పిటిషన్‌ను ఛైర్మన్‌కు సమర్పించారు)

## సంతాప ప్రతిపాదన

## మాజీ శాసనసభ్యుని మృతిపట్ల

ఛైర్మన్ :– 'ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ సాధనాల సత్తిరాజుగారి మృతిపట్ల ఈ సభ తీవ్రమైన సంతాపాన్ని వ్యక్తంచేస్తూ, శోకార్తులైన కు టుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది . శ్రీ సాదనాల సత్తిరాజుగారు 1972 – 78 సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లా, తాళ్లరేవు నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహించారు . 1959 నుంచి పంచాయతి ప్రెసిడెంటుగా పనిచేశారు . వ్యవసాయ కూలీలు, బడుగువర్గాల అభ్యున్నతి కొరకు ఎంతో కృషిచేశారు . వారు కొంత కాలంగా అనారోగ్యంతో వున్నారు . కాకినాడలో ఆగస్టు 29, 2000న మరణించారు . వారి వయస్సు 60 సంవత్సరాలు . వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటిద్దాము . '

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

## ప్రభుత్వ బిల్లు

## 2000, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్య (ప్రజలు పాల్గొను) (సవరణ) బిల్లు

SRI K.SRIHARI: Chairman Sir, I beg to move:

"That Leave be granted to introduce the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2000".

CHAIRMAN: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh School Education (Community Participation) (Amendment) Bill, 2000".

//PAUSE//

The Motion was adopted and the Bill was introduced.

## 2000-2001సం .నకు వార్షిక ఆదాయవ్యయపట్టిక (బడ్జెట్)

## గ్రాంట్ల కొరకు అభ్యర్థన

SMT.S.ARUNA: Chairman Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1464,20,05,000/- under Demand No.XX - Medical and Health Services."

CHAIRMAN: Demands moved. Cut Motion Nos.285 to 294 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

డా .ఎం .వి . మైసూరారెడ్డి :- ఇటీవల కురిసిన వర్షాల వల్ల కె .సి . కెనాల్‌కు గండ్లు పడ్డాయి - వాటిని పూడ్చడానికి ఆలస్యం అవుతోంది .. అయితే అక్కడ వున్న పంటలను రక్షించాలంటె, కె .సి . కెనాల్‌కు సంబంధించి 3,500 క్యూసెక్కులు వుంది . శ్రీ శైలం నుంచి ఎస్కేప్‌మెంటు పెంచి వెయ్యి క్యూసెక్కులు డ్రా చేయడానికి అవకాశం వుంది . అది ఏమైనా డ్రా చేస్తారాయని మంత్రిగారితో కోరుచున్నాను .

భారీ , మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ ఎం . వెంకటేశ్వరరావు ) – మొన్న భారీగా కురిసిన వర్షాల వల్ల 166 గండ్లు పడిన మాట వాస్తవం . ప్రభుత్వం కూడా యుద్ధప్రాతిపదికపై ఆ గండ్లను పూడ్చడానికి చర్యలు తీసుకున్నది . 152 గండ్లను పూడ్చి నీరును వదలాలని షెడ్యూలు కూడా వేసుకున్నాము . వారు అన్నట్లుగా రాజోలిబండ అలాగే వాటర్ రిజర్వాయరుకు కొంత ఇబ్బంది అనే మాట చెప్పారు . ఆవిధంగా లేకుండా రెండింటి దగ్గర రిలీజ్‌చేయడం జరుగుతుంది . అవసరం అయితే, శ్రీశైలం నుంచి కూడా ఇప్పటికే నీటిని అందించి రైతాంగాన్ని కాపాడడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని, తెలియచేసుకుంటున్నాను .

CHAIRMAN: Now we shall take up the first matter under Rule 304.

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

## 1.విజయనగరం జిల్లాలోని తోటపల్లి రెగ్యులేటర్‌ను రిజర్వాయర్-కమ్-బ్యారేజ్‌గా మార్చుటను గురించి

శ్రీ గద్దె బాబూరావు :- విజయనగరం , శ్రీకాకుళం జిల్లాలకు సంబంధించి అతి ప్రధానమైన సమస్య ఇది . మీద్వారా మంత్రిగారికి కొన్ని విషయాలు తెలియచేస్తున్నాను . విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ఈ తోటపల్లి బ్యారేజ్ అనేది ఎంతో అవసరమైంది . ఎంతో ప్రాముఖ్యత కలదు .

ఉ.11.30

శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ఎన్నో ప్రకృతి సహజ సంపదలున్నాయి. ఇక్కడ నదీ జలాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. వంశధార, నాగావళి, చంపావతి, వేగావతి, గోముఖి, సువర్ణముఖి, బహుదా వంటివి ఉన్నాయి. తోటపల్లి, విజయనగరం జిల్లాలో , గరివిడి మండలంలో ఉంది. గరుగుబిల్లి, నాగావళి మీద రిజర్వాయరు నిర్మించవలసిన అవసరం ఉంది. ఇది కనుక నిర్మిస్తే, ఈ బ్యారేజ్ పూర్తి అయితే 1,85 వేల ఎకరాలకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో సాగు నీరు, త్రాగు నీరు ఇవ్వడమే కాకుండా, లిఫ్ట్ ఇర్రిగేషన్‌కు కానీ లేదా భూగర్భ జలాలు పెరిగినందువల్ల కానీ ఇంకా కొంత ఉపయోగం ఉంటుంది. తోటపల్లి మీద రెగ్యులేటర్ ప్రస్తుతం ఒకటి ఉంది. 1908లో దానిని నిర్మించారు. దాని జీవిత కాలం అయిపోయింది. అవసాన దశలో ఉంది. నేడో, రేపో తీసివేయవలసిన అవసరం ఉంది.ఎట్లాగూ రెగ్యులేటర్‌ను తీసేస్తారు కనుక దీని స్థానంలో బ్యారేజిని నిర్మించాలని కోరుతున్నాను. 1981-82లోనే ప్రయిమరీగా ఒక సర్వేను చెయ్యడం జరిగింది. ఇంతకు ముందే గౌరవ సభ్యులు జీరో అవర్‌లో ప్రస్తావించారు. ఈ పరిస్థితిలో నాగావళి నదిలో 16 టి.ఎం .సిలు వాడుకోడానికి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాల ముఖ్యమంత్రులు కూర్చుని, ఒక అగ్రిమెంటుకు వచ్చారు. అది కూడా పూర్తయింది. 15.12.78లోనే ఒక అగ్రిమెంటును కుదుర్చుకున్నారు. ఈ 16 టి.ఎం . సి నీరు వాడుకుంటే ఇప్పుడు గల రెగ్యులేటర్ – తోటపల్లి వద్ద నాగావళి మీద ఉన్న దో, దాని క్రింద 64 వేల ఎకరాలు సాగు అవుతున్నది. ఇది 1908 నుంచీ జరుగుతోంది. ఈ బ్యారేజిని కట్టినందు వల్ల ఈ 64 వేల ఎకరాలే కాకుండా, 1,65,000ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చేందుకు సంబంధించిన ప్రతిపాదనలు 1981-82లో తయారుచేశారు. దీనిని తరువాత కూడా కుదించారు. ఈ 1,65,000 ఎకరాలకు ఎప్పుడయితే ప్రతిపాదనలు చేశారో, ఎక్కువ భూముల, ఎక్కువ గ్రామాలు పోతాయనే దృష్టితో దానిని కొంత వరకూ కుదించి, 11.8 టి.ఎం .సిల నీరు ఇవ్వడానికి, 1,20,000 ఎకరాలకు అదనంగా నీరు సాగులోకి తేవడానికి ఒక నిర్ణయం చేశారు. 1,65,000 ఎకరాలు ఎక్కడ ఉందో, అక్కడ 13 వేల ఎకరాలు ముంపుకు గురి అవుతాయని, 30 గ్రామాలు ముంపుకి గురి అవుతాయని తెలిసిన తరువాత , దానిని కుదించిన తరువాత 5,704 ఎకరాలు మాత్రమే ముంపుకు గురి అయ్యేలా కుదించారు. 1,65,000 మరియు 64 వేల ఎకరాలు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో సాగవుతాయి. మళ్లీ దానిని సరిచెయ్యాలని 1985లో ప్రతిపాదించారు. నేను మనవి చేస్తున్నాను. ఈ బ్యారేజిని కుదించిన తరువాత 105 మీటర్ల నీటిమట్టానికి – సముద్రానికి, ఇక్కడికీ బ్యాలెన్స్ చేశారు. దీని వల్ల 5,037 ఎకరాలు మాత్రమే, 9 గ్రామాలు మాత్రమే ముంపుకు గురి అవుతాయి. దీనిలో 2 వేల ఎకరాలు బంజరు భూములు. ఈ బ్యారేజిని నిర్మించిన తరువాత దీని రైట్ సైడ్ కెనాల్ 162 కి. మి వెళ్లి, నెల్లిమర్ల వద్ద చంపావతి నదిలో కలుస్తుంది. ఇక్కడ ఏదయితే డెక్కాడ ఛానల్ ఉందో, వర్షం వస్తే, వాటర్ అక్కడకు పోతుంది. టేలెండ్ కలిస్తే, తప్పకుండా డెక్కాడ ఛానల్‌లో కూడా కంటిన్యూగా వాటర్ ఉండే అవకాశం ఉంది. విజయనగరం జిల్లాలో 7 మండలాలలో 147 గ్రామాలకు 69,478 ఎకరాలు దీనిలో ఉంది. అట్లాగే శ్రీకాకుళం జిల్లాలో 1,20,000 ఎకరాలలో అదనపు ఆయకట్టు మిగిలింది. చీపురుపల్లి నియోజక వర్గంలో 26 గ్రామాలకు 6,664 ఎకరాలకు, లావేరు మండలంలో 24 గ్రామాలలో 11,056 ఎకరాలు, రణస్థలం మండలంలో 47 గ్రామాలు, 21,672 ఎకరాలు, రాజాం మండలంలో 24 గ్రామాలు, 9,892 ఎకరాలు, వంగర మండలంలో 6 గ్రామాలు, 1238 ఎకరాలు ఉన్నాయి. ఇవన్నీ వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాలో 5,6 మండలాలలో కవర్ అవుతాయి. ఇన్ని వేల ఎకరాలకు త్రాగు నీరు, సాగు నీరు అందుతుంది. విజయనగరం జిల్లా గురించి బొబ్బిలి శాసన సభ్యులు వారికి తెలిసిన సమాచారం చెప్పారు. అక్కడ 17 గ్రామాలు, 8101 ఎకరాలు, తెర్లాం లో 34 గ్రామాలు, 19,344 ఎకరాలు, చీపురుపల్లిలో 32 గ్రామాలు, 13,655 ఎకారాలు, గరివిడిలో 8016 ఎకరాలు , నెల్లిమర్లలో 10 గ్రామాలు, 4,998

ఎకరాలు, పూసపాటిరేగలో 16 గ్రామాలు, 5,303 ఎకరాలు, గుర్రలో 21 గ్రామాలు, 10,059 ఎకరాలకు సాగునీరు, త్రాగు నీరు అందిస్తున్నారు. ఈ బ్యారేజి నుంచి వచ్చే నీరు తెర్లాం మీదుగా వచ్చి, రాజాంలో వచ్చే పరిస్థితి ఉంది. అక్కడ నుంచి శ్రీకాకుళం జిల్లాలో 7 మండలాల నుంచి ఆయా గ్రామాలకు త్రాగు నీరు, సాగు నీరు అందించే అవకాశం ఉంది. దీని మీద ఆయకట్టు మరియు ఖర్చు నిష్పత్తులు చూస్తే, ఇది చాలా తక్కువ అయ్యే అవకాశం ఉంది. మొదట ఎస్టిమేషన్ వేసినప్పుడు రు. 130 కోట్లు అన్నారు. అది 1982-83లో. ఇప్పుడు అది రు. 400 కోట్లు అవుతుందని అంటున్నారు. మంత్రిగారికి మనవి చేస్తున్నాను. 1992లో జీవో. ఎంఎస్. నెం .280లో ఇచ్చారు. ఆ ప్రకారం ప్రిలిమినరీ సర్వే చేసి రు. 400 కోట్లు అవుతుందని అంచనా తయారుచేశారు. దీని వల్ల పార్వతీపురం నియోజక వర్గంలో, నాగూర్ నియోజక వర్గంలో ఏ గ్రామాలకూ నష్టం లేకుండా, అక్కడ గల పంటలకు నష్టం లేకుండా, క్రింద నారాయణపురం ఛానల్‌లో 19 వేల ఎకరాలకు నీరు వస్తుంది - అక్కడ కూడా నష్టం లేకుండా చేశారు. అంతేకాకుండా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో మరొక అవకాశం లేదు. ఇది సువర్ణావకాశం . ఇది తప్ప మరొక ఆధారం లేదు. మంత్రిగారికి తెలుసు. నేను మనవి చేసేది, ఇప్పటి వరకూ సాయిల్ టెస్ట్ జరిగింది, సెంట్రల్ వాటర్ కమిషన్‌కు పంపామన్నారు. పంపారో, లేదో తెలియదు. దీనిలో ఏ రకమైన ఇబ్బందీ లేకుండా, అతి తక్కువ ముంపుకు గురి అవుతుంది. ఈ రోజులలో కడుతున్న ఏ ప్రాజెక్టు కంటే కూడా ఇది తక్కువ ఖర్చుతో అవుతుంది ఈ తోటపల్లి బ్యారేజి పథకం . ఎన్నో ఆశలు పెట్టుకున్నాము. రెండు వెనుక బడిన జిల్లాలను కూడా అభివృద్ధి చేసే అవసరం ఉంది.

ఉ.11.40

ఈ దరిమిలా అక్కడ ఒక డివిజన్ ఓపెన్ చేసినట్టు విన్నాము. అదెంతవరకు కరక్టో. ఈ బడ్జెట్‌లో ఏమైనా ప్రతిపాదనలు పెట్టారా? ఇతరత్రా అంశాలు దృష్టిలో పెట్టుకొని వెనుకబడిన ప్రాంతాలను, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ని తోటపల్లి బ్యారేజిని త్వరితగతిన పూర్తి చేస్తారని, ఈ విషయంలో సరైన సమాధానం చెబుతారని తమరి ద్వారా తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.గణపతి రావు(పునుకూరు): అధ్యక్షా, ఈ రోజు ఈ సబ్జక్ట్ మీద మాట్లాడడానికి మీరు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మన రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలుగా అనంతపురం, ఆదిలాబాద్, శ్రీకాకుళం జిల్లాలు చెప్పుకోదగ్గవి. అందులో కంబైండ్ శ్రీకాకుళం జిల్లాగా ఉన్న ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయవలసిన ఆవశ్యకత ఉంది. రెండు జిల్లాలకు, తొమ్మిది నియోజక వర్గాలకు, 13 మండలాలకు, 274 గ్రామాలకు సంబందించి నది, ఈ ప్రాజెక్టు. 85లో వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యముతో ఆనాడు కీ.శే.ఎన్‌టిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఈ ప్రాజెక్టుకు కదలిక వచ్చింది. దీనిని త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు అక్కడున్న రెగ్యులేటర్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం వల్ల ఎగ్జిస్టింగ్ 60వేల ఎకరాలకు నీరు అందిస్తున్నది. దానితోబాటు కొత్తగా లక్షా 20వేల ఎకరాలకు నీరు అందించడానికి ఈ ప్రాజెక్టు నిర్దేశించబడింది. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు చాలా వెనుకబడిన ప్రాంతాలు. 85లో ఎన్‌టిఆర్‌గారు కిలో బియ్యం రు.2లు ప్రొవిజన్ పెట్టే వరకు అక్కడి వారికి అన్నం తినే అలవాటు లేదు. ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే ఈ ప్రాజెక్ట్ రు.400కోట్లతో లక్షా ఎనభై వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంటుంది. వారికి సాగునీరుతోబాటు, త్రాగునీరుకు కూడా చాలా ఇబ్బంది ఉంది. ఈ ఇబ్బందులను అధిగమించాలంటే ఈ ప్రాజెక్టు పూర్తి అవ్వాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అనేది తెలుగుదేశం హయాంలోనే జరుగుతుంది. వారి హయాంలోనే అభివృద్ధి జరుగవలసిన అవసరం ఉంది. రు.400కోట్లతో లక్షా ఎనభై వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంటుంది. కాబట్టి దీనిని టేకప్ చేసి, ఆ ప్రాంతాలను అభివృద్ధిలోకి తీసుకురావలసిన ఆవశ్యకత ఉంది. నిన్న ముఖ్యమంత్రిగారు ఇచ్చిన డేటా ప్రకారం చూసినా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు అన్ని రంగాలలో వెనుకబడి ఉంది. ఆ రకంగా దీనిని కంటిన్యూ చేసే పద్ధతిలో కాకుండా, వెనుకబడిన ప్రాంతాలను అబివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత మీద ఈ ప్రాజెక్టును ఇరిగేషన్ మంత్రిగారు,

ముఖ్యమంత్రిగారు తగు చర్య తీసుకోవలసిందిగా కోరుకుంటున్నాను. నాకు ఈ అవకాశాన్ని కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ పి.జగన్మోహన్‌రావ్‌: అధ్యక్షా, ఈ చర్చకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నాముందు గౌరవ సభ్యులు బాబురావుగారు, గణపతిరావు గారు చాలా విషయాలు చెప్పారు. వాటితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఇది అత్యంత ప్రాముఖ్యమైన ప్రాజెక్ట్‌. ముఖ్యంగా మా ఆందోళన ఏమిటంటే ఈ మధ్య పడుతున్న వర్షాల గురించి చెప్పాలంటే, ఈ హైదరాబాదులో ప్రజలు కనీవినీ ఎరుగని రీతిలో వరదలు వచ్చాయి. వరదల తాలూకు ఉధృతాన్ని, వాటి నష్టాన్ని చవి చూశారు. నాకంటే ముందు సభ్యులు మనవి చేశారు. 1908లో ఈ రెగ్యులేటర్‌ నిర్మించబడింది. ఈనాటికి 92 సంవత్సరాలైంది. అది ఏ నిమిషాన కొట్టుకుపోతుందో మాకు తెలియదు. బ్రిటిష్‌ వారు నిర్మించారు కాబట్టి కాలం చెల్లిపోయినా, దాని నుంచి లాభం పొందుతున్నాము. దీని గురించి చాలా శ్రద్ధ తీసుకోవలసి ఉంది. దాని గురించి వెంటనే చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను. దీని గురించి బడ్జెట్‌లో ఒక్క నయాపైసా కూడా కేటాయించలేదు. దీని ద్వారా 64వేల ఎకరాలకు నీటి సదుపాయం అందుతోంది. ఈనాడు ఇక్కడ కురిసిన వర్షాలు ఎగువ ప్రాంతాలలో కురిసినట్లయితే ముఖ్యంగా క్యాచ్‌మెంట్‌ ఏరియా అంతా కొండలతో నిండి ఉంది. ఒరిస్సా నుంచి వచ్చే నది చాలా ఉధృతంగా ప్రవహిస్తుంది. మా జిల్లాలో యాగ్జిలరేషన్‌ చాలా ఎక్కువ. ఈ వేగానికి కొట్టుకుపోతుందనిపిస్తుంది. ఆ ప్రాంత రైతులు మట్టికొట్టుకు పోతారనిపిస్తుంది. దీని వల్ల చాలా ప్రమాదం ఉంది. దీని గురించి వెంటనే చర్య తీసుకోవాలి. 147ఎకరాలకు విజయనగరం జిల్లాకు, 127 ఎకరాలు శ్రీకాకుళం జిల్లాలో సాగు అవుతుంది. తోటపల్లి బ్యారేజి ఒక మినీ సైజ్‌ రిజర్వాయర్‌లాంటిది. దీని వల్ల లాభం చేకూరుతుంది. పార్వతీపురం, నాగూరుకు రెంటికీ బెనిఫిట్‌ వస్తుంది. అలాగే డైరెక్ట్‌గా బొబ్బిలి, తెర్ల, సత్తివాడ, చీపురుపల్లి, హెచ్చర్ల మన ప్రస్తుత స్పీకర్‌గారి నియోజక వర్గం కూడా ఎంతో లాభదాయకంగా ఉంటుంది. వారు శాసనసభ్యులుగా ఉన్నా, మంత్రిగా ఉన్నా, మాతో గళాన్ని కలిపి ఉండేవారు. ఈ వ్యవసాయానికి నీరందించడమే కాకుండా, దాహార్తులైన వీరందరికి ఉపయోగం . ఈ బ్యారేజి వల్ల మెట్ట ప్రాంతాలకు లాభం కలుగుతుంది. భూగర్భ జలాలు లేవు. బోర్లు ఇంకి పోతున్నాయి. భూగర్భ జలాలు లేవు. వాటర్‌ చార్జింగ్‌, త్రాగునీరుకు అవకాశం ఇచ్చే ప్రాజెక్టు ఇది. చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. ఈ బ్యారేజి వల్ల లక్షా 84 వేల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించే అవకాశం ఉంటుంది. 64వేల ఎకరాలకు అస్యూర్డ్‌ ఇరిగేషన్‌ వల్ల వరి పంట పండే అవకాశం ఉంది. 60 ఎకరాలలో వరి, పప్పుధాన్యాలు పండుతాయి. లక్షా ఇరవై వేల ఎకరాలలో వేరుశెనగ లాంటి పంటలు పండుతాయి. అందువల్ల ఇతర పంటలు పండించే అవకాశం ఉంటుంది. ఈ కెనాల్‌ 187కి.మీ. పొడవు కలిగిఉంది. బొబ్బిలి వరకు చాలా వెడల్పుంది. గిరిజన ప్రాంతాలనుంచి, మైదాన ప్రాంతాలకు సరుకులు నావిగేషన్‌ ద్వారా తీసుకువస్తే, దీని మీద అయ్యే ఖర్చు చాలా తక్కువ. రవాణా చార్జీలు చాలా తక్కువవుతాయి. ఆ విధంగా లాభం పొందే అవకాశం ఉంది. 228:1 శాతం ఖర్చు పెడితే హెచ్చు ఆదాయం వచ్చే అవకాశాలు మెండుగా కనపడుతున్నాయి. ఒక ప్రాజెక్టులో పది వేల ఎకరాలకు రు.50కోట్లు ఖర్చు చేయడమైంది. వెంగళరావు సాగర్‌లో 25వేల ఎకరాలకు రు.60కోట్లు ఖర్చు చేయడమైంది. మద్దివలస ప్రాజెక్టుకు 25 వేల ఎకరాలకు రు.85కోట్లు ఖర్చు అయింది. తారకరామ తీర్థ సాగరం గురించి కూడా ప్రయత్నం చేస్తున్నాము.
ఉ.11.50

దానికి గ్రాంట్‌యిచ్చే అవకాశం వుంది. వాస్తవంగా 1970లోనే ఈ 16 టియంసి వాటర్‌ పంపకం జరిగింది. అప్పుడు వెంగళరావుగారు ముఖ్యమంత్రి కాగా కృష్ణమూర్తి నాయుడు గారు యిరిగేషన్‌ మినిస్టర్‌గారు . ఆ రోజుల్లో కాస్ట్‌ తక్కువ. కాంగ్రెస్‌ పార్టీ ప్రభుత్వం చేపట్టిన కాలంలో వచ్చిన ప్రాజెక్టులు తప్ప తరువాత మా జిల్లాలో ప్రాజెక్టులు రాలేదు. ఒక చిన్న ప్రాజెక్టు యిచ్చినా అది మూలపడింది. మంచి పేరు తెచ్చుకోండి. ప్రాజెక్టుకు డబ్బు కేటాయించి త్వరగా పూర్తి చేసే విధానాన్ని చేపట్టవలసిందిగా కోరుతున్నాను. 1998-99 లో రు. 257 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఇప్పుడు రు. 350 కోట్ల నుండి రు. 400 కోట్ల వరకు వెళ్లే అవకాశం వుంది. బెనిఫిట్‌ కాస్ట్‌ రేషియో చూస్తే హెచ్చుగా వుందనే విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను. వాస్తవం

చెప్పాలంటే రిజర్వాయర్‌గా వుంటే ఎక్కువ నష్టపోతాము. మంత్రిగారు సమాధానంలో కూడా చెప్పారు. చదివి వినిపిస్తాను. దీనికి అంతర్ రాష్ట్ర వివాదంలేదు. ఫారెస్ట్ క్లియరెన్సులు అవసరం లేదు. దీని క్రింద ముంపుకు గురయ్యే గ్రామాలు తొమ్మిది వున్నాయి. అందులో మూడు గ్రామాలకు వరదగట్టు కట్టడం ద్వారా నష్టం ఎక్కువ జరగకుండా రక్షించవచ్చుననే విషయం మనవి చేస్తున్నాను. ఈ కాలం చెల్లిన రెగ్యులేటర్ విషయం దృష్టిలో పెట్టుకోండి. ఇప్పుడు పడుతున్న వర్షాలను దృష్టిలో పెట్టుకోండి. నదీ ప్రవాహ వేగాన్ని దృష్టిలో పెట్టుకోండి. 64 వేల ఎకరాలను స్టెబిలైజ్‌చేసే ఆయకట్టును, ఎస్యూర్డ్ యిరిగేషన్‌ను దృష్టిలో వుంచుకొని బడ్జెటులో వెంటనే కేటాయించండి. ప్రణాళికాబద్ధంగా ఐదు సంవత్సరాలలోనో, ఆరు సంవత్సరాలలోనో పూర్తి చేయండి. ప్రతి సంవత్సరం ఫలానా మొత్తం కేటాయిస్తామనే మాట చెప్పండి. ఆ విధంగా కేటాయింపులు కూడా చేసి ప్రిస్క్రయిబ్డ్ టైమ్‌లో పూర్తయ్యే ఒక విధానం మీరు ఈరోజు పెట్టుకోకపోతే పని పూర్తి కాదు. జంజావతి గురించి వింటున్నాము. ఈ ముఖ్యమంత్రి, మరొక ముఖ్యమంత్రి అనేది కాదు, ఎవరు ముఖ్యమంత్రి అయినా తప్పకుండా పూర్తి చేస్తామనే చెబుతున్నారు. పార్వతీపురం, బొబ్బిలి ప్రాంతాలకు మంత్రులు కానీయండి, ముఖ్యమంత్రులు కానీయండి వచ్చినప్పుడు జంజావతి గురించి చెబుతారు. కానీ 25 సంవత్సరాలుగా అతీగతీ లేదు. ఇంత ప్రాముఖ్యత గల ప్రాజెక్టు విషయంలో బడ్జెట్ కేటాయింపులు లేవు. ప్లాన్ బడ్జెట్‌లో రు. 2,000 కోట్లు కరెంట్ సబ్సిడీ కొరకు కేటాయించారు. ఇదిచాలా వింతగా వుంది. రు. 350 కోట్లు ప్రచారానికి వినియోగిస్తోంది ఈ ప్రభుత్వం . సంవత్సరానికి రు . 50 కోట్లు ప్రచారానికి చాలు. ఏముంది టివికి పేపర్స్‌కు యివ్వడమే కదా. చెప్పిందే చెప్పడం, అంతే కదా. సంవత్సరానికి రు. 50 కోట్ల చొప్పున కేటాయిస్తే ఈ ప్రాజెక్టు తప్పకుండా పూర్తవుతుందనే విషయం తమవ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈయొక్క బెనిఫిట్ కాస్ట్ రేషియో ఎక్కువున్నప్పటికీ, ఇప్పుడున్న అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, అధిక వర్షాలను,ప్రవాహ ఉధృతిని దృష్టిలో పెట్టుకొని వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు దయతో దీన్ని అంగీకరించాలి. మంత్రిగారు సమాధానంలో ప్రస్తుత పరిస్థితిని గురించి వివరించారు. చదివి వినిపిస్తాను . '' దర్యాప్తు పూర్తి అయింది. బ్యారేజ్‌కి ఫ్లడ్ బ్యాంక్స్ డిజైన్లు కేంద్ర డిజైన్ల సంస్థ నుండి అందాయి. ప్రధాన కాల్వకు హైడ్రాలిక్ వివరాలు ఆమోదించడం జరిగింది. సవివరమైన అంచనాలను రూపొందించడం జరిగింది. 8 పెద్ద నదీలోయ క్రాసింగులకు సవివరమైన డ్రాయింగులు, డిజైన్లు కేంద్ర డిజైన్ల సంస్థ నుండి పొందవలసి వున్నది . దీనిలో అటవీ భూమి ఏదీ ప్రమేయం కలిగి లేదు. ప్రాజెక్టుల ఆమోదాలు త్వరగా పొందాలన్న వుద్దేశంతో తోటపల్లి బ్యారేజ్, తారకరామ తీర్థసాగరం, పెద్దగెడ్డ ప్రాజెక్టుల దర్యాప్తు పనిని చేపట్టేందు కోసం '' తోటపల్లి బ్యారేజ్ సర్కిల్'' అనే పేరుతో ఒక ప్రత్యేక సర్కిలును విజయనగరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతిపాదిత బ్యారేజ్ పథకానికి సంబంధించి ఇఐఎ., ఇయంపి నివేదిక రూపొందించడం కోసం మొదటి వాయిదాగా రు. 2.24 లక్షల మొత్తాన్ని 17.8.2000 తేదీన సి.ఇ.యస్.యస్ కు చెల్లించడం జరిగింది '' అని చెప్పారు. తోటపల్లి బ్యారేజ్ విషయమే బాధాకరంగా వుంది. ఎన్నో మంచి మాటలు చెప్పారు, ప్రజలు సంతోషించారు. ఇదేమిటి అధ్యక్షా. ఎక్కడా బడ్జెటులో దీని గురించి కేటాయింపు లేదు. మీడియం అండ్ మేజర్ యిరిగేషన్ క్రింద దీనికి నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. రు. 2. 2 లక్షలు యిన్వెస్టిగేషన్స్ కొరకు, డిజైన్లు రూపొందించడం కొరకు యిచ్చామని చెప్పారు. ఇది కంటి తుడుపు చర్య కాదా అని అడుగుతున్నాను. మంత్రిగారు దీనిపైన దృష్టిసారించాలి. బడ్జెటులో మరికొంత మొత్తం కేటాయించండి. కనీసం ఐదారు కోట్ల రూపాయలు కేటాయించవలసిందిగా , టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకొని టేకప్ చేసి తోటపల్లి బ్యారేజ్ నిర్మాణానికి కృషి చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం . శివున్నాయుడు: అధ్యక్షా, తోటపల్లి బ్యారేజ్ నిర్మాణం గురించి సోదర సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. ఈ బ్యారేజ్ గురించి చెప్పేటప్పుడు నాకు ఒక సామెత జ్ఞాపకం వస్తుంది. '' మింగ మెతుకులేదు, మీసాలకు సంపెంగ నూనె '' అన్నట్లుగా వుంది పరిస్థితి. మా ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా గిరిజనులకు, బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడుతుందని కొణుసుల గుమ్మగెడ్డ, సరుగుడు గూడ గెడ్డ, వనకాబడిగెడ్డ, వలకోలగెడ్డ, అడారు గెడ్డ, సురాపాడు, జంజావతి రిజర్వాయర్ కావాలని మేము ఎన్నో సంవత్సరాలుగా విజ్ఞాపనలు చేసినా అవి గుర్తింపులోకి రాలేదు. జంజావతిని మాత్రం 1974లో ప్రారంభించడం జరిగింది. దాని గురించి ఉపన్యాసాలు తప్ప కేటాయింపులు కాని, నిర్మాణం చేసే ఆలోచన

గాని ప్రభుత్వానికి వున్నట్లుగా మాకు కనిపించడం లేదు. తోటపల్లి రిజర్వాయర్ చాలా ఉపయోగకరమైనది. ఈ రిజర్వాయర్ వల్ల రెండు జిల్లాలకు ఉపయోగం చేకూరుతుంది. ఈ రిజర్వాయర్ వల్ల ముంపుకు గురి అయిన భూముల వల్ల ఆ తొమ్మిది గ్రామాలలోని వ్యవసాయం చేసుకునే వేలాదిమంది రైతులకు , వారి కుటుంబాలకు నష్టం వాటిల్లిన విషయం తెలియజేస్తున్నాను. సామాన్యంగా ఏ ప్రాజెక్టును నిర్మాణం చేసినా ఫారెస్ట్ కాని ప్రభుత్వ బంజరు భూములు కాని ఎక్కువ శాతం ముంపుకు గురి అవుతాయి. కానీ ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపుకు గురి అయిన భూములకు సంబంధించిన పరిస్థితి అందుకు భిన్నంగా వుంది. ముంపుకు గురి అయిన భూములు నూటికి నూరు శాతం రైతులు వ్యవసాయం చేసుకునే భూములే అనే విషయం తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టు వల్ల ముంపుకు గురి అయిన తొమ్మిది గ్రామాల్లో , రెండు గ్రామాలకు సంబంధించి వరద కట్టలు వేసి గ్రామాలకు యిబ్బంది లేని పరిస్థితి కల్పిస్తామని స్టేట్‌మెంట్‌లో చెప్పారు గౌరవ మంత్రివర్యులు. నేను వారిని సభాముఖంగా కోరుతున్నాను. ప్రాజెక్టు నిర్మాణం జరిగితే వరద కట్ట నిర్మించిన రెండు గ్రామాలు మిగులుతాయే కాని వారి పొలాలుకూడా ముంపుకు గురి అవుతాయి. అందువల్ల ముంపుకు గురయ్యే గ్రామాలలో వాటిని కూడా చేర్చవలసిందిగా కోరుతున్నాను. ముంపుకు గురయ్యే భూములకు సంబంధించి ల్యాండ్ ఆక్విజిషన్ చేసి నష్ట పరిహారం యిచ్చే విషయంలో ప్రస్తుత పరిస్థితులను ప్రభుత్వం ఆలోచించి నష్ట పరిహారం యివ్వవలసిన అవసరం వుంది. అక్కడ లోకల్‌గా వున్న రేటు , రిజిస్ట్రేషన్ రేటు, మార్కెట్ వేల్యూ అన్నీఆలోచించి రైతుకు నష్ట పరిహారం యిప్పించవలసిన అవసరం వుంది. కానీ ఈ రిజర్వాయర్ క్రింద ముంపుకు గురయిన భూముల విషయంలో చాలా తక్కువ రేటు 20, 30 ఎకరాలకు లక్షో, లక్షన్నర రూపాయలలో యిచ్చే పరిస్థితి అక్కడ వున్న విషయం సభాముఖంగా గుర్తు చేస్తున్నాను. వెంగళరాయసాగర్‌ను 24 సంవత్సరాల క్రితం ప్రారంభించగా, ఐదు సంవత్సరాల క్రితం నుండి పంట పొలాలకు నీరు అందిస్తోంది. కానీ ముంపుకు గురయిన రైతులకు యింతవరకు నష్ట పరిహారం అందని విషయం గుర్తు చేస్తున్నాను. అటువంటి కార్యక్రమం కాకుండా, ఈ రిజర్వాయర్ క్రింద ముంపుకు గురి అయిన రైతాంగానికి వారి జీవనం సజావుగా సాగడం కోసం మీరు యుద్ధ ప్రాతిపదిక మీద నష్టపరిహారం మంజూరు చేయవలసిన అవసరం వుంది.

**మ.12.00**

అంతేకాకుండా, ఈ ప్రాజెక్టు వల్ల పార్వతీపురం,నాగూరు నియోజకవర్గాల్లో 5037 ఎకరాల భూమి 9 గ్రామాల్లో ముంపుకు గురవుతాయి. ఒక్క ఎకరానికి కూడ సాగునీరు అందించే పరిస్థితి లేదు . ఈ రోజు మీరిచ్చిన వివరాల ప్రకారం 16 టి.ఎం .సి.ల నీటిని వాడుకొనే హక్కు మనకు ఉంది ఒరిస్సా రాష్ట్రంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం . అయితే ఇంతకుముందు గవర్నర్‌గారి ప్రసంగానికి చెందిన బుక్‌లెట్‌లో పదుకొండున్నర టి.ఎం .సి.ల నీటినే వాడుకోవాలని చెప్పారు. దాని వల్ల 1,20,000 ఎకరాలకు నీటిని అందిస్తామన్నారు. అయితే ఇంకా నాలుగున్నర టి.ఎం .సి .ల మిగులు నీరు ఉంటుంది. ఆ నీటిని ఈ రెండు నియోజకవర్గాల ప్రజలకు త్రాగునీటి కోసం అందించవలసిందిగా కోరుతున్నాను. అక్కడ అన్నీ గిరిజన గ్రామాలే. వాటికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అయినా నీటిని అందించేందుకు గాను ప్రతిపాదనలను ఈ ప్రాజెక్టులో పొందుపరచాలని మీ ద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. అంతేకాకుండా తోటపల్లి రిజర్వాయరును మీరు తీసుకొనిరావాలనుకొంటే, ఆ రిజర్వాయరు నిర్మాణం వల్ల భూములను కోల్పోయే వారికి సత్వరమే నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా, ప్రస్తుతం అక్కడ ఉన్న మార్కెట్ వాల్యూ ప్రకారం నష్టపరిహారం లెక్క కట్టి చెల్లించాలి అని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదనాలు తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, విజయనగరం జిల్లా నాగావళి నదిపైన తోటపల్లి రెగ్యులేటర్ అనే ఒక రెగ్యులేటర్‌ను 1908వ సం .లో నిర్మించడమయింది .దీనికి ఎడమ, కుడి ప్రక్కల ఉన్న కాలువల ద్వారా 40,300 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందచేయడం జరుగుతున్నది. అయితే ఇది క్షీణ దశలో ఉన్నందున ప్రస్తుత ఆయకట్టు తగ్గే పరిస్థితి ఉంది. అంద ుకే ఆ నదిపై ఒక కొత్త రెగ్యులేటర్ లేదా రిజర్వాయరు కట్టాలని ప్రతిపాదించారు. 16 టి.ఎం .సి.ల నీటిని ఉపయోగించుకోవడానికి గాను ఈ

రిజర్వాయరును కట్టాలని ఆలోచన చేస్తున్నారు . 1985వ సంవత్సరంలోనే ఇన్వెస్టిగేషన్ పూర్తయింది. ఈ తోటపల్లి రిజర్వాయరు ద్వారా కొత్తగా 1,65,000 ఎకరాలకు ఆయకట్టుకు సాగునీటి సౌకర్యం కల్పించాలని దీని ఉద్దేశ్యం .ప్రస్తుతం 64 వేల ఎకరాలకు నీరు అందుతున్నది .ఈ రిజర్వాయరు నిర్మాణం వల్ల శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించి 23 గ్రామాలు ముంపుకు గురవుతాయి. అంటే దాదాపు 13,281 ఎకరాలు ముంపుకు గురవుతాయి. అందులో 10,822 ఎకరాలు క్యాచ్మెంట్ ఏరియా క్రింద వుంది. దానికి కొంత ఇబ్బంది వస్తుందని చెప్పి, 1990వ సం .లో నాగావళి నదిపైన రిజర్వాయరుకు బదులుగా, ఒక బ్యారేజీ నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పుడు 9 గ్రామాలు ముంపుకు గురవుతాయి. అందులో రెండు గ్రామాల్లో వరదగట్టు ను ఏర్పాటు చేయడం ద్వారా సంరంక్షించాలనుకొంటున్నారు. ముంపుకు గురి అయ్యే విస్తీర్ణం మాత్రం 5,037 ఎకరాలు . దీనిని బ్యారేజ్ రూపంలోకట్టాలని నిర్ణయించారు. ఈ రిజర్వాయర్కు సంబంధించి కొన్ని పరస్పర విరుద్ధమైన బడ్జెట్ వివరాలున్నాయి. ఒకటి ఏమిటంటే, ప్రస్తుతం ఈ తోటపల్లి రిజర్వాయరు 500 మీటర్ల అప్ స్ట్రీమ్ వద్ద రెండు వైపులా కట్టాలని నిర్ణయించారు.దీని వల్ల శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 1,20,000 ఎకరాలకు నీరు అందుతుందని చెప్పారు . అధ్యక్షా, దీనికి సంబంధించినంత వరకు ఒకసారి బడ్జెట్ అలొకేషన్ చూసినట్లయితే, గత శాసనసభలో ఈ విషయమై చర్చకు వచ్చింది. గౌ.ముఖ్యమంత్రిగారు 200 కోట్లరూపాయలు ఇస్తున్నట్లుగా అక్కడి పత్రికలలో ఆ రోజే వ్రాయడం జరిగింది . కాని ఒకసారి బడ్జెట్ వివరాలు తీసుకొన్నట్లయితే, అది వేలల్లో మాత్రమే ఉంది. దానిని కూడ నాన్--ప్లాన్లో రిలీజ్ చేశారు. ప్రకటించినట్లుగా కోట్లాది రూపాయలు రిలీజ్ చేసినట్లయితే, ఆ పని పూర్తవుతుంది. నిన్ననే మనం చాల విస్తృతమైన చర్చ చేశాం . వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి ఇరిగేషన్ వనరులకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రభుత్వం మాటలు మాత్రమే చెపుతున్నది తప్ప చేతల్లో లేదు .వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించిన ఇటువంటి ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం ఖచ్చితమైనటువంటి, నిర్దిష్టమైన టువంటి డబ్బు కేటాయించకుండా, పని పూర్తవ్వాలంటే ఎట్లా అవుతుంది? కనీసం త్రాగునీరు అయినా ఆ ప్రాంతానికి ఇచ్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేసి ఎప్పటికప్పుడు దీనికి సంబంధించినటువంటి వర్క్ను మానిటర్ చేస్తూ, ఈ బ్యారేజ్ నిర్మాణం పూర్తి చేస్తే అనేక రకాలుగా ఉపయెగం ఉంటుంది. లేకపోతే ఆ ప్రాంతాలకు చాల నష్టం జరుగుతుంది . అందుకని ఇప్పటికైనా సరే, ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని డబ్బు అలాట్ చేయాలి డబ్బు కేటాయించకుండా మాటలు మాట్లాడవద్దు . మాటలకే వినడానికి సొంపుగా ఉంటాయి. ఇది ఎలా ఉందంటే చూసుకొంటే మొరవాలి, చెప్పుకొంటే ఏడవాలి అన్నట్లుగా ఉంది. ఈ విషయంలో ఒక టైమ్ బౌండ్ ప్రకారంగా తీసుకొని చేస్తే అది ఉపయోగంగా ఉంటుంది . లేట్ అయినకొద్దీ ఎస్టిమేటెడ్ కాస్ట్ పెరిగిపోతుంది. దానిని చివరకు ప్రజలే భరించాలి . కాబట్టి ఈ రిజర్వాయర్ను సత్వరమే చేపట్టి పూర్తి చేయాలని తమరి ద్వారా మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ ఎస్..విజయరామరాజు: అధ్యక్షా, చాల సంతోషం . ఇదొక అపూర్వమైనటువంటి విషయం . ఎందుకంటే 400 కోట్ల రూపాయాలతో నాగావళి నదిపైన నా నియోజకవర్గం అయినటువంటి నాగూరుకు సంబంధించి తోటపల్లి గ్రామం వద్ద ఈ రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నందుకు. ఇప్పటికే ఇక్కడ ఒక రెగ్యులేటర్ ఉంది . దీని ద్వారా దాదాపు 64 వేల ఎకరాలకు నీరు అందివ్వడం జరుగుతుంది. 1980వ సం .లో సుధాకర్రావుగారు ఇరిగేషన్ మినిస్టర్గా ఉన్నప్పుడు, బహుశా 6వ శాసనసభ అనుకొంటా, ఈ ప్రాజక్టు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ, నేను ఈ హౌజ్ నుండి అప్పుడు వాకౌట్ చేశాను. ఎందుకంటే, ఆనాడు రిజర్వాయరు ఎత్తు చాల పెంచి కట్టడం వల్ల దాదాపు 45 గ్రామాల్లో అనేక వేల ఎకరాలు ముంపుకు గురయ్యాయి.ఇప్పుడు ఉన్నటువంటి పట్టిగడ్డ క్రింద 15 వేల ఎకరాలు ఇరిగేటెడ్ ల్యాండ్ అంతా సబ్మర్జ్ అయ్యే ప్రమాదం ఉండటం వల్ల నేను వాకౌట్ చేశాను. దానితో దాని డిజైన్ మార్చి, ఎత్తు తగ్గించి ఈ ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. అయినప్పటికీ నా నియోజకవర్గానకి తీవ్ర అన్యాయం జరుగుతున్నది . ఎందుకంటే ఇప్పటికే 9 గ్రామాలు మునిగిపోతాయని సర్వే రిపోర్టులు తెలుపుతున్నాయి. అట్లాగే సుమారు 5 వేల ఎకరాలు సబ్మర్జ్ అవుతుంది.ఇప్పటికే నా నియోజకవర్గంలో దాదాపు ఏడెనిమిది చిన్నతరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం గురించి దాదాపు 10,15 సంవత్సరాల క్రితం ఇన్వెస్టిగేషన్ పూర్తి చేస్తే, 25 కోట్ల రూపాయాలు కూడ ఖర్చు పెట్టని పరిస్థితి ఉంది. కొనళుసులగుమ్మిగెడ్డ, సరుగుడుగూడ గెడ్డ, వరహాలగెడ్డ, ఆడారుగెడ్డల రిజర్వాయర్లు నిర్మించకుండా, మరి

400 కోట్ల రూపాయాల ఖర్చుతో, ఈ రిజర్వాయరును నిర్మించి ఈ రెండు జిల్లాలకు చెందినటువంటి ప్రాంతాలను సశ్యశ్యామలం చేస్తామని చెప్పిన విషయం ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

ను.12.10

1967-68 సంవత్సరంలో 'నక్సల్‌బరీ ' ఉద్యమం పార్వతీపురంలో మా నియోజకవర్గానికి సంబంధించిన గిరిజనులు ప్రారంభించారు. 2 – 3 సంవత్సరాలు సాగిన ఈ ఉద్యమం సౌత్ ఏషియానే గడగడ లాడించింది. అక్కడున్న గిరిజనుల భూముల్ని సబ్‌మెర్జి చేసి, న్యాయపక్షంగా చేస్తే ఈ నిర్మాణం నా నియోజకవర్గంలో అవుతుంది. నా నియోజకవర్గ ప్రజలకు ఉపయోగం జరగాలి. ఎటువంటి ఉపయోగం వారికి జరగకపోగా ఇన్‌వెస్టుమెంటు చేసి రూ.25 కోట్లు ఖర్చు చేస్తే, వీటితో 6 – 7 చిన్న తరహా ప్రాజెక్టులు పూర్తవుతాయి. వీటిని పూర్తి చేయకుండా చేస్తే, అక్కడి ప్రజలు ఉద్యమిస్తారు. అక్కడ ఉండే గిరిజనుల సంగతి మీకు తెలుసు. ఇదివరకు ఈ రాష్ట్రానికి, దేశానికి, ఖండానికి నక్సల్‌బరీ ఉద్యమం ద్వారా వారి తడాఖా చూపించారు. మీరు ఈ ప్రాజెక్టు నిర్మాణం చేయడానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు. మీరు చేసే ఇన్వెస్టుమెంటు చేసి, ఆ 6 – 7 చిన్న తరహా ప్రాజెక్టుల పని మొదట ప్రారంభించి, తర్వాత ఈ ప్రాజెక్టును కట్టవలసిన పరిస్థితి అని మంత్రి గారిని రిక్వెస్టు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):- అధ్యక్షా, మంత్రి గారు నోట్ ఇచ్చారు. తర్వాత మన లెర్నెడ్ ఫ్రెండ్స్ కూడా చెప్పారు. ఉన్న విషయం ఏమిటంటే, ఈనాడు బ్యారేజీ నిర్మాణం అయినాక డౌన్ స్ట్రీములో నారాయణపురం ఆయకట్టు ఉంది. నా నియోజకవర్గం, స్పీకరు గారి నియోజకవర్గం, తమ్మినేని సీతారాం గారి నియోజకవర్గం, గద్దె బాబూరావు గారి నియోజకవర్గంలో కొంత భాగానికి ఈ నారాయణపురం ఆయకట్టు ద్వారా నీళ్లు అందుతున్నాయి. అటువంటి సందర్భంలో మంత్రి గారిని ఒక ఎష్యూరెన్సు అడుగుతున్నాను. మా తాలూకు నారాయణపురం ఆయకట్టుకు ఏమాత్రం నష్టం కలగకుండా, డిజైను తీసుకురావలసిన అవసరం ఉంది. ఎందుకంటే మాకు ' రైపేరియన్ రైట్సు' ఉన్నాయి. ఈ రైట్సుకు దెబ్బ తగలకుండా, ఇన్‌వెస్టుమెంటు చేసి చెయ్యాలి. తోటపల్లి గురించి ఆన్సరులో ఇచ్చారు. 64 వేల ఎకరాలు ఒరిజినల్‌గా ఉన్నాయి. ఈనాడు లక్షా 65 వేల ఎకరాలకు అదనంగా నీరు ఇవ్వవచ్చునని అన్నారు. అటువంటి పరిస్థితులలో మేము డౌన్ స్ట్రీములో ఉన్నాము. మాకు రైపేరియన్ రైట్సు ఉన్నాయి కనుక మా హక్కులకు భంగం కలగకుండా డిజైన్ చేయాలి. సరే, నాగావళి, జంఝావతి కడుతున్నాం . శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించి నాగావళి వాటరు వస్తోంది. మాకు దెబ్బ తగలకుండా చూడాల్సిన అవసరం ఉంది. నేను కూడా చదువుకున్నవాడిని. ఎటువంటి పరిస్థితులలో లేనిపోనివాటిల్లోకి ఇంటర్‌ఫియర్ కావడం నా ఉద్దేశం కాదు. మా నియోజకవర్గం, స్పీకరు గారి నియోజకవర్గం, సీతారాం గారి నియోజకవర్గం, బాబూరావు గారి నియోజవర్గంలోని వారికి నీళ్లు అందుతున్నాయి. ఇది చాలా సున్నితమైన విషయం . బాగా స్టడీ చేసి, మాకు ఎష్యూరెన్సు ఇచ్చి, తదుపరి చర్యలు తీసుకోండి. లేకపోతే, at the expense of my people, జరగకూడదని కోరుతున్నాను.

శ్రీ పి. జగన్మోహనరావు :- అధ్యక్షా, వారు సరిగా ఫాలో కాలేదు. 304 కింద మాట్లాడుతున్నాం, తక్కువ సమయం ఉంటుందని చెప్పాను. 16 టిఎంసి నీరు అందులో ఉంటుంది. నిజానికి ఆ బ్యారేజీ నిర్మాణం అయినాక అది ఒక మినీ సైజు రిజర్వాయరు లాంటిది. మంత్రి గారికి కూడా తెలుసు. ఇంకా ఒరిస్సా ప్రాంతానికి నీరు పంచినా వారు కూడా ఉపయోగించుకుంటారు. ఆ ప్రాంతం సస్యశ్యామలం అయ్యే పరిస్థితి ఉండదు, ఎందుకంటే అదంతా కొండలు గుట్టలూను. వారిని ప్రొటెక్టు చేస్తూ ఇవ్వమని బాబూరావు గారు అన్నారు. We also support you. We want it. మీకు కూడ తప్పకుండా అవకాశం ఉంది. ఇంకా మనవి చేసేది, ఈ డిజైన్సు ఇంకా మార్చుకుని, మంత్రి గారు శ్రద్ధ తీసుకుని, మరో 10 –20 వేల

ఎకరాలకు నీరు ఇవ్వవచ్చును. నా నియోజకవర్గం తెర్లాం లో తిండిలేక కొంతమంది గోదావరి, కృష్ణా జిల్లాలకు ఉపాధి కోసం పోతున్నారు. తమ రైపేరియన్ రైట్సుకు ఎటువంటి భంగం వాటిల్లదు. బాబూరావు గారు కూడా మెన్షన్ చేశారు. మీరు ఫాలో కాలేదనుకుంటా.

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు ః-అధ్యక్షా, అంతర్ రాష్ట్ర నది అయిన నాగావళి నది పైన తోటపల్లి బ్యారేజి పథకాన్ని ప్రతిపాదించడమయింది. ఆంధ్రప్రదేశ్, నాగావళి నది నుండి 16.00 టిఎంసిల నీటిని వినియోగించుకోడానికి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ పథకాన్ని చేపట్టడం ద్వారా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 1,20,000 ఎకరాలకు అదనంగా సాగునీటి సౌకర్యాన్ని కల్పించవచ్చును.

ప్రస్తుత వ్యవస్థలు ః- ' తోటపల్లి రెగ్యులేటరు ' అనే ఒక రెగ్యులేటరును 1908వ సంవత్సరంలో నిర్మించడమయింది. 40,300 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందజేయడానికి ఎడమ ప్రక్కన, కుడి ప్రక్కన కాలువ వ్యవస్థ కుడా దీనికి ఉంది. అంతే కాకుండా, రెగ్యులేటరు క్రింద ఒక ఓపెన్ హెడ్ ఛానల్ ఉంది. దానివలన 23,700 ఎకరాలకు ప్రయోజనం కలుగుతుంది. ఆ విధంగా, ప్రస్తుతానికి 64,000 ఎకరాల ఆయకట్టు ఉన్నది.

రెగ్యులేటరు ఆయుష్షు కాలం ముగిసినందున, అది క్షీణిస్తున్న సూచనలు కన్పిస్తున్నందున, లభ్యమవుతున్న 16.00 టిఎంసిల నీటిని వినియోగించుకుంటూ ఆ నదిపై ఒక కొత్త పథకాన్ని చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

రిజర్వాయరు ప్రతిపాదనలు ః- ప్రస్తుతం ఉన్న రెగ్యులేటరుకు సమీప పై భాగాన ఒక రిజర్వాయరు నిర్మాణానికి 1985లో దర్యాప్తును చేపట్టడమయింది.

ఈ ప్రతిపాదన వలన, ప్రస్తుతం ఉన్న 64,000 ఎకరాలకు అదనంగా, కొత్తగా 1,65,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సౌకర్యాన్ని ఇవ్వవచ్చును. కాని, నది ఒడ్డున ఉన్న 23 గ్రామాలు 13,281 ఎకరాల ఆయకట్టు ముంపుకు గురి కాగలదు. అందులో, 10,822 ఎకరాలు గుమ్మిడిగెడ్డ, ఒట్టిగెడ్డ, జంఝావతి ప్రాజెక్టు క్రింద ఉన్నాయి. ఈ ముంపు మొదలయిన వాటిని తగ్గించడానికి అనేక ప్రత్యామ్నాయాలను పరిశీలించడమయింది.

1990 వ సంవత్సరంలో, పై నది మీద ఒక రిజర్వాయరుకు బదులుగా, ఒక బ్యారేజి నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించడమయినది. ఇప్పుడు 9 గ్రామాలు ముంపుకి గురి కాగలవు. అందులో 2 గ్రామాలను వరదగట్టును ఏర్పాటు చేయడం ద్వారా సంరక్షించడమవుతుంది. ముంపుకు గురి అయ్యే ఆయకట్టు 5,037 ఎకరాలు మాత్రమే. ఈ ప్రతిపాదనను 1992లో ప్రభుత్వం ఆమోదించింది.

బ్యారేజి ప్రతిపాదనలు ః- ఇరువైపులా మట్టి వరదగట్లతో ప్రస్తుతం ఉన్న రెగ్యులేటరు ఎగువ ప్రవాహంలో 500 మీటర్ల వద్ద ఒక బ్యారేజీని నిర్మించాలని ఇప్పుడు ప్రతిపాదించడమయింది. ప్రస్తుతమున్న ఎడమ, కుడి కాలువలు, ఓపెన్ హెడ్ కాలువలను కుడి, ఎడమ వైపు రెండింటిలోను వేరే ప్రధాన మురుగు కాలువల ద్వారా కలవడమవుతుంది.

అంతేగాక, 1,20,000 ఎకరాల విస్తీర్ణం గల కొత్త ఆయకట్టును సాగు చేసేందుకు కుడి వైపున 107 కిలోమీటర్ల పొడవు గల ఒక కొత్త కాలువను త్రవ్వడమవుతుంది. ఈ కాలువ గుర్ల మండలంలోని గాడిగెడ్డ వద్ద ముగుస్తుంది.

ప్రయోజనాలు :-

| | |
|---|---|
| ఎడమ, కుడి, ఓపెన్ హెడ్ కాలువల క్రింద ప్రస్తుతం ఉన్న ఆయకట్టు -- | 64,000 ఎకరాలు. |
| విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో కొత్త ఆయకట్టు --- | 1, 20,000 ఎకరాలు. |
| | ---------------------- |
| | 1,84,000 ఎకరాలు |

ప్రయోజనం పొందిన అదనపు కొత్త గ్రామాలు :-

| | |
|---|---|
| శ్రీకాకుళం జిల్లా 127 గ్రామాలు | 50,522 ఎకరాలు |
| విజయనగరం జిల్లా 147 గ్రామాలు | 69,478 ఎకరాలు |
| | ---------------- |
| | *274 గ్రామాలు 1,20,000 ఎకరాలు* |
| | ---------------- |

మ . 12 .20
సవివరమైన దర్యాప్తు పూర్తయింది . బ్యారేజికి ఫ్లడ్‌బ్యాంక్స్ డిజైన్లు కేంద్ర డిజైన్ల సంస్థ నుండి అందాయి . ప్రధాన కాలువకు హైడ్రాలిక్ వివరాలు ఆమోదించడం జరిగింది .. సవివరమైన అంచనాలను రూపొందించడం జరిగింది . 8 పెద్ద నదీలోయ క్రాసింగులకు సవివరమైన డ్రాయింగులు, డిజైన్లు కేంద్ర డిజైన్ల సంస్థ నుండి పొందవలసి ఉన్నది . దీనిలో అటవీభూమి ఏదీ ప్రమేయం కలిగిలేదు ప్రాజెక్టుల ఆమోదాలు త్వరగా పొందాలన్న ఉద్దేశ్యంతో, తోటపల్లి బ్యారేజి, తారకరామ తీర్థసాగరం, పెద్దగెడ్డ ప్రాజెక్టుల దర్యాప్తు పనిని చేపట్టేందుకోసం తోటపల్లి బ్యారేజీ సర్కిలు అనేపేరుతో ఒక ప్రత్యేక సర్కిలును విజయనగరంలో ఏర్పాటుచేయడం జరిగింది . ప్రతిపాదిత బ్యారేజి పథకానికి సంబంధించి ఇ ఇఎ, ఇఎంపి నివేదిక రూపొందించండం కోసం మొదటి వాయిదాగా రు 2.24 మొత్తాన్ని 17.8.2000 తేదీన సి ఇ ఎస్ ఎస్ కు చెల్లించడం జరిగింది .

వారు కూడా దీని రిపోర్టు కోసం ఒక సంవత్సరంన్నర కావాలని అన్నారు . మనం సంవత్సరం లోపల కావాలని చెప్పి దాని గురించి ఎదురుచూడడం జరిగింది . దీనిపై గౌరవసభ్యులు, పెద్దలు ఎంతో వివరంగా అన్నికోణాల నుండి మాట్లాడారు . ఇది వచ్చిన తరువాత సిడబ్ల్యు సి, ప్లానింగ్ కమీషన్, పర్యావరణ శాఖ నుండి అనుమతి పొంది

ఫైనాన్షియల్ అసిస్టెన్స్‌కు ప్రయత్నం చేయడం జరుగుతుంది. గౌరవసభ్యుల ఆవేదన, వారు చెప్పినదాంట్లో మాకు కూడా స్పష్టమయిన అవగాహన కలిగింది ఈ రెండు జిల్లాలలో ప్రత్యేకమయిన కార్యక్రమాలు తీసుకొని మిగతా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో గౌరవసభ్యులు జగన్మోహన రావు, ఇతర సభ్యులు మాట్లాడారు . ఇంకా రెండు మూడు విషయాలు సభ్యులు తెలిపారు . దీనిని బడ్జెట్‌లో పెట్టవచ్చునని సూచించారు . ఆ సందర్భంలో మాట్లాడిన పెద్దలు శివునాయుడు గారు గానీ, విజయ రామరాజు గారు గానీ మా వైపు నుండి సోదరులు సూర్యనారాయణ గారు గానీ కొన్ని విషయాలు చెప్పారు వారు చెప్పిన విషయాలు క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది . ప్రస్తుతం ఉన్న ఎవైలబిలిటీ 1 లక్ష 60 వేలకు సరిపోతుందని చెప్పిన సందర్భంలో దీనిని 1 లక్ష 20 వేలకు కుదించడం జరిగింది ఇంకా కొన్ని నీళ్లు వస్తాయనే మాట గౌరవసభ్యులు చెప్పడమే కాక రిపోర్టులో కూ డా ఉంది . గ్రామాలు మునిగిపోకుండా కాపాడాలని కూడా సభ్యులు కోరడం జరిగింది . గ్రామాలు మునిగిపోకుండా కట్టలు కట్టడం జరుగుతుంది ఇప్పటికే 9 గ్రామాలు మునిగిపోవడం జరిగింది . ఇంకా పెంచితే ఇంకా కొన్ని గ్రామాలు ముంపునకు గురయ్యే విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఏవిధమయిన నష్టం జరగకుండా, ప్రాజెక్టు సబ్‌మెర్జి అయినపుడు కాం పెన్సేషన్ కూడా ఇవ్వని పరిస్థితులను, గత అనుభవాలను సభ్యులు చెబుతున్నారు వీటిని దృష్టిలో పెట్టుకొని గతంలోని ప్రభుత్వాల జోలికి, రాజకీయాలు మాట్లాడకుండా ల్యాండ్ ఎక్విజిషన్, ఆర్ అండ్ ఆర్ కు స్పష్టమయిన విధానం ఉండేది కాదు . కొన్నిసార్లు బలవంతంగా తీసుకొని నిర్మాణం చేసిన సంగతి గౌరవసభ్యులకు తెలుసు . ఈరోజు ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఉన్న ఆయకట్టుకు ప్రొటెక్షన్ చేయాలనీ, ముంపుకు గురైనవారిని న్యాయమైన రిహ్యాబిలిటేషన్ కల్పించాలని రి సెటిల్‌మెంట్, ఆర్ అండ్ ఆర్ స్పష్టమైన ప్యాకేజితో ఈరోజు తీసుకుంటున్నాము . కేంద్రప్రభుత్వం కూడా చేస్తున్నారు కాబట్టి కొంత ఆలోచన సమీకృతం చేయాలి . విజయ రామరాజు గారు చెప్పారు . మా దగ్గర చిన్న చిన్న ప్రాజెక్టులు వున్నాయి వాటిని బైపాస్ చేసి 400 కోట్ల ప్రాజెక్టుకు వెళుతున్నారు, ఒకసారి ఆగి చూసుకోండి అనే మాట చెప్పారు . నాకు అభ్యంతరం లేదు వారు చెప్పింది చేస్తే సర్వేగానీ, ఇన్వెస్టిగేషన్‌గానీ . ...

శ్రీ **ఎస్ . విజయ రామరాజు** : అధ్యక్షా, ఇప్పుడు దాదాపు 15 సంవత్సరాల క్రితం ఇన్వెస్టిగేషన్ అయి, చీఫ్ ఇంజనీర్ ఆఫీసులో మూలుగుతోంది . మాకు చెప్పిన వనవాపడి గడ్డ గానీ, సరుగుడు తోట గడ్డ గాని, కణుసులగుమ్మ గడ్డ గాని ట్రైబల్ ఏరియాలకు సంబంధించినవి .

శ్రీ ఎం . వెంకటేశ్వర రావు : గౌరవసభ్యులు మెన్షన్ చేసిన సూచనలు తప్పకుండా తీసుకొని వాటిని గ్రౌండింగ్ చేస్తే మేజర్ ప్రాజెక్టు ప్రత్యేకమయిన ప్రాంతంగా డెవలప్ అయే అవకాశం ఉంది . దీనివలన 1 లక్ష 20 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది . కాంపెన్సేషన్ విషయంలో మిగిలిన ప్రాజెక్టులను నెగ్లెక్ట్ చేశారనే అభిప్రాయం కుడా వుంది . గతంలో చాలాసార్లు జరిగింది . ఇవన్నీ చూచి మీ ప్రాంతానికి న్యాయం జరిగేదానికి బ్యాక్‌వర్డ్ ఏరియాలకు సంబంధించి నిన్న ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు . ఆ ప్రాంతాలకు ఎయిడ్ చేసి మిగిలిన బ్యారేజి పూర్తి చేస్తామని చెప్పారు . బడ్జెట్‌లో కూడా చెప్పారు మన నర్సింహయ్యగారు చాలా స్పష్టంగా చెప్పారు . వారు ప్రతిపక్షం కాబట్టి వారు చేసే సూచనలు పరిగణనలోకి తీసుకోడానికి మేము సిద్ధంగా వున్నాము . డబ్బులయితే లేవు, మీరయితే చేయాలి అన్నారు ఇక్కడ ఒక మాట గుర్తువస్తుంది . కుండలో అన్నం కుండలో ఉండాలి, అబ్బాయి మాత్రం లావవ్వాలి అంటే ఇది ఎక్కడి సిద్ధాంతమో నాకు అర్థం కావడంలేదు . వారు ప్రతిపక్షం గా బాధ్యత తీసుకొని నిధుల సమీకరణలో వారికున్న అపారమైన అనుభవంతో అడ్డంగా చెప్పి మాట్లాడడం కంటే చాలా బాధ్యతాయుతమైన సలహాలు ఇవ్వాలని గౌరవసభ్యులను కోరుతున్నాను . ఈ రాష్ట్రంలో ఎంత చేసినా ఇరిగేషన్‌కు చేయాల్సినది ఇంకా చాలావుంది .. వేలాది కోట్ల రూపాయలు మొబిలైజ్ చేయాలని అందరూ అనుకొంటున్న సందర్భంలో ఆ విధంగా సూచనలు చేయండి .

కనస్ట్రక్టివ్‌గా సలహాలు ఇవ్వండి . తప్పకుండా మీరు ఇచ్చిన సూచనలను తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలుపుతూ, ఈ నారాయణపూర్ ఆనకట్ట 40 వేల ఎకరాలతో మీ రైట్స్ ప్రొటెక్ట్ చేయడం జరుగుతుంది, అవసరం అయితే మరొకసారి కూర్చొని మీ అందరితో మాట్లాడి సమన్వయపరచి ఎస్యూరెన్స్ ఇచ్చి ప్రాజెక్టు నిర్మాణానికి తగినచర్యలు తీసుకుంటామని మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను .

**శ్రీ పి . జగన్మోహన రావు** : అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు సిడబ్ల్యుసి క్లియరెన్స్ అయింది . 1992 లో బ్యారేజి క్రింద ప్రపోజల్ యాక్సెప్ట్ చేయడం జరిగింది ఈ బెనిఫిట్ ఆఫ్ కాస్ట్ మీరు డబ్బు లేదంటున్నారు జీరో బేస్డ్ బడ్జెట్ ప్రవేశపెట్టారు . దీని బెనిఫిట్ కాస్ట్ రేషియో తీసుకుంటే 228:1 ఉంది . ఎవరయినా ముందుకు వచ్చి ఇస్తారు .. చాలా పేదప్రాంతం, వెనుకబడిన, హరిజన, గిరిజన బలహీనవర్గాల వారు వుండే ప్రాంతం .

మ.12.30

అలాగే త్రాగునీరు రెండు జిల్లాలకు సంబంధించి 250 గ్రామాలకు లభిస్తోంది. మీరు అనేక ప్రాజక్టుల గురించి అనేక సంస్థల దగ్గరకు వెళుతున్నారు. ఈ విషయంలో ఏ సంస్థ అయినా ముందుకు వస్తుంది. టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ క్రింద పెట్టండి, ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ. మీరు దానికి ఏ ప్రాముఖ్యతా ఇవ్వడంలేదు. మీరు దీనిని ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేయబోతున్నారు? ఒక్కొక్క సంవత్సరానికి ఏ విధంగా స్టెప్ బై స్టెప్ తీసుకోబోతున్నారు?

ఫండింగ్ ఏజన్సీస్ గురించి చెప్పండి. అవసరమైతే మమ్మల్ని పిలవండి, మేము వచ్చి మీకు మా సహకారాన్ని అందిస్తాము. ఒకసారి దీనిపై మీరు దృష్టి సారించండి. మీరు మామూలుగా ఏదో చెప్పేసారు. అప్పటికీ నేను అన్నాను, ఇదేదో కంటితుడుపు చర్యగా వుంది, మీరు చేసిన కేటాయింపులు అని. చెప్పినప్పటికీ మీరు స్పందించలేదు. దానికి నేను నా విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. మీకు ఫండింగ్ ఏజన్సీస్ దగ్గర ప్రాబ్లమ్ వుందా? ముఖ్యమంత్రిగారి దగ్గరకు మా శాసన సభ్యులందరమూ వచ్చి అవసరమైతే కోరతాము. Whether you are prepared to go for another funding agency to get either a loan or subsidy? Secondly, are you going to fix up a time bound programme or not? ఈ రెండూ చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు : నేను అందుకనే క్లియర్‌గా చెప్పాను. నామినల్‌గా బడ్జెట్‌లో పెడితే కాదనే ఉద్దేశ్యంతో, డిటెయిల్డ్ రిపోర్టు తెప్పించుకుని, క్లియరెన్స్‌తోపాటు అవసరమైనవన్నీ పెట్టి మనం ముందుకు వెళ్లినట్లయితే, కాస్ట్ విషయం అవన్నీ విజిబుల్‌గా వున్నాయి కాబట్టి ఫండింగ్ ఏజన్సీస్ ఖచ్చితంగా వస్తారు, అలా వచ్చిన సందర్భంలో ఈ కార్యక్రమాన్ని టైమ్ బౌండ్‌గా పెట్టుకునే అవకాశం కూడా వుంది.

నేను ప్రత్యేకంగా ఇందాకనే చెప్పాను, ఇందులో అలసత్వం కాని, నిర్లక్ష్యం కాని లేవు. ఆ ప్రాంతంలో ఏమాత్రం అవకాశం వున్నా, చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నాము. మాటలలో చెప్పడం కాదు, చేతలలో ముందుకు వెళతాము, మీరే చూస్తారు. మీరు అడిగినట్లుగా రైట్స్ ప్రొటెక్ట్ చేస్తామని చెప్పాము. ఏ విధంగా చేస్తారని అడుగుతున్నారు. ఇప్పటికే దీంట్లో స్లూయిస్ కూడా పెట్టాము. అయినా, మీ అందరినీ సంప్రతించి, మీ అందరికీ న్యాయం జరిగే విధంగా, టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని ముందుకు వెళతామని గౌరవనీయులైన జగన్మోహన రావుగారికి స్పష్టమైన హామీని ఈ సభలో మీద్వారా ఇస్తున్నాను.

**CHAIRMAN**: Now, I wil take up the second matter raised under rule 304.

## 2. హైదరాబాద్ నగరపాలక సంస్థలో ఫైళ్లు గల్లంతగుటను గురించి

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్ర రాజధాని నగరాన్ని చాలా ఆదర్శవంతమైన నగరంగా, ఆకర్షణీయంగా తయారు చేయాలని మనం అనుకుంటున్నాము. ఈ రాజధాని నగరంలో ప్రభుత్వానికి సంబంధించిన భూములు, మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన భూములు అనేకం వున్నాయి. అయితే వాటిని కాపాడుకునే విషయంలో మాత్రం, మునిసిపల్ కార్పొరేషన్‌లో నెలకొని వున్న అక్రమ మార్గాల ద్వారా కొందరు వాటిని కాజేస్తూ వుంటే మనం చూస్తూ ఊరుకుంటున్నాము అనే విషయం స్పష్టమవుతోంది.

ఈ మునిసిపల్ కార్పొరేషన్‌లో కరప్షన్ ఏ రకంగా వుంది, కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రాపర్టీస్ ఏ విధంగా అన్యాక్రాంతమవుతున్నాయనేది మనం ఆలోచించవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో వుండే ప్రభుత్వ ఆస్తులు, మునిసిపల్ కార్పొరేషన్ అధీనంలో వుండే పార్కులు, కమ్యూనిటీ హాల్స్, ప్లే గ్రౌండ్స్, అలాగే సొసైటీలకు సంబంధించిన లే అవుట్స్, కార్పొరేషన్ వారు కట్టిన మార్కెట్ యార్డ్స్, కామన్ ఏరియాలైన రివర్ బెడ్స్, నాలాలు, సెప్టిక్ ట్యాంకులు, ట్యాంక్ బెడ్స్ – వీటినన్నిటినీ ఒక్కొక్కరు ఒక్కొక్క పద్ధతిలో కాజేసే పద్ధతి ఇక్కడ మొదలైంది.

ఇది మునిసిపల్ కార్పొరేషన్‌ది అని చెప్పిన తరువాత కూడా ఎవరో కబ్జా చేయడం, ఆ తరువాత దానిని అమ్ముకోవడం, లేకపోతే కోర్టుకు వెళ్లడం, లేకపోతే కొట్లాడుకున్న ఇద్దరూ కూడబలుక్కుని కోర్టులో కాంప్రమైజ్ అవడం, ఆర్డర్స్ తెచ్చుకోవడం, మునిసిపల్ కార్పొరేషన్‌లో వుండే ఒరిజినల్ ఫైల్స్ మాయం చేయడం అనేది ఇప్పుడు జరుగుతున్న తంతూ, తతంగమూ. ఇవే కాకుండా ఈ రోజు హైదరాబాదులో లే అవుట్స్ చేస్తున్నారు. ఇండివిడ్యువల్స్, ప్రైవేట్ సొసైటీలు లే అవుట్ చేసినపుడు, ఆ లే అవుట్స్‌లో పార్క్‌కు, ప్లే గ్రౌండ్‌కు, కామన్ పర్పసెస్‌కు స్పెసిఫై చేసిన వాటిని, మళ్లీ అన్యాక్రాంతం కాకుండా, ఇతరులకు అమ్మకుండా వుండాల్సిన వాటిని, మునిసిపల్ కార్పొరేషన్ వారు 'రివైజ్డ్ లే అవుట్' అనే పేరుతో ఇతరత్రా మార్గాల ద్వారా వాటిని చూపిస్తూ, వాటిని కూడా అమ్ముకోవడం జరుగుతోంది.

**(మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)**

మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ఆస్తులకు సంబంధించిన ఫైల్స్ చాలావరకు ఈ రోజు మునిసిపల్ కార్పొరేషన్‌లో లేవు. అంతేకాదు, కొన్ని అపార్ట్‌మెంట్స్ వున్నాయి. వీరు ఇల్లీగల్‌గా పర్మిషన్స్ ఇచ్చి వాటియొక్క ఒరిజినల్ ఫైల్స్ ముని సిపల్ కార్పొరేషన్‌లో లేకుండా చేసినట్లయితే, వారు కోర్టుకు వెళ్లి ఆ ఇల్లీగల్‌గా ఇచ్చిన పర్మిషన్స్‌ను కూడా రెగ్యులరైజ్ చేసుకోవడం జరుగుతోంది. ఇదే పరిస్థితి హౌజెస్ విషయంలో కూడా కొనసాగుతోంది. వారు డాక్యుమెంట్లు పెట్టారా లేదా, ప్రాపర్‌గా లే అవుట్ వుందా లేదా అనేది చూడకుండానే వాటికి పర్మిషన్స్ ఇవ్వడం, వాటికి సంబంధించిన ఒరిజినల్ లే అవుట్స్‌ను చింపివేయడం లేకపోతే తగలబెట్టడం లేకపోతే లబ్దిదారులకు ఆ ఫైల్స్‌ను అమ్ముకోవడం జరుగుతోంది.

అధ్యక్షా, ఇవే కాకుండా కొన్ని విషయాలలో 'హుడా' వారు అబ్జెక్ట్ చేస్తే, మునిసిపల్ కార్పొరేషన్ వారు పర్మిషన్ ఇస్తారు. మళ్లీ దానికి సంబంధించిన ఫైల్స్ వుండవు. 'హుడా' వారు మేము అబ్జెక్ట్ చేసామని చెబుతారు కాని ఇక్కడ మాత్రం ఆ రకంగానే ఇస్తారు. ఈ రకంగా ఈ రోజున అనేకమైన ఫైల్స్ వున్నాయి. మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ప్రాపర్టీస్‌కు సంబంధించిన 100 కు పైన ఫైల్స్ మిస్ అయ్యాయి. ఎ.సి.బి. కేసుల మీద మొన్న ఇక్కడ 304 జరిగినపుడు, మిస్ అయిన ఆ ఫైల్స్ యొక్క విలువ రు.500.00 కోట్లని స్పెసిఫిక్ కేసెస్ కూడా చెప్పడం జరిగింది.

నాంపల్లి రైల్వే స్టేషన్‌కు ఎదురుగా వున్న ' సరాయ్' మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించింది కాగా, అందులో కొంత మంది కిరాయికి వుండి, ఆ తరువాత అది మాదేనని క్లెయిమ్ చేస్తే, దానికి సంబంధించిన ఒరిజినల్ ఫైల్స్ ఈ రోజు కనిపించడం లేదు. మునిసిపల్ ఆఫీసు ప్రక్కనే వున్న ' మొఘల్ దర్బార్' అనే హోటల్ మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ప్రాపర్టీ అయితే, కొందరు కోర్టుకు వెళ్లి ఇది మాదే అని చెబితే, అది మునిసిపల్ కార్పొరేషన్ యొక్క ప్రాపర్టీ అని చెప్పేందుకు ఒరిజినల్ ఫైల్స్ వారి దగ్గర కనపడడం లేదు. ఈ రోజు రిప్లయ్‌లో అన్ని ఫైల్స్ సక్రమంగానే వున్నాయని చెబుతున్నారు. ఆ రకమైన రిప్లయ్ ఇచ్చారు. మొన్న మాట్లాడినపుడు ఈ 2 కేసుల గురించి స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. కాని ఈ రోజు మీరు కేసెస్ గురించి చెప్పండి, మేము చర్య తీసుకుంటాము అని చెప్పడం, క్రింద వున్న ఆఫీసర్స్ ప్రభుత్వాన్ని, మంత్రులను మిస్‌లీడ్ చేయడమే తప్ప మరొకటి కాదు.

మ. 12.40

అధ్యక్షా, ఈ మునిసిపల్ కార్పోరేషన్‌కి సంబంధించిన కేసులు ఉన్నాయి. కోర్టులో ఈ కేసులకు సబంధించిన ఒరిజినల్ ఫైల్స్‌లేక, ప్రాపర్ డాక్యుమెంట్స్ పెట్టక, ఎన్నో కేసులు ఓడిపోయామో తెలియజేయాలని కోరుతున్నాను. ఒరిజినల్ ఫైల్స్ పెట్టమని కోర్టు ఆర్డరు ఇచ్చిన తరువాత, ఎన్ని కేసులు ఫైల్ చేయకుండా పెండింగ్‌లో ఉన్నాయని అడుగుతున్నాను. మునిసిపల్ కార్పోరేషన్‌కి సంబంధించిన ప్రాపర్టీ లిస్టలను మీరు పబ్లిష్ చేయండి. ఏ ఏ ఏరియాల్లో పబ్లిక్ ప్రాపర్టీ ఉందీ, ఏవి మునిసిపల్ కార్పోరేషన్‌కి సంబంధించినవి ఉన్నాయి, ఒల్డ్ పీపుల్ మరియు రిటైర్డ్ ఎంప్లాయీస్‌ని అడిగితే చెపుతారని తెలియజేస్తున్నాను. పబ్లిక్ టాయిలెట్స్‌ని కూలకొట్టి కట్టుకొంటున్నారు. సెప్టిక్ ట్యాం కులను కబ్జా చేస్తున్నారు. ఇవన్నీ మునిసిపల్ కార్పోరేషన్‌కి సంబంధించినవని తెలియజేస్తున్నాను. మునిసిపల్ కార్పోరేషన్‌లో టౌన్ ప్లానింగ్ విభాగం ఉంది. వీరిని ఎవరూ కంట్రోల్ చేయలేరు. ఈ విభాగపు సిబ్బంది ఏ ఫైల్‌నైనా, తగులబెట్టవచ్చు, అమ్మేయవచ్చు, లేదా కనపడకుండా కూడా చేయవచ్చు నన్న పద్ధతిలోవారి ఇష్టారాజ్యంగా చేయడం వల్ల దాదాపు 5వందల కోట్ల రూపాయల విలువ గల ఆస్థులని అమ్మేశారని తెలియజేస్తున్నాను. నేడు టౌన్ ప్లానింగ్ విభాగంలో ఉన్న చీఫ్ సిటీ ప్లానర్ పై ఎ.సి.బి. కేసుల ఉన్నాయి. ఒక్క కేసు విత్‌డ్రా చేసుకొన్నారని అన్నారు. ఇంకా ఆయనపై కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి గారు కుడా ఒప్పుకోవడం జరిగింది. మంత్రులు కృష్ణయాదవ్ గారు, విజయరామారావు గార్లు నడుపుతున్న " ముఖా ముఖి " కార్యక్రమంలో ప్రజలు ఈ చీఫ్ సిటీ ప్లానర్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారనీ, ఎవరైతే బిల్డర్స్ ఉన్నారో, వారికి పర్మిషన్ ఇవ్వకుండా తనచుట్టూ తిప్పుకొంటూ కొడుకుల పేర తక్కువరేటుకి కొనుక్కొని ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ చేస్తున్నారని చెపుతున్నారు. దీని విషయమై కమిటీ వేశారు. ఆ రిపోర్టులో ఔననీ, ఈయన అలాగే చేస్తున్నారని ప్రూవైన విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. హౌజింగ్ బోర్డులో రిటైరైన ఇంజనీర్ ప్రాపర్టీస్ పై ఎ.సి.బి. వారు రెయిడ్ చేస్తే, కేవలం అతని లాకర్స్ లోనే 2 కోట్ల రూపాయల పైన క్యాష్ లభ్యమయ్యిందనీ నిన్న పేపర్‌లో వచ్చింది. అదే కాకుండా, ఇంకా ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ప్రాపర్టీలు ఉన్నాయని కూడా వారు తెలియజేశారు. ఈ రోజు అంతకంటే ప్రముఖమైన స్థానములో కూర్చొన్న ఈ చీఫ్ సిటీ ప్లానర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలి. పెండింగ్ ఫైల్స్ విషయములో హౌజ్ కమిటీ వేస్తే, వాస్తవంగా ఉన్న అన్ని విషయాలు బయటకు వస్తాయి. ప్రభుత్వం, ఈ కరప్ట్ అఫీషియలైన చీఫ్ సిటీ ప్లానర్

శ్రీరాం రెడ్డిని సస్పెండ్ చేసి, మిస్సింగ్ ఫైల్స్‌పై సభా సంఘాన్ని నియమిస్తే, ఇవన్నీ బయటకు వస్తాయి. అప్పుడే ఈ కార్పోరేషన్‌లో ఉన్న ప్లేసెస్‌ని, ప్రభుత్వ స్థలాలను కాపాడుకోడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

మొన్న వచ్చిన వరదల విషయంలోని నాలాలలో ఎవరైతే ఇల్లీగల్‌గా కన్‌స్ట్రక్షన్ చేశారో, వారికి పర్మిషన్స్ ఈ చీఫ్ సిటీ ప్లానరే ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఈ విషయం వాస్తవం కాదా అని అడుగుతున్నాను. భవిష్యత్తులో ఇటువంటివి రాకుండా ఉండాలంటే ప్రభుత్వం ఈ చీఫ్ సిటీ ప్లానర్ శ్రీరాం రెడ్డిని సస్పెండ్ చేసి మిస్సింగ్ ఫైల్స్‌పై సభా సంఘాన్ని నియమిస్తే, ప్రాపర్టీలన్నీటినీ గుర్తించగల్గుతామని మనవి చేస్తున్నాను. అతన్ని అక్కడే అట్టేపెడితే ఫైల్స్ అన్నిటినీ మ్యానిప్యులేట్ చేయడానికి ఆస్కారం ఉంటుంది కనుక వెంటనే ఆయన్న సస్పెండ్ చేసి సభా సంఘాన్ని వేయాలని డిమాండ్ చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం. నర్సింహులు :- అధ్యక్షా, మీరు రికార్డులు పరిశీలించి చెపుతానన్నారు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- రికార్డులను పరిశీలించడం జరిగింది. రికార్డులలో ఈ క్రింది విధంగా ఉంది

"శ్రీ ఎమ్.నర్సింహులు :- కాంగ్రేస్ పార్టీ వారిని ఉద్ధేశించి ★★ నీకు కూడా ఆన్సర్ చెపుతాను కూర్చో .

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :- నీకు ★★ ఉంటే యు షుడ్ రిజైన్.

శ్రీ ఎమ్.నర్సింహులు :- రిజైన్ అంటే నాకు లెఖ్ఖ కాదు ★★**. నీ నుంచి ఏమీ కాదు.

(అంతరాయం)

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :- మొన్నటి వరకు ఇక్కడ ఉండి, మాధవరెడ్డి గారు చనిపోయాక అటు వెళ్లిన ★★ మాకు సవాలు విసిరేది.

(అంతరాయం)

★★మాకు సవాలు విసిరేది. ★★ ఎటు వీలైతే అటు చేరుతాడు.

(అంతరాయం )"

శ్రీ ఎమ్. నర్సింహులు :- అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరం. పెత్తందారీ విధానం, బూర్జువా మనస్థత్వం కలిగిన వారు మాత్రమే, ★★ అని గ్రామాలలో సైతం వాడుతూ ఉంటారు. చివరికి చట్ట సభల్లో ,ఈ శాసనసభలో సైతం అదే అహంకారాన్ని ప్రదర్శించే పద్ధతిలో ★★ అని ఒకసారి కాదు నాలుగైదుసార్లు చెప్పడం జరిగింది. ★★ మాకో లెఖ్ఖా, అనే పద్ధతిలో మాట్లాడిన సందర్భం చూస్తే బాధవేస్తోంది. నిన్న తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కావాలని, ఈ విషయమై మాట్లాడి ముఖ్యమంత్రి గారి ద్వారా తెలంగాణా అభివృద్ధికోసం, నల్గొండ జిల్లా అభివృద్ధి కోసం ప్రయత్నించాలని చెప్పేప్పుడు, నాలుగు సార్లు

** Expunged as ordered by the Chair

లేచి నా సంభాషణను అడ్డుకోవడమే కాక, ఆయన నన్ను రాజీనామా చేయమంటే నేను స్పష్టముగా చెప్పాను. నన్ను సస్పెండ్ చేశారు. ఈ రోజు అసోసియేటెడ్ మెంబరుగా తెలుగుదేశం పార్టీలో ఉన్నాను. నేనెప్పుడూ పోరాటం చేయలేదు. శ్రీ గోవర్ధనరెడ్డి గారు అక్కడున్న కొంత మంది పెద్ద మనుషులు రాజకీయంగా పతనం చేయాలని అంటున్నారు. ఒక విషయం మనవి చేస్తాను. ఈ తెలంగాణా గడ్డపైన ★★ అనే పదాలు తరతరాలుగా వాడి మమ్మల్ని నలగదొక్కిన వీరికి తెలంగాణా రాష్ట్రం ఇస్తే ఎట్లా ఉంటుందని చెప్పడానికి ప్రయత్నం చేశాను. అదే నేను చేసిన పొరపాటు. దాన్ని తట్టుకోలేక, అధికారం ఎప్పుడు కావాలన్నా, ప్రత్యేక తెలంగాణా కోరే ఇటువంటి దుర్మార్గులకు నాయకత్వం అప్పజెప్పేది లేదని చెప్పడానికి నేను ప్రయత్నం చేశాను. నేను సమాజం కోసం మాట్లాడాను. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే దళిత వర్గాలు నిలిగిపోతారని చెప్పాను. కొంతమంది ఒక వర్గం చేతుల్లోకి అధికారం వెళుతుందే తప్ప బలహీన వర్గాలకు, పేద వర్గాల చేతుల్లో ఉండదని చెప్పాను. శ్రీ ఎన్.టి. రామారావు గారు అధికారంలోకి వచ్చిన తరువాత నిజమైన స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటి నుంచి ఈ రాష్ట్రములో తెలంగాణా గడ్డపైన బడుగు, బలహీన వర్గాల వారు మాట్లాడగల్గుతున్నారు. అన్ని రంగాల్లో ముందుకు రాగల్గుతున్నారు. అధికార్లదగ్గరకి వెళ్లగల్గుతున్నారు. ఎమ్.ఎల్.ఏ. లను చూడగల్గుతున్నారు. బస్సులు, కార్లలో వెళ్లగల్గుతున్నారు.

**మ. 12.50**

ఈ విషయాలు చెపుతున్న సందర్భంలో ఏనాడయినా ఈ సభలో ★★ అన్నటువంటిది వుందా? ★★ అన్నది ఏనాడయినా వుందా? అలా అనవలసి వలసి వస్తే ★★ ** వారి అయ్య సొమ్మా 'అన్న సందర్భాలు చూశాము. వాడి సొంతమా అనకుండా, వారి సొంతమా అన్న సందర్భాలు చూశాము. అవసరమయితే తప్పు మాట నేను పొరపాటున ★★ అని ఎక్కడయినా ఈ సభలో మాట్లాడి వుంటే నా చేతులు ఎత్తి దణ్ణం పెట్టి కూర్చుంటాను. లేకపోతే పి.సి.ఆర్ యాక్ట్ క్రింద చట్ట ప్రకారం గోవర్ధన రెడ్డి గారిని శిక్షించేంతవరకూ నేను నిద్రపోనని మనవి చేస్తున్నాను. ఇది నాదే కాదు మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లోని దళితులందరి ఆత్మ గౌరవానికి సంబంధించిన సమస్య . 20 సంవత్సరాలుగా నేను శాసన సభ్యుడిగా వున్నాను. ఇలాంటి నన్నే అంటే, ఇక మామూలు పేదవారిని ఏమంటారో ఆలోచించండి. ఇక వాళ్లు ఏమి మాట్లాడగలుగుతారు? ప్రజల ఆమోదంతో వచ్చిన నాకే దిక్కులేక పోతే ఈ రాష్ట్రంలో , తెలంగాణా గడ్డ మీద వున్న దళితుల పరిస్థితి ఏమిటని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. చట్ట ప్రకారం గోవర్ధన రెడ్డి గారి పైన చర్య తీసుకోవాలని, దళిత మహిళగా, మీరు మా తల్లిగా వున్నారు. శాసన సభ్యుడిగా నాకే న్యాయం జరగక పోతే , ఇక దళిత వర్గాలకు చెందిన నాకు కాదు న్యాయం జరగవలసింది, దళిత వర్గాలకు చెందిన, అణగారిన వర్గాలకు న్యాయం జరగవలసి వుంది. మరి ఈ పద్ధతిలో వారికి న్యాయం జరగదు. ఈ దురహంకారం, కులాహంకారం నశించాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తూ, తెలంగాణా కావాలనే వారంతా కూడా గత 50 సంవత్సరాలుగా జనాలను మోసం, దగా చేస్తున్నారనీ, వాళ్లను నమ్మవద్దని, దళితులైన హరిజన, గిరిజన, బలహీన వర్గాల వారికి ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. గోవర్ధన రెడ్డి గారిపై అన్ టచబిలిటీ యాక్టు క్రింద మీరు కేసు నమోదు చేస్తారా ? లేదా నన్ను రాజీనామా చేసి వెళ్లిపొమంటారా? నేను బలవంతంగా ఎవరినుండో పదవిని లాక్కుని రాలేదు. నల్గొండ ప్రజలు నన్ను ఎన్నుకుంటే నేను యిక్కడికి వచ్చాను. నేను ప్రతి ఒక్కరికీ సహాయం చేసిన వాడినే గానీ మరోటి కాదు. నేను దళితుడిని కనుక నన్ను ప్రక్కకు నెట్టి రాజకీయాలు చేసుకుంటాము అనుకున్నప్పుడు కూడా మా ఆలేరు ప్రజలు నన్ను దీవించి ఇక్కడికి పంపారు. తెలుగు దేశం ప్రభుత్వం వాళ్లు యిచ్చిన సహకారంతో నేను ఈనాటి వరకూ బ్రతుకుతున్నాను. నేను ఆరోజు ఎ,బి, సి,డి వర్గాల గురించి కూడా ముఖ్యమంత్రి గారు బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు, కాంగ్రెసు వారి స్టాండు సరైనది కాదని నేను చెప్పినందుకే ఆ రోజు నుంచి ఒక దళితుడు సభలో ఈ విధంగా అంటారా అని అన్నారు. జనార్థన రెడ్డిగారు ఈ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు యునానమస్‌గా అన్ని పార్టీల వారూ రెజల్యూషన్‌ను సపోర్ట్ చేయడం జరిగింది. నేను కాంగ్రెసు పార్టీవారినందరినీ ఈ బిల్లును సపోర్టు చేయమని చెప్పాను. దివాకర రెడ్డి గారితో యిలా చేయడం సరికాదని ఆర్గ్యూ చేశాను.

---

** Expunged as ordered by the Chair

అందుకే కసిగట్టి నన్ను ఒంటరిగా చేసి ఈ విధంగా చేస్తున్నారు. నన్ను రక్షించమని కోరుకుంటున్నాను. వారి మీద చట్ట ప్రకారం యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను. లేదంటే నేను రాజీనామా చేస్తాను. అందుకు సిద్ధంగా వున్నాను.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి :- అధ్యక్షా, దళితుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేసిన ప్రజా ప్రతినిధులు చాలా తక్కువగా వుంటారు. నా నియోజక వర్గంలో, రాష్ట్రంలో కూడా ఎంతో మంది దళితులతో నేను సన్నిహిత సంబంధాలు పెట్టుకుని అన్నదమ్ముల మాదిరిగా మెలగుతూ ఉంటాను. ఈ రోజు నేను దళిత ద్వేషిననీ, దళితులకు అన్యాయం చేశాననిగానీ ఏ ఒక్క దళితుడైనా నా నియోజక వర్గంలోగానీ, జిల్లాలో గానీ, ఈ రాష్ట్రంలో గానీ అనడానికి అవకాశం లేదు. నేను 5 సార్లు అసెంబ్లీకి ఎన్నికై వచ్చాను. ఒకసారి కాంగ్రెసు పార్టీ టికెట్టు యిస్తే నా యొక్క అతి విశ్వాసంతో ఓడిపోయాను. ఇందిరాగాంధీకి అనుకూలంగా 'హవా ' వున్నప్పుడు , నేను వారికి వ్యతిరేకంగా నేను గెలిచాను. రామారావు గారికి అనుకూలంగా హవా వున్నప్పుడు కూడా నేను వారికి వ్యతిరేకంగా గెలిచాను. ఒక వేళ నేను దళితులకు సపోర్టు చేయని వాడినైతే నేను ఎలా గెలుస్తాను? ఇక్కడ ఇష్యూ దళితుల సమస్య కాదు. ప్యూర్లీ పర్సనల్. ఎలాగంటే ఒక సభ్యునికి మరొక సభ్యునికి మధ్య వున్న సంవాదం . ఆ సంవాదం తప్ప, దళితులకు, అగ్రవర్ణాల వారికి మధ్య వున్న సంవాదం కాదు. నర్సింహులు గారు, గౌరవ సభ్యులు చాలా చిన్నవారు. నాకు తమ్ముడు లాంటి వారు. మేము అన్ని విషయాలలో కలసి, కాంగ్రెసు పార్టీలో వున్నప్పుడుగానీ, బయటగానీ కలసి పని చేశాము. తెలంగాణా ఇష్యూపైనా, తెలంగాణా అభివృద్ధిపైనా ప్రాజెక్టుల పైనా మా అభిప్రాయం ఒక్కటే. అయినప్పటికీ కూడా ఒకటి జరిగింది. ఇక్కడ చర్చ జరుగుతున్నప్పుడు అనవసరంగా ఏ చర్చ మీద అయితే మాట్లాడుతున్నామో అప్పుడు వారు అనవసరంగా రాజశేఖర రెడ్డిగారి పైనా, వీరిపైనా, యింకా కొంత మంది చనిపోయిన వారి పైనా కాంగ్రెసు పార్టీ అవసరాల పైనా మాట్లాడుతూ వుంటే, నేనూ, వెంకట రెడ్డి గారు ఇద్దరం అడుగుతున్నాము. దాని పైన వారు ఏమన్నారో మీరు రికార్డులు చూడండి. ★★ అని మూడు సార్లు అన్నారు. ఆ తరువాత ★★ అన్నారు. అధ్యక్షా, మీరు న్యాయాన్ని గుర్తించాలి. ఆ విధంగా ఆయన అన్నారు. ఆయన ★★ ** ఏదంటే అది మాట్లాడితే చెల్లుతుందని, ఈ రోజు అన్న విషయం ఏదైతే వుందో ..........

( గౌరవ సభ్యుడు నరసింహులు వెల్‌లోకి వచ్చి తమ అభ్యంతరాన్ని తెలియజేస్తూ తలను అధికారులు కూర్చునే బల్లకేసి కొట్టుకోవడం జరిగింది)

(అంతరాయం)

నేనన్న ' మదం 'అన్న మాట అన్ పార్లమెంటరీ అయినట్లయితే దానిని విత్ డ్రా చేసుకుంటాను. నర్సింహులు గారి సంగతి నాకు బాగా తెలుసు. ఇలాంటి మాటలు మాట్లాడటం సంస్కారం కాదని ఆయన గుర్తించాలి. నేను అన్న మాటను విత్ డ్రా చేసుకుంటాను. అహంకార పూరితంగా మాట్లాడటం మంచిది కాదని తెలియజేస్తున్నాను. ఆ సమయంలో అతను ★★ అని అన్నప్పుడు ఆవేశం వచ్చిన మాట వాస్తవం . ఆ సందర్భంలో అలా జరిగింది. మీరు ఏమి చెబితే అది చేస్తాను. తెలంగాణాలో ఈ భాష సామాన్యమైన భాష. అతను నా కన్నా చాలా చిన్నవాడు. తమ్ముడి లాంటి వాడు కనుక అలా అనడం జరిగింది. మీరు యిప్పుడే విన్నారు అతను ఏ విధంగా మాట్లాడారో. పర్సనల్‌గా మాట్లాడుతూ, అహంకారంతో మాట్లాడటం మంచిది కాదు. మీరు రికార్డులను చూసి చెప్పండి. మీరు ఏమి చేయమంటారో ఆ విధంగా చేయడానికి సిద్ధంగా వున్నాను. నన్ను అవమాన పరచానని , వాళ్లను తిట్టానని ఆయన ఎక్స్‌ప్లాయిట్ చేయడం కొరకు ప్రయత్నించడం మంచిదికాదని మనవి చేస్తున్నాను.

---

** Expunged as ordered by the Chair

( శ్రీ ఎం . నరసింహులు తమ సీటు వద్దకు వెళ్లారు.)

శ్రీ ఎం .నరసింహులు :- అధ్యక్షా, మీరు ఇప్పుడే చూశారు. వారు మాట్లాడుతున్నారంటే వింటున్నాను. పెద్దాయన జరిగిన దానిని గూర్చి చెపుతున్నారు. తాను చేసిన పొరపాటుకు ప్రజలకు ఏదో క్షమాపణ చెపుతారని చూస్తూ వుంటే , మరొక ప్రక్క 'మదమెక్కింది నర్సింహులుకు ' అని అంటున్నారు. వాస్తవానికి రాజశేఖర రెడ్డి గారికి నేను చాలా గౌరవం యిస్తాను. రాజకీయాలలో వారు నన్ను సస్పెండు చేశారు. కానీ ప్రజలు నన్ను, నా మీద వున్న నమ్మకంతో మళ్లీ ఎన్నుకున్నారు. ప్రజలకు నేను చెప్పుకోవలసిన అవసరం వుంది.

మ.1-00

ఆయనకు ఉండేటటువంటి ఆలోచన ఏవిధమైనదో మీరు చూస్తున్నారు. మీరు పి.సి. ఆర్.ప్రకారం వారి మీద ఏ విధమైన చర్య తీసుకుంటారో తీసుకోండి. తెలంగాణా గడ్డ మీద కుల అహం,కుల వివక్షతతో దళితవర్గాలు ఎంత అల్లలాడి పోతున్నాయో మీకు తెలుసు. పెద్దలు గోవర్ధనరెడ్డి వంటి వాళ్లు అటువంటి కులాలను పోషించి ఏ విధంగా జరుగుతుందో మీకు తెలియనది కాదు. ఈ సభలో ఉరివేసుకొని చావమన్నా చస్తాను, మీరు చెప్పండి ఏమి చేయమంటే అది చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. రోజు నన్ను ఎత్తిపొడిచేటటువంటి పద్ధతి ఎంతవరకు సమంజసం . ఈ సమస్యకు రాజశేఖరరెడ్డిగారికి సంబంధం లేదు. వారు నన్ను రాజీనామా చేయమన్నప్పుడు మాత్రం రాజశేఖరరెడ్డిగారి పేరు తీశాను. వారు నిజంగా రాజీనామా చేయమని కోరితే నేను దానికి కూడ సిద్ధమని చెప్పాను. వారిని కోరమని చెప్పమనండి నాకు అభ్యంతరం లేదు. వారు ఎందుకు చేయమంటారో నేను చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. నేను మాట్లాడింది గతంలో జరిగిన సంఘటన చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 400 మందిని బలి తీసుకున్నారని చివరికి 10మంది ఎంపిలను గెలిచినా తాకట్టు పెట్టారని అనేటటువంటి పదం పత్రికల్లో వచ్చింది చదివాను తప్పా నా సొంత మాటలు కాదు. తెలంగాణా అభివృద్ధి మనకు కావాలి దాని కోసం ప్రభుత్వం దగ్గర కొట్లాడి అయినా పనులు తీసుకోవాలని అభిప్రాయం నాకు ఉన్నది. ప్రత్యేక తెలంగాణా నిజంగా జరిగితే నష్టపోయేది పేద ప్రజలు, అట్టడుగు వర్గాలు దళిత బడుగు వర్గాలు అనే విషయాన్ని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కేవలం అధికారం లేనప్పుడే కాంగ్రేస్ పార్టీలో ఉండి ఎందుకు అనాలి అండీ, రాజీనామా చేసి అడగకూడదా అది చేత కాదు. కేవలం పదవి అడ్డం పెట్టుకొని రాజకీయం చేసేటటువంటి పద్ధతి మంచిది కాదని చెప్పడానికి నేను ప్రయత్నం చేసినప్పుడు అనేక సార్లు నాకు అడ్డం తగలడం ఏమిటి? ప్రభుత్వానికి అడ్డం తగిలితే వాళ్లు ఏమైనా చేసి పెడతారు. నేను దళితుడను, నా దగ్గర ఏముంది? రాజశేఖరరెడ్డిగారి విషయంలో నేను నిన్న మాట్లాడవలసిన అవసరం లేదు. నేను మాట్లాడేవాడను కాను వీరు మాట్లాడినారు కాబట్టే వారి పేరు తీసుకోవలసిన అవసరం వచ్చింది. తెలంగాణా గురించి వారు మాట్లాడ లేదు కాబట్టి వారి గురించి మాట్లాడవలసిన పని నాకు లేదు. ఈ విషయంలో మీరు ఏ నిర్ణయం చేస్తారో చేయండి దానికి నేను బద్ధుడను. ఈ నాడు రాష్ట్రంలో ఉన్నటువంటి రెండు కోట్ల మంది దళితుల ఆత్మగౌరవం సమస్య. వాడా, వీడా అనేటటువంటి తన కుల అహంకారాన్ని ప్రదర్శించి మాట్లాడిన దళితుల మొత్తాన్ని అవమానపరిచినటువంటి ఈ గోవర్ధనరెడ్డిగారి మీద ఈ సభ అంతా కూడా యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేయండి. నరసింహులు చస్తే పీడాపోతుందని చెబితే నేను ఆ పని చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. పోనీ రాజశేఖరరెడ్డిగారిని చెప్పమనండి, మీరు చెప్పినా వింటాను. నేను ఏదైనా పొరపాటు చేసి వుంటే నీవు రాజీనామా ఇవ్వమనంటే ఇచ్చే వాడినే, నేను కూడా పౌరుషంగల మనిషిని. నేను ఆల్తూ ఫాల్తూగా బ్రతికే మనిషిని కాను. నేను బ్రతకవద్దా, రాజకీయంగా ప్రజలకు సేవ చేయవద్దా, ఇది మీరు ఇచ్చిందా? ఆలేరు నియోజకవర్గంలో వరుసగా 5 సార్లు గెలిచాను. నేను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకోవాలి. పోచంపాడు వరద కాలువ తెచ్చుకోవాలి, చెక్ డ్యామ్‌లు కట్టుకోవాలి, ఆసుపత్రులు కట్టుకోవాలి, అలాంటి వాటికి నేను ఆరాటపడతావుంటే నాకు అడ్డం తగిలి ఈ రకంగా మాట్లాడడం సమంజసమా? కనీసం క్షమాపణ కూడా

చెప్పలేదంటే నేను బ్రతికి కూడా లాభం లేదు. రాజశేఖరరెడ్డిగారిని చెప్పమనండి వారు ఏమి చెబుతారో దానిని బట్టి నేను నిర్ణయం తీసుకుంటానని చెప్పి మనవిచేస్తున్నాను.

శ్రీ డి. గోపాల్: అధ్యక్షా, తమరు రెండు గంటలు టైము తీసుకొని అసెంబ్లీలో ఏమి జరిగింది రికార్డ్సు అన్నీ వెరిఫై చేయడం జరిగింది. పెద్దలు చాలా మంది తెలుగు దేశం , కాంగ్రెస్ పార్టీకి చెందినవారు, వివిధ పక్షాలకు చెందిన వారు రికార్డ్సు అన్నీ విన్నారు. ఈ సభలో ఎవరెవరు ఏ విధంగా ఉచ్చరించారు, అవతల వర్గం వారు కాని ఇవతల వర్గం వారు కాని ఎవరు కూడా కులాన్ని గురించి ఎవరు విమర్శించ లేదు. ఇది కేవలం వ్యక్తిగతమైన ఉపన్యాసంలో వచ్చిన బేధాభిప్రాయలు తప్ప దళితులకు లేకపోతే అగ్రకులాల వారికి సంబంధించిన సమస్య లేదు.

(అంతరాయం)

దయచేసి నా అభిప్రాయం వినాలి. ఈ సభలో చాలామంది పెద్దలు ఉన్నారు, తమరు వినిపించిన రికార్డ్సు అందరూ విన్నారు. ఒకర్నొకరు ఏ విధంగా రెచ్చగొట్టారు ఆ పైన ఏమి జరిగింది సభలో అందరూ విన్నారు. కేవలం దళితుడని కులం ఈ అసెంబ్లీలో ప్రచారం చేయవద్దు తమరు ఆలోచించండి. నరసింహులగారిని దళితుడుగా కించపర్చే విధంగా వుంటే దళితులందరం కూడా నరసింహులు గారికి సపోర్టు చేస్తాము. తమరు న్యాయం విచారించి గోవర్దనరెడ్డిగారిది తప్పొ, నరసింహులు గారిది తప్పొ మీరు చెబితే వారు ఇద్దరు సమాదానం చెప్పాలిని చెప్పి మిమ్ములను కోరుతున్నాను.

శ్రీ ఎన్ .స్వామిదాస్(తిరువూరు):అధ్యక్షా, ఈ శాసన సభలో ,చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతువుంటారు. నరసింహులుగారిని అరే, ఒరేయి, నువ్వా, నీడా నాకు చెప్పేది అని అన్నారు. తెలంగాణా ప్రాంతంలో కాని బయట కాని అసే, ఒసే,ఒరే, అరే, అనేది దళితులను మాత్రమే గుర్తు పెట్టుకోవాలి. నరసింహులుగారు దళితుడు కాబట్టి గోవర్ధనరెడ్డిగారు ఆ విధంగా అన్నారు . తెలంగాణా ప్రాంతంలో అసే,ఒసే, అరే, ఒరే, ఎవర్ని అనేది గోపాల్‌గారికి తెలుసు. నరసింహులు దళితుడు కాబట్టే గోవర్దనరెడ్డిగారు మాట్లాడారు అని చెప్పి మీరు కూడా భావించాలి. దళితులను అడ్డం పెట్టుకొని ఓట్లు సంపాదించి సీటు వచ్చిన తరువాత ఏమి జరిగిందో తెలుసు .ఈ రోజు శాసన సభలో శాసన సభ్యుని మీద సరైన నిర్ణయం తీసుకోండి, దళిత శాసన సభ్యుడు కాబట్టి అరే అని మాట్లాడారు కాబట్టి 74 పి. సి.ఆర్.యాక్టు కుల వివక్ష క్రింద , అవమానం పరిచారు కాబట్టి ఆర్టికల్ 17 ప్రకారం రాజ్యాంగ బద్దంగా చర్య తీసుకొని కేసు బుక్ చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఇదిచాలా తీవ్రమైన విషయంగా భావించవలసిందిగా సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ . 1 . 10

డా.వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిః అధ్యక్షా, మీరు దాదాపు రెండు గంటలు రికార్డులన్నీ వెరిఫై చేశారు . విషయాలు పూర్తిగా గ్రహించారు . మీకు క్రొత్తగా నేను చెప్పవలసింది ఏమీ లేదు గానీ, మొత్తం మీ ఆ విషయాలన్నీ గమనించితే, ఇదే హౌస్‌లో, చట్టసభలో ఒక సమస్యను గురించి వాద వివాదాలు జరిగినప్పుడు, లేకపోతే చర్చ జరిగినప్పుడు ఇద్దరు ముగ్గురు సభ్యుల మధ్య వచ్చిన వివాదం . గౌరవసభ్యులు నర్సింహులు గారు చెప్పేదాని ప్రకారం, లేకపోతే మీరు రికార్డులు వైరిఫై చేసిన దాని ప్రకారం కూడా నూటికి నూరు పాళ్లు , ముందు మరొక సభ్యుని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే రికార్డుల ప్రకారం, మీరు చూచిన మేరకు నర్సింహులు ముందుగా ప్రారంభించడం జరిగింది అందులో తేడా లేదు గోవర్ధన రెడ్డిగారు చెబుతున్నారు నా వయస్సును కూడా గమనించకుండా నన్ను ఈ విధంగా అనడం భావ్యమా అంటున్నారు నన్ను అంటే గోవర్ధన రెడ్డి గారిని నర్సింహులు గారు ★★ లాంటి రకరకాలయిన పదజాలాలు వాడి రెచ్చగొట్టే ప్రయత్నం చేసినవారు ఎవరు అనే విషయాన్ని దయచేసి గమనించాల్సిందిగా కోరుతున్నాను . అసలు ఒక

విషయం మాట్లాడాల్సి వచ్చినపుడు ఇద్దరి మధ్య సంవాదంలో ముందు ఎవరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడారో గమనించకపోతే మనం తప్పు చేసినవాళ్లం అవుతాము . ముందు రెచ్చగొట్టే విధంగా నర్సింహులు గారు మాట్లాడడం జరిగింది . పాపం గోవర్ధన రెడ్డిగారు తను అనుకున్నారు ఇదేమిటి నాకు తమ్ముడులాంటి వాడు నేను ఎప్పుడూ చాలా విషయాలలో కలిసిమెలిసి చాలా కార్యాక్రమాలు చేశాము, ఒక జిల్లాకు సంబంధించిన వాళ్లం, ప్రక్క ప్రక్క నియోజకవర్గాల వాళ్లం, నా తమ్మునిలాంటి వాడు నన్ను ఏమిటి ఈ విధంగా అన్నాడనే బాధతో పొరబాటయినా వీడు అని సంబోధించడం జరిగింది వీడు నాకు చెప్పేది ఏమిటి అనడం జరిగింది . గోవర్ధన రెడ్డిగారు వీడు నాకు చెప్పేది ఏమిటి అనడం తప్పు . కాదనడంలేదు అంతకుముందు నర్సింహులుగారు ★★ అని అనడం అంతకుముందు జరిగిన తప్పు అని మనవిచేస్తున్నాను . ఒకటి దయచేసి గమనించండి . ఇందులో కుల ప్రసక్తి ఎక్కడుంది అని అడుగుతున్నాను . గోవర్ధన రెడ్డిగారు వారు మాట్లాడింది పొరబాటే అయినా, కులం పేరుతో దూషించివుంటే it attracts SC, ST Act. తాను అంటున్నాడు చిన్నప్పటి నుండి తాను దళితులతో కలసిమెలిసి తిరిగాను అని నాతో బయటకూడా అనడం జరిగింది . నాకు చాలామంది దళిత స్నేహితులు ఉన్నారు, ఒక కంచంలో తిని, ఒక మంచంలో పడుకున్న దళిత స్నేహితులు నాకు చాలామంది ఉన్నారు , దళితులంటే నాకు సంపూర్ణమయిన గౌరవం ఉందని బయటకూడా నాతో చెప్పడం జరిగింది దయచేసి గమనించండి . గోవర్ధన రెడ్డిగారి వయసునైనా గమనించకుండా అంత పెద్దమనిషి, నర్సింహులుగారిని స్వయాన తమ్ముడనుకొని ఒకమాట అంటే, ★★ అంటే అది కూడా తప్పే . తప్పులని తప్పులు కాదనడానికి వీలులేదు . ముందు తప్పు చేసింది నర్సింహులు అయినప్పుడు నర్సింహులుగారు గోవర్ధన రెడ్డిగారిని అన్నమాటలు విత్‌డ్రా చేసుకుంటే, ఆ తరువాత గోవర్ధన రెడ్డిగారు తాను అన్నమాటలు విత్‌డ్రా చేసుకోవాలి . ముందు నర్సింహులు గారు రెచ్చగొట్టారు కాబట్టి నర్సింహులుగారు వారు అన్న మాటల పట్ల క్షమాపణ చెప్పిన తరువాత గోవర్ధన రెడ్డిగారు క్షమాపణ చెప్పాలి . ఎవరికయినా సమానమైన తీర్పు ఉండాలి . సమానమైన జడ్జిమెంటు ఉండాలి తప్ప ఒకరికి ఒకన్యాయం, మరొకరికి మరొకన్యాయం ఈ చట్టసభలో ఉండకూడదు . అధ్యక్షా, ఒక విషయం గమనించాలి . పాత విషయాలకు పోకుండా, మరో విషయానికి పోకుండా నిన్న నర్సింహులుగారు అన్నారని పేపర్లో చదివి ఈరోజు ఈ సభలో మీముందు అంటున్నాను . ఆయనగారు అంటున్నారు నేను కాంగ్రెస్‌పార్టీతో గెలిచాను, ఈరోజు కాంగ్రెస్‌పార్టీ నన్ను సస్పెండ్ చేసింది కాబట్టి తెలుగుదేశం పార్టీ అసోసియేటెడ్ మెంబరుగా వున్నానని ఆయన ఇదే చట్టసభలో ఇప్పుడే మీముందు ఒప్పుకున్నారు . ఈ మాట ఒప్పుకొంటూనే నేను రూల్ వెనక దాచి పెట్టుకోడానికి ప్రయత్నం చేయను, కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు నేను రాజీనామా చేయాల్సిన అవసరం ఉందని సభలో చెబితే నేను రాజీనామా చేయడానికి సిద్ధమే అంటున్నారు .

అధ్యక్షా, ఒకసారి ఇటువంటి చట్టాలను తీసుకొని వచ్చిన పార్లమెంటు గానీ, శాసనసభ గానీ యాంటీ డిఫెక్షన్ వచ్చిన విషయం కరక్టు అవునా కాదా అనే విషయం లోకి పోవలసిన అవసరం ఉంది . ఇందులో కొన్ని లొసుగులు ఉన్నందున నర్సింహులుగారు 4,5 మాసాల క్రితం మునిసపల్ ఎన్నికలలో భువనగిరి మునిసిపాలిటీ నుండి పోటీచేసిన ఇండిపెండెంట్ అభ్యర్థికి బహిరంగంగా మద్దతు చేశారు కాబట్టి ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది . కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నుండి కూడా సస్పెండ్ చేయడం జరిగింది . తనంత తానుగా ఆయన నేను తెలుగుదేశం పార్టీ అసోసియేటెడ్ సభ్యుడినని ఈ సభలో చెబుతున్నారు కాబట్టి ఆయన కాంగ్రెస్‌పార్టీ నుండి ఇప్పటికే డిఫెక్ట్ అయ్యాడు . మీముందే ఆ విషయం ఒప్పుకున్నారు . నైతిక విలువలను కాపాడడానికి సిద్ధమే, నేనేదో చట్టం ముసుగులో దాచిపెట్టుకోడానిక ప్రయత్నం చేయడంలేదు అంటున్నారు . చాలా సంతోషం . నైతిక విలువలు కాపాడాల్సిన బాధ్యత మనలో ప్రతి ఒక్కరిమీద ఉంది . నేను చట్టం ముసుగులో దాచిపెట్టుకోడానికి ప్రయత్నం చేయడంలేదని నర్సింహులుగారు అంటూ, 5సార్లు గెలిచివచ్చాను, మరొకసారి గెలచిరావడం నాకు ఏమాత్రం కష్టం కాదని అంటున్నారు I urge upon the Chair. నేను ఈ మాట చెబితే రాజీనామాకు సిద్ధమే అంటున్నారు . నైతిక విలువలను నిలబెట్టడానికి

తప్పనిసరిగా ఆయన రాజీనామా చేయాల్సిన అవసరం ఉందని ఖచ్చితంగా మనవిచేస్తూ మళ్లీ చెబుతున్నాను . ఇందులో కులప్రసక్తి లేనే లేదు . ఆలేరులో కాంగ్రెస్‌పార్టీ తరఫున గెలిచి డిఫెక్ట్ అయ్యారు కనుక ఆయన ఆ విధంగా ఒప్పుకున్నారు కనుక యాంటి డిఫెక్షన్ చట్టం మేరకు రాజీనామా చేయాల్సిన అవసరం ఉంది మళ్లీ ఎన్నికల్లో పోటి చేయమనండి . తెలుగుదేశం అసోసియేటెడ్ సభ్యునిగా కాక రెగ్యులర్ అభ్యర్థిగా పోటీ చేయండి . కాంగ్రెస్‌పార్టీ తప్పనిసరిగా ఒక మంచి యువకుడిని, లేక యువతిని మంచి దళితుడిని తప్పనిసరిగా పోటీపెడతాము, గెలుస్తాము అనే విషయం ఖచ్చితంగా మనవిచేస్తూ దయచేసి ఆయన చెప్పినమేరకు రాజీనామా చేయాల్సిన అవసరం ఉందనీ, వెనక్కు పోకూడదనీ మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలు గడిచిపోయింది . 54వ సంవత్సరంలో ఉన్నాము . ప్రపంచ మేధావులంతా గొప్పగా చెప్పుకొనే దళితమేధావి రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు గడిచింది . ఈరోజు ఆనాటి రాజ్యాంగంలో డా బాబా సాహెబ్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాలను, అన్నిరకాలుగా ముందున్న వర్గాలు ఏరకంగా అణచి వేస్తాయో ఆలోచించి రాజ్యాంగంలో కొంత రక్షణ హక్కులు కల్పించారు .

మ.1.20

రాజ్యాంగాన్ని ఆధారంగా చేసుకుని లోక్‌సభగాని, లేదా రాష్ట్ర శాసనసభలు గాని ఆ తర్వాత అనేక రకాలైన చట్టాలను చేస్తూ వచ్చాయి. అదంతా మీకు తెలుసు. చట్టాలను చేయవలసిన సభ ఇది, లేదా ఆ చట్టాలను ఉల్లంఘించినపుడు కూడా వాటిని కాపాడవలసిన, రక్షించవలసిన బాధ్యత ఈ చట్టసభ మీద వుంది. ఈ చట్టసభలోనే దళితులకు రక్షణ లేకుండా పోతున్నది, చట్టసభలోనే దళితుల పట్ల అమర్యాదగా మాట్లాడడానికి ప్రయత్నం చేస్తూ, దాన్ని మళ్లీ సమర్థించుకోవడానికి ప్రయత్నం చేసే విధానాన్ని మీరు గమనిస్తూనే వున్నారు. రాజశేఖర్‌రెడ్డిగారు ఉదయం మాట్లాడిన విషయాలను రికార్డుల్లో వెరిఫై చేయండి. రికార్డులను వెరిఫై చేసిన తర్వాత ఒకవేళ అటువంటి పదజాలం ఉపయోగించినట్లయితే ఎవరైనా సరే ఒప్పుకోవలసిందే , వెనక్కు పోయే సమస్యే లేదని చెప్పారు. ఉదయం వారు ఆ మాట చెప్పినపుడు, పెద్ద మనసుతో వారు ముందుకు వచ్చినపుడు నేను చాలా సంతోషించాను. అయితే ఇపుడు సబ్జెక్టును డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏమనంటే, నర్సింహులుగారు కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి డిఫెక్ట్ అయ్యారు కాబట్టి నైతిక హక్కుల మీద నమ్మకం ఉంటే ఆయన రాజీనామా చేయాలని అడుగుతున్నారు. ప్రజాస్వామ్య హక్కులను, మానవ హక్కులను, నైతిక హక్కులను కాలరాచిన వారు నైతిక హక్కుల గురించి ఈ సభలో మాట్లాడడం చాలా విడ్డూరంగా వుందని తెలియజేస్తున్నాను. యాంటీ డిఫెక్షన్ బిల్లు ఎపుడు వచ్చింది? ఆవిషయం రాజశేఖర్‌రెడ్డిగారికి తెలియంది కాదు. గతంలో పి.వి.నర్సింహరావుగారు ప్రధానమంత్రిగా వున్నపుడు యాంటీ డిఫెక్షన్ పరిస్థితి ఏమిటో మీకందరికీ తెలుసు. గత శాసనసభా కాలంలో ఈ హౌస్‌లోనే కొంతమంది తెలుగుదేశం అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సభ్యులుగా ఏరకంగా చేర్చుకున్నారో రాజశేఖర్‌రెడ్డిగారికి తెలియంది కాదు. ఒక దళిత సభ్యుడు ఐదు సంవత్సరాలు ఆలేరు ప్రజల మన్ననలు పొంది, వారి ఆశీస్సులు పొంది ఈ హౌస్‌కు వస్తే ఆయనకు నైతిక హక్కులను గురించి చెప్పడానికి ప్రయత్నించడం ఏవిధంగా భావ్యమో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. అదేవిధంగా అనేకమంది రాజకీయ నాయకులు, నేను కూడా, రాజకీయ పార్టీలు దళితుల మీద విపరీతమైన ప్రేమ కనబరుస్తూనే వుంటారు. కాని స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలు అయినా రాష్ట్రంలో, దేశంలో దళితులు ఏవిధంగా అభివృద్ధి అయ్యారో చూస్తూనే వున్నాం . దళితుల అమాయకత్వాన్ని, దళితుల సామాజిక వెనుకబాటు తనాన్ని, దళితుల ఆర్థిక వెనుకబాటు తనాన్ని సొమ్ము చేసుకుని, వారిని ఓటు బ్యాంకుగా ఉపయోగించుకున్నారే తప్ప వారి అభివృద్ధికి ఎంత మేరకు కృషి చేశారో ఒక్కసారి గుండెల మీద చేతులు వేసుకుని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

ఇంతకుముందు పెద్దలు గోవర్ధన్‌రెడ్డిగారు చెప్పారు, నాకు నర్సింహులుకు పరిచయం ఉన్నది, చాలా సంవత్సరాలు కలిసి వున్నాం కాబట్టే ఆ పరిచియంతో ఆవిధంగా మాట్లాడానని అన్నారు. చట్టసభల్లో పరిచయాలు పనికి రావు, చట్టసభల్లో మాట్లాడుతున్నపుడు తప్పనిసరిగా ప్రొసీజర్ ఫాలో కావలసిన అవసరం వుంది. పరిచయాలుంటే అవతల చేసుకోవాలి, మీ ఇంట్లో చూసుకోవాలి, ఎక్కడైనా చూసుకోవాలి. ఈరోజు నర్సింహులుగారు మాట్లాడుతూ గోవర్ధన్‌రెడ్డిగారిని ★★ అని సంబోధించారు. గోవర్ధన్‌రెడ్డిగారి వయసును, పెద్దరికాన్ని, ఆయనకున్న రాజకీయ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని, మనకన్న ముందు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తిని పట్టుకుని నర్సింహులుగారు ఆవిధంగా సంబోధించడం సరైనది కాదు, అది పొరపాటు అని నేను కూడా ఒప్పుకుంటున్నాను. కాని గోవర్ధన్‌రెడ్డిగారు అంత రాజకీయ అనుభవం కలిగివుండి, ఈదేశంలో, ఈరాష్ట్రంలో వుండే బలహీన వర్గాల వారిని అక్కున చేర్చుకునే విశాల హృదయం కలిగివుండి, సుహృదం వుండి కూడా ఒక దళిత శాసనసభ్యున్ని చట్టసభలో ★★ అని అనడం ఏమేరకు సబబో, సమ్మతమో, దాన్ని రాజశేఖర్‌రెడ్డిగారు ఏవిధంగా సమర్థించడానికి ప్రయత్నం చేస్తున్నారో దయచేసి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ★★ అన్న పదం అన్‌పార్లమెంటరీ, ★★ అన్న పదం కూడా అన్‌పార్లమెంటరీ . అయితే ★★ అనే పదం అన్ పార్లమెంటరీయా లేకపోతే whether it attracts SC / ST Preventon of Attrocities Act, 1989 అన్నది రాజశేఖర్‌రెడ్డిగారి విజ్ఞతకే వదలి వేస్తున్నాను. నాయకులు రాజకీయపార్టీల ద్వారా దళితులను విడిగా చేసి మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు ఒక దళిత సభ్యునికి జరిగిన అన్యాయం గురించి ఆలోచించాలి. ఈరోజు శ్రీహరి కావచ్చు, గోపాల్ కావచ్చు, మారెప్ప కావచ్చు, లేక నర్సింహులు కావచ్చు, ఇష్యూ అది కాదు, ఇష్యూ గ్రావిటీ మారిపోయి సమర్థించుకోవడానికి ఏవిధంగా ప్రయత్నం చేస్తున్నారో , దాన్ని బయట దళిత సభ్యులందరూ గమనిస్తున్నారనే విషయాన్ని మరచిపోరాదని మనవి చేస్తున్నాను. ఈసందర్భంగా ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. The Scheduled Castes and Scheduled Tribes Prevention of Attrocities Act, 1989 ఇందులో ఒక ఛాప్టర్‌ను మీరు రెండు నిమిషాలు సమయం ఇస్తే చదివి వినిపించదలుచుకున్నాను. మనకు ఆల్‌రెడీ Protection of Civil Rights Act వుంది. దళితుల హక్కులను రక్షించాలని భావించి కేంద్ర ప్రభుత్వం 1989లో ఈ చట్టాన్ని తీసుకరావడం జరిగింది. అది మీకు తెలుసు, మీరు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. ఈ చట్టంలో ఛాప్టర్-2లో offences of attrocities కింద ఏమి వ్రాశారో ఒకసారి చదువుతాను, దయచేసి అందరూ వినాలని కోరుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

మిష్టర్ వెంకట్‌రెడ్డి, మీరు చేసింది తప్పు, దాన్ని సమర్థించుకోవడానికి ప్రయత్నం చేయకండి. 'whoever not being a member of Scheduled Caste or Scheduled Tribe'. once again I am repeating, Whoever not being a member of Scheduled Caste or Scheduled Tribe intentionally insults or intimidates with intent or humiliates a member of Scheduled Caste or Scheduled Tribe in any place within public view' ఇది పబ్లిక్ వ్యూకు వెళుతున్నది. ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, వార్తా పత్రికల ద్వారా ప్రజలకు వెళ్లింది. ఆవిధంగా జరిగినపుడు shall be punishable with imprisonment for a term which shall not be less than six months which makes it five years with fine' . This is the provision of Prevention of Attrocities Act. ఒక్కటే కోరుతున్నాను, మీ సమక్షంలో ఆ పదం వాడిన మాట వాస్తవం, ★★ అన్నది రికార్డుల్లో వుంది. నర్సింహులు ★★ అనే పదం వాడినట్లయితే, రికార్డులను చూసి మీరు ఆయన మీద ఏవిధమైన చర్యలు తీసుకుంటారో తీసుకోండి, ఆవిధంగా చర్యలు తీసుకోవడంలో మేము అడ్డురాము. కాని గోవర్ధన్‌రెడ్డిగారు ఎస్.సి. కి చెందిన నర్సింహుల మీద ఉపయోగించిన పదజాలం that attracts SC / ST Prevention of Attrocities Act, 1989. దళితుల హక్కులను కాపాడవలసిన మీసమక్షంలో, చట్టాలు చేయవలసిన ఈ సభలో, దళితుల హక్కులను కాపాడవలసిన ఈ సభలో , ఒక దళిత సభ్యున్ని ఉద్దేశించి మాట్లాడిన తీరు మీ రికార్డుల్లో వుంది. ఆ రికార్డులను వెరిఫై చేయండి, ఎస్.సి, ఎస్.టి. యాక్ట్‌కు అట్రాక్ట్ అవుతుందో లేదో చూడండి, దాని ప్రకారం గోవర్ధన్‌రెడ్డిగారి మీద చర్యలు తీసుకోవలసిందిగా చేతులెత్తి అభ్యర్థిస్తున్నాను. రాష్ట్రంలో వున్న దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం ఇది.

దళితులంటే కేవలం ఎస్.సి.లు, ఎస్.టి. లు మాత్రమే కాదు, బి.సి. లున్నారు, అణగారిన వర్గాల వారున్నారు. వీరంతా దళితుల జాతిలోకి వస్తారు. ఆంధ్రరాష్ట్రంలో ప్రత్యేకంగా తెలంగాణా జిల్లాల్లో అక్కడక్కడ ఇప్పటికీ కూడా భూస్వామ్య అవశేషాలు ఉన్నాయి, ఈ అవశేషాలు అపుడప్పుడు తలెత్తడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆ ప్రయత్నంలోనే ఈ కార్యక్రమం జరిగింది. మీదగ్గర మొత్తం రికార్డ్సు వున్నాయి, నా అభ్యర్థన కూడా వుంది, మీరు వాటిని పరిశీలించి దళితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాను.

మ.1.30

శ్రీ ఎమ్.నర్సింహులుః అధ్యక్షా, నేను వాస్తవంగా రాజకీయాలు మాట్లాడుకోవడం వేరు. ముఖ్యంగా ఒక సెన్సిటివ్ ఇష్యూ వచ్చినపుడు ఒక సమాజం గురించి రాజకీయాలు అవసరం లేకుండా ఉండాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు, రాజశేఖర్ రెడ్డి గారు న్యాయం మాట్లాడుతారని అనుకున్నాను. కాని పెద్దలు రాజశేఖర్ రెడ్డిగారు ఎప్పుడూ మాట్లాడే ధోరణిలోనే వారు మాట్లాడుతూ వచ్చారు. వారు చెప్పారు, పార్టీ నుంచి సస్పెండ్ చేశాను, లెజిస్లేచర్ పార్టీ నుంచి కూడా సెస్పండ్ చేశారని ఒప్పుకున్నారు. నైతిక విలువలు ఎవరికి ఉన్నాయో, ఎవరికి లేవనేది వేరే చెప్పనవసరం లేదు. రాజశేఖర్ రెడ్డిగారికి ఉండే నైతిక విలువలు ఎంత పెద్దమొత్తంలో ఉన్నాయో రాష్ట్ర ప్రజలకు తెలవనిది కాదు. అంతేకాదు కాంగ్రెసు పార్టీ మొత్తం పతనానికి ఎవరు కారకులో వేరే చెప్పనక్కర లేదు. దాని జోలికి పోనక్కర లేదు.

మేడమ్ స్పీకర్ః ఆవేశకావేశాలకు లోనై ఈ విధంగా మాట్లాడితే నేనేమి చేయలేను.

(అంతరాయం)

శ్రీ ఎమ్.నర్సింహులుః ఆనాడు కాంగ్రెసు పార్టీ అసోసియేటెడ్ సభ్యుడిగా ఎంతమందిని తీసుకున్నారో వారికి తెలవంది కాదు. నేను ఒకటే కోరుతున్నాను. ఇక్కడ ఇంటెన్షనల్‌గా నన్ను పట్టుకొని గోవర్థన రెడ్డిగారు మాట్లాడిన మాటలను, రాజశేఖర్ రెడ్డిగారు సమర్థించుకునేందుకు బాదపడుతున్నారు. శ్రీహరిగారు మాట్లాడుతూ క్షమాపణ చెప్పడంలో తప్పు లేదని చెప్పారు. రాజశేఖర్ రెడ్డిగారు దీనిని ఇంత రాజకీయం చేయడం సమంజసం కాదు. ఇప్పటికైనా గోవర్థనరెడ్డిగారు చెప్పిన దాని మీద యాక్షన్ తీసుకోండి. కాంగ్రెసు పార్టీ పక్షాన ఎంతమంది అసోసియేటెడ్ సభ్యులుగా తీసుకున్నా తప్పు లేదు. నేను తెలుగుదేశం పార్టీ అధికార పార్టీ సభ్యుడినని చెప్పలేదు. అసోసియేటెడ్ పార్టీ మెంబర్‌గా వారే తీసుకున్నారు. ముఖ్యంగా మమ్ములను వాడుకునే పద్ధతి మంచిది కాదు. వారు కులపరంగా , ఇంటెన్షనల్‌గా అవమానపరిచినారు. ఆంధ్రప్రదేశ్‌లో దళితులకు సబందించింది. ఎవరైనా ఎక్కడైనా ఈ సభ పుట్టినప్పటి నుండి ఎప్పుడైనా ★★ అనే పదాలు వాడి ఉంటే అడిగేవాడిని కాదు. ★★ అని ఒకసారి కాదు యాభైసార్లు అన్నట్టు ప్రొసీడింగ్సులో ఉంది. మంత్రిగారు చెప్పినట్లుగా యాక్ట్ ప్రకారం యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.శిఖామణిః మేడమ్ స్పీకర్, ఈ యాక్ట్ ఉన్నది. కాని ఇక్కడ కుల ప్రసక్తి రాలేదు. ఇక్కడ కులం పేరు లేదు. రికార్డులలో కూడా లేదు. గోవర్థన్ రెడ్డిగారు, నర్సింహులుగారిని కుల విషయం గురించి ఏమి అనలేదు. దీనిని రాజకీయం చేయడం మంచిది కాదు. దేశ ప్రజలందరూ చూస్తున్నారు. దీనిలో అన్యాయంగా కులప్రసక్తి ఎత్తకూడదు. ఆ యాక్టుకు అన్యాయం చేయకూడదని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు చట్టం చదివారు. ఆ చట్టంలో చాలా క్లియర్‌గా ఇంటెన్షనల్ ఇన్‌సల్ట్స్ అని ఉంది. అధ్యక్షా, అది ఇంటెన్షనా లేక ప్రొవకేషనా? మీరే చెప్పండి. ఇంత పెద్ద హౌస్‌లో అదేదో తెలియలేదా?

నర్సింహులుగారు ప్రొవకేట్ చేశారు. ★★అన్నారు. ★★ అన్నారు. ఆ విధంగా రకరకాలుగా ప్రొవకేట్ చేస్తే, పాపం పెద్దమనిషి ప్రొవకేట్ అయి, ★ ★ మాకు చెప్పేది అన్నారు తప్ప, పొరపాటున అయినా కులం పేరుతో దూషించారా? కులం పేరుతో దూషించినప్పుడు, పెద్దలు శ్రీహరిగారు చెప్పిన చట్టం వర్తిస్తుంది. ఈ విషయంలో ఆ చట్టం గురించి చెప్పవలసిన అవసరం లేదు. నర్సింహులుగారు ఐదుసార్లు గెలిచి వచ్చారు, ఇంకా నాలుగుసార్లు గెలిచి రావడం వెన్నతో పెట్టిన విద్య . ఆయనగారు, నేను చెబితే రాజీనామా చేయడానికి సిద్ధమా అంటే, మీముందు తనంత తాను ఒప్పుకుంటే, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అసోసియేటెడ్ మెంబర్‌గా అయ్యానని మనందరి ముందు ఒప్పుకున్నాడు. యాజ్ పర్‌ది యాంటి డిఫెక్షన్ లా ఆయన రాజీనామా చేయవలసిన పని లేదు. If a Member changes a party , automatically, he ceases to be a Member. మీ కళ్ల ముందే, మీ చెవులతో విన్నారు. కాంగ్రెసు పార్టీలో గెలిచి, తెలుగుదేశం అసోసియేటెడ్ మెంబర్ అయ్యానని చెప్పారు. అంతే కాకుండా, ఆయన రాజీనామా చేస్తానన్నారు. రాజీనామా చేయండని మేము అంటే, ఇష్యూ డైవర్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. పి.వి. నర్సింహరావుగారి గురించి మాట్లాడుతూ, he developed cold feet అని మాట్లాడుతారు. కేంద్రంలో తన ప్రభుత్వం నిలబెట్టుకోవడం కోసం తెలుగుదేశం పార్టీకి సంబందించిన పార్లమెంట్ సభ్యులను డిఫెక్ట్ lock, stock and barrel చేయించారంట. మీరు రామారావుగారి బొమ్మ పెట్టుకొని గెలిచి వచ్చి, లాస్ట్‌కు రామారావుగారినే అవమాన పరిచారు.

(అంతరాయం)

MADAM SPEAKER: I cannot allow whatever you speak.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః మీకైతే ఒక చట్టం, ఇంకొకరికి అయితే ఇంకొక చట్టం . మీకైతే ఒక న్యాయం, మాకైతే ఇంకొక న్యాయామా? మీకు ఎక్కడిదండి హక్కు. నేను మనవి చేస్తున్నాను. శ్రీహరిగారు సర్దిపై చేయవలసిన పని లేదు. కాంగ్రెసు పార్టీ దళితుల కోసమై నిలిచింది. మహాత్మాగాంధీగారు, అంబేద్కర్‌గారి దగ్గరి నుండి ఇప్పటి వరకు దళిత జనోద్ధరణకోసమై మేము ఉన్నాము. మీరు చెబుతున్న చట్టాలు ఇందిరాగాంధీగారు, రాజీవ్‌గాంధీ గారు తీసుకువచ్చారు. కేవలం రాజకీయం చేయడానికి ప్రయత్నం చేయవద్దు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కారంచేడు సంఘటనలు మరచిపోయారా? పోలీస్ స్టేషన్‌లో దళిత స్త్రీలపై జరిగుతున్న అత్యాచారాలు కనపడటం లేదా? మంత్రి కడియం శ్రీహరి గారు ఆయన జిల్లాలో హరిజనులను దరిచేయనీయరని, పీపుల్స్ వార్ గ్రూప్‌వారు అతనికి దళిత దొర అని బిరుదు ఇవ్వడం నిజం కాదా? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి ఎస్‌సి, ఎస్‌టి పోస్టులను భర్తీ చేయలేని ఘనకీర్తి మీది కాదా? 50 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో దళితుల కోసమై 23 సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే, వాటిని రద్దు చేసింది మీరు కాదా? దళితులకు మేలు చేసిన వాళ్లలో, చరిత్ర పుట్టినప్పటి నుండి, భారతదేశం పుట్టినప్పటి నుండి శ్రీమతి ఇందిరాగాంధీగారిలాగా ఇప్పటి వరకు ఎవరైనా ఉన్నారా? ఈ రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాంగ్రెసు పార్టీది కాదా? మీరు దళితుల గురించి మాట్లాడుతున్నారు. రాజకీయం మీరు చేస్తున్నారు. మేము చూస్తున్నాము. మొత్తం ఎనిమిది కోట్ల ఆంధ్రులు చూస్తున్నారు.

అధ్యక్షా, నర్సింహులుగారు తెలుగుదేశం పార్టీకి దూరమై, కాంగ్రెసు పార్టీలో చేరినప్పుడు, ఇండిపెండెంట్‌గా గెలిచి కాంగ్రెసు పార్టీకి దగ్గర అయినప్పుడు, ఇదే చట్టసభలో , ఆ రోజు ఎన్‌టిఆర్‌గారిని, చంద్రబాబుగారిని హరిజన ద్వేషి అని దూషించిన ఘటన ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఎవరూ మరచిపోరని మనవి చేస్తున్నాను. అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని, పాలతో కడుగుదామని చెప్పిన దానిని గురించి ఎవరూ మరచిపోలేదని మనవి చేస్తున్నాను. రాజకీయం ...........

(అంతరాయం)

మ. 1.40

ఇష్టం వచ్చినపుడు మాట్లాడడానికి అలౌ చేస్తారు. మాకు మైకులు ఇచ్చేటప్పుడు చాలా బాధపడతారు. తప్పండీ, అలా చేయకూడదు. నర్సింహులు ఇవాళ మాకు దూరమై, తెలుగుదేశం పార్టీకి దగ్గరై, మా సభ్యులను తిడుతున్నారు తప్ప మరొకటి కానే కాదు. అవతల పక్షానికి దగ్గర కావాలంటే, ఇంకొక పక్షాన్ని తిట్టడమే తన బాధ్యతగా, తన గుర్తింపుగా ఎంచుకునే వ్యక్తి. ఈయనగారి ఆలోచనా విధానం ఈ రాష్ట్ర ప్రజలకు కొత్త కాదు. ఇంతకు ముందు మాధవరెడ్డిని తిట్టిన విషయం తెలుసు. అవన్నీ పూర్తిగా మరచిపోయారా? మాకు దూరమై, మమ్ములను తిడితే తప్ప, తెలుగుదేశానికి దగ్గర కాలేమనే ఆలోచన తప్ప ఇంకొకటి కాదు. ఇందులో కుల ప్రసక్తి లేనే లేదు. ఏ సభ్యుడికైనా సమానమైన హక్కులు ఈ చట్ట సభలో ఉండాలి. నర్సింహులుగారికి ఎలా అవకాశం ఉంటుందో, అదే విధమైన అవకాశం గోవర్ధనరెడ్డిగారికి ఉండాలి. నర్సింహులు తప్పుచేస్తే ముందు క్షమాపణ చెప్పాలి. గోవర్ధనరెడ్డిగారు ముందు తప్పు చేస్తే గోవర్ధన్ రెడ్డిగారు తప్పు అని ఒప్పుకోవాలి. ముందు క్షమాపణ చెప్పాలి. ముందు తప్పు చేసింది ఎవరు? ముందు అవమానకరంగా ఎవరు మాట్లాడారు? రికార్డులున్నాయి. ఎవరు ముందు మాట్లాడారో, ఎవరు తరువాత మాట్లాడారో తేల్చండి. ముందు తప్పు చేసినది నర్సింహులు గారు ముందు క్షమాపణ చెప్పాలి. తరువాత గోవర్ధనరెడ్డిగారు చెప్పాలి. చట్టసభలలో కుల ప్రసక్తి తేవద్దు. ఈ విధంగా అంటే మనలను మనమే అవమానపరచుకోవడం అని చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎన్.నర్సింహయ్యః .........

మేడమ్ స్పీకర్ః తప్పదు డిస్కషన్ అలా నడుస్తూనే ఉంటుంది. మీరు కూడా మాట్లాడండి. మీకు అవకాశం ఇస్తాను.

శ్రీమతి కె. సురేఖః ...........

శ్రీ కడియం శ్రీహరిః రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ నా పేరు తీసుకువచ్చారు. ప్రతిపక్ష నాయకులు గౌరవనీయులు రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడుతూ నా పేరు తీసుకొచ్చారు. సురేఖగారు మీమీద అన్యాయం జరిగితే, అన్నగా నేను, మీకు అండగా నేను వస్తాను. పీపుల్స్ వార్ వాళ్లు వరంగల్ జిల్లాలో నన్ను దళిత దొర అన్నారని రాజశేఖర్ రెడ్డిగారు చెప్పారు. చాలా సంతోషం .

(అంతరాయం)

మీ సిఎల్పి లీడర్‌కు చెప్పండి. మీ సలహా ఆయనకు ఇవ్వండి. అనవసరంగా మధ్యలో ఇంటర్‌ఫియర్ కావద్దు. స్ట్రెయిట్‌గా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారిని అడుగుతున్నాను. నేను చెప్పేది వినాలండి. అధ్యక్షా, పీపుల్స్ వారు, వరంగల్ జిల్లాలో కడియం శ్రీహరిని దళితులను దరిచేయనీయరని, అందుకని దళిత దొర అని అన్నారని చెప్పారు. కేవలం మా జిల్లాలో ఉన్న కాంగ్రెసు పార్టీకి చెందిన శాసనసభ్యులను ఒకసారి పిలిపించుకొని, నాగురించి అడగమని చెప్పండి. నా ఆస్థిపాస్తులేమిట్టి అతనికి ఉన్న లక్ష్యాలు ఏమిటి? రాజశేఖర్ రెడ్డిగారు అవన్నీ తెలుసుకొని మాట్లాడి ఉంటే చాలా సంతోషపడే వాడిని. కాని పీపుల్సు వార్ వారు

ఇచ్చిన బిరుదని, నన్ను అన్న మాటను సర్దిపై చేసి మాట్లాడడానికి రాజశేఖర్ రెడ్డిగారు ప్రయత్నం చేస్తున్నారు. మీకున్న పొలిటికల్ స్టాండ్ ఏమిటని అడుగుతున్నాను. వాట్ ఈజ్ యువర్ పొలిటికల్ స్టాండ్? మీరు ఆస్థాయికి దిగజారిపోయి మాట్లాడితే, ఆ స్థాయికి ఊహించుకొని , మీకు ఏ రకమైన రాజకీయ విశ్లేషణ ఏ మేరకు ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వారు ఎందుకు మాట్లాడారు? వారు ఎందుకు టార్గెట్ చేయాలన్నారో, ఇక్కడ ఉన్న వారందరికి తెలుసు. నిన్ను వదిలి పెట్టరు. నిన్ను అన్నాను క్షమించాలి. మిమ్ములను కూడా వదలిపెట్టరు. మీ మీద కరపత్రాలు వేశారు. మీ మీద పతాక శీర్షికలతో వార్తలు వ్రాశారు. అప్పుడేమైంది? రాజశేఖర్ రెడ్డిగారి మీద పుస్తకాలు, కర పత్రాలు ప్రకటించారు. మీరు మా జిల్లాలో ఒక సంవత్సరం కాపురం చేయండి. పులివెందులలో తిరగటం కాదు. వరంగల్ జిల్లాలో నాతోబాటు ఒక సంవత్సరం ఉండండి. నేను ఆరు సంవత్సరాలుగా ఉంటున్నాను. వరంగల్‌లో బ్రతకలేరని మనవి చేస్తున్నాను. మీ యొక్క ప్రవర్తనకు, అప్రోచ్‌కు ఒక సంవత్సరం కూడా బ్రతకలేరు. ఎలాంటి పరిస్థితులలో వరంగల్‌లో ఉన్నామో, ఎలాంటి పరిస్థితులలో బ్రతుకుతున్నామో మాకు తెలుసు. మీకు తెలియదు. వరంగల్ నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులందరూ పార్టీలకు అతీతంగా ఏ రకమైన పరిస్థితులలో బ్రతుకుతున్నారో స్పష్టంగా ఆలోచించవలసి ఉంది.

మ.1.50

శ్రీ కడియం శ్రీహరిః ఆ పరిస్థితులలో మమ్మలిని అన్న వర్డ్‌ని అథెంటిక్‌గా తీసుకుని బైబిల్ నుంచి సూక్తులను బోధించినట్లు చెప్పడం రాజశేఖర రెడ్డిగారి స్థాయికి తగదు.

(అంతరాయం)

నవ్వడం కాదు. సీరియెస్‌గా తీసుకోవాలి.

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యకా.....

శ్రీ. కడియం శ్రీహరి : ★★ వరకే మీకు తెలుసు'

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, నన్ను ఆయన ★★ మాట్లాడవద్దు అని అన్నారు. ఇది రైటా? దళిత సభ్యుడు ★★[**] మాట్లాడవద్దు ' అన్నారు.

(అధికార పక్షం నుండి తీవ్ర అంతరాయం)

వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం భావ్యమా? మొన్నటికి మొన్న మంత్రిగా ఉండి పోడియం వద్దకు దూసుకుపోయారు. పిడబ్ల్యుజి ఆయనను దళిత దొర అని అంటున్నారు. కాదా? మా సభ్యురాలు కొండా సురేఖ రెండు నిమిషాలు మట్లాడుతుంది. తరువాత నేను మాట్లాడుతాను. ఆ జిల్లా శాసన సభ్యురాలు.

మేడమ్ స్పీకర్ః మంత్రిగారిని పూర్తి చెయ్యనివ్వండి. శ్రీహరి గారూ చెప్పండి

---

[**] Expunged as ordered by the Chair

శ్రీ కడియం శ్రీహరిః ఒకవేళ పీపుల్స్ వార్ గ్రూప్ వారు అన్న మాటను రాజశేఖర రెడ్డిగారు నమ్మితే.......

(అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేడమ్, ముందు పదం గురించి చూద్దాము. ఆ మాటలు మీరు ఒప్పుకుంటారా? చెప్పండి.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

మేడమ్ స్పీకర్ః అది కూడా వెరిఫై చేస్తాను. ప్లీజ్ కూర్చోండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః వెరిఫైయా, మీరు ఆ మాటలు ఒప్పుకుంటున్నారా? అమ్మా చెప్పండి.

మేడమ్ స్పీకర్ః నేను రికార్డ్ వెరిఫై చేస్తాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఇంకా వెరిఫై ఏమిటమ్మా? మీ ముందే ఇప్పుడే జరిగింది. ఎందుకు వెరిఫై చెయ్యడం? మీకు వారు మాట్లాడిన మాటలు వినిపించవు. మేము మాట్లాడిన మాటలే వినిపిస్తాయి. ఈ సభ గౌరవం కాపాడాలి.

మేడమ్ స్పీకర్ః ఛైర్ మీద మోటివ్స్ ఎట్రిబ్యూట్ చెయ్యకండి. ఎక్కడ నుంచి ఎక్కడకు వెడుతున్నారు?

శ్రీ కె. శ్రీహరిః పెద్దలు, రాజశేఖర రెడ్డిగారూ, ఒక్క నిమిషం నేను చెప్పేది వినండి. అధ్యక్షా, ఈ సభలో మేము వారిని లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా సంబోధిస్తాము. నేను ఎక్కడ బాధ పడ్డానంటే, పీపుల్స్ వార్ గ్రూప్ వారి స్టేట్‌మెంట్‌ను తీసుకుని, దానిని అథంటిక్‌గా పెట్టుకునవి అన్నారు. క్షణక్షణం భయంతో జీవించే మా వంటి వారికి, మా జిల్లాలో వారికి వారు మోరల్ సపోర్ట్ ఇవ్వవలసిన బాధ్యత వారి మీద ఉంది. నేను ఒక్కడినే కాదు, వారి పార్టీ సభ్యులకు కూడా ఇదీ పరిస్థితి ఉంది. వారిని అడిగితే చెబుతారు. ఈ విధంగా మోరల్ సపోర్ట్ ఇవ్వవలసిన పరిస్థితిలో పీపుల్స్ వార్ అన్ని పదాన్ని అథంటిక్‌గా తీసుకుని అనడం వల్ల బాధపడుతున్నాను. వారు మధ్యన లేవడానికి ప్రయత్నం చేస్తే, మాట్లాడే ప్రయత్నం చేస్తే, అన్నాను. మీరు మైక్ ఇవ్వలేదు. నేను అన్నది మైక్‌లో రాలేదు. నేను అన్నది పొరపాటే. విత్‌డ్రా చేసుకుంటున్నాను. నేను ఒకటే కోరుతున్నాను. మా బాధ అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. తరువాత నేను ఇతర అంశాల జోలికి వెళ్లదలుచుకోలేదు. ఈ ఇష్యూని డైల్యూట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. నేను నా రక్షణ గురించి, మా జిల్లా రక్షణ గురించి మాట్లాడదలుచుకోలేదు. నేను ఇతర వివరాలలోకి వెళ్లదలుచుకోలేదు. చాలా మంది చాలా విషయాలకు వెడుతున్నారు. ఇష్యూకి కన్‌ఫైన్ అయి, మాట్లాడమని చెప్పండి. నరసింహులు గారు షెడ్యూల్ కాస్ట్ క్యాండిడేట్ అనీ సభలో అందరికీ తెలియదా? వారు ఎస్. సికి చెందిన వ్యక్తిగా, రిజర్వేషన్‌లో ఆలేరు నుంచి గెలిచి వచ్చిన విషయం తెలియదా? ఆ జిల్లా ప్రజా ప్రతినిధులకు తెలియదా? ఎవరికి తెలియదని, ఏదో ఇద్దరు, ముగ్గురు సభ్యుల మధ్య జరిగిన సంభాషణగా అభివర్ణించే ప్రయత్నం చెయ్యడం ఎంత వరకూ సబబు? ఈ రోజున నైతిక విలువల గురించి, ప్రజాస్వామ్య విలువల గురించి, దళిత జనోద్ధరణ గురించి ఎవరికి, ఏ మేరకు చేశారు, ఏ విధంగా నైతిక హక్కుల గురించి మాట్లాడుతున్నారు తెలిసిందే.ఆత్మాహుతి అని చెప్పారే, రాజకీయ సన్యాసం తీసుకుంటామని అన్నారే, అవన్నీ సభ ముందు ఉన్నాయి దయచేసి నేను కోరేది ఒకటే. నర్సింహులు గారు ఎస్.సి వ్యక్తి. ఒక దళిత జాతికి సంబంధించిన వ్యక్తి. అది కూడా 5 సార్లు శాసన సభ్యుడిగా వచ్చిన వ్యక్తి పట్ల, ఒక దళిత సభ్యుని పట్ల ఈ విధమైనవ ప్రవర్తన ఈ శాసన సభలో జరిగితే,

దానిని సమర్థించుకునే ప్రయత్నం చెయ్యడం సబబా? ★★ అనే పదాన్ని పట్టుకుని దాంతో వారు అన్న ★★ అనే పదాన్ని రెండిటినీ ఒకే రకంగా భావించడం, గ్రావిటీ ఆఫ్ మిస్టేక్ తెలుసుకోకుండా, రెండిటినీ ఒకే రకంగా పోల్చడం సరైనది కాదు. అధ్యక్షా, ఇంటెన్షనల్ అనేది ఎప్పుడు తెలుస్తుంది? నేను ఇంటెన్షనల్‌గా అన్నానా లేక అన్ ఇంటెన్షనల్‌గా అన్నానా అనేది ఎప్పుడు తెలుస్తుంది? మనం కాదు డిసైడ్ చెయ్యవలసింది. కోర్టు డిసైడ్ చెయ్యాలి. నిన్న జరిగిన చర్చలో సభలో రాజశేఖర రెడ్డిగారు లేరు. మేము ఉన్నాము. ఇంటెన్షనల్‌గానా ఎట్లా అనే దానికి మేము ప్రత్యక్ష సాక్షులము. ఎవరో చెప్పింది విని అంటే ఎట్లా?

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః మేము సభలో ఉన్నాము.

శ్రీ కె. శ్రీహరిః ఇప్పటికయినా దళిత జనోద్ధరణ పట్ల, దళితుల పట్ల, వారికి ఏ మాత్రం ప్రేమ ఉన్నా, ఈ రకంగా మాట్లాడడం భావ్యం కాదు. దళితుల హక్కుల కోసం పోరాడాము, దళితుని ముఖ్యమంత్రిగా చేశాము అన్నారే – ఒక దళిత శాసన సభ్యుడిని పట్టుకుని ★★ అని సభ్యులు మాట్లాడిన తీరు, దానిని సమర్థించుకోడానికి వారు చేసిన ప్రయత్నం చూస్తే, దళితుల పట్ల ప్రేమ చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. నేను ఖచ్చితంగా చెబుతున్నాను. కులం పేరుతో దూషించే అవసరం లేదు. ఆ పర్టిక్యులర్ కమ్యూనిటీకి చెందని వ్యక్తి, ఆ కులం వారికి సంబంధించని వ్యక్తి, ఈ విధంగా అంటే అది ఎస్. సి., ఎస్.టి. అట్రాసిటీస్ యాక్ట్‌ను ఎట్రాక్ట్ చేస్తుంది. ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ యాక్,89లో ఉంది. కులం పేరుతో దూషించే అవసరం లేదని తెలియచేస్తూ, మీరు మాకు న్యాయం చెయ్యాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ః మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్.

శ్రీ వై. రామకృష్ణుడుః మేడమ్, ఇది ఒక చోట మొదలయి, మరొక చోటకు వెళ్లి పోతోంది. ఇది హవుస్‌లో మంచి సాంప్రదాయం కాదు.

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డిః అనవసరమైన చర్చకు అవకాశం ఇవ్వడం వల్ల వస్తోంది. వాస్తవాలు మాట్లాడాలి కదా?

శ్రీ వై. రామకృష్ణుడుః వరదరాజులు రెడ్డిగారూ, నేను ఎవరి తరఫునా కూడా మాట్లాడడం లేదు. ఎందుకంటే ఇది పంతాలకూ, పట్టుదలలకూ పోయే అవసరం లేదు. ఏ మెంబర్స్ అయినా – వారి సభ్యులయినా, ఇక్కడి సభ్యులయినా సరే, నేను మాట్లాడినా కానీ అన్‌పార్లమెంటరీ, డెరొగేటరీ పదాలు వాడితే చెప్పుకునే సాంప్రదాయం ఉంది. ఎవరయినా తిరస్కరిస్తే, డిస్కషన్ మరొక వైపుకు పోతుంటే,చైర్ ఇంటర్ ఫియర్ అయి దానికి ఫుల్‌స్టాప్ పెట్టాలి. లేకపోతే అట్లాగే కంటిన్యూ అవుతుంది. ఒకరి మీద ఒకరు మాట్లాడడం, వేరే వేరేగా తీసుకుని, అల్టిమేట్‌గా ఎక్కడకు చర్చ పోతుందో , ఎప్పుడు క్లోజ్ అవుతుందో తెలియదు. కనుక దీని మీద మీరు డెసిషన్ తీసుకోవాలి. రూలింగ్ రిజర్వ్ చేసి, ఈ అంశాన్ని ఇంతటితో క్లోజ్ చెయ్యాలి.

మేడమ్ స్పీకర్ః ఇప్పటి వరకూ చాలా మంది మాట్లాడారు. మాట్లాడిన వాటిలో అన్‌పార్లమెంటరీ కానీ, అబ్యూసింగ్ వర్డ్స్ కానీ ఉంటే, రికార్డు నుంచి తొలగిస్తాను.

3o4 నిబంధన క్రింద ఎం .సి.హెచ్‌లో మిస్సింగ్ ఫైల్స్ విషయం రేపటికి వాయిదా వేస్తున్నాను.

- సభను సాయంత్రం గం . 4. 30 వరకూ వాయిదా వేస్తున్నాను.

( సభ తిరిగి  సాయంత్రం గం .4.30 లకు సమావేశమగుటకు గాను మధ్యాహ్నం గం . 1. 55 నిమిషములకు వాయిదా పడినది.)

(The House reassembled at 4.30 P.M. with Hon"ble the Speaker in the Chair)

## 2000-2001 సం . నకు వార్షిక ఆదాయ  వ్యయపట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన (కొనసాగింపు)

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం . | XLV | శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం మరియు పర్యావరణం |
| అభ్యర్థన నెం . | XXXVIII | చిన్న తరహా నీటిపారుదల |
| అభ్యర్థన నెం . | XXXIX | విద్యుచ్ఛక్తి అభివృద్ధి |
| అభ్యర్థన నెం . | XXXVII | నీటిపారుదల |

శ్రీ ఎస్ .ఉదయభాను: మేడమ్ స్పీకర్, 1985లో గుంటూరు జిల్లా పులిచింతల గ్రామం వద్ద మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్.టి.రామారావుగారు పులిచింతల ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారు. అయితే ఆనాటి నుండి ఈనాటి వరకు కూడ అది పూర్తి కార్యరూపం దాల్చలేదు. కృష్ణా నదిమీద ఈ రిజర్వాయరు నిర్మించాలని రూపకల్పన చేశారు.దీని కింద కృష్ణా, గుంటూరు, నల్గొండ, ప్రకాశం జిల్లాల్లో సుమారు 13..8 లక్షల ఎకరాలకు సాగునీరు అందే విధంగా ఆయకట్టును స్థిరీకరించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కొరకు రైతులు తమ భూములను కూడ ఇవ్వడానికి పూర్తిగా సంసిద్ధత వ్యక్తపరిచారు. అయితే ఈనాటి వరకు ల్యాండ్ అక్విజిషన్ కార్యక్రమం పూర్తి చేయలేదు. ప్రస్తుత బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు 5 కోట్ల రూ.లను మాత్రమే కేటాయించారు. ఈ 5 కోట్లరూ .ల్లో 25 శాతం సిబ్బంది జీతభత్యాలకు, కార్యాలయ భవనాలకు సంబంధించి అద్దెలు చెల్లించడానికే సరిపోతుంది. కనీసం 20 కోట్ల రూ.లు అయినా కేటాయిస్తే, కొంతవరకు అయినా పనులు జరుగుతాయి. కాబట్టి ఈ ప్రాజెక్టు నిర్మాణం సత్వరమే పూర్తి కావాలంటే, కనీసం ఈ సంవతరం 20 కోట్ల రూ.లు అయినా కేటాయించవలసిందిగా మీ ద్వారా మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు ముఖ్యంగా గుంటూరు జిల్లాకు, నల్గొండ జిల్లాకు సరిహద్దుగా ఉంది. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఇ.ఇ. కార్యాలయం, 5 డి.ఇ.ఇ.కార్యాలయాలు, ఒక ఎస్.ఇ. కార్యాలయం, పులిచింతల ప్రాజెక్టుకు 100 కి .మీ.ల దూరంలో విజయవాడలో,అది కూడ అద్దె భవనాల్లో ఏర్పాటు చేశారు. దాని వల్ల కార్యనిర్వహణలో భాగంగా కార్యక్రమాలన్నీ పూర్తిగా కుంటుపడుతున్నాయి. ప్రతిరోజు ఇంజనీర్లు 100 కి.మీల దూరంలో ఉన్న పులిచింతల ప్రాజెక్టు సైట్ దగ్గరకు వెళ్లి వస్తుంటారు. అయితే కృష్ణాజిల్లా జగ్గయ్యపేట కు 20 కి.మీ ల దూరంలో ఎన్.ఎస్.పి .ఆఫీసులన్నీ ఖాళీగా ఉన్నాయి. ఒక సర్కిల్ ఆఫీసు, 5 డివిజన్ కార్యాలయాలు, 20 ఎకరాల ఖాళీ స్థలం ఖాళీగా ఉన్నాయి. వాటిని వాడుకోవచ్చు. అక్కడి నుండి ప్రాజెక్టు సైట్ దగ్గరవుతుంది. కాబట్టి ఈఎన్.ఎస్.పి కార్యాలయాల్లోకి పులిచింతల ప్రాజెక్టు కార్యాలయాలను మార్చవలసిందిగా కోరుతున్నాను.

(అధ్యక్ష స్థానంలో ప్యానల్ స్పీకర్ శ్రీ పి.రాములు ఉన్నారు)

అదే విధంగా ఈ పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, 600 మెగావాట్ల జలవిద్యుత్‌ను కూడ ఉత్పత్తి చేసుకోవచ్చు. కాబట్టి ప్రభుత్వం సత్వరమే దీని నిర్మాణ పనులు చేపట్టాలని కోరుతున్నాను. దీనికి ఇప్పటికే ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ వచ్చింది, ఫారెస్టు క్లియరెన్స్ రావాలి దాని కొరకు మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారు కృషి చేయాలని కోరుతున్నాను. అటు నాగార్జునసాగర్‌కు దిగువున 100 కి.మీ దూరంలోనూ, ఇటు ప్రకాశం బ్యారేజ్‌కు 80 కి.మీ ఎగువున ఈ ప్రాజెక్టు ఆయకట్టును స్థిరీకరించారు. త్వరగా ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం హెచ్చు నిధులు కేటాయించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ పి.వేంకటేశ్వరరావు: అధ్యక్షా, 1991లో ఆ రోజున ముఖ్యమంత్రిగా ఉన్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు ప్రపంచబ్యాంక్ నుండి మొట్టమొదటిసారిగా డైరక్టుగా నిధులు తీసుకొనివచ్చి ఖర్చు పెట్టిన ఘనత మొట్టమొదట వారికే దక్కిందని చెప్పకతప్పదు. ఆ సంవత్సరం ఈ రాష్ట్రంలో తుఫాను వచ్చినపుడు తుఫానుకు ఏ ప్రాంతాలు అయితే దెబ్బతిన్నాయో, వాటన్నింటిని సరి చేయాలనే ఉద్దేశ్యంతో సి.ఆర్.ఇ.పి. స్కీమ్ మొదలుపెట్టారు. దానికి గాను దాదాపు 900 కోట్ల రూ.లు ఖర్చు పెట్టడం జరిగింది. పోతే, ఆరోజున మీడియం, మైనర్ డ్రెయిన్స్ అనేకం త్రవ్వారు. అయితే వాటిని మేయిన్‌టేయిన్ చేసేందుకుగాను గ్రాంట్లు విడుదల చేయకపోవడం వల్ల ఆ డ్రైయిన్స్ అన్నీ మొదటకు వచ్చే పరిస్థితి కనపడుతున్నది. దయచేసి మంత్రిగారు ఈ విషయాన్ని గమనంలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అలాగే మొన్న వచ్చిన వరదలకు బుడమేరు పొంగి ప్రవహించింది . దీని గురించి మొన్ననే చెప్పాను కూడ. బుడమేరుకు వరదలు వస్తే, మా కృష్ణా జిల్లా మైలవరం, విజయవాడ, గన్నవరం, ముదినేపల్లి నియోజకవర్గాలు బాగా దెబ్బతింటాయి. ముదినేపల్లి చివరగా ఉండటం వల్ల పైన వచ్చిన వరద నీరు అంతా వచ్చి , మా దగ్గర కట్టలు బలంగా లేకపోవడం వల్ల చివరలో ఉన్న కొల్లేరులో కలుస్తుంది. దాని వల్ల కొల్లేరు మీద లోడ్ ఎక్కువవుతుంది. దీని వల్ల నా ముదినేపల్లి నియోజకవర్గంలో దాదాపు 10,15 గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉంది. దీనికి పెద్దగా ఖర్చు కాని పద్దతి ఒకటి ఉంది. అది ఏమిటంటే, డ్రైయిన్స్‌కు అవుట్ స్లూయిస్ షట్టర్స్ ఏర్పాటు చేసినట్లుయితే, బుడమేరుకు వరదలు వచ్చినపుడు, షట్టర్స్ మూసివేసి, వరదలు పోయాక షట్టర్స్ తీసేస్తే, ముంపు కొంతవరకు తగ్గుతుంది.

సా.4. 40

వరదలు తగ్గిన తరువాత షట్టర్స్ తీసివేస్తే ముంపు ప్రమాదం కొంతవరకు తగ్గే అవకాశం వుంది. అదేవిధంగా చాంద్రాయణపేట మేజర్ డ్రెయిన్ వుంది. దానికి కూడా షట్టర్స్ లేకపోవడం వల్ల వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రమాదం ఏర్పడుతోంది. చాంద్రాయణపేట్, బుడమేరు డ్రెయిన్స్‌లో షట్టర్స్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. కొల్లేరుసరస్సు ముదినేపల్లి నియోజకవర్గాన్ని ఆనుకొని వుంటుంది. కైకలూరు కాన్స్టిట్యుయెన్సీ కూడా కొల్లేరును ఆనుకొని వుంటుంది. ఎప్పుడు వరదలు వచ్చినా కొల్లేరు ముంపుకు గురి కావడం , బుడమేరు, చాంద్రాయణపేట డ్రెయిన్స్‌లో ప్రవాహవేగం, లోతు ఎక్కువ కావడం జరుగుతోంది. కొల్లేరు ఛానలైజేషన్ వర్క్ ప్రభుత్వం ఎందుకు చేపట్టడం లేదో తెలియదు. ఛానలైజేషన్ చేయవలసిందిగా కోరుతున్నాను. ఉప్పుటేరు నుండి డ్రైయర్స్ పెడితే ఎప్పటికప్పుడు పైనుండి వచ్చే నీరు పోవడానికి అవకాశం వుంటుంది. మొన్న ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు బుడమేరు, కొల్లేరు మీద ప్రత్యేకంగా నిపుణుల కమిటీ వేస్తామని చెప్పారు. నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి వారి రిపోర్టు ప్రకారం వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో అయినా కనీసం కొల్లేరు డెవలప్‌మెంట్ కొరకు నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ఇది ఒకరోజు తీరే సమస్య కాదు. అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు వున్నా, తెలుగుదేశం ప్రభుత్వాలు వున్నా ఈ సమస్య యిలాగే వుంది. ఈ పనులు చేసి మంచిపేరు తెచ్చుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. కృష్ణా జిల్లాలోనే కాకుండా, గోదావరి జిల్లాలలో కూడా రైతులు గుర్రం డెక్కతో బాధపడుతున్నారు. మంత్రిగారు డబ్బు కేటాయించినట్లుగా చెబుతున్నారు. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ద్వారా ఎకరానికి రు. 20 యిచ్చారు. 10, 15 వేల ఎకరాల భూమికి ఒక అసోసియేషన్ వుంటోంది. గుర్రపు డెక్క తొలగింపుకోసం నిధుల్లో పది శాతం ఖర్చు చేసుకోమని అంటున్నారు. అందువల్ల రు. 2 లక్షల కంటే ఎక్కువ రాదు. ఆ డబ్బు ఏరకంగా కూడా సరిపోదు. గతంలో రైతులే తీసుకునే పద్ధతి వుండేది. ఆ రకంగా ఎంఆర్‌వో నుండి సర్టిఫికేట్ తీసుకొని ఆయకట్టుదార్లకు యివ్వవలసిందిగా మనవి చేస్తున్నాను. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ చాలా గొప్పగా పనిచేస్తున్నాయని ప్రభుత్వం చెబుతోంది. ముఖ్యంగా డెల్టా ఏరియాస్‌లోని వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ సక్రమంగా పని చేయడంలేదు. మెట్ట ప్రాంతాల విషయం నాకు తెలియదు. గత రెండు,మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌కు నిధులు మంజూరు చేయగా చాలావరకు కాంట్రాక్టర్ల ద్వారానే పనులు చేయిస్తున్నారు. కాంట్రాక్టర్లు లక్ష రూపాయల పని చేబడితే ముందుగానే 40 శాతం డబ్బు వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ద్వారా పాస్ చేయించుకొని, డ్రా చేసుకుంటున్నారు. పనులు ప్రారంభించిన తరువాత యింజనీరింగ్ నిపుణుల నుండి రిపోర్టు రాకముందే తిరిగి 40 శాతం డ్రా చేసుకుంటున్నారు. దానికి సరిపడ వర్క్ చేశారో లేదో ఇంజనీరింగ్ అధికారులకు తెలియని పరిస్థితి వుంది. వీరి క్రింద అధికారులు పనిచేయడం వల్ల అధికారులు , ప్రెసిడెంట్స్ కుమ్మక్కయి డబ్బు తీసుకొని సక్రమంగా పని చేయడం లేదు. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ పెట్టిన వుద్దేశం వేరయినా కాంట్రాక్ట్ పనులు పెట్టడం వల్ల ఆ వ్యవస్థ కట్టుతప్పుతోంది. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌తో సంబంధం లేకుండా , వర్క్స్ విషయంలో టెండర్ సిస్టం ద్వారా కాంట్రాక్టర్లకు వర్క్స్ కేటాయించాలని , అందువల్ల ఉపయోగం వుంటుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. వారంతట వారు వర్క్స్ కేటాయిస్తే దుర్వినియోగం జరుగుతోంది. కృష్ణా జిల్లాకు 1999– 2000 సంవత్సంలో రైతులకు రు. 5 కోట్లు కేటాయించారు. 2000– 2001 సంవత్సరంలో కేవలం రు. 17 లక్షలు కేటాయించారు. ఎలక్షన్స్‌కు ముందు ఒక రకంగా, ఎలక్షన్స్

తరువాత ఒక రకంగా ప్రభుత్వం ఎందుకు కేటాయిస్తోందో , రైతులను ఎందుకు ఈ రకంగా అన్యాయం చేస్తోందో అర్థం కావడంలేదు. కెనాల్స్ విషయంలో 1999- 2000 సంవత్సరంలో రు. 15 కోట్ల 72 లక్షలు ఖర్చు చేశారు. 2000- 2001 సంవత్సరంలో కేవలం ఒకకోటి 67 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ రకంగా ఎలక్షన్స్‌కు ముందు ఒక రకంగా, ఎలక్షన్స్ తరువాత మరొక రకంగా చేయడం మంచి పద్ధతి కాదు. వరదలు వచ్చి ముంపుకు గురయిన మా ప్రాంతానికి ఎక్కువ డబ్బు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, చివరగా ఒక విషయం చేబుతున్నాను. మా ఏరియాలో యిరిగేషన్ అధికారులు కానీయండి, డ్రైనేజ్ అధికారులు కానీయండి, సెక్షన్ ఆఫీసులో, డివిజన్ ఆఫీసులో, సబ్ డివిజన్ ఆఫీసులో హెడ్ క్వార్టర్స్‌లో వుండడం లేదు. దానికి కారణం అధికారులను తప్పు పట్టడం కాదు. సరియగు నివాస భవనాలు లేకపోవడం వల్ల వారు అలా చేస్తున్నారు. మంత్రిగారు ఆ ఏరియాలోని యిరిగేషన్, డ్రైనేజ్ అధికారులకు ఆయా ఆఫీసులు వున్న చోట బిల్డింగ్స్ ఏర్పాటు చేయించి , అధికారులు నివాసం వుండే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. అందువల్ల అక్కడ వాటర్ రెగ్యులేట్ అయి, డ్రైనేజ్ రెగ్యులేట్ అయి, ముంపు రాకుండా రైతులను కాపాడడానికి అవకాశం ఏర్పడుతుంది. అందువల్ల వారికొరకు బిల్డింగ్స్ కట్టించవలసిందిగా మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణగా వున్న కృష్ణా జిల్లా బీడు భూమిగా మారకుండా వుండడం కోసం పులిచింతల ప్రాజెక్టు కావలసిందిగా కోరుతున్నాము. దీన్ని ఏర్పాటు చేయకపోతే కృష్ణా డెల్టా బీడుపడే ప్రమాదం వుంది. ఈ సంవత్సరం శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో నీరు లేదని అంటున్నారు. సెకండ్ క్రాప్‌కు నీరు ఎలా యిస్తారని రైతాంగం ఆందోళనపడే పరిస్థితి వుంది. పులిచింతల ప్రాజెక్టు క్రింద నీరు నిల్వచేసే అవకాశం గురించి గుర్తుంచుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ సంవత్సరం కేవలం రు. 5 కోట్లు కేటాయించారు. చివరగా మంత్రిగారికి ఒక మనవి చేస్తున్నాను. పులిచింతల ప్రాజెక్టు క్రింద రామారావుగారు శంఖుస్థాపన చేసినందున , వారి జ్ఞాపకార్థం ల్యాండ్ ఆక్విజిషన్‌కు డబ్బు కేటాయించండి. కేంద్రంలో బిజెపి వుంది కనుక అక్కడి నుండి త్వరగా క్లియరెన్సులు తెచ్చి పులిచింతల ప్రాజెక్టును మొదలుపెట్టండి. కృష్ణ, గుంటూరు, ప్రకాశం, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రజలు ప్రభుత్వానికి బ్రహ్మరథం పడతారు. దయచేసి పులిచింతల ప్రాజెక్టును పూర్తి చేయవలసిందిగా మనవి చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈరోజు మైనర్ యిరిగేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, యిరిగేషన్, పవర్ ఈ డిమాండ్స్‌కు సంబంధించి మాట్లాడవలసి వున్నది. సాగునీటి పారుదలకు అత్యంత ప్రాధాన్యత యిస్తున్నట్లుగా మనం రోజూ చెబుతూ వుంటాము. కానీ ఎంత మేరకు నిధులు కేటాయిస్తున్నారు? అవి ఏమేరకు యుటిలైజ్ అవుతున్నాయి? దానివల్ల యిరిగేషన్ పొటెన్షియల్ పెరిగిందా, తగ్గిందా అనేది చూసినప్పుడు 57 శాతం మాత్రమే ఉపయోగపడుతున్నట్లు మన దగ్గరున్న గణాంక వివరాలను బట్టి అర్థం అవుతోంది. సాగునీటికి సంబంధించినంతవరకు విస్తరణ, ఎదుగు బొదుగు లేకుండా అదే పద్ధతిలో వుంటోంది. మనం పెరుగుతుందనుకున్న మేరకు భూమి విస్తరణ జరగడం లేదనేది వాస్తవం . ఇప్పుడున్న పరిస్థితుల్లో అనేక అడ్డంకులు వస్తున్నాయి. ఇందులో నిర్వహణ లోపం కూడా వుందనేది మనకు అర్థం అవుతోంది.
సా. 4-50

ఉదాహరణకు 1994వ సంవత్సంలో ఎస్.ఆర్.బి.సి.కి ప్రపంచ బ్యాంకు నుంచి తెచ్చిన డబ్బు మొత్తం ఖర్చుయిపోయింది, కానీ పని మాత్రం 37 శాతమే పూర్తయినట్లు రికార్డులు వున్నాయి. పని పూర్తి అవుతుందని చెప్పారు. ఈ పరిస్థితులలో మనం ఎటు వెడుతున్నాము? తెచ్చిన అప్పు ఉపయోగపడుతుందా, లేదా? మనం ఏ పనికి నిర్దేశించామో ఆ పని అవుతుందా, లేదా అనేది చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నది. బడ్జెట్ దగ్గరికి వచ్చినప్పుడు ఈసారి 2,661 కోట్ల రూపాయలు కేటాయించినట్లుగా వున్నది. బడ్జెట్ కేటాయింపు అనేది గాకుండా ఇరిగేషన్‌కు సంబంధించిన పనులు ఎంతవరకు పూర్తి అవుతున్నాయనేది చూస్తే అవి కేటాయించిన దానికి, పని పూర్తయిన దానికి ఏ రకంగా కూడా పొంతన లేకుండా పోతున్నది. ఒక్కొక్కసారి కేటాయించిన డబ్బు పేపర్ మీదనే మిగిలిపోతున్నది. ఉదాహరణకు 1996 సంవత్సరంలో శ్రీరాంసాగర్ రెండవ దశ నల్గొండ జిల్లాలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభం చేసి దానిని పూర్తి చేస్తున్నామని అన్నారు. 25 కోట్ల రూపాయలు

కేటాయించినట్లు బడ్జెట్‌లో వున్నది కానీ 25 పైసలు కూడా ఖర్చు పెట్టలేదు. పని బెత్తెడు జరగలేదు. గంటెడు మన్ను తీయలేదు. బడ్జెట్ ఎంత కేటాయించారు అనేది ముఖ్యం కాదు. ఎంత చిత్తశుద్ధితో ఈ పనులు ప్రారంభిస్తున్నారో అంతే చిత్తశుద్ధితో తుది దాకా చేస్తున్నారా అనేది ఇప్పుడు ఆలోచించవలసిన అవసరం వున్నది.

బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్‌కు సంబంధించి 2000 సంవత్సరం అయిపోవస్తున్నది. ఇప్పుడు మాధవరెడ్డి కెనాల్ పేరుతో వున్న ఎస్.ఎల్.బి.సి.కి సంబంధించి అవి పూర్తి చేయడంలో పోయినసారి రు. 250 కోట్లు ఇస్తే అది పూర్తయ్యేది. మొన్నటి వరకు రు. 30 కోట్ల వరకు పని చేసిన బిల్స్ ఇవ్వక, పని చేసిన వాళ్లు నానా అగచాట్లు పడ్డారు. ఈ రోజు రు. 150 కోట్లు ఇస్తే మాధవరెడ్డిగారి వర్ధంతి అయ్యే వరకు పూర్తి అవుతుంది. మరి చేస్తూనే వున్నామని ఒక వైపు అంటున్నారు కానీ అవి పూర్తి కావడం లేదు. దానిలో భాగంగా మనం నిన్ననే చాలా ఎలాబరేట్‌గా చర్చించాము. వెనుకబడ్డ ప్రాంతాలకు సంబంధించిన ఇరిగేషన్ సోర్సెస్ డెవలప్ చేయడంలో శ్రద్ధ లేదనేది ఇక్కడున్న పరిస్థితిని బట్టి, జరుగుతున్న పని విధానాన్ని బట్టి మనకు అర్థం అవుతుంది.

ఇకపోతే గోదావరికి సంబంధించి 1480 టి.ఎం.సి.ల నీటిలో కేవలం 42 శాతం మాత్రమే మనం వాడుకుంటున్నాము. ఎస్.ఆర్.ఎస్. వీటన్నిటికి కలిపి 113 టి.ఎం.సి.ల నీరు వాడుకోవడానికి అవకాశం వున్నది. దానిని వాడుకోవడం కోసం మనం ఏమైనా తొందరపడుతున్నామా అంటే అదేమీ లేదు. దాని కోసం గోదావరీ అథారిటీని ఏర్పాటు చేశామని గౌరవనీయ ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ రకంగా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మానిటరీ చేసి ఆ పనులు ముందుకు తీసుకుపోవడం కోసం ఎప్పుడో నిర్దేశించినారు. 50 లక్షల ఎకరాలు సేద్యపు భూమి పారడానికి గోదావరీ జలాలకు వీలున్నదని నిపుణులు తేల్చి చెప్పిన మాట వాస్తవం. వెనుకబడిన ప్రాంతాలు, వెనుకబడిపోవడానికి కారణం వాటర్ సోర్సెస్ లేకపోవడం. గోదావరి వాటర్ వాడుకోడానికి ముందుగా వచ్చే అవసరం అనుకోండి , ఇరిగేషన్ బాండ్లు సేకరించి వాటిని పూర్తి చేయమని గతంలో మా సి.పి.ఐ.ఎం. పార్టీ శాసన సభా పక్షాన డిమాండ్ చేసింది. ఇప్పుడు కూడా ఇంకా డిమాండ్ చేస్తూనే వున్నాము. అలా చేస్తే కొంత డబ్బు మొబిలైజ్ చేసుకోడానికి వీలున్నది. అస్తమానం మనకు ఎవరు ఇస్తారు? ప్రపంచ బ్యాంక్ ఇస్తుందా, లేకపోతే మరొకరు ఇస్తారా? అనే ఆలోచన లేకుండా వృథాగా పోతున్న నీటిని వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగించుకోడానికి వీలున్నది. ఇప్పటికి తేల్చిన విషయం ఏమిటంటే మేజర్ ప్రాజెక్టులన్నిటిని ఎక్కడబడితే అక్కడ నిర్మాణం చేయవద్దని ప్రపంచ బ్యాంక్ కండిషన్స్‌లో వున్నదని మేము అంటున్నాము. ప్రపంచ బ్యాంక్ ఆ రకంగా శాసించలేదా? ప్రాఫిట్ మోటివ్‌తో ఈ మాట ఏమైనా చెప్పిందా, లేదా? ప్రభుత్వం దీని మీద వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

ఇకపోతే వాటర్ యూజర్స్ అసోసియేషన్ పేరుతోటి ఇప్పుడు ఇరిగేట్ అయ్యే ల్యాండ్ కాస్ట్ పెంచడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మంచిదనుకున్నాము. వాటర్ యూజర్స్ అసోసియేషన్ తోటి రైతుకు చొరవ పెరుగుతుందని అందరం అనుకున్నాము. దురదృష్టం రైతుకు చొరవ పెరగడం ఏమో కానీ ఇరిగేషన్‌కు సంబంధించిన ఈ డిపార్ట్‌మెంట్ మీద ఇంతకు ముందు ఒక పెద్ద అభాండం వున్నది. దానిలో కొంత అవాస్తవం కూడా వున్నది. అవినీతిలో మొట్టమొదట అందెవేసిన చెయ్యి ఏదయ్యా అంటే ఐ.డి.బి.ది అంటారు. వాటర్ యూజర్స్ అసోసియేషన్ వచ్చిన తరువాత దానికి మరొక భారం పెరిగిందే తప్ప పని జరగలేదు. నాణ్యత పెరగలేదనే మాట వున్నది. వాస్తవంగా జరుగుతున్నదని అందరు అంటున్నారు. 1998-99 వ సంవత్సరం లెక్కల ప్రకారంగా 5 లక్షల ఎకరాల భూమి సేద్యంలోకి అదనంగా వచ్చిందని అన్నారు. సరే ప్రపంచ బ్యాంక్‌కు సంబంధించిన లెక్కలు చూసినా మిగిలిన అన్ని లెక్కలు పరిశీలన చేస్తే అదేమీ జరగలేదు. గతంలో మన స్టాటిస్టిక్స్ లోపల రానిది ఇప్పుడు మన స్టాటిస్టిక్స్‌లో వచ్చిందని మాత్రం తేల్చడం జరిగింది. అందుకని ఇప్పుడున్న పరిస్థితులలో వాటర్ యూజర్స్ అసోసియేషన్ కూడా సరైన పద్ధతిలో పని చేయడం లేదు. దానికి సంబంధించినంతవరకు అనేక లొసుగులు వున్నాయి. అందుకని వీటన్నిటిని అధిగమించి ఈ నీటిని వాడుకోవడం కోసం రైతాంగానికి కావలసిన పద్ధతిలో పని చేయడం కోసం ఎంతో చొరవ తీసుకుని పని చేయవలసిన అవసరం వున్నది.

విద్యుత్‌కు సంబంధించి ఇది ప్రధానమైన సమస్య. ఇరిగేషన్‌లో ఇది ఒక పెద్ద భాగం. దీనిని డిస్ట్రిబ్యూటరీ కంపెనీస్‌తో విభజించిన తరువాత ఇది వుంటుందా, లేకపోతే బహుళజాతి కంపెనీలకు వెళ్లిపోతుందా అనే విషయం తేల్చి చెబితే ఈ విద్యుత్ మోటార్ల మీద ఆధారపడిన లిఫ్ట్ రైతులు కానీ, ఇతరత్రా మెట్ట ప్రాంత రైతులకు కానీ ఎంతో ఊరట కలుగుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం తేటతెల్లంగా వివరించాలని కోరుతున్నాను. విద్యుత్ ఛార్జీలకు సంబంధించి రివ్యూ చేయడానికి రెగ్యులేషన్ కమిషన్‌ను ఎలా వేశారో, సాగు నీటికి సంబంధించి కూడా కెనాల్స్ ద్వారా ఎంత వాటర్ యూజ్ చేస్తున్నారో దీనికి సంబంధించినంతవరకు నీటి తీరువా వేయాలని ఒక ఒప్పందం వున్నదని తెలుస్తున్నది. అది వాస్తవమా, కాదా? ఆ రకంగా వున్నదని రైతాంగం ఎంతో ఆందోళన పడుతున్నది. ఇది వాస్తవమో, అవాస్తవమో ఆలోచించి చెప్పవలసిన అవసరం వున్నది.

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సంబంధించిన సేఫ్టీ, ఇతరత్రా మెజర్‌మెంట్స్ విషయంలో పత్రికల ద్వారా చూసిన వార్తలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. అందుకని సేఫ్టీ విషయంలో కానీ, ఇతర విషయాలలో కానీ ప్రభుత్వం సరైన పద్ధతిలోవ్యవహరించవలసిన అవసరం వున్నది. ఇక్కడ మరొక అంశం వున్నది. లెఫ్ట్‌బ్యాంక్ కెనాల్‌కు సంబంధించి లక్ష ఎకరాలు సేద్యం చేయడానికి లిఫ్ట్ ద్వారా నీరు ఇవ్వాలని జంటిల్‌మెన్ అగ్రిమెంట్ వున్నదని మేము అంటున్నాము. వెనుకబడిన ప్రాంత ప్రజలకు ప్రధానంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన ప్రజలు దీనికి సంబంధించి జంటిల్‌మెన్ అగ్రిమెంట్ వున్నా, లేకపోయినా, ఇప్పుడున్న మద్రాసు రాష్ట్రంలో రెండు కాల్వల విషయంలో సాగు భూమి విషయంలో తేడా వస్తున్నది. ఈ విస్తీర్ణంలో తేడా రావద్దని చెప్పి లిఫ్ట్ క్రింద లక్ష ఎకరాలకు నీరు పారాలని చెప్పారు. అది 30 వేల ఎకరాలుకూడా దాటలేదు. ఇప్పటికి 41 లిఫ్టులు ఎప్పుడూ డిస్‌కనెక్ట్ కావడము మరల ప్రభుత్వం దగ్గర ఏదో ఒక రిప్రజెంటేషన్‌తో చేరే పరిస్థితి వుంటుంది. మేము అందుకే కోరుతున్నాము. ఒకే ప్రాజెక్టు మీద ఒరెండు కెనాల్స్ వుంటే ఒక కెనాల్ మీద ఒక రకంగా, మరొక కెనాల్ మీద ఇంకో రకంగా వుండడం వలన ప్రాంతీయ అసమానతలు, ప్రాంతీయపరమైన ఆందోళనలు రావడానికి వీలున్నది కాబట్టి అవి రాకుండా వుండడం కోసం మెయిన్‌టెనెన్స్ తదితర విషయాలన్నిటిలో ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులకు సంబంధించినంతవరకు అన్ని విషయాలలో సమానమైన ప్రాతిపదిక మీద పని చేయాలని కోరుతున్నాను.

సా.5.00

మరొక విషయం . తెగిన చెరువులను వెంటనే సరి చేస్తామని చెబుతున్నారు. కాని అమలు చేయడంలో మాత్రం ద్వంద్వ నీతితో వ్యవహరిస్తున్నారు. మొత్తం ఈవేళ రాష్ట్రంలో వందలాది చిన్న చెరువులు తెగిన పరిస్థితి ఉంది. వీటి గురించి ఆలోచించి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. ఇరిగేషనుకు సంబంధించిన విషయాలలో ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరించాల్సి ఉంది. నూటికి 70 మంది వ్యవసాయం పైన ఆధారపడి ఉంటున్నారు. దీనిలో దళితులు, అణగారిన ప్రజలు ఉన్నారు. వారికి మేలు చేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే నిధులు ఇచ్చి, తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక సైంటిఫిక్ టెక్నాలజీకి సంబంధించి, కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తేవాలనుకుంటున్నాను. నాలెడ్జి సొసైటీ అంటే సైన్సు పొటెన్షియల్ సరిగ్గా ఉపయోగించుకోవడం. దానిని మనం సరిగా ఉపయోగించుకోలేకపోతున్నాము. సైన్సు ఎంతో పెరిగింది. దీనికి సంబంధించిన పద్ధతుల్లో దీనిని మనం వాడుకోవడంలో, అన్వయించుకోవడంలో విఫలం చెందుతున్నందున ఇది మనకు అందుబాటులోకి వచ్చే పరిస్థితి లేదు. ఇందుకు అనేక ఇబ్బందులున్నాయి. కనుక ఆ విధంగా ఆలోచించాలి. ఒక విషయం మనవి చేస్తున్నాను కాలుష్యం గురించి. ఇది హైదరాబాదు వంటి నగరంలో పెద్ద ఎత్తున పెనుభూతంలాగా పట్టి పీడిస్తున్నది. దీని విషయం ఆలోచించవలసిన అవసరం ఉంది.

ప్రభుత్వానికి మనవి చేసేది, ఈ చర్చిస్తున్న డిమాండ్సు అన్నీ కూడా ప్రభుత్వం సూటిగా పరిశీలించి, అమలు చేయాలని తమరి ద్వారా కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :- అధ్యక్షా, ఇరిగేషను, మేజర్ మీడియం మైనర్, పవర్ వంటి 5 సబ్జెక్టులతో కూడిన డిమాండు ఇది. రూ.2,660 కోట్ల పైచిలుకు చేసిన మీ కేటాయింపులు ఏ విధంగానూ సమర్థవంతంగా పూర్తి చేయడానికి సరిపోవని మీకూ తెలుసు. దీని విషయకంగా ఒక కథ చెప్పి ముందుకు సాగుతాను. ఉపోద్ఘాతం లేకుండా ఉంటే రుచి ఉండదు కదా.

ఒక పాత మినిస్టరుగారికి ఒక కొత్త పీ.ఎస్.గారున్నారు. అన్ని డిపార్టుమెంట్సునూ తనిఖీ చేస్తూ వెడుతున్నారు. ముందుగా విద్యాశాఖను తనిఖీ చేస్తూ వుంటే, ఆ డిపార్టుమెంటు వారు డిపార్టుమెంటును ప్రక్షాళన చేయడానికి రూ.5 కోట్లు కావాలని అర్జీ పెట్టుకున్నారు. అందుకు మంత్రి గారు 5 కోట్లెందుకు ఒక కోటి ఇస్తానని ప్రామిస్ చేశారు. తర్వాత ఇరిగేషను డిపార్టుమెంటుకి వెళ్లారు. వాళ్లు వంద కోట్లడిగేరు. వంద ఎందుకు 50 కోట్లు తీసుకోమన్నారు మంత్రి గారు. చివరకు జైలు డిపార్టుమెంటుకు వెళ్లారు. వారు 5 కోట్లడిగేరు. అయిదేం సరిపోతాయి, 10 కోట్లు తీసుకోండి అన్నారు మంత్రి గారు. తర్వాత ఆఫీసుకి వచ్చాక పి.ఎస్.గారు మంత్రి గారిని అడిగేరట, అన్ని డిపార్టుమెంట్సులోనూ వాళ్లు అడిగిన దాని కంటే తగ్గించి ఇచ్చి, జైలు డిపార్టుమెంటులో మాత్రం ఎందుకు ఎక్కువిచ్చారని. అందుకు ఆ మంత్రి గారిలా అన్నారట. మనకి ఎడ్యుకేషను అయిపోయింది. మళ్లీ చదువుకు పోయేది లేదు. కాబట్టి ఆ డిపార్టుమెంటుకి ఇచ్చినా ఇవ్వకపోయినా ఒకటే. అలాగే ఇరిగేషను డిపార్టుమెంటు ఫ్యూచర్ జనరేషనుకు పనికివచ్చేది. మనకేం లాభం లేదు. ఇక జైలు డిపార్టుమెంటు అంటే భవిష్యత్తులో మనం ఇక్కడకు వచ్చే అవకాశం ఉంది. ఏ.సి. చేసుకుంటే భవిష్యత్తులో మనకు పనికి వస్తుంది అని.

మనకు ప్రయారిటీలు, ప్రాధాన్యతలు చాలా అవసరం . ఇరిగేషను డిపార్టుమెంటు చాలా ఇంపార్టెంటు డిపార్టుమెంటు. నిన్న గొడవ జరిగింది దీని కొరకే. బ్యాక్‌వర్డు ప్రాంతాలు ఏ విధంగా నెగ్లెక్టు చేయబడినాయో, చిన్న చూపు చూడబడినాయో, గత 50 సంవత్సరాలలో కాంగ్రెసు పార్టీ, తెలుగుదేశం పార్టీలు ఏ విధంగా చేస్తే ఈ పరిస్థితులు వచ్చాయో చర్చించడం జరిగింది. మరి మీరు 30 ప్రాజెక్టుల గురించి చెప్పడం జరిగింది. వాటిని పూర్తి చేసుకోడానికి రూ.38 వేల కోట్లు కావాలని చెప్పడం జరిగింది. కాని ఈ సంవత్సరం మేజరు ఇరిగే షనుకు ఇచ్చింది వెయ్యి కోట్లు మాత్రమే. ఈ విధంగా ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఎన్ని సంవత్సరాలు కావాలి? కనీసం 50 సంవత్సరాలైతే గాని పూర్తి కావు. ముఖ్యమంత్రి గారైతే చాలా ఎగ్జాస్టివ్‌గా, వివరణాత్మకంగా చెప్పారు బాగా చేస్తున్నామని. అది విన్నాక అన్నీ వచ్చేస్తున్నాయి, నీరు తప్ప ఏమీ కనబడదని అనుకున్నాం . ఈ పరిస్థితి చూస్తే ప్రాజెక్టుల గురించి తిరిగి వచ్చే సంవత్సరం కూడా చర్చలు జరగవా అనిపిస్తోంది. మళ్లీ ప్రాంతీయ అసమానతలు, చర్చలు రావా అనిపిస్తోంది. ప్రాజెక్టుల విషయంలో ఎక్కడా కాంప్రమైజు కాకూడదు. కర్ణాటక రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోండి. కర్ణాటకలో వాళ్లకు సరిపోగా, మిగిలిన నీరు అమ్ముకోడానికి సరిపోయేలా ప్రాజెక్టులు కట్టుకుంటున్నారు. బచావత్ పర్మిషను లేకపోయినా, సి.డబ్ల్యు.సి. పర్మిషను లేకపోయినా ఆల్మట్టి లాంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టులను వారు కట్టుకుంటున్నారు. మన ప్రొటెస్టులను వారు లెక్క చేయడం లేదు. కేంద్రం యొక్క తాఖీదులను లెక్క చేయడం లేదు. మనం ఈ విధంగా కేటాయింపులు చేస్తే తెలంగాణాలో గోదావరి నీళ్ల మళ్లింపు గాని, కృష్ణా ప్రాజెక్టులు గాని పూర్తి చేయగలరా? మనకు గోదావరి ప్రాజెక్టు ఉంది. కృష్ణాలో పూర్తిగా వాడేశాం . We harnessed total Krishna river. ఇక కృష్ణాలో నీరు లేదు. గోదావరిలో పుష్కలంగా నీరుంది. సంవత్సరానికి వందల, వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతోంది. ఇంతవరకూ మనం శ్రీరాంసాగరు తప్ప మరొకటి కట్టలేకపోయాం . శ్రీరాంసాగరు ఒక ఆశాకిరణంగా తెలంగాణా ప్రాంతానికి ఉపయోగపడుతుం దనుకుంటే 300 టిఎంసిల నిజాం కాలం నాటి ప్రాజెక్టును కుదించి 100 టిఎంసిలు చేయడం వల్ల శ్రీరాంసాగరు ప్రాజెక్టు ప్రాధాన్యత తగ్గిపోయి, 90 టిఎంసిల వాటరు మాత్రమే నేడు నిల్వ ఉండటం వల్ల ఆయకట్టు కమాండ్ ఏరియా డెవలప్ చేయలేకపోతున్నాము. దీని వల్ల లోయరు

మానేరు డ్యాంలో 20 టిఎంసిలు రావలసి ఉండగా, డిఫెక్టివ్ డిజైను వల్ల ఆ 20 టిఎంసి కూడా రావడం లేదు. ఎన్ని వర్షాలు వచ్చాయి, ఎంత వరద వచ్చింది, అయినా లొయర్ మానేరు డ్యాం మాత్రం నిండలేదు. అంత డిఫెక్టివ్ డిజైన్ చేశారు. అలాగే వరద కాలవ గురించి చర్చకు వచ్చింది నిన్న. 60 టిఎంసి వాటరు తెలంగాణా అప్ల్యాండు ఏరియాలకు రావడానికి అవకాశం ఉంది. సెంట్రల్ వాటర్ కమిషను క్లియరెన్సు ఉంది. అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు గారు శంకుస్థాపన చేశారు గాని, ఆ ప్రాజెక్టు మాత్రం ముందుకు పోవడం లేదు. అదే విధంగా గత 10 సంవత్సరాలలో గోదావరి నుంచి వాటర్ ఫ్లడ్సు రూపంలో 2,020 టిఎంసిలు సముద్రంలో కలిసిపోయింది. ఎంత నీరు ఆ విధంగా వృధా అయిందో మనకు తెలుసు.

సా . 5 .10

ఈనాడు గోదావరి జలాలు మనకు చాలా ముఖ్యమైనవి . ఇరిగేషన్ వలననే మన అభివృద్ధి వుంటుంది, మన పురోగతి వుంటుంది మన రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతుందని మనకు తెలుసు . ఎస్ఆర్ఎస్పి క్రింద మనకు 760 టిఎంసి ఎల్లంపల్లి, పోచంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారో చెప్పడంలేదు . పోలవరం నుండి 60 టిఎంసి కృష్ణా వాటర్ను డైవర్ట్ చేయాలనే విషయం ప్రభుత్వం మర్చిపోయిందని మనవిచేస్తున్నాను . మా జిల్లా పరిస్థితి మీ అందరికీ తెలుసు . వెనుకబడిన జిల్లా, కరువు జిల్లా, తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా, అనంతపూర్ తరువాత తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా . మా జిల్లాను ఆదుకోవలసిన అవసరం ఉంది . మా జిల్లాకు ప్రాణప్రదమైనది జూరాల ప్రాజెక్టు . దీనినుండి 10 టిఎంసి మాకు రావాలని ఏర్పాటుచేశారు . మిగిలిన 9 టిఎంసి ఎక్కడకు పోతుందో మాకు మీరు చెప్పాలి . ఈ ప్రాజెక్టు క్రింద 1 లక్ష, 60 వేల ఎకరాలు సాగు రావలసి ఉండగా 20 సంవత్సరాల కాలంలో బడెటు కేటాయింపులు లేకపోవడం, సరైన నిధులు లేకపోవడం వలన ఇక్కడ జనరేషన్ ఏర్పాటు చేయకపోవడం వలన కేవలం 40 వేల ఎకరాల కమాండ్ ఏరియా క్రిందకు తేవడం జరిగింది . మిగిలిన 40 వేల ఎకరాలకు కావలసిన నీరు తిరిగి కృష్ణానదిలో కలుస్తున్నది. జూరాల సర్కిల్ ఏర్పాటుచేసినా దానిని తీసివేసి దీనిని బీమా ప్రాజెక్టు సర్కిల్ క్రింద కన్వర్ట్ చేస్తున్నారు . దీనివలన రు 260 కోట్లతో పూర్తి కావలసిన జూరాల పనులు ఆగిపోవడం జరిగింది . ఈ విధంగా పనులు ఏదోకొంత చేసి చేతులు దులుపుకోవడం కాదు . దానిని పూర్తి చేయాల్సిన బాధ్యత కూడా ఉంది . ఈ పనులు పూర్తిచేసి 60 వేల గ్యాప్ ఆయకట్టును పూర్తిచేయడానికి తగినచర్యలు తీసుకోవాలి . జూరాల తరువాత మహబూబ్ నగర్కు ఆర్డిఎస్ అప్పటి హైదరాబాదు స్టేట్ ద్వారా నిర్మాణం జరిగింది . ఇది గద్వాల ఆలంపూర్ దగ్గర కర్ణాటక, రాయచూర్లకు దగ్గరలో 2 లక్షల 80 వేల ఎకరాలకు నీళ్లు నిర్దేశించబడగా, ఇప్పుడు 30 వేల ఎకరాలకు మాత్రమే నీరు లభించడం జరుగుతోంది . ఆనకట్ట కర్ణాటకకు వెళ్లి ఎగువన కర్ణాటకలో ఎక్కువ వాడడం వలన కేవలం 30 వేల ఎకరాలకు మాత్రమే నీరు లభ్యం అవుతున్నది . దీనిని వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రిగారు అక్కడకు వచ్చిన సందర్భంగా అన్నారు . డిఫెక్ట్ ఎక్కడ ఉందో తెలుసుకొని కాలువ డిజైన్ మార్చవలసి ఉంది . ఈ విషయం కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదించినపుడు వారు సంసిద్ధత వ్యక్తం చేశారు . దీనని వెడల్పు చేసేందుకు బడ్జెట్ ప్రత్యేకమయిన కేటాయింపులు చేసి శ్రద్ధ తీసుకోవలసి ఉంది .. ఇది కాక లింక్ఛానల్ జూరాలను ఆర్డిఎస్తో కలిపి 30 వేల ఫ్యాలోల్యాండ్ను స్టెబిలైజ్ చేయడానికి లింక్ ఛానల్ ఏర్పాటు చేయడం జరిగింది . దీనికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను . దీనికి కేటాయింపులు చేశారు గానీ రు 3 కోట్లు ఇస్తే 15 పర్మినెంట్ స్ట్రక్చర్స్ పూర్తి చేసిన తరువాత లైనింగ్ కార్యక్రమం తరువాత చూసుకోవచ్చు, దీనికి డిసెంబరులో కనెక్షన్ పెడతారా లేదా నిర్దిష్టంగా చెప్పాలి . ఈనాడు కర్ణాటక ప్రభుత్వంతో కూడా మీరు చర్చించవలసిన అవసరం ఉంది .

మహబూబ్ నగర్ జిల్లా నైజాం స్టేట్లో రాయచూర్ జిల్లాలో అంతర్భాగంగా ఉండేది . ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్లో గద్వాల ఆలంపూర్ ఇవతలకు రావడం, మహబూబ్నగర్ ఆంధ్రప్రదేశ్కు రావడంవలన అప్పర్ కృష్ణ నుండి

రావలసిన 20 టిఎంసి, తుంగభద్ర నుండి రావలసిన 20 టిఎంసి రాకుండా పోయింది . కెనాల్ బోర్డరువరకు త్రవ్వి అక్కడ ఆపడం జరిగింది . ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి కాలువ ఎక్స్‌టెండ్ చేయించే కార్యక్రమం చేపడితే మనకు వాటర్ రావడానికి అవకాశం ఉంటుంది . ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వం పాజిటివ్‌గా వున్నందున మన ప్రభుత్వం చర్చలు జరపాలని మీద్వారా కోరుతున్నాను . కృష్ణా వాటర్ విషయంలో డిస్ప్యూట్ ట్రిబ్యునల్ ఎక్స్‌పైర్ అయింది . దీనిని రెవ్యూ చేయాలి . రేపు ట్రిబ్యునల్ వచ్చే పరిస్థితి వుంది వాటర్ ఎలోకేషన్ కొరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టకపోతే మన ప్లీడింగ్ ఏవిధంగా వినిపిస్తారు ?

ముఖ్యమంత్రిగారు మహబూబ్ నగర్ జిల్లాను దత్తతకు తీసుకున్నారు . వారు ముఖ్యమంత్రి అయిన తరువాత మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత జిల్లాగా ప్రకటించారు . తర్వాత బీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి లిఫ్ట్ జరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభం చేస్తామని రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు మూడవ ప్రాజెక్టు కూడా ఈ 5 సంవత్సరాల కాలంలో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది . వీటిద్వారా 5 సంవత్సరాల తరువాత మహబూబ్‌నగర్ జిల్లాకు నీరు లభ్యం అవుతుంది . వీటి విషయంలో ఎటువంటి చర్యలు తీసుకుంటారు ? మీరు వీటిని వెంటనే ప్రారంభించితే రేపువచ్చే ట్రిబ్యునల్‌తో మా వర్క్ ప్రారంభమయింది మేము ఎలోకేషన్ చేశామని చెప్పడానికి సరైన పాయింట్ దొరుకుతుంది . బీమా ప్రాజెక్టుకు 20 టిఎంసి ఎలొకేట్ చేశారు . కృష్ణా డెల్టా కెనాల్ మోడర్‌నైజ్ చేసి దానిని డైవర్ట్ చేశారు . బీమా ప్రాజెక్టు సెకండ్ ఫేజులో పంచదేవరపాడు, రామన్నపాడు దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ చేపడితే దీనివలన బీమా ప్రాజెక్టు ద్వారా 2 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది . బీమా ప్రాజెక్టుకు ఎలోకేషన్ ప్రారంభించి పంచదేవరపాడు, రామన్నపాడు వద్ద లిఫ్ట్ ఇరిగేషన్‌కు శంకుస్థాపన చేయాలని మనవిచేస్తున్నాను . నెట్టెంపాడు ప్రాజెక్టును ఫేజువైజుగా చేస్తామని అన్నారు . వీటిని ఎన్ని ఫేజులుగా చేస్తున్నారో తెలియదు . ఈ ప్రాజెక్టు ద్వారా కరువు ప్రాంతమైన గద్వాల, గట్టు మండలాల్లో సుమారు రెండున్నర లక్షల ఎకరాలు బ్రహ్మాండంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది . నెట్టెంపాడు ప్రాజెక్టు ఒరిజినల్‌గా డిజయిన్ చేసన పద్ధతిలోనే దీనిని చేపట్టవలసి ఉందని తెలియజేస్తున్నాను . కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, శ్రీశైలం నుండి లిఫ్ట్ ఇరిగేషన్ చేయాలి దానికి ఇంతవరకు వాటర్ ఎలోకేషం లేదు . రు 5 కోట్లతో ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు . ప్రతి సంవత్సరం ఎస్కలేషన్ పెరుగుతోంది . సా.5.20

ఈనాడు మీరు ఏర్పాటు చేసిన ప్రాజక్టులు రు.36,000.00 కోట్లు ఖర్చు చేస్తేనే కాని కంప్లీట్ కావు. రు.36,000/- కోట్లకు ఎస్కలేషన్ మరొక రు.30.00 కోట్లు కలుపుకోవాలి. ఏ విధంగా ఆ డబ్బును సమకూర్చుకోగలుగుతారనేది ఆలోచించండి. మహబూబ్‌నగర్ జిల్లా దత్తత జిల్లా. ముఖ్యమంత్రిగారు ప్రేమపూర్వకంగా ఈ జిల్లాను అభివృద్ధి చేస్తారని గట్టిగా, నిర్దిష్టంగా చెప్పడం జరిగింది. ఈ జిల్లాలో వున్న 3 ప్రాజక్టుల గురించి ఇరిగేషన్ మినిస్టర్ వెంకటేశ్వర రావు గారికి తెలుసు, ఎంతలో పూర్తి చేస్తారో, ఎంత మొత్తాన్ని ఈ సంవత్సరం విడుదల చేస్తారో, నిధులను ఇచ్చి పనులను ఎప్పుడు మొదలు పెడతారో చెప్పాలని మంత్రిగారికి మీద్వారా మనవి చేస్తున్నాను.

ఇదే కాకుండా 'నీరు-మీరు' అనే కార్యక్రమం గురించి చెప్పడం జరిగింది. ఇది చాలా చక్కటి కార్యక్రమం . ఈ మధ్య కాలంలో హార్వెస్ట్ పిట్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రౌండ్ వాటర్ పెంచడానికి ఇది ఒక్కటే శాస్త్రీయమైన పద్ధతి. దీనిని అన్ని చోట్లా ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం వుంది. అదే విధంగా తెలంగాణా ప్రాంతంలో గతంలో కాకతీయ డైనాస్టీ నుంచి అసఫ్ జాహి పరిపాలన నుంచి, నిజాం ప్రభుత్వం వరకు ఎన్నో చెరువులను త్రవ్వించడం జరిగింది. కొన్ని లక్షల ఎకరాలకు సరిపోయే చెరువులను త్రవ్వించడం జరిగింది. సుమారు 6.5 లక్షల హెక్టార్ల భూమి సాగులోకి తీసుకు రావడానికి వారు చెరువులను త్రవ్వించడం జరిగింది. 1956 లో ఆంధ్ర ప్రదేశ్ ఫార్మ్ అయినపుడు 6.5 లక్షల హెక్టార్ల భూమి ఇరిగేషన్‌కు చెరువులు వున్నాయి.

అప్పటినుంచి ఇప్పటి వరకు చూస్తే, సుమారుగా 6.5 లక్షల హెక్టార్లు మాత్రమే పెరిగిందని గుర్తుంచుకోవాలి. ఈ చెరువులన్నీ ఇప్పుడు పూడికతో నిండిపోయాయి. గ్రౌండ్ లెవెల్‌కు వచ్చేసాయి. మీరు చేపట్టిన 'నీరు–మీరు' కార్యక్రమంలో పూడికలను తీసివేసి వాటి సామర్థ్యం పెంచడానికి చేసే ప్రయత్నం మంచి ప్రయత్నం . కనీసం సంవత్సరానికి, జిల్లాకు రు.10.00 కోట్లు ఇచ్చి, 9 జిల్లాలలో ఈ చెరువుల పూడిక తీసే కార్యక్రమం చేపట్టండి. అదే విధంగా ఒక షెడ్యూల్ ప్రకారం ప్రతి సంవత్సరం ఇన్ని చెరువులు అని లక్ష్యంగా పెట్టుకుని పూడికలు తీసే ఏర్పాటు చేయించండి. ఇంకొక 50 సంవత్సరాల వరకు గ్రౌండ్ వాటర్ తగ్గకుండా నీరు నిలువ వుంటుంది. వాతావరణ సమతుల్యం బాగుంటుంది. తిరిగి మన చెరువులు బాగు పడతాయి. పంటలు కూడా పండుతాయి.

ఇంక బ్రీచ్డ్ టాంకులు వున్నాయి. 1983–86 లో వరదలు వచ్చినపుడు చాలా టాంకులు తెగిపోయాయి. వాటిని ఇప్పటివరకు నిధుల లేమి వల్ల పూర్తి చేయలేదు. ఆ బ్రీచెస్‌ను నింపవలసిన అవసరం వుంది. ఆ టాంకులను ఉపయోగంలోకి తీసుకురావలసిన అవసరం వుంది. కాబట్టి వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో మంత్రిగారు చెప్పాలి.

పవర్ విషయానికి వస్తే, మీకు కూడా తెలుసు. నెట్టెంపాడు కాని, బీమా కాని, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ కాని, –– ఏదైనా కాని పవర్ లేకుండా వాటర్‌ను లిఫ్ట్ చేయలేము. మహబూబ్‌నగర్ జిల్లా కలలు కల్లలవుతాయి. పవర్ ప్రాజక్టుల అవసరం ఎంతైనా వుంది. జూరాల హైడ్రో పవర్ ప్రాజక్ట్‌ను సత్వరమే చేపట్టవలసిన అవసరం వుంది. ఆ ప్రాజక్ట్ క్రింద 250 మె.వా. విద్యుత్ ఉత్పత్తి కావలసి వుంది. దాని గురించి వెంటనే చర్యలను చేపట్టాలి. అదే విధంగా థర్మల్ పవర్ ప్రాజక్ట్ ఏర్పాటు చేయడానికి గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ ప్రభుత్వం దాని మీద ఏమైనా చర్యలు తీసుకొంటుందా? లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజక్టలను కొన్ని తీసుకోవడం జరిగింది. తుంగభద్ర మీద, కృష్ణ మీద, నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ మీద ఈ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్స్ ఏవైతే వున్నాయో, వాటియొక్క పవర్ ఖర్చు రైతులు భరించలేని బరువుగా మారింది. ఈ బరువును ప్రభుత్వం మోయవలసిన అవసరం వుంది.

పవర్ విషయం వచ్చినపుడు అందులో తారతమ్యాలున్నాయి. కమాండ్ ఏరియా క్రింద పల్లపు ప్రాంతాలు వున్నాయి. ఎక్కడైతే మీరు డబ్బులను ఖర్చు పెట్టి ప్రాజక్టులను కడుతున్నారో, అక్కడ రు.200.00 కట్టిన వారికి నీరు ఇచ్చినపుడు, మెట్ట ప్రాంతాలలో వున్న వారికి కనీసం లిఫ్ట్‌లైనా ఏర్పాటు చేయాలి. ఒకవేళ లిఫ్ట్‌లను వారే ఏర్పాటు చేసుకుంటే మిమ్మల్ని పవర్ ఇవ్వమని చెప్పడం జరిగింది. లిఫ్ట్ ఇరిగేషన్‌లు డిఫంక్ట్ అయ్యాయి. నాగర్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద కాని, రైట్ కెనాల్ క్రింద కాని, తుంగభద్ర దగ్గర, మిగతా చోట్ల కూడా, మెట్ట ప్రాంతపు రైతులు ఎవరైతే వున్నారో, ఎక్కడైతే వెనుకబడ్డ ప్రాంతపు రైతులు వున్నారో, లిఫ్ట్ ఇరిగేషన్ చేసుకుని పంటలు పండించుకునేవారు, కరెంటు ఛార్జీలు కట్టలేక అవి డిఫంక్ట్ అవుతున్నాయి. లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన పవర్‌కు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించి వాటిని ప్రభుత్వమే మెయిన్టెయిన్ చేయాలి.

మినీ హైడల్ ప్రాజక్టులకు ప్రాముఖ్యతనివ్వండి. నాఫ్తా కాని, నేచురల్ గ్యాస్ కాని ఇక్కడ దొరకదు. కాబట్టి మినీ హైడల్ ప్రాజక్టులను ఎక్కడ వీలైతే అక్కడ ఏర్పాటు చేయాలి. కృష్ణ మీద ఒక మినీ హైడల్ ప్రాజక్ట్, గుండాల వద్ద ఎత్తిపోతల పథకం వున్నాయి. ఫాల్స్ వున్నాయి. అక్కడ మినీ హైడల్ ప్రాజక్ట్‌లు కట్టడానికి అవకాశం వుంది. జూరాల కెనాల్ మీద హైడల్ పవర్ ఉత్పత్తి చేయడానికి అవకాశం వుంది. ఇటువంటి మినీ హైడల్ ప్రాజక్టులను అనేకం తీసుకుని, కరెంటు ఉత్పత్తి చేయండి. ఆ విధంగా ఈ పవర్‌ను అభివృద్ధి చేయండి. ఎక్కడైతే పవర్‌ను ఉత్పత్తి చేస్తున్నారో, ఆ జిల్లా ప్రాజక్టుల కొరకు దానిని ఉపయోగించండి.

నాఫ్తా ఏదైతే వుందో, అది మనకు వయబుల్ కాదు. ముందు హైడ్రో, తరువాత గ్యాస్, తరువాత కోల్ -- ఈ ప్రయారిటీలో కరెంటు ఉత్పత్తి జరిగితే అది మనకు ఎకనామికల్‌గా వయబుల్‌గా వుంటుంది. పిట్ హెడ్స్ ఎక్కడైతే వుంటాయో, కోల్ ఎక్కడైతే వుంటుందో అక్కడ జనరేషన్ యూనిట్లను పెట్టాలి. ఉదాహరణగా భూపాలపల్లిని గురించి చెప్పడం జరిగింది.

అలాగే వాటర్ యూజర్స్ అసోసియేషన్ గురించి ఒక మాట చెప్పాలి. అందులో చక్కటి కాన్‌సెప్ట్ వుండవచ్చు. మొట్టమొదటగా రాజకీయాలను ఇందులో చొప్పించడం జరిగింది. ఎక్కడో బ్రహ్మాండంగా జరుగుతోందని చెప్పడం జరుగుతోంది. కాని ఎక్కడా బ్రహ్మాండంగా జరగడం లేదు. వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ప్రెసిడెంట్లు కాలువలను పంచుకుంటున్నారు. ఈ కాలువ నా సామ్రాజ్యం, ఈ సామ్రాజ్యానికి నేను అధిపతిని, దీనిని అవసరమైన పద్ధతిలో నేను వాడుకుంటాను అని వారు కాలువలకు రంధ్రాలను పెడుతున్నారు. రంధ్రాలు పెట్టి పైప్‌లైన్స్ వేస్తున్నారు. ఇల్లీగల్‌గా కాలువలను త్రవ్వుతున్నారు. సొంతంగా డబ్బులను వసూలు చేస్తున్నారు, ప్రభుత్వానికి జమ కట్టడంలేదు. వీరు కాలువల విషయంలో వాటర్ మేనేజ్‌మెంట్‌కు ఉపయోగపడే పద్ధతిలో పని చేయక, తమ సొంతానికే ఉపయోగించుకుంటున్నారు. ఇంకొక కొత్త కాంట్రాక్టర్ వ్యవస్థ వచ్చింది కాని దాని వల్ల ఎటువంటి ఉపయోగం లేదు.

కాబట్టి దానిని మీరు డిస్‌మాంటిల్ చేయండి. రాజకీయాలకే పరిమితమైన ఈ వ్యవస్థను మార్చమని మనవి చేస్తున్నాను. కొన్ని వందల, కోట్ల రూపాయలు వృధాగా ఖర్చవుతున్నాయి. పనులు కాకుండా వారి జేబులలోకి డబ్బులు వెళ్లిపోతున్నాయి. ఉదాహరణకు డి-86, శ్రీరాంసాగర్ ప్రాజక్టులను తీసుకోండి. 4 పాకేజీలను రు.70.00 కోట్లకు ఏర్పాటు చేసారు. దాని క్రింద ఈ 4 పాకేజీలను తీసుకోవాలని వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్స్ అందరూ తీర్మానం చేసారు. దీనికోసం అనుమతినిచ్చారు. మే నెలలో మొదలు పెట్టవలసింది, మార్చి వరకు మొదలు పెట్టలేదు. దాని వల్ల రు.150.00 కోట్ల రబీ పంటను రైతులు నష్టపోయారు. మిగిలిన రు.75.00 కోట్లకు పనులు కాలేదు. అది ఇన్‌కంప్లీట్ ఫేజ్‌లోనే వుంది. ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్ వారు కమిషన్లు తీసుకుని రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు. ఇది ఆలోచించవలసిన విషయం . వాటర్ యూజర్స్ మధ్య, వాటర్ యూజర్స్‌కు ఇంజనీర్లకు మధ్య క్లాషెస్ వస్తున్నాయి.
సా. 5.30

వారు ఏది మెయిన్‌టేన్ చేయాలి. ఇంజనీర్లేమో ఇంతకు ముందు వాటర్ మేనేజ్‌మెంట్ చేసేవారు. ఈనాడు నిరాశక్తత ప్రదర్శిస్తున్నారు. వారిపైన వదిలి వేయడం వల్ల, రాజకీయాలు చోటు చేసికొని వాటర్ మేనేజ్‌మెంట్ పాడైపోయి, కనాల్ అస్తవ్యస్థమౌతోంది. వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఎక్కడైతే బాగున్నాయే, అక్కడికే వాటిని పరిమితం చేసి మిగతా ప్రాంతాలలో వాటిని తీసివేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, పోతర్లంక సాగునీటి పథకం, గుంటూరు జిల్లాలోని కొల్లూరు మండలంలో రు. 2.21 కోట్లతో ఏర్పాటు చేశారు. మైన్ ఛానల్ కంప్లీట్ చేశారు. 5 వేల ఎకరాలకు నీరు పారాలన్న ఉద్దేశ్యముతో చేశారు. కానీ అది కేవలం రెండు కి.మీ. దాటి పోవడం లేదు. దీన్ని ఇంజనీర్లు ఏ విధంగా డిజైన్ చేశారో నాకర్థం కావడం లేదు. వీరేమైనా ఇంపోర్టెడ్ ఇంజనీర్లా ? అసలు ఇంజనీరింగ్ చదువుకొన్నారా ? లేదా? వర్క్ ఇన్స్‌పెక్టర్లను పెట్టి ఏర్పాటు చేశారా ? డిజైన్ లోపం వల్ల 5 వేల ఎకరాలకు ఉద్దేశించిన ఈ ప్రాజక్టు వృధా అయిపోయింది. డిజైన్ తీసేసి 5 వేల ఎకరాలకు నీరు ఇప్పించడానికి ప్రయత్నం చేస్తారా ? భవిష్యత్తులో ప్రాజక్టులు డిజైన్ చేసేప్పుడు లోపాలు లేకుండా చేయాలని చెపుతున్నాను.

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి గార్కి చెపుతున్నాను. కాకతీయ డైనాస్టీ, అసఫ్‌జాహీ రూలింగ్ అని, నిజాం ప్రభుత్వంలో, కానీ 1956వ సంవత్సరం వరకు వెనుకబడిన తెలంగాణా ప్రాంతములో 6.63 లక్షల హెక్టార్లు సాగుబడిలో ఉండేది. సోన్ ఏరియాలో 14.28 శాతం అదే కాలానికి ఆంధ్రా ఏరియాలో 6.52 లక్షల హెక్టార్లు, ఉంది. రెండు సమానముగా ఉన్నాయి. సోన్ ఏరియాలో 28.95 దీనితో కంపేర్ చేస్తే, 13 సంవత్సరాల తరువాత ఏ విధంగా ఉందంటే, ఎవరు పరిపాలన చేశారు, ఏ ప్రభుత్వం పనిచేసిందని కాదు. ఏ ప్రభుత్వమైనా వెనుకబడిన ప్రాంతాన్ని నష్టం చేసింది. వాటిపైన దృష్టి సారించలేదు. 1956 తెలంగాణా, ఆంధ్రాతో మిళితమైనప్పుడు 6.63 లక్షల హెక్టార్లు ఇరిగేటెడ్ ల్యాండ్ ఉండేది తరువాత ఆంధ్రా ప్రాంతములో 6 లక్షలు అంతే ఉంది. 6.52 లక్షల హెక్టార్లు 1969-70వ సంవత్సరాల ప్రాంతములో 10 వేల హెక్టార్లు మాత్రమే పెరిగింది. 13 సంవత్సరాల తరువాత తెలంగాణా ప్రాంతంలో పెరిగింది. అంటే సోన్ ఏరియాలో 14 నుంచి 16% కి పెరిగింది. ఆంధ్రా ప్రాంతములోనైతే 6.52 నుంచి 25.92 లక్షల హెక్టార్లకి పెరిగింది. అక్కడ వనరులు పెరిగి ఉండవచ్చు. అసమానతలకు కారణాలేమిటన్నవి చెపుతున్నాను. సోన్ ఏరియాలో 28 శాతం నుండి 30 శాతం హెక్టార్లకి పెరిగింది. 10 శాతం అక్కడ పెరిగితే ఇక్కడ 2 శాతం పెరిగింది. మళ్లీ 1983-84వ సంవత్సరంలో ఇరిగేషన్ రోల్స్ టు 2.37 లక్షలు అంటే 7.81 లక్షల నుంచి 10.16 లక్షలకు పెరిగింది. సోన్ ఏరియా 21.22, అంటే 6.63 నుంచి 10.16 లక్షలకు ఈ 26 సంవత్సరాలలో పెరిగింది. ఇప్పుడు ఇంకో రెండు శాతం పెరిగింది. ఆంధ్రా ప్రాంతానికి వస్తే 26 నుంచి ఈనాడు 29.6 లక్షలకు పెరిగింది. సోన్ ఏరియా 43.79 కి పెరిగింది. ఈ పద్ధతిలో ఒక ప్రాంతాన్ని ఏ విధంగా నెగ్లెక్ట్ చేసి, మరో ప్రాంతాన్ని అభివృద్ధి చేశారన్నది చెపుతున్నాను. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు.

శ్రీ గద్దె బాబూరావు :- రోజు 9 గంటల వరకు ఇక్కడే ఉండాల్సి వస్తోంది.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :- 9 గంటలైతే ఏమౌతుంది. ఇంకా సమావేశాలు మూడు రోజులే ఉన్నాయి. నిన్న వచ్చిన చర్చే మళ్లీ మళ్లీ రాకుండా, ప్రతిసారీ మా ప్రాంతం వెనుకబడింది అని తెలంగాణా, రాయలసీమ వాసులు చెప్పక్కరలేకుండా ఉండే విధంగా మీరు పనులు చేయాలి.

(అంతరాయం )

ఛైర్మన్ :- ముగించండి.

డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :- వారికి కడుపు నిండినట్లుంది. మాకు కడుపు నిండలేదు. ఈ తేడాలు ఏ విధంగా ఉన్నాయో, ఒక ప్రాంతం అర్జెంటుగా డెవలప్ ఔతోంది. మరో ప్రాంతం స్లగ్గిష్ డెవలప్‌మెంట్ ఉంది. వీటి వల్ల, ప్రాంతీయ తత్వాలు వస్తున్నాయి. రెండింటిని సమానముగా అభివృద్ధి చేయాలి. కేటాయింపుల విషయంలో శ్రద్ధ వహించి, అన్ని రంగాలను అభివృద్ధి చేయండి. ముఖ్యమంత్రి గారు చెప్పే మాటలకు విలువ ఉంటుంది. కృష్ణా జలాలు మహబూబ్‌నగర్‌కి ఇప్పించడానికీ, గోదావరీ జలాలు పూర్తిగా ఫ్లడ్‌ఫ్లో కెనాల్ పుర్తిగా ఉపయోగ పడేట్లు, చేయాలి. ప్రధాన మంత్రి గారు గోదావరీ జలాల వినియోగం విషయంలో ఎటువంటి సహాయం చేయడానికైనా సిద్ధమనీ, ఒక పూర్తి ప్రణాళికతో వచ్చినట్లయితే ఇవ్వడానికి కేంద్రం రెడీగా ఉందని చెప్పారు. మేము కూడా కేంద్రాన్ని ఒప్పించడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు :- అధ్యక్షా, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల డిమాండ్స్‌పైన మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ

గారు మనకు **ప్రాజక్టులే దేవాలయాలు, మన దేశం అభివృద్ధి చెందాలంటే ప్రాజక్టులని నిర్మించుకోవాలి** అని చెప్పారు. మన రాష్ట్రములో ప్రకాశం బ్యారేజీ, నాగార్జునసాగర్ శంకుస్థాపన చేసినప్పుడు ఈ విషయాలు చెప్పడం జరిగింది.

**సా.5.40**

అయితే ఈనాడు మీరు ఒకటి గమనించాలి. మీరు ఆంధ్ర ప్రాంతం అభివృద్ధి చెందింది అంటున్నారు. అందుకు కారణం ఆనాడు 'కాటన్ దొర 'గోదావరి నదిపై, కృష్ణానదిపై ఆనకట్టలు కట్టడం వల్ల, ఆంధ్ర ప్రాంతం అంతా అభివృద్ధి చెందడం జరిగిందని తెలియజేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ప్రాజెక్టులకు ప్రయారిటీ యివ్వక పోవడం వల్ల చివరి భూములకు వ్యవసాయానికి నీరు అందడం లేదు. దీనిని మనం గమనించాలి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఏనాడో ప్రారంభించారు, ఇప్పటికి కూడా ఆ కాలువ క్రిందకు పోలేదు. పెండింగులో వుంది. అలాగే శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి అయింది. కాల్వలు క్రిందకు వెళ్లని పరిస్థితి వుంది. అలాగే తెలుగు గంగ ప్రాజెక్టును ఎన్.టి. రామారావు గారు యిచ్చారు. అది కూడా యింకా పూర్తి కాలేదు. ప్రాజెక్టులకు మనం కేటాయింపులు చేసేప్పుడు, ఆ కేటాయింపులతో అవి పూర్తి అయ్యేలా చూడాలి. అప్పుడే ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం వుంటుంది. అలాగే ఫేజ్ వైజ్‌గా ప్రాజెక్టులను పూర్తి చేసుకుంటూ పోవాలని మనవి చేస్తున్నాను. అప్పుడే ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తి అవుతాయి. గోదావరి , కృష్ణా నదులపై ' కాటన్ దొర ' ఆనకట్టలను కట్టినప్పుడు కర్ణాటక నుంచి అభ్యంతరాలు వచ్చాయి. వారు వెళ్లి బ్రిటిష్ వారిని ఆంధ్రలో కృష్ణానదిపై ఆనకట్టలను కట్టడం వల్ల వారు అభివృద్ధి చెందుతున్నారనీ, తమ ప్రాంతంలో కూడా ప్రాజెక్టులను కట్టాలని అడిగారు, అప్పడు బ్రిటిష్ వారు , 'మాకు ఆదాయం వచ్చే చోట్ల మేము ప్రాజెక్టులను కడతాము, మీరు అడిగిన చోట్ల కాదు ' అని చెప్పారు. అయితే మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన ప్రథమ ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ గారు వున్న కాలంలో కర్ణాటక వారు ఆంధ్రలో కృష్ణా నదిపై ప్రాజెక్టు నిర్మాణం గురించి మాట్లాడుతూ తమకూ ప్రాజెక్టులు కావాలని అన్నారట. అప్పుడు నెహ్రూ గారు ' మీరూ పైన ఆనకట్టలు కట్టుకోండి, గోదావరిని తెచ్చి కృష్ణాలో పెడదాము ' అన్నారట. అభ్యంతరం లేదు. దేశంలో రాష్ట్రాలన్నీ అభివృద్ధి చెందాలనీ ,అవసరం అయితే గోదావరిని తెచ్చి కృష్ణలో పెట్టాలని చెప్పారు. అయితే ఆ తరువాత కర్ణాటక, మహా రాష్ట్ర, మనకు గొడవలు వచ్చినప్పుడు ' బచావత్ అవార్డ్ ' పేరిట ఒక ' ట్రిబ్యునల్ 'ను ఏర్పాటు చేయడం జరిగింది. దాని ప్రకారం కృష్ణా జలాలను ఆంధ్ర ప్రదేశ్ 2000 సంవత్సరం వరకూ ఉపయోగించుకుంటే, తరువాత దీనిని పరిశీలించడం జరుగుతుందన్నారు. అందువల్ల 2000 సంవత్సరం వరకు గోదావరిని తీసుకు వచ్చి కృష్ణలో పెట్టినట్లయితే , మనం మరి కొంత వాటా కర్ణాటకకు , మహా రాష్ట్రకు యివ్వవలసి వుంటుందని ఆ తీర్పులో చెప్పారు. ఈ రోజు పరిస్థితి ఎలా వుందంటే రవీంద్ర రెడ్డి గారు చెప్పినట్లుగా, మహబూబ్ నగర్ చుట్టూ కృష్ణా నది తిరిగింది. అయినా మహబూబ్ నగర్‌లో త్రాగడానికి నీళ్లు లేవు. అలాగే గోదావరి ఆదిలాబాద్, ఖమ్మం చివరి వరకు వచ్చింది. అక్కడి కూడా త్రాగడానికి నీళ్లు లేవు. మన నిర్ణయాల వల్ల మన రాజకీయాల వల్ల ఈనాడు ఈ స్థితి ఏర్పడిందని మనవి చేస్తున్నాను. 'అంగట్లో అన్నీ వున్నా ఉన్నా అల్లుడి నోట్లో శని ' అన్నట్లుగా మంచి నీరు లేని పరిస్థితి వచ్చింది. ముఖ్యంగా మన ముఖ్యమంత్రి గారు అందరికీ నీరు అందించాలని, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో , ఇచ్చంపల్లి , పోలవరం ప్రాజెక్టులు యివ్వడం జరిగింది. చాలా మందికి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి చాలా అపోహలు వున్నాయి. అవి కేవలం అపోహలు మాత్రమే . ఎందుకంటే కేవలం డెల్టా భూముల వారు చాలా సుఖపడుతున్నారని, వాళ్లకు ఇబ్బందులు వుండవనీ అందరికీ అపోహలు. అయితే పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల నీరు కృష్ణాకు తెచ్చినప్పుడే, మనం రాయలసీమ, తెలంగాణా జిల్లాలకు యివ్వదలచుకున్న అష్యూర్డ్ వాటర్ యివ్వగలుగుతామని మనవి చేస్తున్నాను. ఈనాడు గోదావరి నుండి 80 టి.ఎం .సిల నీటిని కృష్ణాలో పెడితే, పైనుంచి నాగార్జున సాగర్ నుంచి క్రిందకు ఒక్క చుక్క కూడా వదలవలసిన పని వుండదు. అప్పుడు ఆ నీటిని రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు ఉపయోగించుకోవచ్చునని మనవి చేస్తున్నాను. గోదావరి, పోలవరం, ఇచ్చంపల్లి ప్రాజెక్టుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయం కావాలి. ఇందిరా గాంధీ గారు ఆనాడు తెలుగు గంగ పెట్టేట్లయితే, మద్రాసులో త్రాగేందుకు నీళ్లు లేవు గనుక ముందుగా వారికి ప్రయారిటీ యివ్వాలని చెప్పి , ఒప్పందం చేయడం జరిగింది. అయితే ఈ రోజు మార్చి నెల నుంచి జూన్ నెల

వరకు తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో త్రాగు నీరు లేక వలస వెళ్లే పరిస్థితి ఏర్పడింది. అందువల్ల మొన్న శ్రీ వాజ్‌పేయ్ గారు తిరుపతి వచ్చినప్పుడు 'అవసరం అయితే ఈ రెండు ప్రాంతాల కోసం మంచినీటి కోసం నిధులను కేటాయిస్తాము ' అన్నారు. అందువల్ల తెలంగాణా, రాయలసీమలకు అష్యూర్డ్ వాటర్‌ను యివ్వడానికి ఎంత ఖర్చు అయినా సరే పోలవరం, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను నిర్మించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు ఒక ప్రతిపాదన చేశారు. దానిని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకు వెళ్లడం జరిగిందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు రవీంద్రనాథ్ గారు కేటాయింపులు చేయించాలని, కావాలంటే కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం తీసుకోవాలని అన్నారు. అందువల్ల గోదావరి, కృష్ణా నదుల నుండి అష్యూర్డ్ వాటర్ తీసుకుని తెలంగాణా, రాయల సీమలకు త్రాగు నీరు ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. మొన్న వరదలు వచ్చినప్పుడు పశ్చిమ గోదావరి ప్రాంతాలలో ప్రజలు ఏ నిముషంలో ఏమి జరుగుతుందో అన్న బెంగతో, ఎక్కడ గోదావరికి గండి పడుతుందోనన్న భయంతో రాత్రింబగళ్లు నిద్రలేకుండా వున్న పరిస్థితి వుంది. పోలవరం నుంచి నర్సాపురం వరకు పశ్చిమ గోదావరిలో గట్లు బాగు చేసేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ప్రాజెక్టు మూలంగా పశ్చిమ గోదావరి డెల్టా ప్రాంతం మునిగే ప్రమాదం వుంది. వెంగళ రాయ సాగరును బాగు చేసేందుకు గాను నాటి ముఖ్యమంత్రి ఎన్. టి.రామారావు రూ.7 కోట్లు యిచ్చారు. దాని వల్ల ఆ ప్రాజెక్టు క్రింద భూములు మునిగి పోకుండా కాపాడబడతాయి. ప్రాజెక్టుకు గ్రాంటు యివ్వబడినా, కాలువల త్రవ్వడానికి గ్రాంటు యివ్వబడలేదు. మాకు ' ఏలూరు 'వద్ద ఎర్ర కాలువ అక్విడెట్ ద్వారా క్రిందకు వస్తుంది. అది 'ఎనమదుర్రు డ్రైన్ 'అవుతోంది. ఇప్పుడు దాని మూలంగా ప్రతి సంవత్సరం లక్షలాది ఎకరాల భూమి మునిగి పోయే పరిస్థితి వుంది. అందరూ పశ్చిమ గోదావరి జిల్లా సస్యశ్యామలం అని అనుకుంటున్నారు. వర్షాలు పడితే క్రింద భూములు మునిగే పరిస్థితి వుండటం మూలంగా జనులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని వుంటున్నారు. ' ఎనమదుర్రు 'కాల్వకు ఏలూరు కాల్వ అక్విడెట్ కడుతున్నారు. పూర్వం' కాటన్ దొర 'డిజైన్ చేసిన ప్రాజెక్ట్ యిది . మెట్ట ప్రాంతాల నుంచి దీనికి నీరు వస్తుంది. కనుక సముద్రంలోకి ఒక్కసారిగా నీటిని పంపినట్లయితే డెల్టా ప్రాంతం అంతా మునిగి పోతుంది. అందువల్ల 10 వేల క్యూసెక్స్ వాటర్‌ను క్రిందకు పంపించేందుకు ప్రయత్నించారు. అయితే ఈ అక్విడెట్ కట్టి 170 సంవత్సరాలు అయింది. ఇప్పుడది పాడైపోయే దశలో వుంది. మన ముఖ్యమంత్రి గారు ఈ పరిస్థితిని సమీక్షించి అవసరమైన నిధులు కేటాయించారు. అయితే దీనిని డిజైన్ చేసినప్పుడు 20 వేల క్యూసెక్స్ వాటర్ వదల వచ్చని నిర్ణయించబడింది. 10 వేల క్యూసెక్స్ నీటిని పంపితేనే గట్లు తెగిపోయాయి. మరి 20 వేల క్యూసెక్స్ అయితే ఏ విధంగా వుంటుందో పరిస్థితిని ఒకసారి ఆలోచించాలి. అదృష్టం కొద్దీ ' నందమూరు ' అక్విడెట్ పరిశీలనకు రావడం మూలంగా మొన్న ముఖ్యమంత్రి గారు అకస్మాత్తుగా ఈ ప్రాంతాన్ని చూడటం జరిగింది. అప్పుడు వారు పరిస్థితులను తెలుసుకుని, ఈ విషయాల పరిశీలనకు ఒక నిపుణుల కమిటీని వేస్తామని వాగ్దానం చేశారు. ఎర్ర కాల్వకు కుడి ఎడమ కాలువలున్నాయి. వాటిని త్రవ్వవలసి వుంది. ఆ కాల్వలను త్రవ్వినట్లయితే 30 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చి క్రింద ప్రాంతాలకు నీరు పోయే పరిస్థితి తగ్గుతుంది. ముఖ్య మంత్రిగారు దీనిని కూలంకషంగా పరిశీలించి డెల్టాకు యిబ్బంది లేకుండా చేయాలని మనవి చేస్తున్నాను. ' కాటన్ దొర' గారు 100 సంవత్సరాలకు చాలా జాగ్రత్తగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు.

సా.5-50

డిజైన్ చేశారు క్రిందకు తీసుకొనివెళితే ఏమి ప్రమాదం వస్తుందో రైతులకు తెలియకుండా ఉన్నది. ఇప్పటికే 20 వేల రూపాయలు ఖర్చు పెట్టారు మంత్రిగారు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. 1990లో గాలివాన వచ్చినప్పుడు శ్రీ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ప్రపంచ బ్యాంకు నుంచి 800 కోట్ల రూపాయలు తీసుకొచ్చారు. అప్పటి ప్రధాన మంత్రి శ్రీ వి.పి. సింగ్‌గారు, శ్రీ చెన్నారెడ్డిగారు మా పశ్చిమ గోదావరి జిల్లా రెండు సార్లు వచ్చారు. పశ్చిమ గోదావారి జిల్లాలో ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టమని చెప్పారు. కృష్ణ, తూర్పు గోదావరి జిల్లాలో డ్రైనేజ్ సిస్టమ్‌ను బాగు చేయాలని చెప్పడం జరిగింది. మాతో చెన్నారెడ్డిగారు సమావేశం ఏర్పాటు చేసినప్పు డు అయ్యా మీరు మిత్రా కమిటి సిఫార్సుల ప్రకారం స్ట్రైట్‌కట్ త్రవ్వారు, ఎనమదురు డ్రైన్‌ను సవ్యంగా పంపించాలి అంటే రెండవ స్ట్రైట్‌కట్ త్రవ్వాలి అని వారికి చెప్పడం జరిగింది.

వారు సానుకూలంగా స్పందించి నేను తప్పనిసరిగా పరిశీలిస్తాను అన్నారు. అయితే కొన్ని రాజకీయ కారణాలవల్ల రెండవ స్ట్రైట్‌కట్ కాకుండా 40 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి డ్రెడ్జర్ల ద్వారా పూడిక తీశారు అది మళ్లీ పూడిపోయింది. రెండవ స్ట్రైట్‌కట్ లేకపోతే పై నుంచి 20 వేల క్యూసెక్కులు నీరు విడుదల చేసినప్పుడు క్రింద కొల్లేరు మునిగిపోతుంది. ఇవాళ కొల్లేరు మునిగిపోవడానికి కారణం ఎనమదురు డ్రైన్ ఫస్టు స్ట్రైట్‌కట్ వచ్చి ఎట్టి పరిస్థితులలోను నీటిని సముద్రంలోకి వెళ్లకుండా ఆపు చేస్తుందని మనవిచేస్తున్నాను. మంత్రిగారు స్వయంగా లాంచీలో వెళ్లి ఇవి అన్నీ కూలంకషంగా పరిశీలించి పశ్చిమ గోదావరి జిల్లాకు న్యాయం చేయాలని కోరుతున్నాను. పశ్చిమ గోదావరి జిల్లాకే కాదు కృష్ణా జిల్లా కొల్లేరు ప్రాంతంకూడా ఎనమదురు కాలవ వచ్చినంత సేపు బుడమేరు నుంచి దాని క్రింద నీరు రానీయకుండా చేస్తుంది. పశ్చిమ గోదావరి జిల్లాలో నక్కల డ్రైన్ నర్సాపురం దగ్గర గోదావరిలోకి వెళుతుంది. మొన్న అధిక వర్షాలకు పొంగిపోయి గోదావరిలోకి ఎదురు తిరిగినందువల్ల సుమారు 15 వేల ఎకరాలు మునిగిపోయాయి. దురదృష్టవశాత్తు గట్టు నిర్మించడానికి 5 కోట్లరూపాయలు ఖర్చు పెట్టిన తరువాత 15 వేల ఎకరాలను ముంచింది. మంత్రిగారు ఒకసారి వచ్చి పరిశీలించాలి అలా ఎందుకు జరిగిందని మరమత్తు చేయకపోతే మళ్లీ మునిగిపోయే పరిస్థితి ఉంటుంది అవసరమైతే మంచి అధికారులను పంపించి పరిశీలించాలని కోరుతున్నాను. ఈ డెల్టాలో ఎనమదురు కాలవలోకి మురుగు అంతా వస్తుంది ఎనమదురు కాలవ పొంగితే ఆ మురుగు రాగా ఇవాళ లక్షలాది ఎకరాలు మునిగి కొల్లేరు మునిగిపోయే పరిస్థితి ఉన్నది. ఇవాళ ఎనమదురు కాలవ మీద ఓల్డు స్ట్రక్చర్సు పోయాయి. ఓల్డు స్ట్రక్చర్సు అన్నీటికి నిధులు కేటాయించకపోతే వచ్చే సంవత్సరం రెండు, మూడు లక్షల ఎకారులు మునిగిపోతుందని మనవిచేస్తున్నాను. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు షరతులు ఏమి లేకుండా ప్రపంచ బ్యాంకునుంచి వెయ్యి కోట్ల రూపాయలు అప్పు తీసుకొచ్చారు. ముఖ్యమంత్రిగారు ప్రపంచ బ్యాంకు కి అమ్ముడు పోయే పరిస్థితి కాకుండా నిధులు తీసుకురావాలి. కాటన్ దొర ప్రాజెక్ట్సు కట్టిన మూలన ఇవాళ మేము బాగున్నాము. లేకపోతే రాయలసీమ, తెలంగాణా మాదిరిగా మేము కూడా వలస పోయే పరిస్థితి ఉండేది. నిధులు తీసుకురావాలి ప్రాజెక్ట్సు పూర్తి చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. 1998,1999 సంవత్సరాలలో అధిక వర్షాలు వస్తే భూగర్భ జలాలు పైకి వచ్చాయి. మహబూబ్‌నగర్ జిల్లా అంతా వెనుకబడి ఉన్నది. ఏమైనాసరే ప్రతి ఎకరం కూడా పండించాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. తెలంగాణా ఏరియాలో ఒక ఎకరం భూమి కూడా పోకూడదని సబ్ స్టేషన్సు, ట్రాన్సుఫార్మర్స్ పెట్టి కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పంట పండించామని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకున్నందువల్ల ఇది జరిగింది అందుచేత వెనుకబ డిన తనం కాదు. వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, తెలంగాణా, ఆంధ్రలో మెట్ట ప్రాంతాలలోని రైతు దీన స్థితిలో ఉన్నాడు కరెంటు మీద సబ్సిడీ ఇస్తే 1, 2 ఎకరాలలో పంట పండిస్తాడు రైతులు పైకి వస్తారని ఉద్దేశ్యంతో ఆ నాడు ఎన్.టి. రామారావు గారు శ్లాబ్ పద్ధతిని ప్రవేశపెట్టారని మనవిచేస్తున్నాను. తెలంగాణా, రాయలసీమలో ప్రాజెక్టు కట్టి ఒక ఎకరానికి నీరు ఇవ్వాలంటే 70,80 వేల రూపాయలు ఖర్చు పెట్టాలి. రైతుకు కరెంటు ఇస్తే ఎంతో సంతోషించి తనకున్న ఎకరాన్ని రెండు ఎకరాల్ని పండించుకోడానికి అవకాశం ఉంటుంది. ఇవాళ కరెంటును జనరేషన్ చేయవలసిన పరిస్థితి ఉన్నది. ఒక మెగావాట్ జనరేషన్ చేయాలంటే 4 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. ట్రాన్సిమిషన్, డిస్ట్రిబ్యూషన్ కలిపి ఒక మెగావాట్ ప్రజలకు అందించాలి అంటే 10 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఉన్నది. నాగార్జునసాగర్, శ్రీసైలం, సీలేరు, బలిమిల హైడ్రో జనరేషన్ మనకు పూర్తి అయిపోయినాయి. హైడ్రో జనరేషన్ రావాలంటే గోదావరి మీద మనం ప్రాజెక్టు కట్టాలి. మల్టీపర్పస్ ప్రాజెక్టులైన ఇచ్చంపల్లి, పోలవరం తొందరంగా పూర్తి చేయాలి. శ్రీసైలం ఎడమ గట్టు హైడ్రో ప్రాజెక్టు తొందరగా తయారు చేయాలి. రాయలసీమ థర్మల్ కేంద్రం ఉన్నది . రాయలసీమకు కరెంటు అందించాలనే ఉద్దేశ్యంతో చైనా వాళ్లతో లింక్‌అప్ పెట్టి ఆ ప్రాజక్టులు త్వరగా పూర్తి చేయాలనే దానికి శాంక్షన్ ఇచ్చారు. ఆ ప్రాజెక్టు రాయలసీమకు ఒక వరం . ఇది తొందరగా పూర్తి చేసి రాయలసీమకు ఉపయోగపడేటట్టు మనం చూడాలి. ఈ కార్యక్రమాలు అన్నీ పూర్తి చేయాలంటే డబ్బు కావాలి. ప్రపంచ బ్యాంకు వారు ట్రాన్సిమిషన్ , డిస్ట్రిబ్యూషన్ కొరకు 4,500 కోట్ల రూపాయలు రుణం ఇచ్చారు. 1955, 1959 లలో వచ్చిన కరెంటు లైన్సునే మనం ఇప్పటికి వాడుతున్నాము సబ్ స్టేషన్సు వాడుతున్నాము. సబ్ స్టేషన్ ఎంత దగ్గర ఉంటే అంత లైన్ లాసెస్ తగ్గుతాయి. 11

కె.వి.ఫీడర్లు వేసి  జాగ్రత్తగా పూర్తి చేసినట్లయితే  లైన్ లాసెస్  బాగా తగ్గుతుంది. తెప్పు తగ్గాలంటే 11 కె.వి .ఫీడర్లు వేసి  ఎ.బి .కేబుల్సు వేయాలి.  ఎ.బి. కేబుల్సు వేస్తే  దానికి కొంకెము తగిలించాడంటే  మొత్తం అన్నీ పోతాయి.  ఆ రకమైన కఠోర నిర్ణయం తీసుకొని   ఇంకొక దానికి తావు ఇవ్వకుం డా  తప్పు  చేసిన వాడిన శిక్షించాలి.  సబ్ స్టేషన్సుకు మీటర్లు బిగించాలి, ఎ.బి .కేబుల్స్ వేయాలి మీ అధికారులపైన బాధ్యత పెట్టాలి. ఆర్‌టిసిలో ఒక తగ్గితే  అతన్ని 15 రోజులు సస్పెండు చే స్తున్నారు.  కొన్ని వందల కోట్ల రూపాయలు బయటకు పోయినా వారి మీద యాక్షన్  తీసుకోవడం లేదు.  సుమారు 7కోట్ల 60 లక్షల రూపాయలు కరెంటు అన్యాక్రాంతం  అవుతుంది.  మేజర్ ఇండస్ట్రీస్ అన్నీ  తప్పు చేసేటటువంటి పరిస్థితి వచ్చాయి. కాబట్టి క ఠినమైన నిర్ణయం తీసుకుంటే  బాగుంటుందని  చెప్పి  మనవిచేస్తున్నాను.    వెనుకబడిన  ప్రాజెక్టులు    అభివృద్ధి  చేయడానికి    కరెంటు ఉపయోగించడానికి  ఒక ప్రాజెక్టు అంటే  5, 10 సంవత్సరాల పడుతుంది.  మన రైతులందరిని ఉత్సాహపరచడానికి   అవకాశం ఉంటుంది.  ఈ కార్యక్రమాలన్నీ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.
సా.6.00

ప్రభుత్వం బాగా చేస్తుంది.  ముఖ్యమంత్రిగారిని ఎంకరేజ్ చేయాలి.  ప్రాంతీయ అసమానతలకు మనం తలొగ్గకూడదు.  మన రాష్ట్రాన్ని, పేద ప్రజలను అభివృద్ధి చేయటం కోసం ఇరిగేషన్, పవర్ రెండూ కావాలి.  ఈ రెండు రాష్ట్ర అభివృద్ధికి ప్రాణవాయువుల వంటివి.  ఇవి రెండూ చేసినట్లయితే రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెంది ప్రాంతీయ అసమానతలు తొలగిపోతాయి. మీరు మాట్లాడటానికి నాకు ఇంత సమయం కేటాయించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ జి. జైపాల్‌యాదవ్(కల్వకుర్తి):  వెనుకబడిన జిల్లానుండి, పేద జిల్లానుండి వచ్చాము కాబట్టి మాట్లాడటానికి ఇచ్చే సమయంలో కూడా మాకు పేదరికం చూపకూడదని కోరుకుంటున్నాను.  అధ్యక్షా, మనకు నీరు జీవనాధారం.  నీరు లేకపోతే ప్రగతి లేదు.  ప్రగతి లేకపోతే పాడిపంటలు లేవు.  పాడిపంటలు లేకపోతే మనకు మనుగడే లేదు.  అందువల్లనే మన రాష్ట్రంలో ఉన్నటువంటి నీటి వనరులు మొత్తం మనం సద్వినియోగం చేసుకోవాలి.   ఆవిధంగా సద్వినియోగం చేసుకోవాలంటే తప్పనిసరిగా ప్లాన్‌లోగాని, నాన్‌ప్లాన్‌లోగాని బడ్జెట్ కేటాయింపులు ఎక్కువ జరిపి రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆర్థిక స్తోమత కల్పించటానికి ముందుకురావాలి.  ఈ రాష్ట్రంలో సాగుకాగల భూమి 414 లక్షల ఎకరాలు.  ఇందులో 292 లక్షల ఎకరాలు సాగులో ఉంది. ఇందులో సుమారు 124 లక్షల ఎకరాలు వివిధ సాగునీటి వనరులద్వారా సాగుకాబడుతోంది.  ఈ 124 లక్షల ఎకరాల్లో సుమారు 15 లక్షల ఎకరాలు పంచాయతీరాజ్  డిపార్ట్‌మెంట్ వారి కుంటలు, చెరువుల ద్వారా సాగులో ఉంది.  2000-01 సంవత్సరంలో బడ్జెట్‌లో ఈ సాగునీటి రంగానికి రూ.2,660 కోట్లు  కేటాయించి సుమారు 11,80,000 ఎకరాల భూమి అదనంగా సాగులోకి తీసుకురావటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.  ఇది శుభసూచకం.  మన రాష్ట్రంలోఉన్నటువంటి కృష్ణా, గోదావరి, పెన్నా, మిగిలిన చిన్నచిన్న నదుల ద్వారా సుమారు 2,746 టి.ఎం.సి.ల నీరు లభ్యమౌతుంది.  ఇందులో కేవలం 1,240 టి.ఎం.సి.ల నీరు మాత్రమే మనం ఈరోజు వాడుకుంటూ సుమారు 144 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకువచ్చాము.   కోస్తా జిల్లాలు ఒక ప్రక్కనపెడితే వెనుకబడిన తెలంగాణా జిల్లాల్లో ఈనాడు ఈ పరిస్థితులు ఉండటానికి కారణం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లేనని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.  ఎత్తైన ప్రాంతంలో ఉన్న మహబూబ్‌నగర్‌వంటి జిల్లాల విషయానికొస్తే సుమారు 300 కిలోమీటర్ల పొడవునా ఈ జిల్లాలో కృష్ణానది ప్రవహిస్తుంది.  తుంగభద్రా నది కూడా మహబూబ్‌నగర్ జిల్లాలో  100 కిలోమీటర్ల పొడవునా ప్రవహిస్తుంది.  కృష్ణా నదిపై ప్రాజెక్ట్‌లు చేపట్టాలని తద్వారా  వ్యవసాయ భూములకు సాగునీరు కల్పించి అభివృద్ధిచేయాలని భావించి కొంత డబ్బు కేటాయించినప్పటికీ ఆ ప్రాజెక్ట్‌లు ఇప్పటివరకు పూర్తికాలేదు.   1981లో   అప్పటి ముఖ్యమంత్రి అంజయ్యగారు ప్రియదర్శిని – జూరాల ప్రాజెక్ట్‌కు శంఖుస్థాపన చేశారు.  తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారి హయాంలో సుమారు రూ.250 కోట్లు  గ్రాంట్‌చేసి ఈ ప్రాజెక్ట్‌కు ఒక రూపం తీసుకువచ్చి దాని క్రింద 1,03,000 ఎకరాలకు సాగునీరు అందించారు.  ఇప్పటవరకు రూ.545 కోట్ల అంచనా వేయటం జరిగింది.  ఇందులో రూ.337 కోట్లు ఖర్చుచేసి 40,000 నుండి 50,000 ఎకరాలకు సాగునీరు అందించటం జరుగుతోంది.  ఈ బడ్జెట్‌లో జూరాల

ప్రాజెక్ట్‌కు రూ.40 కోట్లు కేటాయించారు.  గతంలో జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు ఇక్కడకు వచ్చినప్పుడు  పంట కాలువల నిర్మాణం కొరకు, జూరాల ప్రాజెక్ట్ ఎడమ కాలువ, కుడి కాలువలకు రూ.100 కోట్లు కేటాయించారు.  ఆ డబ్బుతో కాలువలకు మరమ్మత్తులు చేసట్టారు.  ఆవిధంగా ముఖ్యమంత్రిగారు ఈ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం  ఇచ్చారు.

మక్తల్ నియోజకవర్గంనుండి వచ్చిన గౌరవనీయులు ఎల్లారెడ్డిగారు మంత్రిగా కూడా పనిచేశారు. వారి నియోజకవర్గంలో భీమా ప్రాజెక్ట్ చేపట్టటానికి సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా అనుమతిని ఇచ్చింది.  1993-94లో రూ.747 కోట్లతో దీనికి అంచనా వేయటం జరిగింది.  ఆలంపూర్, మక్తల్, వనపర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో సుమారు 2,03,000 ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్ట్ ఇది.  గౌరవ ముఖ్యమంత్రిగారు డిసెంబర్ 31, 1995లో మక్తల్ వచ్చినప్పుడు సంగంబండ  రిజర్వాయర్‌కు శంఖుస్థాపన చేశారు.  సుమారు 15,900 ఎకరాలకు నీరందించే దీనికి గత సంవత్సరం రూ.800 కోట్లు బడ్జెట్‌లో పెట్టారు.  అయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంవల్లనో, టెండర్లు సకాలంలో పిలవకపోవటంవల్లనో కేవలం రూ.50 లక్షల నుండి సుమారు రూ.1 కోటి లోపలే ఖర్చుచేసి కొంతవరకు మాత్రమే పనులు చేపట్టటం జరిగింది.  సుమారు రూ.7 కోట్లు ఆ సంవత్సరం లాప్స్ అయ్యాయి.  ఈ సంవత్సరం బడ్జెట్‌లో సంగంబండ రిజర్వాయర్‌కు రూ.5 కోట్లు ఇచ్చేట్లు అంచనా చూపించటం జరిగింది.  మా జిల్లాలో సాగునీటి వనరులు ఉన్నప్పటికీ ప్రాజెక్ట్‌లు పూర్తిచేయకపోవటంవల్లనే ఈ రోజు రైతాంగం అంతా కూలీలుగా మారే దుస్థితికి వచ్చారు.  మహబూబ్‌నగర్ మరియు అనంతపురం జిల్లాలో ఈ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకంటే చాలా పేద జిల్లాలు.  ఇక్కడ  వనరులు ఉన్నప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యంవల్లనే, ప్రాజెక్ట్‌లు పూర్తిచేయనందువల్లనే ఈ దుస్థితి వచ్చింది.  కాబట్టి ఈ ప్రాజెక్ట్‌లకు తప్పకుండా ఎక్కువ నిధులు కేటాయించి, అవి సకాలంలో ఖర్చుచేసేట్లు చూసేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ విషయానికొస్తే దీనిని 1983-84లో అప్పటి ముఖ్యమంత్రిగారు కీర్తిశేషులు ఎన్.టి. రామారావుగారు దీనిని ప్రారంభించారు.  దీనికి సర్వే డివిజన్ ఒకటి ఏర్పాటుచేసి మలిచింతలపల్లినుండి కృష్ణా బ్యాక్‌వాటర్ 11సార్లు లిఫ్ట్ చేసి  22 బ్యాలన్సింగ్ రిజర్వాయర్స్ ఏర్పాటుచేసి  తద్వారా కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూలు, కొల్లాపూర్‌లకు సాగునీరు అందించటానికి ఈ పథకం ఉద్దేశించబడినది.  1983 నుండి ఇప్పటివరకు సర్వే పూర్తికాలేదు.  సుమారు 18 సంవత్సరాలు అవుతున్నా ఈ సర్వే పూర్తికాలేదు.
సా.6.10

కృష్ణా బ్యాక్ వాటర్ వుంటుంది కాబట్టి 50వేల ఎకరాలకు నీరు అందించడానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు జూలై 5, 1999 నాడు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రేగుమానుగడ్డ , కొల్లాపూర్ సమీపంలో శంఖుస్థాపన చేయడం జరిగింది. నాలుగు నియోజక వర్గాల్లో 260 గ్రామాలకు సంబంధించిన ఈ పథకానికి ఈ బడ్జెట్‌లో రూ.14కోట్లు కేటాయించడం జరిగింది.  కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు మొత్తం అంచనా రూ.1200 కోట్లు .  ఇంతమొత్తంలో అంచనా వేసిన దానికి రూ.14,15కోట్లు కేటాయించుకుంటూపోతే అది ఎప్పటికి పూర్తి అవుతుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.   ఎందుకంటే ఈ ప్రాజెక్టు డిజైన్‌కు సంబంధించి  అక్కడి ప్రాంత రైతులకు  ఒక అనుమానం వుంది.  దీన్ని 50వేల ఎకరాలకు పరిమితం చేస్తారా? ఎంతవరకు చేస్తారు, భవిష్యత్తులో కూడా నీరు ఇవ్వడానికి 2.50లక్షల ఎకరాలకు డిజైన్ చేస్తారా?  అన్న అనుమానం రైతుల్లో వుంది. కావున ఈ అనుమానాన్ని నివృత్తి చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద వుందని మనవి చేస్తున్నాను. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఒక నినాదంగా మారకుండా ప్లాన్‌లోగాని, నాన్‌ప్లాన్‌లో గాని  నిధులు కేటాయించి పూర్తి చేయవలసిన అవసరం వుంది. చంద్రబాబునాయుడుగారు శంఖుస్థాపన చేశారు కాబట్టి  ఆయన ఆధ్వర్యంలో తప్పకుండా దీన్ని పూర్తి చేస్తారనే నమ్మకంతో ఆ ప్రాంత రైతులు వున్నారు కాబట్టి   ఈ పథకాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదేవిధంగా ఈరోజు నెట్టెంపాడు పథకం వుంది. దీనికి జూరాల ప్రాజెక్టు నుంచి బ్యాక్ వాటర్ వస్తుంది కాబట్టి దరూర్, గద్వాల ప్రాంతంలో 148 గ్రామాలకు సంబంధించి ఈ ప్రాజెక్టును టేకప్ చేయడం జరిగింది. రెండు లక్షల ఎకరాలకు నీరు అందించే ఈ ప్రాజెక్టు విలువ రూ.780 కోట్లు. దీన్ని మొట్టమొదటిసారిగా సర్వే చేసినపుడు రెండు అంచనాలుగా సర్వే చేయడం జరిగింది. మొదటి దశలో 62వేల ఎకరాలకు నీరు అందించేందుకు రూ. 230 కోట్లు ఖర్చు పెట్టాలని ఉద్దేశించబడింది. అదేవిధంగా రెండవ దశలో 1.38లక్షల ఎకరాలకు నీరు అందించేందుకు గాను రూ.550కోట్ల ఖర్చును అంచనా వేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు 'చదువుకుందాం' అనే కార్యక్రమానికి సంబంధించి మొన్న గట్టుకు వచ్చినపుడు 27వేల ఎకరాలకు నీరు అందించేందుకుగాను ఈ బడ్జెట్‌లో రూ.5కోట్లు కేటాయించడం జరిగిందని చెప్పడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో వున్నటువంటి పెండింగు ప్రాజెక్టులకు, కల్వకుర్తిగాని, నెట్టెంపాడు, భీమా పథకాలకు తక్షణమే అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్లాన్ లోగాని, నాన్ ప్లాన్‌లోగాని అధిక నిధులు కేటాయించి పూర్తి చేయవలసిన అవసరం వుంది. ఈబడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు ఉన్నప్పటికీ, నాన్ ప్లాన్‌లో కేంద్రం నుంచిగాని, వరల్డ్ బ్యాంకు నుంచి గాని, ఎక్కడ అవకాశం వుంటే అక్కడ తీసుకొచ్చి ఈ ప్రాజెక్టులకు ఖర్చు పూర్తి చేసినట్లయితే, రైతాంగానికి నీరు అందించడమేగాకుండా, రైతు కూలీలకు పనులు కల్పించడానికి అవకాశం వుంటుంది. మహబూబ్‌నగర్ జిల్లానుంచి ప్రతి సంవత్సరం 10లక్షల కూలీలు వలస పోతున్నారు, మనం ఆవిధంగా చేస్తే ఈ కూలీల వలసను కూడా నివారించడానికి అవకాశం వుంటుంది.

అదేవిధంగా కృష్ణా నదికి సంబంధించి బ్యాక్ వాటర్ వుంది కాబట్టి ఆత్మకూరు, మక్తల్, వనపర్తి, కొల్లాపూర్ ఏరియాల్లో కూడా లిఫ్ట్ ఇరిగేషన్‌ను చేపట్టవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఇప్పటివరకు సుమారు 14 లిఫ్ట్ ఇరిగేషన్‌లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పనులు బాగానే జరుగుతున్నాయి, అవి పూర్తి అవుతున్నాయి. ఇంకా వాటికి నిధులు ఇచ్చి ఆ పనులను పూర్తి చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అక్కడ వేలాది గ్రామల రైతులకు సాగునీరు ఇవ్వవలసిన బాధ్యత మన మీద వుంది. ఈరోజు ఆర్.డి.ఎస్ .కెనాల్ వుంది. గద్వాల్, ఆలంపూర్ ప్రాంతాల్లో 90వేల ఎకరాలకు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఎప్పుడో ప్లాన్ చేసిన ప్రాజెక్టు అది. తుంగభద్ర నది నుంచి కర్నూల్ జిల్లాకు ఎక్కువ నీరు పోతున్నందువల్ల మహబూబ్‌నగర్ జిల్లా వారికి పూర్తి స్థాయిలో నీరు అందడం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా రైతులకు న్యాయం చేయడానికి, వారికి రావలసిన కోటా వారికి రావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో ఇరిగేషన్ చాలా అవసరం .ఎందుకంటే ప్రారంభించిన ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసినట్లయితే రైతులకు సాగునీరు అందడమే గాకుండా రైతు కూలీలకు కూడా చేతినిండా పని దొరికి వేరే ప్రాంతాలకు వలస వెళ్లే అవసరం వుండదు. అందుకు చేయవలసిన కార్యక్రమాలు మహబూబ్ నగర్ జిల్లాలో ఎన్నో వున్నాయి. ఈరోజు నిన్న *నీటి వనరులకు సంబంధిం*చి బడ్జెట్‌లో రూ.224లక్షలు చూపించడం జరిగింది. అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా విషయంలో మీరు చాలా ఉదారంగా వ్యవహరించాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్ జిల్లా పేద జిల్లా, బీద జిల్లా, ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న జిల్లా అది. ఆ జిల్లా మీద మీ ప్రేమ ఉండాలని కోరుతున్నాను. మహ బూబ్‌నగర్ జిల్లాలో నెట్టెంపాడు కింద అనేక చెరువులున్నాయి.. ఈమధ్య కాలంలో ప్రభుత్వం కొన్ని చెరువులను మంజూరు చేయడం జరిగింది. అయితే చాలా చెరువులు తెగిపోయాయి. చెరువుల మరమ్మత్తులను పూర్తి చేసుకోవలసిన అవసరం వుంది. ఈరోజు ప్రభుత్వం నీరు-మీరు కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది.

శ్రీ గుమ్మడి నర్సయ్య:- అధ్యక్షా, మన దగ్గర కరువుకాటకాలు పోవాలంటే ఇరిగేషన్‌ను డెవలప్ చేయవలసిన అవసరం వుంది. మన దగ్గర ఎంతో ప్రాముఖ్యత గల నదులు ఉండి కూడా వర్షాధారం మీద బ్రతకవలసిన పరిస్థితి ఏర్పడింది. దీన్ని గమనించవలసిన అవసరం వుంది. ఈరోజు తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కావాలంటే తప్పకుండా గోదావరి జలాలను అందించాలి. గోదావరి జలాలను తెలంగాణా ప్రాంతానికి అందించినట్లయితే రాష్ట్రం అభివృద్ధి కావడానికి అవకాశం వుంటుందనే విషయాన్ని మనమందరమూ గమనించాలి. పైనుంచి ఎక్కడి నుంచో వచ్చి గోదావరి, మున్నేరు మొదలైన నదులు ఖమ్మం జిల్లాను ఆనుకుని పారుతున్నా, కావలసిన నీటిని ఆపుజేయడానికి ఒక్క ప్రాజెక్టు కూడా అక్కడ లేదు. ఆ కారణంగా జిల్లాలో చిన్న నీటి

వనరుల మీద ఆధారపడుతూ, మోటార్లు పెట్టుకుని పంటలు పండించుకునే పరిస్థితి ఏర్పడింది. నాగార్జున సాగర్ కాలువ చూసినట్లయితే, దానికి ఎపుడు నీరు వస్తుందో తెలియని పరిస్థితి. ఈ సంవత్సరం లేట్‌గా నీళ్లు రావడం వల్ల రైతులు ఇపుడు నాట్లు పెడుతున్నారు. మాదగ్గర కొంచెం ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టి చేసినట్లయితే భవిష్యత్ కాలంలో మెజారిటీ ప్రజలకు ఉపయోగపడే వనరులున్నాయి. మా నియోజకవర్గంలో బయ్యారం మండలం, తులారాం దగ్గర ఒక రెండు సంవత్సరాల నాడు ఒక ప్రాజెక్టుకు రూ.3.5కోట్లతో ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ఇపుడు దానికి రూ.4కోట్లు కావచ్చు. అలాగే మున్నూరు వాగు మీద గార్ల ఆనకట్ట కోసం ఎప్పుడో 1960లో రూ.40లక్షలతో ఎస్టిమేషన్ వేశారు. ఇపుడు దానికి రూ. 4నుంచి 5కోట్లు కావచ్చు. కోట్లు కావాలంటే కష్టమైన పరిస్థితే అయినప్పటికీ వాటి ఖర్చుచేసి ప్రాజెక్టులను టేకప్ చేస్తే ఖమ్మం జిల్లా నుంచి కృష్ణా జిల్లా వరకు నీటి సదుపాయం కలుగుతుంది. వీటిని గనుక నిర్మించినట్లయితే ప్రజలకు మేలు చేయడమేగాకుండా భవిష్యత్తులో దేశానికి అన్నం పెట్టిన వాళ్లం అవుతాము.

సా. 6-20

దీని మీద మేము ముఖ్యమంత్రిగారిని, ఇరిగేషన్ మంత్రులను ఇప్పటికే ఎన్నో పర్యాయాలు కలిశాము. మంచిది ,చేస్తామని అంటున్నారు తప్ప ఇప్పటికి కూడా దీని మిద దృష్టి పెట్టినట్లు లేదు. మరచిపోయినట్లు వున్నారు. ఈ బడ్జెట్‌లో దానికి ఏమైనా అవకాశం కలుగుతుందా అని చూశాము, కానీ ఎలాంటి అవకాశం లేకుండా పోయింది. జీరో బేస్డ్ బడ్జెట్ కాబట్టి దాట వేశారేమో తెలియదు. మా ప్రాంతాలలో కిన్నెరసాని, ముర్రేడు, మున్నేరు, పాకలేరు ఇలా పెద్ద, పెద్ద నదులున్నాయి. మొన్నటి వర్షాలకు ఆ ప్రాంతంలోవున్న గ్రామాలన్నిటికి భయంకరమైన భయభీతి కలిగించిన నదులు ఇవి. వాటిని మనం వాడుకున్నట్లయితే అసలు ఈ రాష్ట్రంలో కరువు అనేది వుండదు. కడుపునిండా తిండి తినే అవకాశం కలుగుతుంది. వీటన్నిటిని దృష్టిలో వుంచుకుని ప్రజా అవసరాలను తీర్చడానికి ఈ ప్రాజెక్టులను నిర్మించడానికి కావలసిన బడ్జెట్‌ను కేటాయించి, వాటి నిర్మాణానికి చర్యలు చేపడతారని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి(వాయల్పాడు):- అధ్యక్షా, విద్యుత్ డిమాండ్ పైన మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యుత్ డిమాండ్‌ను సపోర్టు చేయాలని 10 రోజుల నుంచీ చాలా కష్టపడి ప్రిపేర్ అవుతూ వున్నా కూడా సపోర్టు చేయవలసిన పాయింట్ ఒక్కటి కూడా నాకు కనిపించలేదు. రాష్ట్రంలో రెగ్యులరైజేషన్ స్కీము ముందర టోటల్ కనెక్షన్స్ 1,20,00,000 వున్నాయి. 11.42 లక్షల కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేశామని అన్నారు. దగ్గర, దగ్గర 7 కోట్ల 60 లక్షల జనాభా వున్న మనకు పవర్ కనెక్షన్స్ 1 కోటి 20 లక్షలు వున్నాయంటే విద్యుత్ ఎంత నెసిసిటీ అయిపోయిందనేది ఒకసారి గమనించాలని కోరుతున్నాను. పోయిన సంవత్సరం ప్రభుత్వమే 800 మండలాల్లో కరువుని ప్రకటించడం జరిగింది. మరల ఇటీవల ఫ్లడ్స్ రావడం జరిగింది. ఈ తరుణంలో పవర్ హైక్ ఎంత విపరీతంగా పెరిగిందంటే ఆ లెక్కలకు నేను తరువాత వస్తాను. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి వున్నది. ఇది ప్రభుత్వం గమనించడం లేదు. ''ఇల్లు కాలి ఇల్లాలు ఏడుస్తూ వుంటే, బొగ్గుల వ్యాపారి బేరానికి వచ్చాడట '' ఆ విధంగా వున్నది. ఒక ప్రక్క కరువు, ఇంకో ప్రక్క వరదలు వచ్చాయి. అయినా కానీ మొండిగా విద్యుత్ ఛార్జీలు అలాగే పెంచుతాము, ఇంకా కూడా పెంచుతామని వారు చెబుతున్నారు. వ్యవసాయం ఎంత ఇబ్బందికరంగా అయిపోయిందో చెప్పలేము. మరల నోట్ ఆన్ డిస్‌కషన్ ఆఫ్ పవర్ సెక్టార్ అని నోట్ ఒకటి ఇచ్చారు. ఇది చాలా మంది గమనించినట్లు లేదు. మంత్రిగారి దగ్గర వున్నదో, లేదో దయచేసి ఒకసారి చూసుకుంటే బాగుంటుంది. మినిమమ్ అగ్రికల్చర్ సెక్టార్‌కు 50 పైసలు తక్షణమే పెంచమని ఈ నోట్‌లో వున్నది. వచ్చే మూడు సంవత్సరాలలో 50 శాతం విద్యుత్తుకు పెంచాలని సెంట్రల్ గవర్నమెంట్ నార్మ్స్ ఫిక్స్ చేసింది. మేము వాటిని ఫాలో అవుతామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఇది ఎంత అవుతుందో ఒకసారి స్టాటిస్టిక్స్ లోకి వెళ్లవలసిన అవసరం వున్నది. 1994వ సంవత్సరంలో 3 హెచ్.పి. పంపుసెట్లకు కేవలం సంవత్సరానికి 225 రూపాయలు కడుతూ వుంటే ఎన్నికల ముందర 450 రూపాయలు సంవత్సరానికి కడుతున్నాము. ఇప్పుడు దానిని 750 రూపాయలు చేశారంటే ఎంత పెరిగిందో చూడండి. వీళ్లు సర్క్యులేట్ చేసిన నోట్ ప్రకారం దీనిని చేశారంటే ఒక

గంటకు,ఒక యూనిట్ కాలితే సంవత్సరానికి 2.24 వేల యూనిట్స్ అవుతుంది. కేవలం 3 హెచ్.పి. ఒక రోజులో 9గంటలు వాడితే సంవత్సరానికి 3000 యూనిట్స్ అవుతుంది. దయచేసి ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. అదే విధంగా 5 హెచ్.పి. వున్నప్పుడు , 1994వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోవున్నప్పుడు రు. 370 లు కడుతూ వుంటే, ఎన్నికల ముందర రు. 1250 లు అయింది. ఇవాళ పెంచిన దాని వలన అది రు. 2000లు అయింది. 50 పైసలు చేశారంటే ఇది రు. 5000లు సంవత్సరానికి అవుతుంది. ఇది గాకుండా 7.5 హెచ్.పి., 10 హెచ్.పి.కి వచ్చే మూడు సంవత్సరాలలో 50 శాతం కాస్ట్ అన్నారు. అంటే వారు ఇచ్చిన టారిఫ్ ప్రకారమే ఇప్పుడు రు. 2-82 పైసలు అవుతుందని ఇచ్చారు. 50 శాతం అంటే రు. 1-41 పైసా యూనిట్‌కు అవుతుంది. అంటే మేము చెప్పిన స్టాటిస్టిక్స్ దానికి మూడింతలు అంటే 3 హెచ్.పి.కి దగ్గర, దగ్గర రు. 8000 మూడు సంవత్సరాలలో వారు చేయబోతున్నట్లు వారి నోట్‌లో ఇచ్చారు. దయచేసి ఇది కన్సిడర్ చేయవద్దు. ఇది చాలా అన్యాయం. రైతులపైన ఈ 50 పైసలు ఇంప్లిమెంట్ చేస్తారా, చెయ్యరా? ఇది పెంచిన దానిలో సరిచేసుకుంటారా? ఇంత ఉద్యమం జరుగుతున్నది. ఇంత మంది ప్రాణాలు కోల్పోయారు. 50 పైసలు చేస్తారా దయచేసి క్లారిఫై చేయవలసిన అవసరం వున్నది. లో ఓల్టేజ్‌కి వస్తే ఎంత హీన స్థితికి దిగజారిందంటే వీళ్లేమో 9 గంటలు పవర్ ఫీడర్‌కు ఇస్తున్నామని చెబుతున్నారు. ఆ ఫీడర్ క్రిందకు చాలా గ్రామాలు వస్తాయి. పాపం 9 గంటలు వాళ్లు మరల పంచుకుంటారు. గం.4-30లు ఒక పంచాయతీ పంచుకుంటే మరల హ్యామ్‌లెట్ కోటా వుంటుంది. వాస్తవంగా సక్రమంగా పంపుసెట్లు నడిచే పవర్ కేవలం 2, 3 గంటలు కూడా రావడం లేదు. నేను ఉదాహరణ చెబుతాను. ~~ఈ~~ ఎన్నికలైన తరువాత ఒక గ్రామంలో మూడు వేల ఓటర్లు వుంటే, గ్రామంలో ఇబ్బందిగా వుంటే ఎం.పి. కోటా క్రింద ఒ.వై.టి. క్రింద ఏడు ట్రాన్స్‌ఫార్మర్లు పెట్టిన తరువాత ఇప్పుడు కొంచెము బాగుంది. దయచేసి ఆలోచన చేసుకోండి. ఇది సక్రమమైన పద్ధతి కాదా? అడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్స్‌కు వస్తే 1994వ సంవత్సరము వరకు ఉచితంగా ఇస్తామని అన్నారు. మొదలు రు.18 వేలు చేశారు. దాని తరువాత రు. 35 వేలు చేశారు. తరువాత రు. 75 వేలు చేశారు. 63 కె.వి. ట్రాన్స్‌ఫార్మర్లు పార్లమెంట్ ఎన్నికల ముందర పాపం మా ఎం.పి.గారు ఇచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లు ఇంతవరకు ఇన్‌స్టాల్ చేయలేదు. కొత్త ఎం.పి. వచ్చారు. ఆయన ఇచ్చినవి కూడా ఇన్‌స్టాల్ చేయలేదు. డబ్బు కట్టినా కూడా ఇన్‌స్టాల్ చేసే పరిస్థితిలో లేరు. అగ్రికల్చర్‌ను పూర్తిగా నెగ్‌లెక్ట్ చేస్తున్నారు. ఇది మంచిది కాదు. ట్రాన్స్‌ఫార్మర్లు వచ్చినా లో ఓల్టేజ్ వలన ఇవాళ ఏ విధంగా వున్నదంటే '' ఆమె పేరు కేశ సుందరి, తల చూస్తే బోడి '' అని అదే విధంగా వున్నది. ఇవాళ ప్రభుత్వం మాటలు ఏమో కోటలు దాటుతున్నాయి. వాస్తవానికి గ్రౌండ్ రియాలిటీకి వస్తే పూర్తిగా రైతుకు హాని తలపెడుతున్నదని చెప్పవలసిన అవసరం వున్నది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే 48 గంటల లోపల మేము పెడతామంటున్నారు. నేను స్పెసిఫిక్‌గా ఎగ్జాంపుల్స్ ఇస్తున్నాను. కనుక్కోండి. చిత్తూరు డిస్ట్రిక్ట్ నూతన కాలువ, కె.వి.పల్లి మండలం గుట్లవయ్య విలేజ్‌లో 25 రోజులైనా ట్రాన్స్‌ఫార్మర్లు ఇన్‌స్టాల్ చేయలేదు. ఇది మా ముఖ్యమంత్రిగారి జిల్లా అయ్యా. ముఖ్యమంత్రిగారిజిల్లాలోనే ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే 25 రోజులైనా పెట్టలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం వున్నది. ఇది సక్రమమైన పద్ధతి కాదు. 48 గంటలు అంటే 48 గంటలలో చేయాలి. లంచాలు ఏ విధంగా వున్నాయంటే కుప్పంలో కూడా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతేట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు రు. 2000 నుంచి రు. 5000లు రైతు దగ్గర తీసుకుని పెడుతున్నారు. ఇది తక్షణమే కట్ చేయవలసిన అవసరం వున్నది.

సా.6 .30

ఇది తక్షణమే కట్‌చేయాల్సిన అవసరం వుంది . ఎక్కువ ట్రాన్సుఫార్మర్స్ పెట్టాల్సిన అవసరం వుంది . పంపుసెట్స్ లోవోల్టేజి వల్ల సంవత్సరానికి రెండుసార్లు కాలిపోతున్నాయి . పంప్‌సెట్స్ కాలిపోతే ప్రభుత్వం అందుకు రైతులకు డబ్బు ఇవ్వాలి . దయచేసి, ప్రభుత్వం ఇన్స్యూరెన్సు స్కీమ్‌ను ఆలోచించాలి . ఇది చాలా బాగుంటుంది . లో వోల్టేజి వల్ల కాలిపోతే డబ్బు ఇచ్చే స్కీము దయచేసి ఆలోచించాలి . పెండింగు బోర్‌వెల్ కనెక్షన్స్ చూస్తే, 3 లక్షల 40 వేలు వున్నాయి . అసెంబ్లిలో ఇంతకు ముందు క్వశ్చన్ వేసినప్పుడు చెప్పడం జరిగింది . చిత్తూరు జిల్లాలో ఎన్ని పంపుసెట్స్ రిజిస్టరు అయిన తరువాత ఎన్ని పెండిగు వున్నాయని అడగడం జరిగింది . 28,69ం పెండింగు

వున్నాయని చెప్పడం జరిగింది. ఎప్పటినుండి పెండింగులో ఉన్నాయని చెప్పాలంటె, చంద్రబాబునాయుడుగారి ఒర్జినల్ కాన్స్టిట్యూయెన్సి అయిన చంద్రగిరిలో 1982 నుంచి అంటె, 18 సంవత్సరాల నుంచి పెండింగులో ఉన్నాయి. ఆరోజు అసెంబ్లీలో నాకు ఇచ్చిన ఆన్సర్‌ను మీకు పంపిస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు – 18 సంవత్సరాలు చెప్పినప్పుడు – మధ్యలో మీ ప్రభుత్వం కూడా వుంది. మీరు కూడా బాధ్యులు – మీరుకూడా ఎంఎల్ఏగా వున్నారు. ముగ్గురు ముఖ్యమంత్రులు మీరు చేశారు. ఆ టైమ్‌లో ఎందుకు కాలేదు. ఏమి రిప్లియి చెపుతారు మీరు .....

శ్రీఎన్. కిరణ్ కుమార్ రెడ్డి;– మేము ప్రతిసంవత్సరం లక్ష కనెక్షన్లు ఇచ్చాము. మీరు ఎన్ని ఇచ్చారు. నోటులో, డిమాండులో వుంది. సబ్జెక్టు డీవియేట్ కాకుండా వుండాలి. ఇది అసెంబ్లీ ఆన్సర్. 1982 నుంచి అప్లికేషన్స్ పెట్టుకుంటె, కనెక్షన్లు ఇవ్వలేదు. ఎప్పుడు మీరు ఇస్తారు. ఈ సంవత్సరం అంతా ఇచ్చింది 29,159 కనెక్షన్లు మాత్రమే. నేను ఒక సింపుల్ ఉదాహరణ చెపుతాను – చిత్తూరు జిల్లాలో ఫిబ్రవరి 15న మొన్న మీటింగు పెట్టారు. చిత్తూరు జిల్లాలో టోటల్‌గా 2,750 కనెక్షన్సు ఇచ్చామన్నారు. కాని ఎలక్ట్రిసిటి వారు ఇచ్చిన నోటు ప్రకారం 619 కనెక్షన్లు ఇచ్చారని వుంది. మార్చి 31 నాటికి 2,100 కనెక్షన్లు ఇచ్చామని వ్రాశారు. డబ్బు కలక్టు చేశారు. కరెంటు ఇవ్వకుండా వారికి ఇచ్చామని తప్పుడు స్టేటుమెంటు ఇచ్చారు. డిఆర్‌డిఎ మిటింగులో నేను దీనికి ప్రొటెస్టు చేశాను. కావాలంటె మంత్రిగారిని అడగండి? 29 కనెక్షన్లు కూడా ఇవ్వలేదన్నమాట. ఇది బోగస్ ఫిగర్. ఒక్క జిల్లాలో 2,100 కనెక్షన్లు వారికి ఇవ్వకుండా డబ్బుకట్టుకుని ఇచ్చామని వ్రాస్తే, ఈ పరిస్థితి ఏవిధంగా వుందో దయచేసి ఆలోచించాలి. తప్పుడు ఫిగర్స్/ దయచేసి ఇవ్వవద్దని కోరుచున్నాను. 3 లక్షల 40 వేల కనెక్షన్లు పెండింగులో ఉన్నాయి. ఇవి మీరు 5 సంవత్సరాలలో ఇస్తారో లేక మీ ముఖ్యమంత్రిగారు ప్రోపగండా చేసినట్లు విజన్–2020 వరకు అయినా ఇస్తారా యని అడుగుచున్నాను. ఎప్పుడు ఇస్తారో చెప్పండి? సంవత్సరానికి ఎన్ని ఇస్తారో – ఎప్పుడు క్లియర్ చేస్తారు ఈ బాక్‌లాగ్ – ఇది చెప్పాల్సిన అవసరం వుంది. ఒక పెక్యులియర్ ప్రాబ్లమ్ వుంది. ఈ జిల్లాలో కుంటలు చిన్నవి, వున్నవి నీరు సరిపోదు. రైతులు ఇటు వాటర్ ట్యాంకులకు డబ్బు కడుతున్నాయ మళ్లీ ఇటు ఎలక్ట్రిసిటీకి కడుతున్నారు. ఏదో ఒకటి కట్టేటట్లు చేయండి? వారు రెండు టాక్సులు కడుతున్నారు. ఇది మీరు రెక్టిఫై చేయాలి. ఇంకొకటి నెట్ ఏరియా అండ్ ఇరిగేషన్ – మేజర్ అండ్ మైనర్ ఇరిగేషన్ కిందకు వస్తే మంత్రిగారు ఒకసారి వినాలి. 198౦ నుంచి ఇప్పటివరకు 600 –700 కోట్లు ఖర్చుచేశారు. టోటల్‌గా ఇరిగేషన్ వుందో, 1983 – 84 లో 39 06 లక్షల హెక్టార్సు వుంది. 1983 –84లో మీడియం అండ్ మేజర్ కెనాల్స్ కాకుండా 18 .39 లక్షల హెక్టార్సు వుంది. వెల్స్ కింద 8 37 లక్షల హెక్టార్సు వుంది. ఇప్పుడు పరిస్థితి ఏమిటంటె, 6,700 కోట్లు ఖర్చుపెట్టిన తరువత, లాస్టు ఇయర్ ఫిగర్సు ఇవ్వండి? 45 . 39 లక్షల హెక్టార్సు టోటల్‌గా ఇరిగేటెడ్ అయితి , ఇరిగేషన్ అండర్ కెనాల్స్ 16 .34 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది. 2 లక్షల 5 వేల హెక్టార్సుకు 6,700 కోట్లు ఖర్చు పెట్టిన తరువాత తగ్గింది. మీరు దయచేసి ఆలోచించండి. వెల్ ఇరిగేషన్ కు వస్తే, ఇట్ హాజ్ గాన్ అప్ – 10 లక్షల 65 వేల హెక్టార్సుకు పెరిగింది. ఇది రైతులు తమంతట తాము ఖర్చుచేసి, పెంచుకున్నారు. సుమారు ఒక లక్షరూపాయలు ఖర్చుచేసి స్వంతంగా బోరువేసుకొని డెవలప్‌చేసారు. డెవలప్‌చేసిన ఇరిగేషన్ 2 లక్షల హెక్టార్సుకు తగ్గింది. ఇది ఎకనమిక్ సర్వేలో వుంది. అది మీకు పంపిస్తున్నాను – మినిష్టరుగారు అది మీరు ఇచ్చిన డాక్యుమెంటులో వుంది. 42 పర్సెంటు అండర్ ఇరిగేషన్, అండర్ బోర్‌వెల్స్, వెల్స్, ఇప్పుడు ఇరిగేట్ అవుతున్నది. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పూర్తిగా ఫెల్యూర్ అయ్యే పరిస్థితి వుంది. దీనిమీద జనాబలో 70 శాతం మంది ఎగ్రికల్చరు మీద ఆధారపడి వున్నారు. 75 శాతం ఖరీఫ్‌లో, 35 శా తం రబీలో పంపుసెట్ల ద్వారా ఇరిగేషన్ జరుగుతా వుంది. దయచేసి, దానిపై కాన్‌సెంట్రేషన్ చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వం సబ్సిడి ఇచ్చి,

రేట్లను తగ్గించాలి. రైతులు చాలా బాధపడుతున్నారు. ఇప్పటికే వ్యవసాయం అంటె, ఎంతో భారంగా వుంది. ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, లేబరు కాస్టు అన్ని పెరిగాయి. గిట్టుబాటుధర సరిగా రావడం లేదు. క్లయిమటిక్ కండిషన్స్ లో మార్పు జరుగుతున్నది. నీటి వల్ల ఇబ్బంధి పడుతున్నారు. దానితోబాటు విద్యుచ్ఛక్తి ఛార్జీలు పెంచి చాలా ఇబ్బంధి కలుగచేస్తున్నారు. ఇంకొక ముఖ్యవిషయం -- ఒక్కొక్క జిల్లాల్లో ఇరిగేషన్ ద్వారా గాని, పవర్ ద్వారా గాని, ఒక క్రాప్ ఇరిగేట్ చేస్తే, ఎలక్ట్రిసిటికి దగ్గర దగ్గర మూడునాలుగు టైమ్స్ వాటర్ టాక్సు కంటె ఎక్కువగా వుంది. దీనిని తొలగిస్తే తప్ప ఎగ్రికల్చరు బాగుపడదు. పంపుసెట్ల ద్వారా ఎగ్రికల్చరు పోయిన రెండు సంవత్సరాల కాలంలో రైతులు సూసైడ్ చేసుకున్నారు. క్రాప్ హాలిడే అంటున్నారు. టొబాకో, చి ల్లీస్‌కు అంటున్నారు. ఈ విధంగా ఎలక్ట్రిసిటి ఛార్జెస్ పెంచడం వల్ల టోటల్ ఎగ్రికల్చరు ఏది అయితే పంపుసెట్ల ద్వారా చేయడం జరుగుతుందో దానికి కుడా క్రాప్ హాలిడే ఇచ్చిన దౌర్భాగ్య పరిస్థితికి తెస్తారు. ఈ రాష్ట్రంలో టోటల్‌గా ప్రొడక్షన్ పడిపోయింది. దయచేసి కాన్‌సెంట్రేషన్ చేయాల్సిన అవసరం వుంది.

సా.6.40

ముందు అరచేతిలో వైకుంఠం చూపారు. 'దీపం' అన్నారు. 'ఆదరణ' అన్నారు. ఎలక్షన్స్ కాగానే గ్యాస్ ధర పెంచారు, డీజిల్ ధర పెంచారు. బియ్యం ధర పెంచారు. బస్సు ఛార్జీలు పెంచారు. ఇప్పుడు కరెంటు ఛార్జిలను పెంచారు. కరెంటు ఛార్జీలను ప్రతి సంవత్సరం పెంచుతామని అంటున్నారు. అగ్రికల్చర్‌కు ఎంత పెంచుతారో ఊహించని పరిస్థితి. సూటిగా అడుగుతున్నాను. టెక్నికల్ లాస్ ఏదయితే ఉందో, తెఫ్ట్‌ను కేవలం 18 శాతం ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో చూపిస్తున్నారు. కాంగ్రెస్ టైంలో 18 శాతం ఉన్న ఈ లాసే, ఇప్పుడు 35 శాతం అయింది, 22 శాతం టెక్నికల్ లాసెస్, కమర్షియల్ లాసెస్ 13 శాతం, 5 శాతం డిఫెక్టివ్ లాస్.

ఛైర్మన్ః ముగించండి.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి(నిర్మల్)ః 18 శాతం లాస్ ఉంది, అది 35 శాతం అయింది. అగ్రికల్చర్‌కు వాడుతున్నాము, ఇప్పుడు దీనిని టెక్నికల్ లాస్‌గా చూపిస్తున్నాము అని స్టేట్‌మెంట్‌లో ఉంది. రు. 80 కోట్లు ప్రతి సంవత్సరమూ కాంగ్రెస్ టైంలో ప్రాఫిట్ వచ్చేది. ఇప్పుడు రు. 3641 కోట్ల నష్టం అంటే ఎట్లా వచ్చింది? మంత్రిగారు గమనించాలి. హెచ్.టి., ఎల్.టి., లైన్ రేషియో 1ః3 రాష్ట్రంలో ఉంది. 1ః1 ఉండాలని స్టేట్‌మెంట్‌లో ఇచ్చారు. ఇది ఎవరి తప్పు? వినియోగదారులదా? ప్రభుత్వం చేసే తప్పులకు రేట్లు పెంచడం భావ్యం కాదు. ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ క్రింద వేలాది కోట్లు ఖర్చు చేస్తున్నారు. కానీ 1 శాతం కూడా ఇంప్రూవ్‌మెంట్ కాలేదు. ఇంకా రు. 6 వేల కోట్లో, రు. 8 వేల కోట్లో ఖర్చు చేసినా, లాసెస్ తగ్గిస్తారనే నమ్మకం ఉందా? దీనిని ఆలోచించవలసిన అవసరం ఉంది. మంత్రిగారు 'హిందు' పేపర్, 27వ తేదీది చదవాలి. దీనిని మీ ద్వారా మంత్రిగారికి పంపుతున్నాను.

(పేపర్‌ను గౌ. అధ్యక్షుల వారికి పంపడం జరిగింది.)

కె.పి. రావుగారు బాగా ఇచ్చారు. ఏ విధంగా ఛార్జీలను పెంచకుండా , కంట్రోల్ చెయ్యవచ్చనేది చక్కగా వ్రాశారు. దీనిలో ఉంది. ఎన్.టి.పి.సి మరియు అదర్ సోర్సెస్ వద్ద పవర్ కొంటున్నారు. దానికి రు. 1000 కోట్లు అదనంగా ప్రభుత్వం భరిస్తోంది. అది సెంట్రల్ ఎలక్ట్రిసిటీ కమిషన్ కూడా గమనించి, ఎన్.టి.పి.సి వారు తక్కువ చెయ్యాలని నోటిఫై చేస్తే, తగ్గుతుందట. ముఖ్యమంత్రిగారికి కేంద్రంలో ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది కనుక వారు ఢిల్లీలో అక్కడి వారితో ఆలోచించాలని కోరుతున్నాను. 'కాగ్' రిపోర్టు గురించి చెప్పాలంటే, ప్రాజెక్ట్ ఓవర్ కాస్ట్ ప్రభుత్వం డిలే చేసినందు వల్ల రు 1034 కోట్లు నష్టం వచ్చింది. పనికిరాని బొగ్గుకు, ప్రొటెస్ట్ చెయ్యకుండా, ఒక్క ఇన్‌స్టెంట్‌లో డబ్బు ఇచ్చారట. కాగ్ రిపోర్టులో ఉంది. ఇంత వృధా చేసి, ప్రాజెక్ట్ ఓవర్ కాస్ట్ చేసే హక్కు, ఛార్జీలను పెంచే హక్కు ఉందా? ముఖ్యమంత్రిగారు ప్రతిరోజూ పవర్ పొజిషన్‌ను మానిటర్ చేస్తున్నట్లు చెబుతారు.

ఆ రకంగా మానిటర్ చేస్తుంటే ఎందుకు ఈ రకంగా లాస్ వచ్చిందో ఆలోచించాలి. I would like to refer the CAG Report for a while. They have stated three reasons for the losses. Novation of agreements, avoidable commissions and losses due to low Plant Load Factor. Interestingly it has to be stated here that the Chief Minister is monitoring the power subject every day. In the Power Demand the Minister for Energy, Coal and Boilers has stated like this: 'I seek your full cooperation in eradicating the evils of pilferage and malpractice of energy from the State to earn the distinction of being a model State in the power front and to extend better services to the people of the State.' మంత్రిగారు డిమాండ్స్‌లో ఇచ్చారు. వారికి నిజంగా నమ్మకం ఉందా? This is like operation successful but patient died. ఎలక్ట్రిసిటీ బోర్డును నాశనం చేస్తున్నారు. రైతులను నాశనం చేస్తున్నారు. ఇప్పటికయినా మేలుకోకపోతే రాష్ట్రం అధోగతికి పోతుంది.

(అంతరాయం)

అధ్యక్షా, వారు ఇచ్చిన నోట్‌లో వివరాల మీదనే మాట్లాడుతున్నాను. క్రొత్తగా నేనేమీ చెప్పడం లేదు.

ఛైర్మన్: కూర్చోండి. పాపారావుగారూ మాట్లాడండి.

శ్రీ ఆర్. పాపారావు: అధ్యక్షా, శ్రీరాంసాగర్ వరద కాలువ గత 10 సంవత్సరాల నుంచీ ఎన్నికలు వచ్చినప్పుడల్లా కాలువకు మంజూరు లభించిందని, రు. 859 కోట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అయిందని ఒక వైపున ప్రభుత్వం చెబుతూ వస్తున్నది. ఆ కాలువ క్రింద నష్టపోయే భూములు కానీ రిజర్వాయర్ క్రింద మునిగిపోయే గ్రామాలు కానీ – 9 గ్రామాలు నా నియోజక వర్గానికి సంబంధించినవి. ఈ ముంపు గ్రామాల ప్రజలకు కంటి మీద నిద్ర లేకుండా సంవత్సరంలో 360 రోజులు కూడా ఎంతో బాధపడుతున్నారు. ఈ మానేరు రిజర్వాయరు ముంపుకి గురి అయ్యే ప్రజలందరికీ సంబంధించిన భూములు దాదాపు 20 వేల ఎకరాలు ఉన్నాయి. ఫస్ట్ ఫేజ్‌లో దీని ద్వారా ఇరిగేట్ అయ్యేది కేవలం 68 వేల ఎకరాలు మాత్రమే. ఇక్కడ 20 వేల ఎకరాల సారవంతమైన భూములు ఉన్నాయి. ఇటువంటి భూములకు బదులు, 68 వేల ఎకరాలకు పనికిరాని భూములకు ఈ ప్రాజెక్టు ద్వారా నీరు ఇవ్వడం వల్ల, ఈ 9 గ్రామాల ప్రజలు ఆందోళనకు గురి అయి, గత సంవత్సరంలో రిలే నిరాహార దీక్షలు కరీంనగర్‌లో చెయ్యడం జరిగింది. కలెక్టర్‌కు కూడా విజ్ఞాపన పత్రం ఇచ్చారు. అక్కడ కలెక్టరేట్‌లో మీటింగ్ పెట్టినప్పుడు ప్రిన్సిపల్ సెక్రెటరీగారు వచ్చారు. ఈ ప్రాజెక్టు యొక్క ఫీజిబిలిటీ కాస్ట్ కూడా లాభసాటిగా లేదు. ఈ విధంగా 9 గ్రామాలు సీర్లవంచ, రుద్రవరం, చింతలటాన, ముదురుపాక, వరదవెల్లి, శంకర్‌పల్లి, అనుపురం, శంకపల్లి, షాబాన్‌పల్లి వంటి గ్రామాలు ముంపుకు గురి అవుతాయి. ఈ 9 గ్రామాలకు చెందిన ఆడపిల్లలకు సంబంధాలు రావడం లేదు. మరొక విషయం, ప్రభుత్వం వద్ద డబ్బు లేదు. 'మింగబోతే మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె' అన్నట్లు ఉంది. ఈ బడ్జెటులో కేవలం రు. 15 కోట్లు మాత్రమే పెట్టారు. దాదాపు రు. 3000 కోట్లు అవసరం అయ్యే ప్రాజెక్టుకు ఈ రకంగా రు. 15 కోట్ల చొప్పున పెడుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారు. దీనికి లిఫ్ట్ ఇర్రిగేషన్ ద్వారా 2 లక్షల 20 వేల ఎకరాలలో 68 ఎకరాలు గ్రావిటీ ఫ్లో, మిగతాది లిఫ్ట్ ఇరిగేషన్. 1000 హెచ్.పి మోటార్లు సుమారు అరడజను ఈ ప్రాజెక్టుకు కావాలి. అప్పుడే 2 లక్షల 20 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలనే ఉద్దేశం నెరవేరుతుంది. కానీ నిపుణులు చెబుతున్నారు. అది ఫీజిబిలిటీ కాదని. ఈ మోటార్లు నడవవు అని, వీటి బేరింగ్స్‌కు రిపైర్ చెయ్యాలంటే కుదరదని అంటున్నారు. తండ్రికి పుట్టిన ఇద్దరు అన్నదమ్ములే ఒక మోటారును వాడుకోలేని పరిస్థితి ఉంటే, అక్కడి ప్రజలంతా కలసి వీటి రిపైర్స్‌ను చెయ్యలేని పరిస్థితే ఉంటుంది. అది సక్సెస్‌ఫుల్ కాదు.

Ýë.6.50

నిజామాబాదులో కాంపెన్సేషన్ కొరకు రైతులు ఆందోళన చేపట్టినట్లు, అందువల్లనే అది ఆగిపోయినట్లు చెప్పారు. కరీంనగర్ జిల్లాలో, నిజామాబాదు జిల్లాలో, నా కాన్‌స్టిట్యుయెన్సీలో ఆందోళన జరుగుతూ వుంది. భూములు కోల్పోయిన వారే కాకుండా , భూముల మీద ఆధారపడి బ్రతికే సామాన్య వ్యవసాయ కార్మికులు కూడా తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. రోజుకు రు. 50 సంపాదించుకునే రైతు కూలీలు పనిలేక ఆందోళనకు గురౌతున్నారు. వారికి నష్టపరిహారం యివ్వకుండా

కట్టుబట్టలతో బయటకు పంపించే పరిస్థితి వుంది. ఈ ప్రాజెక్టు ఎలైన్‌మెంట్ మార్చాలని మేము కోరాము. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి విద్యాసాగరరావు కూడా ఎన్నికల సందర్భంగా ఎలైన్‌మెంట్ మారుస్తామని హామీ యిచ్చారు. కోరుట్ల దగ్గర పెద్దవాగు , 7 టియంసి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు సంబంధించి రాజకీయ ఒత్తిడివల్ల మొదట వేసిన ఎస్టిమేట్స్‌ను తీసివేశారు. దానితోబాటు మిడిల్ మానేరు కావాలని ఈ ప్రాంత రైతాంగం కోరుతున్నారు. యస్ఆర్‌యస్‌పి బ్యాక్ వాటర్‌ను అక్కడి నుండి లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా నరమాల్ ప్రాజెక్టులోకి లిఫ్ట్ చేస్తే సిరిసిల్ల నియోజకవర్గంతోబాటు , సుద్దాల దేవయ్యగారి నియోజకవర్గం అయిన నేరెళ్లలో కూడా సాగు నీటి సమస్య తీరుతుంది. దాన్ని కూడా ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకోవాలని కోరుతున్నాను. శ్రీరాంసాగర్‌కు నరమాల్‌కు దాదాపు 300 ఫీట్ వ్యత్యాసం వుంది. సీలెవెల్ 1100 ఫీట్ అవుతే , యస్ఆర్‌యస్‌పి 300 ఫీట్ అవుతే, నరమాల్ 14 ఫీట్ లెవెల్‌లో వుంది.దీనికి లిఫ్ట్ ద్వారా తీసుకుపోతే రెండు నియోజకవర్గాలకు, కరీంనగర్‌లోని అప్‌ల్యాండ్ ఏరియాస్‌కు నీరు అందుతుంది. ఎలక్ట్రిసిటీ విషయానికి వస్తే బిపియల్ ప్రాజెక్టుకు 1994లో రామగుండంలో పెట్టడానికి మంజూరు యిచ్చారు. ఇంతవరకు దానిపై రు. 140 కోట్లు ఖర్చు చేశారు. కానీ దానికి క్లియరెన్స్ ఎందుకు యివ్వడం లేదని మీ ద్వారా విద్యుత్ శాఖ మంత్రిని అడుగుతున్నాను. పాపులేషన్‌వైజ్‌గా విద్యుత్ సబ్‌స్టేషన్స్, 220 కెవి సబ్‌స్టేషన్స్ పెంచవలసిన అవసరం వుంది. సిరిసిల్ల, పెద్దూరులో 40 వేల కనెక్షన్స్ యిచ్చారు. అక్కడ 220 కెవి సబ్ స్టేషన్స్ చాలా అవసరమని కోరుతున్నాను. సిరిసిల్ల ఏరియాలో వున్న కోఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ భారతదేశంలోనే పేరుగాంచింది. ఆ సహకార సంస్థలో మేమంతా సభ్యులమై చక్కగా నడుపుతున్నాము. అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే రు. 34 వేలకు కొంటున్నాము. దయచేసి మంత్రిగారు ధ్యానంతో వినాలి. మేము రు. 34 వేలకు కొంటే ఎలక్ట్రిసిటీ బోర్డు వారు రు. 80 వేలకు కొంటున్నారు. దీనివల్ల కాస్ట్ ఎస్కలేషన్ అవుతోంది. ట్రాన్స్‌ఫార్మర్స్, కండక్టర్స్ మొదలైనవి ఎక్కువ ధరకు కొని , ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ పెంచి ప్రజలపై భారం వేయడం ఎంతవరకు సమంజసం అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. తెలంగాణాలోని సాగునీటి ప్రాజెక్టు అయిన యస్ఆర్‌యస్‌పి విషయంలో , రిపెయిర్స్ కోసం వరల్డ్ బ్యాంక్ నుండి వచ్చిన డబ్బు దుర్వినియోగం అవుతోంది. ఎలైన్‌మెంట్ వేసిన నెలకే వర్షం వస్తే కొట్టుకుపోతోంది . ఎంత అవినీతి జరుగుతోందో ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. ఎన్నో యిబ్బందులకు గురియై అప్పులు తెచ్చి కాల్వ ఎలైన్‌మెంట్ కొరకు పెడుతూ వుంటే , అధికారులు, కాంట్రాక్టర్లు దుర్వినియోగపరుస్తున్నారు. అందువల్ల తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(బెల్)

ఎలైన్‌మెంట్ చేసే బదులు ప్రభుత్వం ఫ్యాబ్రికేటెడ్ శ్లాబ్స్ వేస్తే బాగుంటుంది . ఫారిన్ కంట్రీస్‌లో అవే వాడుతున్నారు. ఆరకంగా ఎలైన్‌మెంట్ చేస్తే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను. కాల్వలు త్రవ్వనందున యిప్పటికి పూర్తి స్థాయిలో సేద్యం జరగడం లేదు. 20 సంవత్సరాలు గడిచినా 2900 ఎకరాలకు బదులు 1200 ఎకరాల సేద్యం మాత్రమే జరుగుతోంది. ఈ బడ్జెటులో ఒక్క రూపాయి కూడా దీనికి కేటాయించలేదు. ఎందుకు పెట్టలేదో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ పి. డేవిడ్ రాజు:అధ్యక్షా, రాష్ట్రాభివృద్ధికి గాని, జిల్లా అభివృద్ధికి గాని ప్రధానంగా దోహదపడేటటువంటి యిరిగేషన్ డిమాండ్ మీద మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు ముందుగా తమకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా 1970 సంవత్సరంలో కర్నూలు,గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలను కలిపి ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఏర్పడినప్పుడు వున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రకాశం జిల్లాలోని దుర్భిక్ష ప్రాంతాలకు శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా కృష్ణా జలాలను, అదేమాదిరిగా నాగార్జునసాగర్ కుడి కాల్వను , దర్శి మీదగా కందుకూరు వరకు పొడిగిస్తామని హామీ యివ్వడం జరిగింది. కానీ వారు ఈ విషయంలో పూర్తిగా ఫెయిల్ కావడం జరిగింది. వారియొక్క సుదీర్ఘ పరిపాలనా కాలంలో ప్రకాశం జిల్లాలో వ్యవసాయ రంగాభివృద్ధి గాని, సాగునీటి వ్యవస్థ అభివృద్ధి గాని ఏమాత్రం జరగలేదు. అధ్యక్షా, ప్రకాశం జిల్లా పరిస్థితి ఈ రాష్ట్రంలో చాలా ప్రత్యేకమైన పరిస్థితి. అటు అతివృష్టి వల్ల గాని,

ఇటు అనావృష్టి వల్ల గాని జిల్లా ప్రజానీకం ప్రతి సంవత్సరం బాధలుపడే పరిస్థితి వుంది. ఈ పరిస్థితుల్లో సాగునీటి వ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం గత ప్రభుత్వాలు ఏమాత్రం కృషి చేయలేదు. జిల్లాలో గుండ్లకమ్మ, మునేరు, మూసీ, పాలేరు లాంటి జీవనదుల ద్వారా వేల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతోంది. వీటికి అడ్డుకట్టలు వేసి లిఫ్ట్ యిరిగేషన్ ద్వారా, చెక్ డ్యామ్స్ ద్వారా నీటిని మళ్లించి సాగునీటి వ్యవస్థకు ఉపయోగించే అవకాశం ఉన్నా, ఆ అవకాశాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది. 1983లో యన్. టి. రామారావుగారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత " తెలుగు గ్రామీణ కాంతి పథకం " ద్వారా ప్రకాశం జిల్లాలో సాగునీటి వ్యవస్థను అభివృద్ధి చేయడానికి వున్న అవకాశాలను అన్నింటిని గుర్తించి దాదాపు 95 లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్సును ప్రకాశం జిల్లాలో చేపట్టడం జరిగింది. అంతే కాకుండా ఆనాడు గ్రామీణ కాంతి పథకం ద్వారా చెక్ డ్యామ్స్ , బోర్‌వెల్స్ ఏర్పాటు చేసుకొని యన్. టి. రామారావుగారి హయాంలో కానివ్వండి, గత ఐదు సంవత్సరాలుగా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో కానీయండి 200 లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్సు ప్రకాశం జిల్లాలో పూర్తి చేసుకొని లక్ష ఎకరాల భూమికి పైగా సాగు నీరు అందించడం జరుగుతోంది. ఇంకా 50 వేల ఎకరాలకు సంబంధించి వివిధ స్కీములు ఈ రోజు నిర్మాణంలో వున్నాయి. తమ ద్వారా గౌరవ మంత్రిగారికి మనవి చేసేది ఏమంటే ఈ జిల్లాలో లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్, చెక్ డ్యామ్స్ ఏర్పాటు చేయడానికి ఎన్నో అవకాశాలు వున్నాయి కాబట్టి ఆ అవకాశాలన్నింటిని ఉపయోగించుకొని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అక్కడి రైతాంగానికి లిఫ్ట్ యిరిగేషన్ విషయంలో పూర్తి అవగాహన వుంది. వారు లిఫ్ట్ యిరిగేషన్ కావాలని కోరుతున్నారు. కాబట్టి మంజూరు చేయవలసిందిగా గౌరవమంత్రి గారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. అలాగే నాగార్జునసాగర్ కుడి కాల్వ ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించిన నాలుగు లక్షల ఎకరాల భూములు సాగు అవుతున్నాయి.

రా.7.00

మా జిల్లాకు సంబంధించి 85/3 మైలునుండి మా భూములు సాగునీటి కొరకు ప్రారంభం అవుతాయి. దర్శివరకు, ఒంగోలు బ్రాంచ్ కెనాల్ ప్రారంభం అయ్యే వరకు 36 తూములు వున్నాయి. గతంలో కూడా మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. తూములన్నీ డిజైన్స్‌కు మించిన తూములు, డిజైన్స్‌కుమించిన షట్టర్స్.ప్రభుత్వ అనుమతి లేకుండా ఆయిల్ ఇంజన్లు వున్నాయి. వీటినన్నింటిని తొలగించి ఆయకట్టు చివరి భూములైన సంతనూతలపాడు, ఒంగోలు ఆయకట్టు చివరి భూములకు నీటిని అందించడం కోసం వీటిని రెక్టిఫై చేయవలసిందిగా కోరుతున్నాను. గౌరవ మంత్రిగారు ఈ విషయంలో స్పష్టమైన హామీ యిచ్చి ఆయకట్టు చివరి భూములకు సక్రమంగా నీరు అందించే హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను. అద్దంకి బ్రాంచ్ కెనాల్ ద్వారా బార్డర్ ప్రాంతమైన అద్దంకి, మార్టూరు ప్రాంతాలలోని చివరి భూములకు సక్రమంగా నీరు రావడంలేదు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆయకట్టు చివరి భూములకు నీరు యిప్పించవలసిందిగా నేను తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లాగే జిల్లాలో కొమ్మమూరు కాల్వ ద్వారా ప్రకాశం జిల్లాకు సంబంధించి 50 వేల ఎకరాలకు సాగునీరు అందవలసి వుంది. కొమ్మమూరు కాల్వకు సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం వుంది. ఈ కాల్వ ద్వారా ఆయకట్టు చివరి భూములకు సక్రమంగా నీరు అందడంలేదు. ముఖ్యంగా ఈ కాల్వలన్నీ లోతు చేసి డ్రైనేజ్ వ్యవస్థను పటిష్టం చేయవలసిన అవసరం వుంది. ఎందుకంటే కొద్దిపాటి వర్షాలు పడ్డా కాల్వలన్నీ వోవర్ ఫ్లో అయి పొలాలు మునిగిపోయి పంటలు ప్రమాదంలో పడతాయి.

(బెల్)

ఈ స్ట్రెయిట్ కట్స్, డ్రెయిన్స్ ప్రతిసంవత్సరం లోతు చేసి , కాల్వలను సక్రమంగా మెయిన్‌టెయిన్ చేస్తూ, డ్రైనేజ్ వ్యవస్థను బాగు చేయకుండా వుంటే ఏమీ ఉపయోగం వుండదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా యిన్‌ల్యాండ్ వాటర్

ట్రాన్స్‌పోర్ట్ సిస్టంను అభివృద్ధి చేయడానికి జిల్లాలో వున్న కొమ్మనూరు కాల్వ, బకింగ్‌హాం కాల్వ ఎంతో ఉపయోగంగా వుండేటటువంటి అవకాశం వుంది. విజయవాడ , మద్రాసు నగరాల మధ్య రవాణా వ్యవస్థకు ఈ కాల్వలు ఎంతో ఉపయోగపడే అవకాశం వుంది. ఈరోజు రవాణా వ్యవస్థలో రోడ్డు ద్వారా కానీయండి, రైలు ద్వారా కానీయండి ఎక్కువ కాస్ట్ అవుతోంది. జలరవాణా చౌకగా వుండే అవకాశం వుంది. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి కొమ్మనూరు కాల్వ, బకింగ్‌హాం కాల్వలను బాగా లోతు చేయించి , కట్టలను పటిష్టం చేయాలని,రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

చైర్మన్: త్వరగా ముగించండి.

శ్రీ పి. డేవిడ్‌రాజు: అధ్యక్షా, ఐదు నిముషాల్లో ముగిస్తాను. ఈరోజు ప్రకాశం జిల్లాలో మార్కాపూర్ డివిజన్, కందుకూరు డివిజన్‌కు సంబంధించి మెట్టప్రాంతాలను సశ్యశ్యామలం చేయడానికి దాదాపు 30 సంవత్సరాల నుండి మా జిల్లా ప్రజలందరు వెలిగొండ ప్రాజెక్టు కావాలని కోరుతున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేసిన సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ ప్రాజెక్టు చేయడం జరిగింది. వెలిగొండ ప్రాజెక్టు, శుంకేశుల, కొట్టిపడియ గ్యాప్స్ ఫిల్ అప్ చేయడానికి రు. 137 కోట్లు మంజూరు చేయడం జరిగింది. గౌరవ మంత్రిగారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. రు. 137 కోట్లు వెచ్చించి శుంకేశుల, కొట్టిపడియ గ్యాప్స్ పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

చైర్మన్: ఇక కూర్చోండి .

శ్రీ పి. డేవిడ్ రాజు:అధ్యక్షా,

చైర్మన్: మీకు మైకు లేదు, మీరు కూర్చోండి .

శ్రీ పి. డేవిడ్ రాజు: అధ్యక్షా, ఒక్క నిముషం . సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాల ఆయకట్టు చివరి భూములకు నీరు అందించడానికి, ఆ ప్రాంతంలో సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయడానికి తారకరామ తీర్థసాగరం కావాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. గతంలో తుమ్మల నాగేశ్వరరావు గారు అక్కడకు వచ్చినప్పుడు ఆ ప్రాంత విషయం పరిశీలించారు. కాబట్టి వెంటనే ఆ జలాశయం మంజూరు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. కొండపి, కనిగిరి ప్రాంతాలకు సంబంధించి ......

( మైకు తొలగించడం జరిగింది )

శ్రీ వై.జి. శివరామ రెడ్డి:అధ్యక్షా, గత కొంత కాలంగా ఈ ప్రభుత్వం యిరిగేషన్ ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహించడం జరుగుతోంది. మనం విపరీతంగా వ్యవసాయంలో వెనుకబడిన మాట వాస్తవం . గత 13 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం చేసిన శంఖుస్థాపనలు శంఖుస్థాపనలుగా నే మిగిలిపోతున్నాయి. ఏ ఒక్క ప్రాజెక్టును ఇంతవరకు పూర్తి చేయని వాస్తవం మనం గ్రహించవలసిన అవసరం ఎంతయినా వుంది. ఈరోజు మేజర్ ప్రాజెక్టులను కొత్తగా చేపట్టడానికి మన రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బు లేని విషయం మనందరికి తెలుసు. ముఖ్యంగా మన రాష్ట్ర ప్రభుత్వం మైనర్ యిరిగేషన్ పైన కాన్‌సెంట్రేషన్ చేసి ఆ వింగ్‌ను సపరేట్‌గా ఏర్పరిచి కేబినెట్ ర్యాంక్ మంత్రిని యివ్వాలని కోరుతున్నాను. ఆ రకంగా చేస్తే గాని మైనర్ యిరిగేషన్ డెవలప్ కాదు. మైనర్ యిరిగేషన్ కొరకు కేటాయించిన డబ్బును డైవర్ట్ చేసి ఆ శాఖకు కొద్దిగా కూడా ఖర్చు చేయని మాట వాస్తవం అనేది

మనందరికీ తెలుసు. మైనర్ యిరిగేషన్ పైన గతంలో శ్రద్ధ చూపించకపోవడం వల్ల చెరువులకు గండ్లు పడడం జరిగింది. చెరువులకు పూడికలు తీయించే పరిస్థితి, రిపెయిర్స్ చేయించే పరిస్థితులు సంవత్సరాల తరబడి లేకపోవడం దురదృష్టకరమైన పరిణామమని సభాముఖంగా తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఈరోజు ఆర్ఐసి, ఐటిసిలు కొద్దో గొప్పో రైతులకు సేవ చేసే పరిస్థితిలో వుంటే వాటిని పూర్తిగా నిర్వీర్యం చేసి అసలు ఆ సంస్థలు వున్నాయా, లేదా అనే పరిస్థితికి దిగజార్చడం చూస్తుంటే రైతులపై ఈ ప్రభుత్వానికి వున్న శ్రద్ధ ఏపాటిదో తెలుస్తోంది. ఈరోజు మేజర్ యిరిగేషన్ కొరకు మనం ఎంత ప్రయత్నం చేసినా కేంద్రం అనుమతి యివ్వలేదనో, మరేదో సాకులు చెబుతున్నారు. కానీ పెట్టుబడి పెట్టే స్థోమత మనకు లేకపోవడం వల్ల వాటిని యించ్ కూడా కదల్చలేకపోతున్నాము. మైనర్ యిరిగేషన్‌పై శ్రద్ధ వహించి తగు డబ్బు కేటాయించినట్లయితే మనం రైతులకు, రైతు కూలీలకు మేలు చేసిన వారము అవుతాము. రాష్ట్ర ప్రజలకు మంచి చేసిన వారము అవుతామనే విషయం గుర్తుంచుకోవలసిన అవసరం వుంది.

రా. 7-10

గతంలో కె.సి. కెనాల్ మోడరనైజేషన్ కోసం ఒ.ఇ.సి.ఎఫ్. ఫండ్ రు. 500 కోట్లు విజయభాస్కరరెడ్డిగారు మంజూరు చేస్తే సైట్ కాంట్రిబ్యూషన్స్ 20 శాతం కూడా ఖర్చు పెట్టలేక మేము చేసిన పనులు కూడా చూపించబడ్డాయి. ఈ ప్రభుత్వ చేసిన వాస్తవాన్ని తెలియజేస్తున్నాను. అలాగే తెలుగుగంగ ప్రాజెక్టు నుంచి చెన్నైకి నీరు ఇవ్వడానికి శ్రద్ధ చూపిస్తున్నారే కానీ ,దాని గుండా ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న రైతులకు కొద్దో, గొప్పో మంచి చేస్తామనే దృష్టి కూడా ప్రభుత్వానికి లేకపోవడం చాలా దురదృష్టకరం. అలాగే హంద్రీ – నీవా ప్రాజెక్టు శంకు స్థాపనకు చేసిన ఖర్చు కూడా ఆ కెనాల్‌పై పెట్టకపోవడం చాలా దురదృష్టకరం. మూడు జిల్లాలకు ఉపయోగపడే ఈ హంద్రీ – నీవా ప్రాజెక్టు తప్పకుండా అమలుపరిచేలా చేసి మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు వాటి ద్వారా నీరు నింపి లక్షలాది ఎకరాలు సాగు చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నది. ఈ రోజు పూర్తి ఎడారి కాబోతున్న అనంతపురం జిల్లాను డెవలప్ చేయవలసిన అవసరం వున్నది. ముఖ్యంగా ఈ సమాంతర కాల్వల విషయంలో ఎలాగైనా కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి మమ్ములను కొద్దో, గొప్పో కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వున్నదని మంత్రిగారికి ఫైనల్‌గా గుర్తు చేస్తున్నాను. అలాగే ఈ 13 సంవత్సరాల కాలంలో ఆత్మ పరిశోధన చేసుకోవలసిన అవసరం కూడా ఈ ప్రభుత్వానికి వున్నది. ఇరిగేషన్‌లో గత ప్రభుత్వాన్ని పోల్చుకుంటే ఇప్పుడు అధికారంలో వున్న ప్రభుత్వం ఎంత డెవలప్ చేయగలిగింది, అలాగే అనంతపురం జిల్లాలో ఎన్ని ఎకరాలు సాగు చేసి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కృషి చేసిన దానిలోకూడా ప్రభుత్వం వైఫల్యం చెందడం మరొకసారి గుర్తు చేస్తూ ఇప్పటినుంచైనా తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు(తుంగతుర్తి):– అధ్యక్షా, నా నియోజక వర్గ ంలో శ్రీరాంసాగర్ రెండవ దశకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు 1996వ సంవత్సరంలో శంకు స్థాపన చేయడం జరిగింది. 96 కోట్ల రూపాయలతో 284 కిలోమీటర్లు వర్ధన్నపేట నుంచి మూసీ వరకు ఈ కాలువ నిర్మాణం చేసినట్లయితే ఖమ్మ, వరంగల్, నల్గొండ, ఇలా 40 మండలాల్లో 4,40,000 ఎకరాలు సేద్యం అయ్యే పరిస్థితి వున్నది. ఇప్పటి వరకు ప్రభుత్వం దీనికి కొంత వరకు నిధులు కేటాయించడం జరిగింది. అదే మాదిరిగా 12 వందల 60 కోట్ల రూపాయల ఖర్చుతో ఎస్.ఎల్.బి.సి.కి మాధవరెడ్డిగారి పేరు పెట్టడం జరిగింది. ఇప్పటికి దాదాపు 4 వందల కోట్లదాకా ఖర్చు పెట్టాము. దాని క్రింద 270 లక్షల ఎకరాలు మాత్రమే సేద్యం అవుతుంది. శ్రీరాంసాగర్ రెండవ దశకు 9 వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే 4 లక్షల 40 వేల ఎకరాలు సేద్యం అవుతుంది. నా నియోజక వర్గం మొత్తం కూడా ఇప్పటికి కనీసం త్రాగునీరు లేని పరిస్థితి వున్నది. అదే గాకుండా అటు సూర్యాపేట, రామన్నపేట, నక్రెకల్, చెన్నూరు, వర్ధన్నపేట, ఖమ్మం మండలాల్లోని రైతాంగం ఈ రోజు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగారి మీద, ఇరిగేషన్ మంత్రిగారి మీద మాకు నమ్మకం వున్నది. దీనిని మేజర్ ఇరిగేషన్ మంత్రిగారి దృష్టికి తీసుకువెడుతున్నాను. ఈ 5 సంవత్సరాల కాలంలో ఎక్కువ నిధులు కేటాయించినందువలన అన్ని ప్రాజెక్టులకు క్లియరెన్స్‌లు రావడం జరిగింది. మెయిన్ కెనాల్ నుంచి 63 కిలోమీటర్లు కాలువ త్రవ్వినట్లయితే మూసీకి నీరు వచ్చి 4,40,000 ఎకరాలు

సేద్యం అయ్యే పరిస్థితి వున్నది. స్వాతంత్రం వచ్చి 53 సంవత్సరాలైన తరువాత కూడా ఎక్కువ కాలం పరిపాలించిన ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వలన 40 మండలాల్లో కనీసం త్రాగు నీరు దొరకని పరిస్థితి వున్నది. ఈ రోజు తెలుగుదేశ ప్రభుత్వం ఇరిగేషన్‌కు బడ్జెట్‌లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగింది. అటు బాండ్స్ ద్వారా కానీ, కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా కానీ ఈ ప్రాజెక్టును త్వరితగతిన చేయడానికి ఎక్కువ నిధులు కేటాయించి నా నియోజక వర్గ ప్రజలతో బాటు ఈ మూడు జిల్లాలలోని 40 మండలాల ప్రజలను, రైతాంగాన్ని ఆదుకొని మంచి నీటి సౌకర్యాన్ని కలుగజేయాలని కోరుతున్నాను. ఉదాహరణకు మూసీ నది నుంచి సూర్యాపేట ప్రజలకు నీరు అందిస్తున్నాము. అది కలుషితం కావడం వలన ఈ రోజు అతిసార వ్యాధే గాకుండా దీర్ఘకాలిక వ్యాధులకు కూడా గురి అవుతున్నారు. అటు ఎస్.ఎల్.బి.సి. ఫీడింగ్, ఇటు శ్రీరాంసాగర్ రెండవ దశ ఫీడింగ్ మూసీ వరకు వున్నది. దీనికి తక్షణమే ఎక్కువ నిధులు కేటాయించి ప్రారంభించాలని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎ. బాబూరావు(వుయ్యూరు):- అధ్యక్షా, ఈ రోజు విద్యుచ్ఛక్తి అనేది అన్నిటికంటే ముఖ్యం. విదుచ్ఛక్తి ప్రతి ఒక్క కుటుంబానికి, వ్యక్తికి కూడా రోజువారీ జీవనంలో ఒక భాగం అయిన పరిస్థితిని మనం చూస్తున్నాము. దాదాపుగా 1 కోటీ 30 లక్షల కనెక్షన్స్ వున్నాయంటే దీని ఇంపార్టెన్స్ మనకు తెలియనిది కాదు. ఈ రోజు రాష్ట్ర అభివృద్ధికి, వ్యవసాయానికి, ఇండస్ట్రీస్‌కు, గృహ అవసరాలకు విద్యుత్ వాడుతున్నారు. అంతేగాకుండా ఈ రోజు రాష్ట్ర అభివృద్ధికి పర్ క్యాపిటా ఎనర్జీ ఎంత ఏర్పాటు చేస్తున్నామనేది కూడా మనం కొలమానంగా తీసుకునే పరిస్థితి వున్నది. విదుచ్ఛక్తి విషయంలో ముఖ్యంగా గడచిన 5 సంవత్సరాలతో పోల్చుకుంటే ఈ 5 సంవత్సరాలలో డిపార్ట్‌మెంట్ చాలా విజయవంతంగా పని చేసిందని చెప్పాలి. ఎందుకంటే దాదాపుగా వ్యవసాయ అవసరాలను గుర్తించి ఎప్పటికప్పుడే ఎంత డబ్బు ఖర్చు అయినా కుడా ఒక్క ఎకరం పంట కూడా నష్టపోకుండా రైంతాంగాన్ని కాపాడడమే గాకుండా మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ కూడా డెవలప్ చేయడం కోసం అవసరమైన విదుచ్ఛక్తిని మనం తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. అలా కొంత వరకు మనం విజయవంతం అయ్యాము. ఈ అయిదు సంవత్సరాలు విజయవంతం అయ్యామంటే పూర్తిగా విద్యుత్తు కావలసినంత సాధించామని నేను చెప్పదలచుకోలేదు. కానీ రైతాంగం నష్టపోకుండా, ఎక్కువగా ఎవ్వరు ఇబ్బంది పడకుండా, పట్టణ ప్రాంతాలలో ఎక్కువ సమయం విద్యుత్తు ఇస్తూ, అలాగే అన్ని రంగాలలో కూడా కనీస అవసరాలను తీర్చగలిగామని చెబుతున్నాను. ముఖ్యంగా మనం ఇంకా చేయవలసినది ఎంతో వున్నది. అంతే గాకుండా గత మూడు, నాలుగు సంవత్సరాల నుంచీ ఈ డిపార్ట్‌మెంట్‌ను పునరుజ్జీవింప చేయడానికి, అభివృద్ధిలోకి తీసుకురావడానికి భవిష్యత్తులో గ్యారెంటీగా మంచి క్వాలిటీ వుండే సప్లయ్ అందివ్వడానికి మన ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. వచ్చే ఆరు, ఏడు సంవత్సరాలలో మనకు అవసరమైన మేరకు, అవసరమైన విధానాలకు మంచి నాలెడ్జ్‌తో లైన్‌లాసెస్ తగ్గించుకుని సప్లయ్‌ని పొందగలమని ఒక హామీ ప్లాన్‌లో మనకు కనబడుతున్నది. అందుకోసం నేను విద్యుత్ డిమాండ్‌ను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. ముఖ్యంగా ఈ రోజు జనరేషన్ విషయంలో మనం తీసుకున్న క్రొత్త స్కీమ్స్ కానీ, ఆన్ గోయింగ్ స్కీమ్స్ కానీ, ఉదాహరణకు సింహాచలం ప్రాజెక్టు కానీ, ఆర్.టి.పి.పి. కానీ, సింగూరు ప్రాజెక్టు కానీ, బలిమెల ప్రాజెక్టు కానీ, ఇలా ఇంకా క్రొత్తగా మనకు అమలులో వచ్చే ప్రాజెక్టులయ విజయవాడ స్టేజ్ ఫోర్ అలాగే ఎన్.టి.పి.సి., కె.టి.పి.సి. లను రినోవేట్ చేయడం ఇలాంటి స్కీమ్స్ వలన వచ్చే కాలంలో అవసరమైన జనరేషన్ కూడా మనకు వస్తుందని ఆశ కలుగుతున్నది. అంతేగాకుండా మన జనరేషన్ స్టేషన్స్ యొక్క పెర్‌ఫార్మెన్స్ చూసినప్పుడు చాలా చక్కటి ఫెర్‌ఫార్మెన్స్, దేశంలోని అత్యుత్తమమైన జనరేషన్ స్టేషన్‌గా మనవి పేరు పొందాయి. వి.టి.పి.ఎస్. పెట్టిన దగ్గర నుంచి కూడా అవార్డ్స్ పొందుతూ వున్నది. అలాగే కె.టి.పి.సి.లో క్రొత్తగా పెట్టిన 500 మెగావాట్స్ స్టేషన్ కూడా 100.3 శాతం సేల్స్ అచ్చీవ్ అయి అవార్డ్ అందుకోవడం చాలా సంతోషమైన విషయం.అందుకోసం వాటి నిర్మాణం చేసిన ఇంజనీర్‌లను, వాటిని ఆపరేట్ చేసిన సిబ్బందిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. డిస్ట్రిబ్యూషన్ విషయానికి వస్తే కాంగ్రెస్ వారు ఈ డిస్ట్రిబ్యూషన్ ఇబ్బందికరం అంటున్నారు.

రా.7.20

అనేక రకాలైన విమర్శలున్నాయి. కొన్నింటినైనా ఎన్‌లైటెన్ చేసుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి కొంచెం టైమివ్వాలి అధ్యక్షా. ముఖ్యంగా డిస్ట్రిబ్యూషన్‌ను, జనరేషనును చెరి సమానంగా పెట్టుబడులు పెట్టి చెయ్యాలన్నది ప్రభుత్వ నోషన్. అయితే, పూర్వపు గవర్నమెంట్సును విమర్శించడం కాదు. ఒక ప్రభుత్వం పరిస్థితులను బట్టి జనరేషనుకు ఇంపార్టెన్సు ఇస్తే, ట్రాన్స్‌మిషనుకు డిస్ట్రిబ్యూషనుకు ఇంపార్టెన్సు తగ్గిపోబట్టి ఈరోజు డిస్ట్రిబ్యూషను ట్రాన్స్‌మిషన్‌లో లాసెస్ గాని, ఇబ్బందులు గాని కలుగుతున్నాయి. వాటిని ఈ 4 సంవత్సరాలలో చాలా వరకు సరిచేశాం. 400 కెవి లైన్సు, సబ్ స్టేషన్సు కట్టించాము. 220 కెవి లైన్సు, సబ్ స్టేషన్సు నిర్మించాం . ఈ నాలుగైదు సంవత్సరాలలో 80, 90 కి పైగా సబ్‌స్టేషన్సు నిర్మించాం 95 వేల డిస్ట్రిబ్యూషను ట్రాన్స్‌ఫార్మర్సును ఎనౌన్సు చేశాము. ఇవన్నీ డిస్ట్రిబ్యూషనును ఇంక్రీజ్ చేయడానికి చేశాం . డిస్ట్రిబ్యూషను విషయంలో కన్స్యూమరుకి ఇచ్చే ప్రతి చోట లోపభూయిష్టంగా ఉన్నాయి. డిస్ట్రిబ్యూషను ట్రాన్స్‌ఫార్మర్సు దగ్గర సర్వీసు చేయడానికి లైన్‌మెన్ లేక డిస్ట్రిబ్యూషను ట్రాన్స్‌ఫార్మర్సు ఫ్యూజులు రైతులు వేసుకుంటున్నారు. హెచ్‌జి ఫ్యూజులు వేసుకుంటున్నారు. దీనికి ఒక గేజ్ ఉండదు. డిస్ట్రిబ్యూషను ట్రాన్స్‌ఫార్మర్సు ఫెయిల్ అవుతున్నాయని ఒక విమర్శ. దానికి కారణాలు ఏమిటి? కేవలం ఓవర్‌లోడింగ్ కాదు. డిస్ట్రిబ్యూషను ట్రాన్స్‌ఫార్మర్సు ఫెయిల్ కావడానికి సరైన మెయిన్‌టెనెన్సు లేక, స్ట్రక్చరు లేక, లైట్నింగ్ ఎరక్షన్సు లేక ఫెయిలవుతున్నాయి. డిస్ట్రిబ్యూషను ట్రాన్స్‌ఫార్మర్సు నుంచి ఇహెచ్‌టి లైన్సు వరకూ కూడా ప్రోపర్‌గా ప్లాను చేయాలి. తగిన స్టాఫ్‌ను ఎపాయింట్ చేయాలి. డిస్ట్రిబ్యూషను ఎక్విప్‌మెంటును స్టాఫ్ హేండిల్ చేయాలి గాని బయటివాళ్లు కాదు. దీనికి తగిన చర్యలు తీసుకోవాలి.

ముఖ్యంగా లాసెస్ తగ్గితే రేట్సు తగ్గుతాయంటారు. అది కరక్టే. లాసెస్ తగ్గించాలంటే ఇంప్రూవ్ చేసి, పెట్టుబడులు పెట్టాలి. దీనికోసం విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చాము. రిఫారమ్సు ప్రకారమే టారిఫ్ కమిషను రేట్సు పెంచింది. ఏదైనా ఒక సంస్థ పటిష్టంగా ఉండాలంటే నష్టాలు లేకుండా ఉండాలి. అందుకోసమే టారిఫ్ కమిషను వేసింది. ప్రజల మీద వేసిన భారం కాకుండా ప్రభుత్వం రూ.1626 కోట్లు సబ్సిడీగా ఈరోజు ఇస్తోంది. రేట్లు తగ్గించాలని ఆందోళన చేసే నాయకులను ఒకటే అడుగుతున్నాను. ఓ.కే రేట్సు తగ్గిస్తే అందరికీ సంతోషమే. నాకు సంతోషమే. బిల్లు తక్కువ వస్తుంది. కాని రూ.1626 కోట్లకి మించి, ఎంత టారిఫ్ తగ్గిస్తే అంత ప్రభుత్వం భరించాలి. ఆ డబ్బు ఎక్కడ నుండి వస్తుంది? మన రాష్ట్ర బడ్జెటు లోనుంచి పేద వర్గాలకు, ఇతర వర్గాలకు ఖర్చు చేయాల్సింది తగ్గించాల్సివస్తుంది. అందుకని ఆందోళన చేసే నాయకులను ఒకటి కోరుతున్నాను. ఆలోచించండి. టారిఫ్ తగ్గిస్తే, ఇతర రంగాలలో ఉన్న పేదలు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారు, కనీస కరెంటు వాడని వారు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తుంది. అందువల్ల ప్రభుత్వం మీద బాధ్యత ఉంది. ఈ అన్ని రంగాలను, అన్ని వర్గాల వారినీ సమానంగా చూడాలి. బడుగు వర్గాలు, పేద వర్గాల వారికి కావలసిన అవసరాలు తీర్చడం కోసం ఖర్చు చేసి న్యాయం చేయాలి. అందుకోసం ప్రభుత్వం రూ.1626 కోట్లు ఇచ్చింది. చాలా న్యాయంగా ఇచ్చిందని నేను భావిస్తున్నాను. అదే మాదిరిగా దీని విషయంలో ప్రజల ఒపీనియన్ తీసుకుందామని, పోలింగుకు వెడదామని అంటున్నారు. రేట్లు పెంచుతామని అంటే ఎవరు పెంచమంటారు? ఈవేళ భూమిశిస్తు పెంచాలన్నా, రైల్వే ఛార్జీలు పెంచాలన్నా, బస్సు ఛార్జీలు పెంచాలన్నా ప్రజలు వద్దనే అంటారు తప్ప పెంచడానికి ఒప్పుకోరు. వారిని ఒకటే అడగాలి. మీకు ఎలక్ట్రిసిటీ కనెక్షన్సు కావాలా అక్కర్లేదా అని. రేట్లు పెంచాక ప్రభుత్వం అనాధరైజుడు కనెక్షన్సు వారిని అప్లయి చేసుకోమంటే 20 లక్షల మంది కావాలని అప్లయి చేశారు. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు, ప్రజలు దీని అవసరం ఎంతగా కోరుకుంటున్నారనేది. రేట్లు పెరిగినప్పటికీ 20 లక్షల మంది కావాలన్నారంటే దీనినే ఒపీనియన్ పోల్‌గా భావించాలి.

ఇంకొక విషయం . రేట్సు తగ్గాలంటే లైను లాసెస్ తగ్గాలి. ఈరోజు వరల్డుబ్యాంకు లోన్సు వల్ల అనుకున్న అభివృద్ధి సాధిస్తే, లాసెస్ తగ్గుతాయి. తెఫ్ట్ తగ్గుతుంది అప్పుడు రేట్సు తగ్గడానికి అవకాశం ఉంటుంది. అదే మాదిరిగా క్రాస్ సబ్సిడీ కూడా ముఖ్యం . ఈరోజు కంటిన్యువస్‌గా పవర్ సప్లయి చేయలేకపోవడం వల్ల ఇండస్ట్రీస్ క్యాప్టివ్ జనరేషనుకు వెడుతున్నారు.

అంటే ఇండస్ట్రీస్‌కు మన డిపార్టుమెంటు సప్లయి చేయగలిగితే క్యాప్టివ్ జనరేషనులో క్రాస్ సబ్సిడీ పెరుగుతుంది. దానికోసం కృషి చేయాలి. కంటిన్యువస్ సప్లయి ఇవ్వడం కోసం కృషి చేయాలి.

తక్కువ టైము ఇవ్వడం వల్ల ఇంతకంటే ఎక్కువ చెప్పలేకపోయాను. అయినా నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ పోదెం వీరయ్య(ములుగు):- అధ్యక్షా, ఆదిలాబాదు, ఖమ్మం, వరంగల్ ఈ మూడు జిల్లాలలో మొత్తం చూసుకుంటే సగానికి పైగా గిరిజనులున్నారు. అయితే ఈ ప్రాంతాలలో సరైన ప్రాజెక్టులు ఇప్పటివరకూ లేవు. మన ప్రభుత్వానికిది తెలిసిన విషయమే. అయితే మరి గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా వాగులు, వంకలు ఉన్నాయి. ప్రకృతిసిద్ధమైన ఈ వాగులు, వంకల పైన చెక్ డ్యామ్సుగాని, ప్రాజెక్టులు గాని నిర్మించినట్లయితే ఆ ప్రాంతాలలో ఉన్న గిరిజను రైతులకు, గిరిజనేతర రైతులకు ఉపయోగపడే వనరులు చాలా ఉన్నాయి. ఉన్నప్పటికీ వాటిని మనం సద్వినియోగం చేసుకునే పరిస్థితులు లేకపోయాయి. ఉదాహరణకు మైనరు ఇరిగేషను తీసుకుంటే చెక్ డ్యామ్సు మనం నిర్మించుకోవడం లేదు. ఆదిలాబాదు నుంచి శ్రీకాకుళం వరకూ మనకు అనువైన ప్రాంతాలున్నాయి. ఉదాహరణకు ఖమ్మం గిరిజన ప్రాంతంలో 20కి పైగా మీడియం ఇరిగేషను ప్రాజెక్టులు గత 15 సంవత్సరాలుగా పెండింగులో ఉన్నాయి. తెలుగుదేశం పాలనలో గిరిజన ప్రాంతాలలోని ప్రాజెక్టుల గురించి శ్రద్ధ తీసుకోవడం లేదు. గుండ్లవాగు ప్రాజెక్టు ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజనులో ఉంది. ఇప్పటికి రూ.15 కోట్లు సుమారుగా దానికి ఖర్చు చేశారు. ఈ సంవత్సరం రూ.5 కోట్ల 2 లక్షలు కేటాయించారు. ఈ ప్రాజెక్టులో నీళ్ల నిలవడం లేదు. లీకేజీల వల్ల వచ్చిన నీళ్లు వచ్చినట్లే వెళ్లిపోతున్నాయి. అక్కడున్న రైతులకు అసలు పంట పండుతుందా అనే సందేహం పట్టుకుంది. దయచేసి దీనిని సక్రమంగా, సాంకేతికంగా రెక్టిఫై చేసి, కరెక్టుగా ఇబ్బందులను తొలగించి నిర్మించాలని కోరుతున్నాను. అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారి కాలంలో దీనిని నిర్మించడం జరిగింది. ప్రజలు ఈ ప్రాజెక్టు విషయంలో నమ్మకం లేక, పంటలు వస్తాయి అనే నమ్మకం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గిరిజనులకు కేటాయించిన ప్రణాళిక కింద మైనరు, మేజరు, లిఫ్ట్ ఇరిగేషను లకు రూ.7 కోట్ల 79 లక్షల 87 వేలు కేటాయించడం జరిగింది. దీనిని చూసుకుంటే అందులో నుండి గుండ్లవాగు ప్రాజెక్టుకు రూ.5 కోట్ల 2లక్షల కేటాయించడం జరిగింది. ఫలితంగా దీనిలో రూ. 2 కోట్ల చిల్లర డబ్బు మాత్రమే మిగులుతుంది. ఈ పరిస్థితులలో మైనరు ఇరిగేషను, మీడియం ఇరిగేషను, లేక చిన్న తరహా చెక్‌డ్యామ్సు నిర్మించడానికి ఎంతవరకూ సాధ్యమవుతుంది? ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా గత సంవత్సరం రూ.10 కోట్ల 59 లక్షలు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.7 కోట్ల 79 లక్షలు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ విధంగా చూస్తే ఈ జిల్లాలో ఇప్పటి వరకూ ఏలాంటి పెద్ద ప్రాజెక్టులు గాని, పెద్ద పెద్ద చెక్ డ్యామ్సు కాని లేవు. ఈ ప్రాంతంలో నిర్మించవలసిన ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. దయచేసి ఆలోచించవలసిందిగా ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు తమకు నమస్కారాలు తెలియజేస్తున్నాను.

రా . 7 . 30

శ్రీ **మాకినేని పెదరత్తయ్య** : అధ్యక్షా, ఇరిగేషన్ విషయంలో ఈరోజు నాగార్జునసాగర్ డ్యాంలో నీళ్లు తక్కువగా ఉన్నాయి . మొదటి పంట ఖరీఫ్‌కు సరిపోను ఉంది . గట్టిగా ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది . ఇది అనుకొన్నవిధంగా ఏలోటు లేకుండా చూడాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను . ఈ పులిచింతల ప్రాజెక్టు కృష్ణాడెల్టా ఆయకట్టు స్టెబిలైజేషన్ కోసం ఏర్పాటు చేయడం , మరి మొదట్లో రు 30కోట్లతో నిర్ణయించింది ఇప్పుడు రు 600 కోట్లకు పెరగడం, సిడబ్ల్యుసి క్లియరెన్స్ అయి రావడం కూడా జరిగింది . అయితే దీనికి నిధులకు ఇబ్బంది లేకుండా గతంలో తుమ్మల నాగేశ్వర రావుగారు ఇరిగేషన్ మంత్రిగా వున్నప్పుడు ఒక మీటింగ్ ఏర్పాటుచేసి ఆయకట్టు రైతులందరినీ ' వన్ బ్యాక్ పర్ ఏకర్ పర్ క్రాప్ ' ఖర్చు రైతులను అడగడం జరిగింది . ఆ లెక్కన సంవత్సరానికి రు 60 కోట్ల వంతున 5 సంవత్సరాలలో రు 300 రైతులు భరించడం, ప్రభుత్వం భరించే డబ్బులు కూడా ఆయకట్టు ప్రాంతం డెల్టాబాండ్ల ద్వారా ప్రభుత్వానికి తగిన నిధులు తేవడానికి నిర్ణయించడం జరిగింది ముంపు కూడా ఎక్కువ

ఏరియా ఎఫెక్ట్ అయే పరిస్థితి లేదు. కృష్ణా రివర్ పొడవునా ఈ డ్యాంద్వారా నీరు రాకపోవడంతో పులిచింతల ప్రాజెక్టు ప్రాధాన్యతను చూస్తున్నాము. ఇది దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా భారం కాదు కాబట్టి వీలయినంత త్వరగా ప్రారంభించితే బాగుంటుందని సూచన చేస్తున్నాను. నాగార్జునసాగర్ ఆయకట్టులో డైవర్షన్ స్కీము, సప్లిమెంటేషన్ స్కీములు పెట్టినా కూడా టెయిల్ ఎండ్‌కు చాలా సమస్య ఉంది. దానికి ముఖ్యమయిన కారణం హెడ్‌రీచెస్ వద్ద అనాథరైజ్డు ఆయకట్టు డెవలప్ కావడం వలన ఆయకట్టు రైతులు చాలా సఫర్ అవుతున్నారు. దీనికి ప్రభుత్వం ఒకమార్గం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇది పర్మినెంట్‌గా మాగాణి కాక, మెట్ట కాక ఆయకట్టు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ డ్రైన్స్ సిస్టం తీసుకుంటే గుంటూరు జిల్లాలో కొన్ని ముఖ్యమైన డ్రైన్లు మంత్రిగారు కూడా సందర్శించడం కూడా జరిగింది. ఇంకా కొన్ని డ్రైయిన్లను మొనన వరదలు వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు కూడా చూడడం జరిగింది. ఎన్ని పనులు చేపట్టినా ఇంకా చేయాల్సింది ఎంతో వుంది. చేసిన పనులలో సమస్యలు వస్తున్నాయి. వరదలు వచ్చినపుడు బ్రీచెస్ క్లోజ్ చేయడం పెద్ద సమస్యగా వుంది. అంతకుముందు వచ్చిన బ్రీచెస్ పూర్తిగా క్లోజ్ చేయకపోవడం వలన మొన్న వరదలలో అవి ఇంకా ఎక్కువ కావడానికి ఆస్కారం కలిగింది. వీటిని దృష్టిలో పెట్టుకొని మెయిన్ వర్క్స్ పక్కన పెట్టుకొని డ్రయిన్లు, ప్రాజెక్టులు క్లోజ్ చేయాలని నేను మరీ మరీ కోరుతున్నాను. మాకు ముఖ్యంగా గుంటూరు జిల్లాలో ఓగేరు, నల్లమడ వలన చాలా ఏరియా ఎఫెక్ట్ కావడానికి అవకాశం ఉంది. ఓగేరు, నక్కవాగు కలిస్తే నల్లమడ అవుతుంది. ఇవి చిన్న చిన్న కొద్ది ఎమౌంట్‌తో ఓగేరు పరిధిలో వున్నదాంట్లో కొనిచర్యలు తీసుకుంటే ఇది సరయ్యే పరిస్థితి వుంది. ఇది సరయ్యే వరకు కొంత నల్లమడ ఎఫెక్ట్ అవుతుంది. దీనని దృష్టిలో పెట్టుకొని ఓగేరుకు నిధులు కేటాయించి పని ప్రారంభించాలి మంత్రిగారిని కోరుతున్నాను. బకింగ్‌హ్యామ్ కెనాల్ చేసేప్పుడు మెయిన్‌డ్రయిన్లు నల్లమడ క్రింద కొల్లిమర్ల, మేకలవాగు, నక్కవాగు ఓల్డ్ అండ్ న్యూ, కొండవాగు లోయర్, అప్పర్, జెల్లవాగు 1,2, చేబ్రోలు కాలువ మొత్తం 16 వుండి బ్రిటిష్‌వారి టైంలో ఇవి కట్టారు. పోడయిపోతే 11 తూములు శుభ్రం చేశారు. అయినా విపరీతమయిన వర్షాలు వచ్చినపుడు 15 గ్రామాలకు ఎఫెక్ట్ అయింది. మిగతా తూములు శుభ్రం చేస్తే కొమ్మమూరు కాలువ దాటిన తరువాత తూములు పెంచుతూ, నీరు క్రింద ఎఫెక్ట్ కాకుండా తగినవిధంగా డ్రయిన్లు డెవలప్ చేయాల్సిన పరిస్థితి వుంది. ముఖ్యమంత్రిగారు ఎక్స్‌పర్ట్ కమిటీ వేస్తామని చెప్పడం జరిగింది. ఇది పైపైన చూడడం కాకుండా టైం తీసుకొని స్టడీచేసి ఎక్స్‌పర్ట్స్ ఒపీనియన్ ఉపయోగపడే విధంగా ఉండాలని మరీ మరీ కోరకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. రాజలింగం (చేరియాల): అధ్యక్షా, మాది పేరుకే వరంగల్ జిల్లాగానీ నా నియోజకవర్గం జియోఫిజికల్ కండిషన్స్ మీముందు చెప్పవలసిన పరిస్థితి వుంది. మా చెర్యాల నుండి 10 కిలోమీటర్లకు మెదక్‌జిల్లా బార్డరు వస్తుంది. 10 కిలోమీటర్లలో నల్గొండ జిల్లా బార్డరు, పదికిలోమీటర్లలో కరీంనగర్ జిల్లా బార్డరు వస్తుంది. ఇది వరంగల్ జిల్లాలో చొచ్చుకుపోయి, ఎత్తైనప్రాంతం మా దగ్గరనుండి ప్రారంభం అవుతుంది. ఒకవైపు నుండి దొర్లిపోయే కృష్ణావాటరు, మరొకవైపు నుండి గోదావరి వాటరు, ఎత్తైన ప్రాంతం నుండి చుట్టు వాతావరణం చూస్తే పెద్దలు మన రాష్ట్రమంత్రి కడియం శ్రీహరిగారు కలిసి వుంటారు, అటువైపు పెద్దిరెడ్డిగారు కలుస్తారు. హుస్నాబాదు బొమ్మ వెంకన్నగారు ఒకవైపు ఆనుకొని ఉంటారు. మరొకవైపు సిద్ధిపేట చంద్రశేఖర్‌గారు, మరోవైపు విజయ రామారావుగారు, ఆలేరు నుండి నర్సింహులు గారు మొత్తం 8 నియోజకవర్గాల పెద్దలు ఉన్నారు. మా చెర్యాల శరీరానికి శిరస్సులాగా ఎత్తైన ప్రాంతంగా ఉండి కేంద్రప్రభుత్వం చేత శాశ్వత కరువు ప్రాంతంగా వుండి మావద్ద జనం నూటికి 40 శాతం వలసపోయే పరిస్థితిలో వున్నారు. హైదరాబాద్ దేవేందర్‌గౌడ్‌గారి నియోజకవర్గానికి దాదాపు 15 వేలమంది వలసివెళ్లి తిష్ట వేసుకుని కూలినాలి చేసుకొని ఉన్న పరిస్థితి వుంది. ఇక మనం ఏ రుగ్మతతో బాధపడుతున్నామో మనకు తెలుసు. మా పరిస్థితి తెలంగాణాలో శ్రీహరి గారు కూడా చెప్పారు. రాజశేఖర రెడ్డిగారు ఏదో అంటే మీ పరిస్థితి మాత్రమే కాదు, మీపార్టీ వారు కూడా గ్రామాలకు పోలేని పరిస్థితి ఉందని అన్నారు. నేను దళితుణ్ణి అని చెప్పుకునే యోగ్యత ఉందో లేదో గానీ

గీతపారిశ్రామికి కుటుంబంలో పుట్టి, రైతుగా బ్రతికే పరిస్థితిలో పేదసాదలతో ఇమిడివుండి 30,40 గ్రామాలు చూడలేని పరిస్థితి వుంది . మొన్న జరిగిన ఎన్నికలప్పుడు గన్‌మ్యాన్‌ను అడిగినా ఇవ్వలేదు . ఎప్పుడయినా పోవాలన్నా ఇవ్వరు . ఒక ప్రత్యేకమయిన పరిస్థితిలో సతమతమవుతున్నాను . రా.7.40

నేను 1981లో సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాను. అప్పటి నుంచి మా గ్రామీణ వాతావరణాన్ని క్షుణ్ణంగా ఆకళింపు చేసుకున్నాను. 1984లో పెద్దలు శ్రీ పి.వి.నరసింహారావు గారు హనుమకొండ పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎన్నికలకు ముందు వారు నన్ను పిలవడం జరిగింది. అప్పుడే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. ఇటు వారు అటు వైపు వెళ్లడం వంటి మార్పులు చేర్పులు జరుగుతున్నాయి. పి.వి.నరసింహారావు గారు నువ్వు ఎక్కడికీ పోవద్దు, నువ్వు ఒక్కడివే నాకు దిక్కనే పద్ధతిలో మాట్లాడడం జరిగింది. అప్పుడు వారికి నేను చెప్పాను, అయ్యా, మీరు చెప్పింది సరే, మా ప్రాంతం పరిస్థితులు మీకు తెలుసు, ఇక్కడ ఏదైనా కార్యక్రమాన్ని చేపట్టాలి, మనం జనంలోకి వెళ్లి ఏదైనా హామీ ఇస్తే తప్ప అక్కడకు వెళ్లలేని పరిస్థితి వుందని వారికి చెప్పడం జరిగింది.

అప్పుడు శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా వున్నారు. నేను నిర్మొహమాటంగా పట్టు పడితే ఆయన నాతో విసిగిపోయి, 1984 అక్టోబరు 14 వ తేదీన శ్రీమతి ఇందిరాగాంధీగారిని జనగాం తీసుకురావడం జరిగింది. అప్పుడు పెద్దలు, అమరులు, పూజ్యులు ఎన్.టి.రామారావు గారు కూడా ముఖ్యమంత్రి హోదాలో అక్కడకు రావడం జరిగింది. వారందరి సమక్షంలో, మా ప్రాంతం యొక్క సమస్యలను గురించి వారికి వివరించగా, వారు స్పందించారు. చేర్యాలలో వున్న కరువు పరిస్థితుల దృష్ట్యా, గోదావరీ నదీ జలాలను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా తీసుకువచ్చి చేర్యాల, గణపవరం, ఆలేరు ప్రాంతాలను సస్యశ్యామలం చేయవచ్చునని చెబితే, అందుకు ఇందిరాగాంధీగారు స్పాట్‌లో హామీ ఇవ్వడం జరిగింది. తదుపరి వచ్చిన మార్పులలో, 1984 లో పి.వి. నరసింహారావు గారు ఓడిపోయారు. ఆ విషయం గురించి ఇక్కడ చెప్పేది కాదు కాని నేను ఫోర్స్ చేసి తెప్పించినా, అనుకున్నది జరగలేదు. 15, 20 సంవత్సరాల నుంచి మా పార్టీ అనుగ్రహానికి నోచుకోక, సమస్యలతో సతమతమవుతూ శాపగ్రస్తుడిగా వుండిపోయాను. ఈ మధ్య పార్టీ చలవతో శాసన సభ్యుడిగా ఇక్కడకు రావడం జరిగింది. 20 ఏళ్లు జనం మధ్య అయోమయంలో పడి వున్నాను.

**(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)**

మీరు మా ప్రత్యేక పరిస్థితులను గురించి వినాలి. తెలంగాణాలో డిస్టర్బ్డ్ ఏరియా చేర్యాల నుంచే ప్రారంభమవుతుంది. కారణమేమిటంటే, చేర్యాల కరువు ప్రాంతం . మా ప్రాంతం కడియం శ్రీహరి గారి ప్రాంతంతో కలిసి వుంటుంది. ఉద్యమ వాతావరణం . ఇద్దరమూ సఫర్ అవుతున్నాము. ఆయన మంత్రిగారు కనుక అన్ని ఊర్లూ తిరగగలుగుతున్నారు. నేను నా నియోజకవర్గంలోనే పూర్తిగా తిరగలేని బాపతు. అడిగినా పోలీసు ప్రొటెక్షన్ లేక నా పరిస్థితి ఇలా వుంది.

అధ్యక్షా, పరిస్థితులు అట్లా వున్నాయి. 1989 లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మా ప్రాంతం నుండి కమాలుద్దీన్ అహ్మద్ గారు కేంద్ర మంత్రిగా వున్నారు. వారికి ఇందిరాగాంధీగారు హామీ ఇచ్చిన వరద కాలువ పథకం గురించి చెప్పడం జరిగింది. నేను సంవత్సరం నుంచి ప్రయత్నం చేస్తున్నాను. అయినా ఎక్కడా అవకాశం దొరకడం లేదు. ఇంటికి వెళితే, ఈ మధ్య 2, 3 రోజుల నుంచి మా ఆవిడ వచ్చింది, ఎప్పుడూ నువ్వు కనపడడం లేదనే పరిస్థితి వుంది. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నాను.

కడియం శ్రీహరి గారు గత సంవత్సరం మొదటి అసెంబ్లీ సమావేశాలలోనే మంత్రం వేసారు. అప్పటి నుంచి మా ఏరియా అభివృద్ధి చెందుతుందనే ఆలోచనలో వున్నాను. 1993 లో అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుని, పెద్దలు పి.వి.నరసింహారావు గారి స్వహస్తాలతో పోచంపాడు లోతట్టు ప్రాంతంలో రు.960.00 కోట్ల అంచనా వ్యయంతో ఫ్లడ్ ఫ్లో కెనాల్ ప్రారంభోత్సవం చేయబడింది. చాలా సంతోష పడ్డాము. కాని ఇక్కడ గమనించదగ్గ విషయమేమిటంటే, 1984 లో ఫోర్స్ చేసి తీసుకువచ్చిన స్కీమ్ చేర్యాలకు ఉపయోగం లేకుండా పోయింది. పెద్దలు పి.వి.నరసింహారావు గారి శరాఘాతానికి నాతోపాటు మా ఏరియా కూడా బలైపోయింది.

మా నియోజక వర్గం ప్రక్కనే వెంకన్న గారి నియోజక వర్గం కూడా వుంది. అక్కడ డామ్ కట్టి లిఫ్ట్ తెస్తే మా ప్రక్క ఊరి నుంచి, రామన్నపేట, వేరే ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి వుంది. కాని మాకు వచ్చే పరిస్థితి లేదు. శ్రీహరి గారు మంత్రి పదవి స్వీకరించిన కొద్ది రోజులకు రు.775.00 కోట్ల నిధులు కేటాయిస్తున్నాము, పని ప్రారంభమవుతుందని చెప్పారు. కాని ఇప్పటికి ఆయన ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా ఒక సంవత్సరం కాలం గడచిపోయింది. ఇప్పటికీ రు.10, 20 కోట్లు కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. పరిస్థితి ఇట్లా వుంది, ఉద్యమ వాతావరణం అట్లా వుంది. మైనర్ ఇరిగేషన్ మంత్రిగారి అవసరం కొంత వుంది.

మా దగ్గర జనగల వాగు, పెద్ద వాగు అని రెండు వాగులు పారుతున్నాయి. వాటి మీద కొన్ని డామ్‌లు సజెస్ట్ చేసి, వాటిని ఏర్పాటు చేస్తే, తప్పకుండా వాటర్ టేబుల్ పెరుగుతుంది. ఇప్పుడు ఎన్నో శతకోటి ఘనపుటడుగుల నీరు మానేరులో కలిసి, గోదావరిలోనూ, కృష్ణాలోనూ పోతున్నాయి. చెక్ డామ్‌లు, ఆనకట్టలు ఏర్పాటు చేయడం ద్వారా మా ప్రాంతంలో కొంచం వాటర్ టేబుల్ పెరిగే పరిస్థితి వస్తుందని మనవి చేస్తున్నాను. కె.ఇ.ప్రభాకర్ గారితో 1, 2 సార్లు మనవి చేయడం జరిగింది, వారు ఆలోచిస్తామని చెప్పడం జరిగింది.

వరంగల్లు పట్టణానికి మంచినీటి సదుపాయానికి, పాత కాలంలో ధర్మసాగరానికి ఇక్కడ నుంచి నీరు తీసుకువెళ్లే పథకం వుండేది. భూస్వాములు, వారి భూములు సబ్‌మెర్జ్ అవుతాయని ఆ పథకాన్ని నిలుపుదల చేసారు. ఆ కార్యక్రమం చేస్తే చేర్యాల ప్రాంతంలో 2, 3 మండలాలలో వాటర్ టేబుల్ పెరిగే అవకాశం వుంటుంది. కాకతీయుల మొదటి రాజైన ప్రతాప రుద్రుడి కాలంలో వాటర్ టేబుల్ మెయిన్టెయిన్ చేయాలని ఒక చెరువును త్రవ్వించారు. అది కేవలం ఒక పెర్కొలేషన్ టాంకు. 11 వ శతాబ్దంలో వాటర్ టేబుల్ గురించి వారికి అవగాహన వుంది. ఇప్పుడు అది ఆలోచిస్తే విచిత్రంగా వుంటుంది.

దానికి గత 2 సంవత్సరాల క్రితం కడియం శ్రీహరిగారి పుణ్యమా అని పని మొదలైంది. కొంత పని జరిగింది. సబ్‌మెర్షన్‌కు డబ్బులు ఇవ్వకపోవడంవల్ల భూస్వాములు అందుకు అంగీకరించలేదు. ఉన్న రెండు మూడు చెరువులూ తెగిపోయాయి, డబ్బులు ఇవ్వక నిరుపయోగంగా వున్న పరిస్థితి వుంది. చేర్యాల ప్రాంతం గడ్డు పరిస్థితులలో వుంది, పేదరికంతో వుంది. చేర్యాలకు చెందిన ప్రజలు 15 నుంచి 20,000 మంది వరకు హైదరాబాదులో కూలీ నాలీ చేసుకుని బ్రతుకుతున్న పరిస్థితి వుంది.

జోల పాడినంత మాత్రాన చంటిపిల్లల ఆకలి తీరదు, ఏడ్వడం మానరు. వారికి కడుపు నిండా పాలిచ్చినపుడే వారు హాయిగా వుంటారు. సమస్యలతో సతమతమయ్యే చేర్యాల ప్రాంతం గురించి ఆలోచన చేసి ప్రభుత్వం తగు విధంగా స్పందిస్తే, తప్పకుండా డిస్టర్బ్‌డ్ ఏరియాలో వున్న మా చేర్యాలలో మంచి మార్పు వచ్చే పరిస్థితి వుంది. గోదావరీ నదీ జలాలను చేర్యాలకు అందకుండా ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి దాని ప్రభావం వల్ల చుట్టుప్రక్కల

పరిస్థితులు ఇబ్బందికరంగా మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి బలగాలను తీసుకొచ్చి జనాన్ని ఆపలేము. కేంద్ర ప్రభుత్వం నుంచి అధికంగా నిధులను తీసుకొచ్చి పేద ప్రాంతాలను ఆదుకుంటేనే తెలంగాణాలోని డిస్టర్బ్డ్ ఏరియాలనుంచి బయటపడే పరిస్థితులున్నాయి. ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయడం తప్ప వేరే మార్గం లేదు. ఆ పనిని సత్వరమే చేయాలి.

మా ప్రాంతంలో చెట్లు, పుట్టలు లేవు. చేర్యాలకు అవతల వున్న సిద్ధిపేట నియోజకవర్గంలో వర్షాలు పడతాయి, జనగామకు 60 కి.మీ. అవతల వర్షాలు పడతాయి. మొన్న భారీ ఎత్తున వరదలు వచ్చినా, చేర్యాలలో చెరువులు నిండలేదు. మా ప్రాంత పరిస్థితులు అట్లా వున్నాయి. కాబట్టి ఈ ప్రత్యేక పరిస్థితుల నుండి చేర్యాలను బయట పడవేస్తే, మండే కడుపుల జ్వాలలను ఆర్పితే మంచి పరిస్థితులు వచ్చే అవకాశం వుంటుంది.

రాష్ట్రంలో తెలంగాణా గాలులు ముమ్మరంగా వీస్తున్నాయి. ఆ గాలులకు ఎవరైనా దోహదపడే పరిస్థితులే వస్తే, వచ్చే అసెంబ్లీ సమావేశాలను ఇంత సవ్యంగా స్పీకరు గారు నడపలేరని మనవి చేస్తున్నాను. అందుచేత ఆ ప్రాంతాభివృద్ధికి తగిన చర్యలను తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**రా.800**

ఒకరు అర్ధ గంట మాట్లాడతారు. మా వద్దకు వచ్చేప్పటికి మాత్రం 2 నిమిషాలలో బెల్ కొడతారు. ప్రజలు మమ్మల్ని అందరి మాటలు వినండని యిక్కడికి పంపడం లేదు. మమ్మల్ని మా నియోజక వర్గ సమస్యలను గూర్చి మాట్లాడమని పంపుతున్నారు. వాళ్లు చూస్తూవుంటారు.

నా నియోజక వర్గంలో చాలా కర్మాగారాలు వున్నాయి. ఎలక్ట్రిసిటీ కర్మాగారం, ఎన్.టి.పి .సి.రామగుండంలో వుంది. అందులో ' ఎ ' స్టేషను పని చేయడంలేదు. కానీ 'బి' స్టేషను పని చేస్తున్నది. బి.పి.ఎల్. పవర్ స్టేషన్ నిర్మాణం జరుగుతున్నది. అలాగే సింగరేణి కాలరీస్ వున్నాయి. అలాగే బసంత్ నగర్‌లో సిమెంట్ ఫ్యాక్టరీ వుంది. వాళ్లు చిన్న ఎలక్ట్రికల్ కర్మాగారం పెట్టుకున్నారు. నా నియోజక వర్గంలో జనగాం, గోదావరిఖని , ఇంకా తదితర గ్రామాలు దాదాపు 100 వున్నాయి. అక్కడ వున్న హరిజన, గిరిజన, పేద, బలహీన వర్గాల వారంతా తమకు వున్న సొంత భూములను , తాము సాగు చేసుకుంటున్న వాటిని ఫ్యాక్టరీలకు అమ్ముకున్నారు. అయితే ఆ భూములను వారికి యివ్వడం మూలంగా ఆ పేద, బలహీన వర్గాల ప్రజలకు జీవనోపాధి కల్పిస్తామని ఆ ఫ్యాక్టరీల యాజమాన్యం చెప్పింది. ఉద్యోగాలు లభిస్తాయన్న ఉద్దేశ్యంతో, ఆ పేద ప్రజలు తమ ఆ భూములను వారికి అతి తక్కువ రేట్లకు అమ్ముకున్నారు. ఎన్.టి.పి.సి కి దాదాపు 6 వేల ఎకరాల భూమిని యిచ్చినప్పటికీ వారికి ఉద్యోగాలు కల్పించడం కొరకు నిబంధన పెడుతూ, 9 వ తరగతి పాస్ కావాలన్న క్వాలిఫికేషనును అర్హతగా నిర్ణయించారు. అయితే ఎస్.సి, ఎస్.టి. లలో అంత చదువు కున్న వారు లేకపోవడంతో, దానిని 7 వ తరగతి వరకు తగ్గించారు. అయినప్పటికీ అంత చదువుకున్న వారు కూడా దొరకక పోవడంతో, ఆ క్వాలిఫికేషన్‌ను కూడా 5 వ తరగతికే తగ్గించడం జరిగింది. అయితే ఈ విధంగా తగ్గించడం అనేది 1980 లో చేసే సరికి, ఆ క్వాలిఫికేషను వున్న వారికి యివ్వడానికి ఉద్యోగాలు లేకుండా పోయాయి. వీరికోసం కేటాయించబడిన ఉద్యోగాలలో వేరే వారిని వేసుకోవడం మూలంగా వారికి అవకాశం వచ్చేనాటికి ఉద్యోగాలే లేకుండా పోయాయి. కనుక ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో చొరవ తీసుకుని వారికి ఉపాధి కల్పించవలసింది గాను సెంట్రల్ గవర్నమెంటు వారితోను, సెంట్రల్ మినిష్టరుతోను చెప్పి తగు ఏర్పాట్లు చేసి వీరికి మేలు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇక కోల్ మైన్స్ విషయానికి వచ్చినట్లయితే జనగాంలో పేద ప్రజల భూములను దాదాపు 6,300 ఎకరాలు వుంటే అందులో 4 వేల ఎకరాలను ఈ మైన్స్ వారు తీసుకోవడం జరిగింది. పవర్ ప్రాజెక్టును పెట్టారు. అయితే అందులో సర్వే నెం . 352, 353, 354 లలో 10 ఎకరాల భూమి వుంది. అవి మైన్స్ క్రిందకు వచ్చే భూములు. అయితే మైన్స్‌ను బ్లాస్ట్ చేసే సమయంలో ఆ ప్రాంతంలో వున్న భూములు, ఇళ్లు కంపించి పోతున్నాయి. అయితే ఈ సింగరేణి వాళ్లు మైన్స్ నిమిత్తం భూములను సేకరించేప్పుడు సర్వే నెం . 339, 350, 351, 355 లను తీసుకుని చుట్టు ప్రక్కల 10 ఎకరాల భూమిని మాత్రం వదలి పెట్టారు. అందువలన అక్కడ జనులు చాలా యిబ్బందులు పడుతున్నారు . అందువల్ల ఆ మేన్‌జ్‌మెంట్ వారిని చాలా సార్లు , ఆ 10 ఎకరాల భూమిని కూడా కొనుగోలు చేయమని అక్కడ భూమిని అమ్ముకునే వారు చెప్పడం జరిగింది. అయినా వారు ఆ భూమిని కొనుగోలు చేయడం లేదు. అంతేకాకుండా ఆ భూమిలో వున్న వారికి మంచి నీటిని కూడా యివ్వడంలేదు. కనుక ఆ యాజమాన్యాన్ని ఆ భూములను కొనుగోలు చేయవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

అలాగే ధర్మారంలో ఎలక్ట్రిసిటీ బోర్డు వాళ్లు సబ్ స్టేషన్ పెట్టడం కోసం సర్వే నెం .242/1ని తీసుకున్నారు. ఆ భూమి యజమానికి తెలియక తనకున్న 4 ఎకరాల 37 కుంటల భూమిని , రూ. 14,000 లకు రిజిష్టర్ చేశాడు. అయితే బోర్డు వారు అక్కడ ఫెన్సింగ్ వేయించుకుని సర్వే చేయిస్తే 4 ఎకరాల భూమి మాత్రమే తేలింది. మిగిలిన 37 కుంటల భూమిలో ప్రస్తుతం ఎస్. సిలు ఇళ్లు కట్టుకుని, సాగు చేసుకుని జీవిస్తున్నారు. అయితే ఈ రిజిష్టరు చేయబడిన దాంట్లోంచి 37 కుంటల భూమిని తిరిగి ఆ పేదలకు రిజిష్టరు చేయవలసిందిగాను, కావాలంటే ఆనాడు ఆ భూస్వామికి చెల్లించిన రూ.14 వేల నుండి ఈ భూమికి రావలసిన వాల్యూను తిరిగి వీరి నుండి తీసుకోవలసిందిగానూ కోరుతున్నాను. తరువాత వారు తీసుకున్న 4 ఎకరాల భూమిలో కూడా 1 ఎకరం భూమిని మాత్రమే కంపెనీ వారు ఉపయోగించుకుంటున్నారు. మిగిలిన 3 ఎకరాల భూమి ఖాళీగా వుంది. అందులో పెద్దపల్లి ఎమ్.ఎల్.ఏ గారు గెస్టు హౌస్‌ను నిర్మించారు. అయ్యా, పేద ఎస్.సిలకు ప్రభుత్వం భూములను యిచ్చే కార్యక్రమం చేస్తున్నదంటున్నారు, మరి ఇక్కడి పేదవారికి వారి భూములను వారికి యిప్పించే కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరుతున్నాను. అలాగే 1977లో ఈ భూమిని వారు తీసుకున్నారు. 1980 లో సర్వే చేయించారు. ఇంతవరకూ ఆ భూములను వారడుగుతున్నా, వారివి వారికి యివ్వడంలేదు. కనుక ఈ విషయమై తగు శ్రద్ధ తీసుకుని వారి భూమిని వారికి యిప్పించ వలసిందిగా కోరుతున్నాను.

అలాగే 4 ఎకరాల భూమిని ఎఫ్.సి.ఐ. కి యిచ్చారు. ఎంతో చక్కగా వున్నటువంటి ఆ ఎఫ్.సి.ఐ పాడైపోయింది. అది మూత పడింది. దానికి గాను దాదాపు రూ. 14 కోట్లు ఖర్చు చేసి కన్‌స్ట్రక్షన్ చేశారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా వుంది. అక్కడ రెసిడెన్షియల్ క్వార్టర్స్, స్కూల్స్, హాస్పటల్ భవనాలు వున్నాయి. కనుక చాలా తక్కువ ఖర్చుతో అక్కడ పవర్ ప్రాజెక్టును పెట్టుకోవడానికి వీలుంది. కనుక దానిని ఆ విధంగా డైవర్ట్‌చేసుకో వలసిందిగా మనవి చేస్తున్నాను. పేద కార్మికులు, పర్మినెంటు వారు, క్యాజువల్ లేబరు అందరూ కలసి 4,500 మంది వున్నారు. వారంతా ఉద్యోగాలు లేకుండా వున్నారు. వారి గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఇప్పుడు అక్కడ బి.పి.ఎల్. ప్రాజెక్టు వచ్చింది. దాదాపు రూ.140 కోట్లు ఖర్చుతో పనులు చేశారు. అయితే ఫైనాన్షియల్ క్లియరెన్స్ రాకపోవడం మూలంగా పనులు ఆగిపోవడం జరిగింది. కనుక ప్రభుత్వం త్వరితంగా ఆ క్లియరెన్స్‌ను యిప్పించి పనులను కొనసాగించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విశ్వనాథం :– అధ్యక్షా, మన సభలో వెనుకబడిన ప్రాంతాలను గురించి మాట్లాడుతున్నారు. కానీ వెనుక బెంచీల వారి అసమానతలను తొలగిస్తూ వారికి కూడా మాట్లాడేందుకు అవకాశం యిప్పించవలసిందిగా కోరుతున్నాను. నిన్నటి నుండీ

వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి మాట్లాడుతున్నా, కనీసం యిప్పటికైనా దయతో అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రా.8.10

పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్‌లో అన్నపూర్ణగా ప్రగతి పథంలో ముందన్న నగ్నసత్యం అందరికి తెలిసిందే. పశ్చిమ గోదావరి జిల్లాలో 46 మండలాలలో 24 మండలాలు అతి వృష్టివలన బాధపడుతూ అదే విధంగా 22 మండలాలు అనావృష్టితో బాధపడుతున్న వెనుకబడిన ప్రాంతాలు యొక్క పరిస్థితిని నిన్న వివరించారు. 1983 వచ్చే వరకు జొన్న అన్నం తినడమే తప్పా బియ్యం భోజనం 22 మండలాల్లో ఏ కొద్దిమందో తినేవారు. వెనుకబడిన ప్రాంతాలు తెలంగాణాలోనే కాకుండా పశ్చిమ గోదావరి, కృష్ణ, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాలో ఉన్న సంగతి చెప్పినందుకు ధన్యవాదాలు తెలియచేస్తునాను. నా నియోజకవర్గంలో ఎర్రకాలువ 1977లో ప్రారంబించబడి 1988 నాటికి పూర్తి చేయబడింది. ఈ నాటికి రైట్ కెనాల్ లేక దిగువ భాగాన ఉన్న సగభాగాన్ని నందమూరి అక్విడేట్ వరకు ఎర్రకాలువగా ఉండి అక్కడ నుంచి ఎనమదురు డ్రెన్‌గా పేరు వుంది. క్రింది భాగాన వున్న లక్షా 79 వేల ఎకరాలలో గత నెలలో కురిసిన భారీ వర్షాలవల్ల పడిపోయిన సంగతి మీ అందరికి తెలిసిందే. పూర్తి కాబడిన ఆ ప్రాజెక్టు పని రాబోయే మూడు సంవత్సరాలలో ఎర్రకాలవ రైట్ కెనాల్ పూర్తి చేసినట్లయితే డెల్టా ప్రాంతం మురుగు భారి నుండి రక్షించడం మెరకు ప్రాంతాలలో 30 వేల ఎకరాలకు సాగు నీరు త్రాగు నీరు లభ్యం అయ్యే సంగతి మీద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. నా నియోజకవర్గం, తాడేపల్లిగూడెం, దెందలూరు ఈ మూడు నియోజకవర్గాలలో సగం కొల్లేరు ప్రాంతం సగం మెట్ట ప్రాంతం తీవ్రమైన అసౌకర్యం కల్గుతుంది. ఎర్రకాలువ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసినట్లయితే ముంపుబారి నుంచి రక్షించి ఈ మెట్ట ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని మీద్వారా మనవిచేస్తున్నాను.కొల్లేరు ప్రభావంవల్ల మేము చాలా ఇబ్బంది పడుతున్నాము. బుడమేరు నుంచి వచ్చే రైటు డ్రైన్ బుడమేరు గట్టు పెంచడం మూలంగా లెఫ్టుసైడ్ అటు ఏలూరు మీదగా తమ్మిలేరు, అక్కడ ఉన్న గ్రామాలు అన్నీ కూడా కొల్లేరు ముంపునకు గురి అవుతున్న సంగతి మీద్వారా తెలియచేస్తున్నాను. ముఖ్యంగా 16 డ్రైన్‌లు ఉప్పుటేరులో కలుస్తున్నాయి అవి అన్నీ కూడా చానలైజ్‌చేసి వెంటనే అభివృద్ధి చేయడానికి చర్య తీసుకోవలసిందిగా కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటన్నాను. జై హింద్.

శ్రీ తాటి వెంకటేశ్వర్లు (బూర్గంపాడు): అధ్యక్షా, భారత దేశంలోనే ఎక్కడ జరగనటువంటి పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా నీరు మీరు, నీటి సంఘాల ద్వారా కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. ఖమ్మం జిల్లాలో పాలేరు, కిన్నరసాని ప్రాజెక్ట్సు ఈ ప్రభుత్వం నిర్మించినటువంటి బేతపల్లి హై లెవెల్ కెనాల్ ,పూర్తిగా ఏజన్సీ ప్రాంతంలో ఉన్న పెద్దవాగు, ఊకమామిడి, తాళపల్లి ఈ ప్రాజెక్ట్సు వెంగళరావుగారు నిర్మించినప్పటికి అవి నిరుపయోగంగా పడిఉన్నాయి. మాజిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు ఆ నాడు నీటిపారుదల శాఖా మంత్రిగా ఉండి ఈ ప్రాజెక్టులు అన్నీ సేద్యం చేయడానికి కృషి చేసినటువంటి ఘనత ఈ తెలుగు దేశం ప్రభుత్వానికి దక్కిందని మీకు తెలియచేస్తున్నాను. బూర్గంపాడు నియోజకవర్గం వరంగల్లు జిల్లాలో ఏటూరునాగారానికి ఆనుకొని పాపికొండలవరకు గోదావరి పరివాహక ప్రాంతంలో నా నియోజకవర్గం ఉన్నది. సుమారు 170, 180 కిలోమీటర్ల పొడవున నా నియోజకవర్గం ఉన్న సంగతి మీకు తెలుసు. గోదావరి ముంపుకు గురైనటువంటి ప్రాంతం ఎక్కువ నష్టం కూడా నా నియోజకవర్గంలోనే జరిగింది. ప్రభుత్వం వారు సకాలంలో అన్నీ చర్యలు తీసుకొన్న ఘనత ఈ ముఖ్యమంత్రిగారికి దక్కుతుంది. ఈ ప్రాంతంలోని రైతులకు ఎక్కువ నష్టం జరుగుతోంది దీని శాశ్వత నివారణకు ఒకటి , రెండు లిఫ్టు ఇరిగేషన్ మంజూరు చేస్తే ఉపయోగంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. సింగరేణి బొగ్గు లభిస్తున్న మణుగూరు ప్రాంతలలో మంచినీటికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. గతంలో రాజవ్‌గాంధీ టెక్నాలజీ మిషన్

ద్వారా 5 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి మంచినీటి సౌకర్యానికి కాకుండా సుమారు లక్ష ఎకరాలకు నీరు అందించడానికి సర్వే జరిపారని చెప్పడం జరిగింది.

రా.8.20

ఈనాడు అక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పూర్తిచేస్తే మణుగూరు పట్టణానికి శాశ్వతంగా మంచినీరు కల్పించినట్లు అవుతుంది. ఆ ప్రాంతం కూడా సస్యశ్యామలం అవుతుంది. మాది పూర్తిగా ఏజన్సీ ప్రాంతం. గతంలో పాలించిన ప్రభుత్వాలు మా నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాతనే అభివృద్ధి జరిగింది. నా నియోజకవర్గమైన బూర్గంపహాడ్‌లో గతంలో ఒకటే ఒక సబ్‌స్టేషన్ ఉండేది. ఈ రోజు నా నియోజకవర్గంలోని 7 మండలాలకుగాను 4 సబ్‌స్టేషన్స్ మంజూరు అయ్యాయి. మొన్ననే ఒక సబ్‌స్టేషన్ పూర్తిచేశారు. 3 సబ్‌స్టేషన్లు నిర్మాణంలో ఉన్నాయి. ఈ రోజు జిల్లావ్యాప్తంగా చూస్తే 16, 17 సబ్‌స్టేషన్లు నిర్మించటం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్ని సబ్‌స్టేషన్లు మంజూరుచేయబడ్డాయో ప్రజలందరకూ తెలుసు. మిత్రులందరూ విద్యుత్ ఛార్జీలు పెంచకూడదని అన్నారు. ఒక ప్రక్క అభివృద్ధి సాధించాలనుకుంటున్నాము, దానితోపాటు సంస్కరణలు కూడా చేపట్టవలసిన అవసరం ఉంది కాబట్టి రేట్లు పెంచకతప్పదు. విద్యుత్ ఛార్జీలు పెంచినదానిపై నా పూర్తి మద్దతు ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. నా నియోజకవర్గంలో పెదవాగు ప్రాజెక్ట్ ఉంది. అశ్వారావుపేట మండలంలో ఇది ఉంది. దీనిద్వారా నీరు పూర్తిగా మా మండలానికి వస్తుంది, మా మండలమే దీని క్రింద సాగులో ఉంది. రైట్ కెనాల్‌నుండి ఇంకొక పిల్ల కాలువ తీస్తే సుమారు వెయ్యి ఎకరాలకు సరిపడా నీరు గిరిజన భూములకు అందుతుంది. ఈ విషయంలో సంబంధిత మంత్రివర్యులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నాకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణగౌడ్: అధ్యక్షా, రామగుండంలో రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌కు సంబంధించి బి.పి.ఎల్.తో 1994లో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ (పి.పి.ఎ.)పై ఒప్పందం కుదుర్చుకోవటం జరిగింది. 5 సంవత్సరాల తరువాత జనవరి, 1999లో కొద్దిగా సవరణలు చేసి ప్రభుత్వం పి.పి.ఎ.పై మరలా సంతకం చేసింది. ఇప్పటికే దాదాపు రూ.40 కోట్లు ఖర్చు అయినది. సుమారు 2,000 ఎకరాల భూమి తీసుకున్నారు. అయినప్పటికీ ఇది ప్రభుత్వంవద్ద ఈనాటికీ పెండింగ్‌లో ఉంది. సంవత్సరం నుండి ఇది పెండింగ్‌లోనే ఉంది. తెలంగాణా వెనుకబడిన ప్రాంతమని, ఇక్కడి ప్రాజెక్టులు పూర్తిచేయలేకపోయామని, ఇరిగేషన్‌లోకూడా నష్ట పోయామని బాధపడుతున్నాము. తెలంగాణాకు వచ్చిన ప్రాజెక్ట్ అన్ని ఈవిధంగా చేయటంవల్ల పూర్తికాకుండా పోయే అవకాశం ఉంది. కనుక వెంటనే దీనికి క్లియరెన్స్ ఇవ్వాలి. సుమారు 2,000 ఎకరాల భూమిని రైతులవద్ద తీసుకున్నారు. ఆ ప్రాజెక్ట్ పూర్తయితే పిల్లలకు ఉద్యోగాలు దొరుకుతాయనే ఆశ మా కరీంనగర్ రైతాంగంలో ఉంది. కనుక దీనిని వెంటనే పూర్తిచేయాలి. గౌరవమంత్రివర్యులు కాడా మీటింగ్‌కు వచ్చినప్పుడు చిలువకోడూరువద్ద చిన్ననీటి వనరుల సద్వినియోగానికి సంబంధించిన ఒక ప్రాజెక్ట్ అప్లికేషన్ సి.ఇ.గారికి ఇచ్చాను, మంత్రిగారికి ఇవ్వలేదు. దీనికి సంబంధించిన ప్రపోజల్ ఇప్పటివరకు పంపలేదు, పెండింగ్‌లో ఉంది. పెద్దపెద్ద ప్రాజెక్టులు కట్టాలంటే ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.2 లక్షల వరకు అవుతుంది. మొత్తం ప్రాజెక్ట్ పూర్తయ్యేసరికి సుమారు రూ.20 కోట్లు కావాల్సి ఉంటుంది. అదే చిన్ననీటి వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చిన్నచిన్న ప్రాజెక్టులను నిర్మిస్తే రూ.10 లక్షలనుండి రూ.20 లక్షల ఇన్‌వెస్ట్‌మెంట్‌తో సుమారు వెయ్యి ఎకరాలకు నీరందించవచ్చు. బొల్లాపల్లి మండలంలో ఉన్న చిలవకోడూరువద్ద నెలకొల్పమంటున్న చిన్ననీటి వనరుల ప్రాజెక్ట్ ఇటువంటిదే. ఇటువంటి చిన్ననీట వనరులు చాలా ఉన్నాయి. వెలుగుపాడులో ఇటువంటిది ఒకటి ఉంది. నేను మంత్రివర్యులను కలిసి అప్లికేషన్ ఇస్తాను.

రాష్ట్రంలో చిన్ననీటి వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. నీటిద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ వ్యవసాయ భూములను సాగులోకి తీసుకురావచ్చు. ఈమధ్య కాలంలో పలు వార్తా పత్రికల్లో చూస్తూనే ఉన్నాము. ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన కార్యాచరణ ప్రణాళికను చూశాము. అమెరికాలో వ్యవసాయంపై ఆధారపడే వారి సంఖ్యను తక్కువచేయమని వారు చెబుతున్నారు. అమెరికా ప్రపంచబ్యాంక్‌ను శాసించగలిగే స్థాయిలో ఉంది. మన పరిస్థితి వేరు, ఇక్కడ కుదరదు. మన దేశంలో 35% నుండి 40% ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. వారందరూ వ్యవసాయంపైనే ఆధారపడి బ్రతుకుతున్నారు. కనుక మనం తప్పనిసరిగా వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి నీటి వనరులను సక్రమంగా వినియోగించుకోవాలి. ఈమధ్యన "నీరు, మీరు" కార్యక్రమంలో భాగంగా మండలానికి రెండు, మూడు గ్రామాల్లో పూడికతీసే కార్యక్రమాన్ని చేపట్టారు. రోజుకు వెయ్యి రూపాయలు ఇచ్చి ప్రొక్లెయినర్ సహాయంతో ఈ పూడికను తీసించారు. సుమారు రూ.2 లక్షలు వారికి చెల్లించటం జరిగింది. అదే రైతు కూలీలకు రోజుకు రూ.100 చొప్పున కూలీ ఇచ్చినట్లయితే ఆ పని పూర్తవటమేకాకుండా మనం వారికి పని కల్పించినట్లు కూడా అయ్యేది. వార్తాపత్రికల్లో ప్రచారం కోసం ఎన్నో కోట్ల రూపాయాలు ఆవిధంగా ఖర్చుచేస్తున్నారు. రైతాంగానికి వ్యవసాయ పనులు లేనప్పుడు ఈ పూడిక తీసే కార్యక్రమాలు పెట్టినట్లయితే వారికి ఖాళీ సమయంలో కూడా పని కల్పించిన వారమౌతాము. గతంలో food for work అనే పథకం క్రింద రైతు కూలీలకు పనికల్పించి బియ్యం, గోధుమలు మొదలైనవి పంచేవారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలినాలీ చేసుకుని బ్రతికే వ్యవసాయ కూలీలకోసం సదుద్దేశ్యంతో ఈ పథకం ప్రవేశపెట్టబడింది. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో పూడిక తొలగిస్తామని గౌరవమంత్రివర్యులు చెప్పారు. ఆ సమయంలో ప్రొక్లెయినర్స్ పెట్టకుండా వ్యవసాయ కూలీలచే ఆ పూడికను తీపించి వారికి పనికల్పించాలని కోరుతున్నాను. కరెంట్ విషయానికొస్తే సర్వారెడ్డిపల్లి గ్రామం నుండి ఒక రైతు నాకు ఫోన్‌చేశారు. 9 గంటలు సక్రమంగా కరెంట్ ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది. నిజానికి 6 గంటలకు మించి కరెంట్ ఇవ్వటంలేదు. ఈవిధంగా పరిస్థితులు ఉంటే మనం ఏవిధంగా లక్ష్యాన్ని చేరతామో ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించుకోవాలి. ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ నేను శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. గణపతిరావు: మేడమ్ స్పీకర్, మీరు నాకు మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు. ఈరోజు మీ ద్వారా సోదర శాసనసభ్యులందరికీ మనవిచేసేదేమంటే మాట్లాడిన వారందరూ కోట్ల రూపాయలు విలువచేసే ప్రాజెక్టులు కావాలని అడిగారు. నిధులు ఎక్కడనుండి వస్తాయనేది ఏ ఒక్కరూ మాట్లాడలేదు. ఈ ప్రాజెక్టులు పూర్తిచేయటానికి ఎంత డబ్బు కావాలి, ఏవిధంగా మనం ఆ డబ్బు సేకరించుకోవాలి అనే ఆలోచనతో సీనియర్ శాసనసభ్యులు ఎవరైనా మాట్లాడతారేమోనని భావించాను. కాని ఎటువైపునుండి కూడా అటువంటి ఆలోచనా విధానం రాలేదు. ఈ రాష్ట్రాన్ని, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలంటే అందుకు ఏ విధానం అవలంభించాలో మనందరం కలసి చర్చించుకోవలసిన అవసరం ఉన్నది. ఎన్నికలు అయిన తరువాత మనకు ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా అభివృద్ధిచేసుకోవాలి, ఏది చేస్తే రాష్ట్రం బాగుపడుతుందనే ఆలోచన ఉండాలే తప్ప పార్టీపరంగా, వ్యక్తిపరంగా మాట్లాడుకుంటే ఉన్న బండిని నాలుగు అడుగులు ముందుకు నడిపించి రెండు, మూడు అడుగులు వెనక్కునెట్టినట్లవుతుందని, అప్పుడు బండి కదలదని నా అభిప్రాయం. మాకు భారీ నీటిపారుదల శాఖామాత్యులు ఇచ్చిన బుక్స్‌లో ఉన్న లెక్కల ప్రకారం రూ.37,000 కోట్లు ప్రాజెక్ట్‌లకు అవసరం అవుతాయని ఉంది. అయితే మన బడ్జెట్‌లో ఎంత కేటాయిస్తున్నారనేది మనందరకూ తెలుసు.

రా.8.30

ఆ రకంగా ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలంటే అంత అమౌంట్ ఎక్కడి నుంచి తెస్తాం? మన దగ్గర నిధులు లేవు, వనరులు లేవు, ఎవరినైనా అప్పు అడగాలి. అప్పు అడిగితే ఎవరికో అమ్ముడుపోయారని ఈమధ్య అసెంబ్లీలో అదే చర్చ . నాకు తెలిసినంతవరకు ఒక బస్సులో పని చేస్తున్న డ్రైవర్‌కు గాని, కండక్టర్‌కు జీతాలు పెరగాలని గొడవ చేస్తున్నారు. ఒక టెంట్ వేస్తున్నారు.ఆ టెంటు లో కూర్చుని డ్రైవర్‌కు, కండక్టర్‌కు జీతాలు పెరగాలని గొడవ చేసిన తర్వాత, వారికి జీతాలు పెంచిన తర్వాత

, ఆ బస్సు మీద డబ్బులు రావాలంటే ప్రయాణీకులు మీద భారం వేయవలసి వస్తోంది. ప్రయాణీకులకు ఛార్జీలు పెంచితే, ఎవరైతే డ్రైవర్స్‌కు, కండక్టర్స్‌కు జీతాలు పెంచాలని గొడవ చేశారో, అదే వ్యక్తులు మళ్లీ బస్ ఛార్జీలు పెంచరాదని అంటున్నారు. ఇది ఏ రాజకీయమో నాకు అర్థం కావడం లేదు. ఎప్పుడైనా మనం బస్టాండ్‌కు వెళ్లి కూర్చుంటే, ప్యాసింజర్‌కు అదేవిధంగా ఎక్స్‌ప్రెస్‌కు వేరియేషన్ చూస్తే విశాఖ నుంచి శ్రీకాకుళం ప్యాసింజర్ బస్సుకు రూ.25 వుంటే, నాన్‌స్టాప్‌కు రూ.40 వుంటుంది. ఎవరైనా సామాన్య ప్రజానీకం నాన్‌స్టాప్‌లో వైజాగ్‌కు వెళ్లాలనే ఆలోచనలోనే వున్నారు గాని రూ.15 తక్కువగా వుంది కాబట్టి మనం ప్యాసింజర్లోనే వెళదామనే ఆలోచన ఆ ప్రజలకు లేదు. మనం అసెంబ్లీలో కూర్చున్నాం, పార్టీలపరంగా మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొడుతూ వారిని అభివృద్ధి వైపు మళ్లించడం లేదు. ఒక వ్యక్తి ఆలోచనా విధానం ఎప్పుడూ ఒకే రకంగా వుండాలి. నాకు రాజకీయం తెలిసినంతవరకు, పేపర్లు చదువుతున్నప్పటి నుంచీ, ఇక్కడ సభ్యులు మాట్లాడుతున్న విధానం ఏమిటో అర్థం కావడం లేదు. ట్రెజరీ బెంచీల్లో వున్నపుడు ఒక రకంగా మాట్లాడతారు, అపోజిషన్‌లో వున్నపుడు మరొక రకంగా మాట్లాడుతున్నారు. అందరికీ మనవి చేసేదేమంటే మనమందరమూ రాష్ట్రం కోసం కలసి పని చేయవలసిన అవసరం వుంది. ప్రాజెక్టులను పూర్తి చేయడానికి రూ.37వేల కోట్లు కావలసి వుంటే, మా జిల్లాకు సంబంధించి వున్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి వచ్చే నిధులను చూస్తే రూ.900కోట్లు కూడా రావడం లేదు. విజయనగరం జిల్లాకు రూ.800 కోట్లు వస్తోంది, యావరేజ్‌గా ప్రతి జిల్లాకు రూ.1700 కోట్లు పడుతోంది కాని మాజిల్లాకు రూ.900కోట్లు పడుతోంది. ఆ రకంగా వేరియేషన్ వుంటే వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిలోకి తీసుకరావడం కష్టమని మనవి చేసుకుంటున్నాను. ఈ ప్రాజెక్టులు పూర్తి కావడానికి మనమందరమూ కలసి ఒకే ఆలోచన విధానంలో, సరైన పంథాలో ఆలోచించి ఈ గ్రామీణ ప్రాంతాలను, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయవలసిన అవసరం వుందని మీద్వారా తెలియజేసుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ:- అధ్యక్షా, మీద్వారా మేజర్ ఇరిగేషన్ మంత్రిగారికి మా నియోజకవర్గం ప్రక్కన జరుగుతున్న అవకతవకల గురించి చెప్పాలని ఇంతసేపు ఇక్కడ కూర్చున్నాను. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల్లో మురికి నీరు వెళ్లాలంటే ఉప్పుటేరు ద్వారా సముద్రంలోకి వెళ్లవలసిన పరిస్థితి వుంది. ఆచంట నియోజకవర్గానికి సంబంధించినటువంటి ఆచంట ప్రక్కన వుండే యలమంచిలి నుంచి మురుగు నీరు వెళ్లాలంటే అవుట్ ప్యాసేజ్ ద్వారా నక్కలవాగు గుండా వెళ్లడం జరుగుతోంది. గోదావరికి నీరు వచ్చినపుడు అడ్డుకోవడానికి, వరదలు వచ్చినపుడు ఆటోమేటిక్‌గా నీరు బయటకు వెళ్లడానికి అక్కడ షట్టర్స్ వున్నాయి. సుమారు 150 సంవత్సరాల క్రితం కాటన్ మహాశయుడు దాన్ని నిర్మాణం చేయడం జరిగింది. ఈమధ్యలో అది బాగా శిథిలం అయ్యే పరిస్థితుల్లో వుంటే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఐదు సంవత్సరాల క్రితం రూ.5కోట్లు ఇచ్చి దాన్ని బాగుచేయాలని చెప్పి నిధులు ఇవ్వడం జరిగింది. 150 సంవత్సరాల క్రితం కాటన్ మహాశయుడు నిర్మించిన కట్టుబడి గురించి ఈ ఇంజినీర్లకు కావడం లేదంటే మన ఇంజినీరింగ్ వ్యవస్థ ఏవిధంగా వుందో తేటతెల్లం అవుతోంది. ఆయన ఆ కాలంలో గుర్రం మీద తిరుగుతూ, సముద్రమట్టం కూడా తెలియని పరిస్థితుల్లో నిర్మాణం చేస్తే, ఎంతో అభివృద్ధి జరిగిన ఈ పరిస్థితుల్లో రూ.5 కోట్లతో కూడా పనులు పూర్తి చేయకపోవడం వల్ల ఈ మధ్య వచ్చిన ముంపునకు 1500 ఎకరాలు మునిగిపోయి రైతులు ఆందోళన చెందుతుంటే కలెక్టర్‌గారు జోక్యం చేసుకున్న తర్వాత మురుగునీరు వెళ్లిన పరిస్థితి వుంది. అందరూ నీరు లేక ఏడుస్తుంటే, మేము నీరు ఎక్కువ అయింది, బయటకి మురుగు నీరును పంపించడానికి కాలువలు కావాలనే పరిస్థితి వుంది. 1983 నుంచి కురిసిన వర్షాల వల్ల అనేకు ఇబ్బందుకు గురికావడం జరిగింది. కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది, అయితే జరిగిన అవకతవకల మీద ఎన్నోసార్లు సభ దృష్టికి కూడా తీసుకరావడం జరిగింది. గతంలో కొవ్వాడ కాలువకు సంబంధించి అవకతవకలు జరిగాయి, మేనేజ్‌మెంటు చేసేవారు అడ్డంగా తినేశారని చెప్పడం జరిగింది. సుబ్బరామిరెడ్డిగారు వెళ్లి చూసి, ఆవిషయం గురించి చెప్పేవరకు చాలామందికి నమ్మకం కలుగలేదు. అక్కడ అవకతవకలు జరిగాయని ఆయన కూడా చెప్పారు. ఈ రూ.5కోట్లకు సంబంధించి కూడా అవకతవకలు జరిగాయి. సుబ్బరామిరెడ్డి గారిచే విచారణ చేయించి సంబంధిత కాంట్రాక్టర్ల మీద, ఇంజినీర్ల మీద చర్యలు తీసుకోవాలని

కోరుతున్నాను. రూ.5కోట్లతో పూర్తి కావలసిన పనికి ఇంకా రూ.4కోట్లు కావాలని అంటుంటే, మన అంచనాలు ఏరకంగా వున్నాయో అర్థం కాని పరిస్థితి . ఇంతకు ముందు కొత్తగా వచ్చిన సభ్యులు చెబుతున్నారు, ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే రూ.37వేల కోట్లు కావాలని. వందల, వేల కోట్లు ఇచ్చినా పనులు పూర్తయ్యే పరిస్థితి లేదు. అంచనాలకు మించి పనులు చేస్తున్నారు, ఆర్ అండ్ బిలో కూడా కేటాయించిన నిధులతో పనులు జరగడం లేదు. జరుగుతున్నటువంటి అవకతవకల మీద విచారణ చేయించాలి. సుబ్బరామిరెడ్డిగారిని ఈమధ్యన నేను కలిశాను. ఆయనకు సరైన స్టాఫ్ ఇవ్వలేదు, కేవలం అలంకార ప్రాయంగా ఆయనను కుర్చీలో కూర్చోబెట్టారు. ఆయనకు సరైన సదపాయాలు కల్పిస్తే ఇటువంటి అవకతవకలను నివారించడానికి అవకాశం వుంటుంది. ఇరిగేషన్ మంత్రిగారిని, ఇక్కడ వుండే మంత్రులందరినీ కోరేదేమంటే , నిధులు ఇచ్చిన తర్వాత అవి నిష్ప్రయోజనం కాకుండా చర్యలు తీసుకోవాలి. అవకతవకలు జరిగిన చోట వెంటనే స్పందించి సుబ్బరామిరెడ్డి గారిచే ఎంక్వైరీ చేయించి తగు చర్యలు తీసుకోవాలనికోరుతున్నాను.

శ్రీ కె.విజయరామిరెడ్డి(ఉదయగిరి):- అధ్యక్షా, మీకు ధన్యవాదాలు. మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు చాలా యాక్టివ్‌గా వున్నారు. కాని మైనర్ ఇరిగేషన్‌కు మాత్రం చాలా తక్కువ నిధులను ఎలోకేట్ చేసుకున్నాం . మేజర్ ఇరిగేషన్‌కు రమారమి రూ.4000కోట్లు ఎలోకేట్ చేసుకుంటే, మైనర్ ఇరిగేషన్‌కు రూ.240కోట్లు ఎలోకేట్ చేసుకున్నాం. ఈరోజు గ్రామీణ ప్రాంతాల్లో మైనర్ ఇరిగేషన్ మీద ఎన్ని నియోజకవర్గాలు, ఎన్ని ప్రాంతాలు ఆధారపడి వున్నాయో మనం ఈ సందర్భంగా గుర్తించాలి.

ఈనాడు మాజిల్లాలోని మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించిన కొన్ని విషయాలను మీదృష్టికి తీసుకొస్తున్నాను. గొలుసుకట్టు చెరువులు, చెయిన్ ఆఫ్ ట్యాంక్స్ అంటే ఒకే వాగుమీద, ఒకే కోర్సు మీద రమారమి పది, పదిహేను చెరువులు నిర్మాణం జరుగుతున్నాయి. పైన ఒక్క చెరువు తెగిపోతే పదిహేను చెరువులు కూడా తెగిపోయని సంఘటనలు ఉన్నాయి. వీటి మీద మనం టెక్నికల్ యాస్‌పెక్ట్‌లో దృష్టి పెట్టకపోతే గ్రామీణ ప్రాంతాల్లో మైనర్ ఇరిగేషన్ పూర్తిగా దెబ్బతినే ప్రమాదం వుంది. కాబట్టి ఈ మైనర్ ఇరిగేషన్ మీద చాలా దృష్టి పెట్టవలసిన అవసరం వుంది. చెరువు గట్ల మీద కర్ర తుమ్మ చెట్లు వున్నాయి, మైనర్ ఇరిగేషన్ మంత్రిగారు ఈ ఇష్యూను సీరియస్‌గా తీసుకుంటారని అనుకుంటున్నాను. ఈ కర్ర తుమ్మను ఒక ప్రాంతంలో జపాన్ తుమ్మ అంటారట. ఎక్కడో ఉత్తరప్రదేశ్ నుంచి మొదట్లో నెల్లూరు ప్రాంతానికి ఇది వచ్చింది. ఈనాడు ఒక మహమ్మారిగా చెరువుల లోతట్టులో, ట్యాంక్ బెడ్స్ మీద, అదేవిధంగా ఆయకట్టు ప్రాంతాన్ని ఆవరించడం వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. దాన్ని మనం నిర్మూలించకపోతే, ఎంత నిధులు ఖర్చు పెట్టినా, ఎంత డెవలప్ చేసినా రైతులకు పంట దక్కే అవకాశం లేదు. లాస్ట్ ఇయర్ చూశాం, మనకు బాగా డ్రౌట్ వచ్చింది,అపుడు ఈ కర్ర తుమ్మ ట్యాంక్ బెడ్ల లో బాగా పెరిగింది. ఆతర్వాత ఎక్కువ వర్షాలు రావడం వల్ల చెరువులు తెగిపోయాయి. రెండు విధాలుగా మైనర్ ఇరిగేషన్ సోర్సెస్ దెబ్బతింటున్నాయి. కావున టెక్నికల్‌గా చర్యలు తీసుకోవడానికి ప్రత్యేకంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి. చెరువులు పరిస్థితి చాలా దారుణంగా వుంది.

రా.8 .40

100 చెరువులు వుంటె, 2000 సంవత్సరరలో 8० చెరువులు వుంటాయా లేదాయని అనుమానంగా వుంది . రానురాను పరిస్థితి ధారుణంగా వుంది . మంచి ఎస్టిమేట్ ఇచ్చారు – బాధ్యతలు ఇచ్చారు . ఫండ్సు ఎలాట్ చేసి, లోకల్‌గా వుండేవాటిని మొబిలైజ్ చేసి, కొంత కంట్రిబ్యూషన్ కింద మనం చేపట్టకపోతే, మైనర్ ఇరిగేషన్ రంగం ప్రత్యేకంగా పంచాయతిరాజ్ చెరువులుగాని, పూర్తిగా దెబ్బతింటాయి . వ్యవసాయ రంగం పూర్తిగా నష్టపడుతోంది . మా ప్రాంతంలో, మా నెల్లూరు జిల్లా ఒక వరద ప్రాంతం –– 11 నియోజక వర్గాలు వుంటె, వాటిల 10 నియోజకవర్గాలకు సోమశిల ద్వారా నీరు వచ్చే అవకాశం వుంది . ఒక్క ఉదయగిరికి మాత్రం ఒక బొట్టు నీరు కూడా వచ్చే అవకాశం లేదు . మా ప్రాంతం ఎప్పటి నుండో వెనుకబడి వుంది . ఈ ప్రకృతి వైపరిత్యాలు , కరువులు,

వరదలు కారణంగా ఇప్పటికి కూడా చాలా వెనుకబడి వుంది. సోమశిల ప్రాజెక్టు నుంచి లిఫ్టు ఏర్పాటు చేస్తే మా ఉదయగిరి ప్రాంతానికి నీరు వస్తుంది అని ఇంజనీర్లు చెపుతున్నారు. ఎన్నో క్యూసెక్కుల నీరు వస్తుంది. 70 -80 టిఎంసిల నీరు వృధాగా వెళ్లిపోతున్నది. 4 – 5 టిఎంసిల నీరును ఉదయగిరికి డైవర్టు చేస్తే అక్కడ వుండె మైనర్ ఇరిగేషన్ చెరువులకు డ్రై లాండుకు నీరు ఇచ్చినవారము అవుతాము. దాని మీద దృష్టి పెట్టాలని మీకందరికి తెలియచేసుకుంటున్నాను. మా సోదరులు శ్రీ బ్రహ్మయ్యగారు అన్నట్లుగా నెల్లూరు నేల చదరం అవుతుందని శాసనసభలో చెప్పారు. దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. సోమశిల ప్రాజెక్టు డిజైన్ లోపం, ఆ కాంట్రాక్టు లోపం, ఫండ్సు కంటెన్యూగా ఇవ్వకపోవడం వల్ల ఇబ్బంధులు జరుగుచున్నాయి. ప్రత్యేకంగా నెల్లూరు కు నిధులు ఇవ్వాలి. నిన్న మొన్న చూశాము. మా తెలంగాణా, మా రాయలసీమ, మా సర్కారు అని మాట్లాడారు. ఒక్క గట్టు, ఒక్క కాలువ ఇక్కడ, ఈ ప్రాంతంలో -- కంభం, మార్కాపురం, గిద్దలూరు లలో ఏమీ లేదు. ఆ ప్రాంతం వచ్చి చూస్తే తెలుస్తుంది. ఎంత దయనీయ పరిస్థితిలో ప్రజలు వున్నారో తెలుస్తుంది. ఇక్కడ వెలుగొండ ప్రాజెక్టు వస్తే తప్ప , శివరామసాగర్ రిజర్వాయరు విస్తే తప్ప – అప్పర్ భాగంలో ఏర్పాటు చేస్తే తప్ప ఉదయగిరి కి న్యాయం జరగదని ఈ సందర్భంగా మీకు తెలియచేసుకుంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య;– ధన్యవాదాలు – ఎక్కువ సమయం లేదు . కొన్ని విషయాలు సూటిగా అడుగదలచుకున్నాను. మా రాయలసీమ లో 65 నుంచి 81 శాతంవరకు వర్షం మీద ఆధారపడి వుంది. 83 వరకు కూడా వరి అన్నం మాత్రం ఎక్కువ చూడలేదా. తరువాత, తెలుగుదేశం పార్టీ ఏర్పాటుచేసిన తరువాత శ్రీ ఎన్‌టి. రామారావుగారు వచ్చి ఈ జొన్న అన్నం , కొర్ర అన్నం తింటున్నారని, వరి అన్నం ఈ మాదిరిగా వుంటుందని రాయలసీమ ప్రజానీకానికి చూపించారు. ఆ తరువాత ఆయన కృష్ణానది నీరును మళ్లించి , వీరికి శాశ్వతంగా వరి అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో , తెలుగు గంగ, హంద్రి నీవా, గాలేరు నగరి సృజల స్రవంతి ద్వారా ఏర్పాటుచేసి, లక్షలాది ఎకరాలకు నీరు ఇవ్వాలనే ఏర్పాటు చేశారు. కె..సి. కెనాల్‌కు వరదలవల్ల గండ్లు పడ్డాయి. దానికోసం ఓఎస్ ఇఫ్ నుంచి కోట్లాది రూపాయలు ఇచ్చారు. పనులు త్వరగా చేపట్టడం జరిగింది. టెండర్సులో 150 పర్సెంటు, 8ం పర్సెంటు ఎక్సెస్ పెట్టి దుర్వినియోగం కాకుండా వాటిని సక్రమంగా ఉపయోగపడేటట్లు చూడాలి. కెసి. కెనాల్ ఆయకట్టుకు నీరు అధించడానికి గండ్లను పూడ్చి రైతులను ఆదుకోవాలని, నీరు ఇవ్వాలని కోరుతున్నాను. తెలుగు గంగ అన్నారు. గత డిఆర్‌డిసి మీటింగులో, తెలుగు గంగ, గాలేరు నగరి గురించి అధికారులు వయలేషన్‌గా మాట్లాడితే నేను బాధపడ్డాను. తెలుగు లేదు – గంగ లేదు అని ఒక అధికారి మాట్లాడారు. చాలా బాధతో మంత్రిగారి దృష్టికి, మీ దృష్టికి తెస్తున్నాను. దీనికి ఇప్పుడు కేటాయించిన నిధులు 80 కోట్లు మాత్రమే వున్నాయి. అది చాలా తక్కువగా వుంది. ఆ నిధులను ఎక్కువగా బడ్జెట్‌లో కేటాయించాలని కోరుచున్నాను. పెండింగులో వున్నవాటికి త్వరలో నిధులను, ముఖ్యంగా సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి ఇవ్వాలి. కొంతవరకు దుర్వినియోగం అక్కడక్కడ జరుగుతున్నది. నష్టపరిహారరలో కూడా జరుగుతున్నది. ప్రభుత్వం తగువిధంగా ఐడెంటిఫై చేసి , ఇన్‌ఫ్రాస్ట్రక్చరును ఇయర్‌మార్కు చేస్తే ఆ దుర్వినియోగం జరగదు. కోట్లాది రూపాయలు సేవ్ అవుతాయి. పవర్‌సెక్టారులో పేద రైతుల మీద ఎలక్ట్రిసిటి ఛార్జెస్ పెంచారని అంటున్నారు. మీద్వారా పవర్ మినిస్టరుగారిని రెక్వెస్టు చేస్తున్నాను. ఈ మధ్య ఎలక్ట్రిసిటి సమయం లేకుండా మా ప్రాంతంలో కొందరు బెంగుళూరు నుంచి సోలార్‌తో నడిచే పంపుసెట్లను తీసుకువచ్చారు. 10 మీటర్లు నుంచి 100 అడుగుల లోతు నుంచి నీరును లాగుతున్నది. అటువంటి సామర్థ్యాన్ని కలిగినటువంటి మోటార్లు కూడా వచ్చాయి. సోలార్ సిస్టమ్ గురించి మంత్రిగారికి మనవిచేస్తున్నాను. దీని వల్ల కరెంటు బాధలు తగ్గే అవకాశం వుంది. ఎట్లాగైతే మీరు డ్రిప్ ఇరిగేషన్ మీద, 70 పర్సెంటు సబ్సిడీ ఇస్తున్నారో అలాగే వీటికి కూడా ఇచ్చి చేయాలి. సబ్సిడి కేంద్రప్రభుత్వం నుంచి తెప్పిస్తే కొంతవరకు

రైతులు పై భారం తగ్గుతుంది. మోటార్లు బెంగుళూరు నుంచి తెచ్చిన వి సోలార్ సిస్టమ్ ద్వారా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7.౦౦ గంటల వరకు రన్ అవుతున్నాయి. రెండున్నర ఈంచ్‌ల వాటర్ పోయగలుగుతుంది. కాబట్టి, దీనిని ప్రభుత్వం ఆలోచించాలి. రైతులు చెప్పారు. కన్స్యూమర్స్ వాడే హీటర్స్‌కు పవర్ కన్‌సంప్షన్ ఎక్కువ అవుతుంది. సోలార్ వల్ల మీటర్లు తక్కువ తిరిగే అవకాశం వుంది. కాబట్టి, వాటిని ఇంట్రడ్యూస్ చేస్తే బాగుంటుంది. ఇతర వాటికి సబ్సిడీస్ ఎట్లాగూ ఇస్తున్నారు. 75 పర్సెంటు డ్రిప్ ఇరిగేషన్‌కు ఇస్తున్నాము. వీటికి కూడా ఇస్తే బాగుంటుంది. దానిని కూడా ప్రోత్సహించి ఇన్‌డైరెక్టుగా ఈ భారాన్ని తగ్గించడానికి ఏదైనా ప్రయత్నం చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను.

శ్రీ జి.ఎస్. రావు :- వ్యవధి తక్కువగా వుంది. చాలా అవసరం అయినటువంటి నాలుగు పాయింట్సు మాట్లాడతాను. ఎక్కువ టైమ్ తీసుకోను. ముఖ్యంగా, గోదవరి జిల్లాలో ని ఇతర ప్రాంతాలకు సంబంధించిన విషయాలు సభ ముందు ఉంచవలసిన అవసరం వుంది. ఎందుకంటె, గోదావరి మహా నది – ఆ మహానది కి ప్రతి సంవత్సరం వరదలు వస్తాయి. సంవత్సరానికి రెండు సార్లు, వస్తాయి. కొన్ని కొన్ని విషయాలలో నీటిపారుదల శాఖ వారు చూపిస్తున్న కారణాలు చాలా ఆశ్చర్యకర ంగా వుంటుంది. ఉదాహరణకు చెప్పాలంటె, ఎన్నో విషయాలున్నాయి. కాని సమయం లేదు. ముఖ్యమైన విషయాలు చెపుతున్నాను. కొవూరు నియోజకవర్గంలో విజ్జేశ్వరం అనే గ్రామం వుంది.ఆ గ్రామం వరద వచ్చినప్పుడు నీటి ప్రవాహంకంటె 10 అడుగులు కింద వుంటుంది. ఫ్లడ్ బ్యాంకు రివిట్‌మెంట్ లేదు. ఓన్లీ మట్టి బ్యాంకు. అయితే, మొన్న జూలైలో అక్కడ గండి పడే ప్రమాదం వుందని అధికారులకు చూపించడం జరిగింది. గండి పడి విడిపోయి ఒక బిలంగా ఏర్పడినప్పుడు ఆ రోజున జూలై 19వ తారీఖున వరదలు గురించి నేను సంబంధిత అధికారులకు, కలక్టరుకు చెప్పాను. కాని వారు ఏరకమైన చర్య తీసుకోలేదు. మళ్లీ మొన్న ఆగస్టులో వరదలు వచ్చాయి. మొత్తం జిల్లా అంతట కూడా –
రా. 850

విజ్జేశ్వరం దగ్గర గండి పడిపోతే, మొత్తం జిల్లా అంతా కొట్టుకుని పోతుందని ఆందోళన పడ్డారు. అప్పుడు కూడా నేను విజ్జేశ్వరంలో వుండె ఎస్.ఇ.లకు, అక్కడ వుండె జిల్లాకలెక్టర్‌కు అందరికి చెప్పడం జరిగింది. తరువాత, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటె, అంత పెద్ద వరద వచ్చినప్పుడు గోదావరికి గండి పడడం ఎంత ప్రమాదమే ఆలోచించాలి. గోదావరికి గండిపడడం అంటె, ఒక జిల్లా కొట్టుకుపోయేటటువంటి విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను దానిని వారు సాదాసీదాగా తీసుకుని, అధికారులందరు, డబ్బు లేదని, ఏదో సామాన్యమైన వెదురు బొంగులతో, పురికోసుతో కట్టి, ఇసుక బస్తాలు పెట్టి కట్టారు. ప్రజల అదృష్టం – రాష్ట్రం అదృష్టం – వరద పొంగిపోయి, గండి పడుతుందని వందలాది, వేలాది ప్రజలు చూసివెళ్తున్నారు. అటువంటి సందర్భంలో గోదావరి వరద తగ్గుతున్నది అనేటటువంటి విషయం తెలియగానే ప్రజలు రిలీఫ్ పొందారు. ఇలాంటి ప్రతి విషయాన్ని కూడా నీటిపారుదల శాఖాపరంగా దాని మీద చర్య తీసుకోకపోవడం చాలా ఆశ్చర్యకరంగా వుంది. ఫ్లడ్ బ్యాంకు రివెట్‌మెంటు ఎందుకు కట్టలేదు. గోదావరి మహానది విజ్జేశ్వరం దగ్గర ఉధృతంగా పెరుగుతున్నప్పుడు రివెట్‌మెంటు ఎందుకు కట్టలేదని మీ దృష్టికి తెస్తున్నాను. వెంటనే చర్యలు తీసుకోవాలి. ఇది చాలా ప్రమాదకరం. ఎప్పుడు అయినాసరె, ప్రమాదం వస్తే, ఆ మంత్రిగారు బాధ్యత వహించాలని తెలియచేస్తున్నాను. ఇంకొక విషయం –– గౌరవసభ్యులు ఇప్పుడే పువ్వాడ కాలువ గురించి మాట్లాడారు. అది నా నియోజకవర్గంలో వుంది. ఇది సుమారు రెండు సంవత్సరాల క్రితం 9 కోట్లు ఖర్చు చేశారు. అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. అప్పుడు నేను సభ్యుడిన కాదు. ఏదో సబ్బరామిరెడ్డి గారి కమిటి కూడా అప్పాయింటు చేశారు. దాని మీద ఇంతవరకు ఏరకమైన రిపోర్టు రాలేదు. ఆ రిపోర్టు వెలుగుచూడలేదు. పువ్వాడ కాలువ పరిస్థితి చూస్తే,–– కాలువ లేదు, గట్లు లేవు, ఎక్కడ ఖర్చు చేశారు? ఎక్కడ

తవ్వారు? ఎవ్వరికీ అర్థం కాలేదు . ఎదర త్రవ్వలేదు – వెనక త్రవ్వారు . లేని పోని ప్రమాదం తెచ్చారు . ఆ పొలాలలో నుంచి ప్రవాహం పోయి అలా సముద్రంలో కి పోతున్నది . వెనక త్రవ్వి ముందు త్రవ్వకపోవడం వల్ల అక్కడ నీరు స్టాగ్నేట్ అయి సుమారు 10 ఎకరాలు ముంపునకు గురి అవుతున్నది . ఈ సంవత్సరం కూడా రైతులు విపరీతంగా నష్టపోయారు . ఏ రకమైన చర్యలేదు . రిపోర్టు ఎక్కడ వుందో, కమిటి ఎక్కడ వుందో , దీని మీద ఇలాంటి ముఖ్యమైన విషయాల మీద కూడా రిపోర్టు వెలుగు చూడకపోతే ప్రజలకు ఏమి న్యాయం జరుగుతుంది మేడమ్ . ఇంకొక పెద్ద విషయం ప్రస్తావన చేయాలి . వరద కారణంగా గోదావరి ప్రాజెక్టు నుంచి 1480 టిఎంసిలు వాటర్ మనకు గో దావరి నదిలో అవెలిబిలిటి వంది . దాంట్లో, 7395 టిఎంసిలు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు .సగము నీరు వృధాగా సముద్రంలోకి పోతున్నది . పోలవరం ప్రాజెక్టు కట్టి, రిజర్వాయరు కట్టినప్పుడు ఈ వరదలు తగ్గుతాయి . ఆ ప్రాజెక్టు వల్ల సుమారుగా మా జిల్లాలో 5 లక్షల ఎకరాలు సాగు అవుతుంది . గోదావరి జిల్లాను 'రైస్ బౌల్ ' అంటున్నారు . అంటే 60 శాతమే ఇరిగేటెడ్ ఏరియా వుంది . 40 శాతం డ్రై లాండు వుంది . ఈ ప్రాజెక్టు విషయంలో ఇంకా క్లియరెన్సు రాలేదని, దర్యాప్తు జరుగుతోందని, ఈరకంగా చెపుతూ వున్నారు . నా నియోజకవర్గంలో సుమారు నాలుగు లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ వున్నాయి . కుమారదేవ, ఏగేసిపురం, పెండ్యాల, లాంటివి వున్నాయి . ఇరిగేషన్ స్కీమ్స్‌ను ఎప్పుడో 35 – 45 సంవత్సరాల క్రితం ఇన్‌స్టాల్ చేశారు . పంపు సెట్స్ అప్పుడు పెట్టారు – ఏదీ పనిచేయడం లేదు . కరెంటు ప్రాబ్లమ్ ఒకవైపు, పంపుసెట్స్ రిపేరు ఇంకొక వైపు . రైతాంగం అంతా వేలాది ఎకరాలు డ్రైలాండు లో వాటర్ సప్లయి లేక ఎండిపోయి నష్టం జరుగుతున్నది . అందుకు సంబంధిత మంత్రిగారు బాధ్యులు . ఈ విషయం మంత్రిగారు రాజమండ్రికి వచ్చినప్పుడు చెప్పడం జరిగింది . ఒక మీటింగులో మొత్తం అంతా కలిసినప్పుడు వారి దృష్టికి తెచ్చినప్పుడు వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు . ఏ చర్యకూడా లేదు .

శ్రీ సిహెచ్ . అయ్యన్న పాత్రుడు ;– అధ్యక్షా, టైమ్ చాలా అయింది . 5 నిముషాల్లో పూర్తిచేస్తాను . ఎలక్ట్రిసిటి మినిస్టరుగారు మూడు గంటలు మాట్లాడడానికి రెడిగా వున్నారు . సైన్సు అండ్ టెక్నాలజి ఎన్‌విరాన్‌మెంటు శాఖలో నాలుగు సంస్థలున్నాయి – 1 . ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విజ్ఞాన మండలి . 2 . ఆంధ్రప్రదేశ్ విజ్ఞానకేంద్రం 3 . ఆం . ప్ర . కాలుష్య నియంత్రణ మండలి . 4 . పరిసరాల పరిరక్షణ , శిక్షణా పరిశోధనా సంస్థ . ఈ సంస్థ ద్వారా శాస్త్రీయ దృక్పథంతో చేతివృత్తుల వారికి గిరిజనులకు పరిజ్ఞానం అందించడం జరుగుతున్నది . గ్రామీణ ప్రాంతాల్లో ఇందన వనరులను ఉపయోగించడం, పరిజ్ఞానం పెంచడం కోసం విద్యార్థులకు ద్రవ్యరూపేణా సహాయం అందించడం జరుగుతున్నది . ఈ పథకం కింద 15 జిల్లాలలో, 30 మండలాలలో, మాత్రమే అమలు జరుగుతున్నది . కరింనగర్‌లో భీమదేవర పల్లిలో జాతీయ పైలట్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడం జరుగుతున్నది . రాబోయే రోజుల్లో నిధులను దృష్టిలో పెట్టుకుని మరో 30 మండలాలలో అమలుచయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది . ఈ పథకం ద్వారా 12 వేల కుటుంబాలకు పొగలేని పొయ్యిలను , నూతన్ స్టౌలను , వాటర్ ఫిల్టర్స్‌ను తక్కువ కాస్టుకు సరఫరా చేస్తున్నాము . అదేకాకుండా, విస్తరాకులు తాయారి, కుండలు తయారి, మోటారు వైండింగు, పంపుల రిపేర్, శిక్షణ, గ్రామీణ యువతీ యువతులకు శిక్షణ ఇస్తున్న సంగతి మనవిచేస్తున్నాను . ఈ పథకం ద్వారా అదిలాబాదులో, సుమారు 149 కుమ్మరి కుటుంబాలకు సహాయం చేయడం జరిగింది . 9౦ మందికి రకరకాల లక్క బొమ్మలు తయారుచేయడానికి శిక్షణ ఇవ్వడం జరిగింది . ఈ పథకం ద్వారా రేడియో రిపేర్, విద్యుత్ రిపేర్, విద్యార్థులకు సాంకేతికపరమైన పరిజ్ఞానం కల్గించాము . అవసరం అయితే, సెమినార్లు ఏర్పాటుచేశాము . ఎ పి . సైన్సు అండ్ టెక్నాలజి ద్వారా ప్రజలకు, విద్యార్థులకు ప్రదర్శనలు, ఉపన్యాసాలు, సెమినార్లు నిర్వహించడం జరుగుతున్నది . మన రాష్ట్రంలో 23 జిల్లాలలో విజ్ఞాన కేంద్రాలను, జిల్లాకు రెండు చొప్పున 44 నెలకొల్పడం జరిగిందని మనవిచేస్తున్నాను . కొత్త సహసాబ్దిలో సైన్సు పోటీలు పెట్టడం జరిగింది . ఆం .ప్ర . లో కాలుష్య నియంత్ర మండలిని ఏర్పాటుచేయడం జరిగింది . దాని ద్వారా కాలుష్య నియంత్రణకు నీటికాలుష్య నియంత్రణ చట్టాన్ని 21–1–1976లో తేవడం

జరిగింది . ఈ చట్టంలో నిబంధనల గురించి , విధుల గురించి అధికారాలు ఇవ్వడం జరిగింది . 5 అధికారాల్లో నీటికాలుష్య నియంత్రణ చట్టం, , 1981 వాయు కాలుష్య నియంత్రణ చట్టం, పర్యావరణ రక్షణ చట్టం కింద నియమాలు రూపొంధించడం జరిగింది . 1977 నీటికాలుష్య నియంత్రణ నియమాలు , 1991 పబ్లిక్ లయబిలిటి భీమా చట్టం తేవడం జరిగింది . కాలుష్యాన్ని తగ్గించడం ముఖ్య ఉద్దేశ్యం . కాలుష్యాన్ని తగ్గించడానికి సమగ్రరూపాన్ని తీసుకురావడానికి , రాష్ట్రప్రభుత్వానికి తగు సలహాలు ఇవ్వండి? నీటి నాణ్యత ప్రమాణాలు నిర్ణయించడం జరుగుతున్నది . నదులు, చెరువులు, పర్యావరణ పరిసరాల నాణ్యతలో వస్తున్న మార్పులు గమనించడం జరుగుతున్నది . అన్ని జిల్లాలలో పర్యావరణ సైన్సు సభలు నిర్వహించడం, ప్రజల్లో ఈ కాలుష్యంపై ఒక అవగాహన తీసుకురావడానికి సభలు నిర్వహించడం జరుగుతున్నది . పారిశ్రామిక వాడల్లో కాలుష్యాన్ని శుద్ధిచేసే ప్లాంట్లు
రా.9.00

అమలుచేయడానికి ఈ సంస్థ కృషిచేస్తున్నది . గౌరవసభ్యులు శ్రీ నర్సయ్యగారు మట్లాడుతూ, ట్విన్‌సిటిస్ కాలుష్యం గురించి ఆలోచించడం లేదన్నారు . హైదరాబాదులో ఎక్కువ వాయు కాలుష్యం వుంది . ఇండస్ట్రీస్ వల్ల కాలుష్యం ఎక్కువగా వుంది . 1996 నుంచి అన్ని వాహనాలకు పర్మిట్ నిర్ణయం అమలుచేయడం జరిగింది . కార్బన్ మోనాక్సైడు , హైడ్రో కార్బన్‌లపై పరిమితి విధించడం జరిగింది . వెహికిల్స్ చట్టం 1981 సెక్షనద్ 209 కింద ఒక నొటిఫికేషన్ జారీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది . అంతేకాకుండా, వాయుకాలుష్య నియంత్రణ కొరకు ఒక కార్యాచరణ ప థకాన్ని తయారుచేసి, త్వరలో అమలుచేయడానికి ప్రయత్నించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను . నగరంలో కాలుష్యానికి సంబంధించిన ఇండస్ట్రీస్‌ను గమనించి వాటిని నగరం బయట ఏర్పాటుచేయడానికి చర్యలు తీసుకుంటున్నాము . అధికారులకు ఆదేశాలు ఇచ్చాము . ఇప్పుడు ఉన్న కాలుష్య నియంత్రణను అమలుచేయడం కోసం త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటున్నాము . ఈ మధ్య ప్రభుత్వం ఏర్పాటుచేసిన జోనల్ ఆఫీసులో ఈ కార్యక్రమం ఫ్టేర్పాటుచేయడం జరిగింది . గౌరవసభ్యులు చాలా మంది కట్ మోషన్స్ ఇచ్చారు . వాటిని విత్‌డ్రా చేసుకుని ఈ డిమాండును ఏకగ్రీవంగా ఆమోధించాలని కోరుచున్నాను .

శ్రీ కె .ఇ . ప్రభాకర్ ;– అధ్యక్షా, సుజలాం, సుఫలాం, సస్యశ్యామలాం అన్నట్లుగా సిరులు పండించే నేల మనది . చిన్నతరహా నీటిపారుదల వనరులు రైతుల పాలి ట వరంగా భావించవచ్చు . అతితక్కువ కాలంలో, అతితక్కువ ఖర్చుతో నిర్వహణచేసే వెసులుబాటు ఈ చిన్నతరహా నీటిపారుదలకే వుంది . దీనికింద ఇప్పటికే 12 వరకు టాంకులు వున్నాయి . వీటి కింద దాదాపు 30 లక్షల ఎకరాలు సాగు అవుతుందని తెలియచేసుకుంటున్నాను . చాలావరకు ఈ రంగాన్ని నీరు మీరు అనే ప్రొగ్రామ్ గురించి చెప్పాలంటె టైమ్ లేదు . గౌరవసభ్యులు అడిగినదానికి స్పెసిఫిక్‌గా చెప్పుతాను . 10 లక్షల ఎకరాలు గాప్ ఆయకట్టు వచ్చిందా అని అడుగుచున్నారు . 15 పర్సెంటు టాంకులను పునర్నిర్మాణం పేరు మీద తీసుకుని గ్యాప్ ఆయకట్టు, ఇప్పుడు 10 లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చాము . గౌరవసభ్యులు శ్రీ రవీంద్రనాథ్‌రెడ్డిగారు వాటర్ ఎసోసియేషన్స్ ప్రెసిడెంట్సు గురించి చెప్పారు . కొన్ని చోట్ల అవకతవకలు జరుగుతున్నాయని చెప్పారు . అటువంటి ప్రెసిడెంట్లను రీకాల్ చేయడానికి ఒక చట్టాన్ని రూపొంధించడం జరిగింది . మొత్తం 7,764 నీటి సంఘాలను ఏర్పాటుచేయడం జరిగింది . కొత్త కాంట్రాక్టు సిస్టాన్ని పెట్టడం జరిగింది . అటువంటిది ఏమి లేదని తెలియచేస్తున్నాను . ఎందుకంటె రైతులు భాగస్వాములు చేయడం ద్వారా చాలావరకు అవినీతి తొలగిపోయింది . కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి ఈరోజు ఈ నీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగింది . 199౦వ సంవత్సరం , 1998 సంవత్సరంలో అమలులోకి తీసుకురావడం జరిగింది . కనీస పునరావాసం కింద ఒక జీవో నెం . 102 తీసుకురావడం జరిగింది . ఇంతకు ముందు సంవత్సరం చెరువులు తెగిపోయాయి . వాటి పునర్నిర్మాణం గురించి ఇప్పటికే అనేక పనులు చేపట్టడం జరిగింది . దురదృష్టవశాత్తు, ఈసారి వర్షాలు అధికంగా

రావడం వల్ల చాలావరకు చెరువులు తెగిపోవడం జరిగింది . మీ అందరికి తెలుసు – ఇప్పటికే రాష్ట్రంలో 258 దాకా చెరువులు తెగిపోయాయి . 190 చెరువులకు డామేజి జరిగింది . చిన్న చిన్న ఛానెల్సకు, పాక్షికంగా, పూర్తిగా ధ్వంసం అయ్యాయి . రైతాంగానికి, రాబోయే వర్షాకాలంలో -- ఒక నెలలో వారికి నీరు అంధించాలనే ఉద్దేశ్యంతో టెంపరరిగా చేయడం జరుగుతున్నది . పర్మినెంటుగా కూడా పనులు చేస్తారని తెలియచేస్తున్నాని . నవంబరులో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, పూర్తిస్థాయిలో నీటి నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని తెలియచేస్తున్నాను . నీరు – మీరు కార్యక్రమం కింద ప్రొక్లెయిన్లు పెట్టడం జరిగిందిని శ్రీ సత్యనారాయణ గౌడ్‌చెప్పారు . ఆ కార్యక్రమం కింద అనేక చెరువులలో వున్న సిల్టును తీసివేయడం జరిగింది . దాదాపు 1262 వరకు పూడికి తీసివేసే కార్యక్రమం చేపడుతూ, 677 వరకు పూర్తిచేయడం జరిగింది . వర్షాలు తొందరగా పడడంతో ఆ కార్యక్రమాన్ని నిలిపివేసి వచ్చే వేసవి కాలంలో పూర్తిగా ఏక్షన్ ప్లాను నిర్వహించి ఆ కార్యక్రమాన్ని చే యడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది . ప్రొక్లెయిన్స్ వాడి రైతు కూలీలకు పని కల్పించడం లేదని చెప్పారు . అటువంటిది ఏమీ లేదు . రైతు కూలీలు ముందుకు వస్తే, వారికి కూడా పని కల్పించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా వుంది . శ్రీ రాజలింగంగారు చేర్యాల నియోజకవర్గంలో పాలాయు చెరువు గురించి అడగడం జరిగంది . ఎ .పి . 3 ప్యాకెజిలో చేపడతామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . శ్రీ విజయ రామిరెడ్డిగారు – చైన్ టాంక్సు గురించి చెప్పారు . చాలావరకు కర్ర తుమ్మగాని, జూలిపొర అనే తుమ్మ టాంకు బండు మీద వుండడం వల్ల టాంకులకు ప్రమాదం ఏర్పడింది . వాటి నిర్మూలన కోసం అనేకమంది సైంటిస్టులను పంపడం జరిగింది . అలాగే ఏవిధంగా నిర్మూలన చేయాలనే ఉద్దేశ్యంతో అనేక మందిని సంప్రధించడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .
రా. 9–10

అంతేగాకుండా చాలా మంది గౌరవ సభ్యులు డేవిడ్ రాజుగారు తెలుగు గ్రామీణ పథకం క్రింద చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడగడం జరిగింది. ఆ పథకం క్రింద సుమారుగా 200 లిఫ్ట్‌లు చేపట్టడం జరిగింది. రు. 20 కోట్ల అంచనాతో 50 సంవత్సరాల వరకు ఆయకట్టు స్థిరీకరించాలనే ఉద్దశ్యంతో ఆ పథకం స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు చేపట్టడం జరిగింది. రైతుల వాటా 50 శాతం వుంటే మిగతాది ప్రభుత్వం వెచ్చించి ఈ పథకాన్ని చేపట్టడం జరిగింది. అంతేగాకుండా అనంతపురం జిల్లాకు చెందిన శాసన సభ్యులు చాలా మంది మినిమమ్ రీహాబిలిటేషన్ క్రింద ఎన్ని ట్యాంకులు తీసుకుంటున్నారని అడగడం జరిగింది. ఈ ప్రోగ్రాములో 2932 ట్యాంకులు తీసుకోవడం జరిగింది. దాదాపుగా రు. 168 కోట్లతో ఫేజ్డ్ మ్యానర్‌గా చేపట్టిన ప్రోగ్రాం. ప్రపంచ బ్యాంకు ఆమోదంతో ఈ పనులన్నీ చేపడుతున్నాము. 2000 సంవత్సరానికి అన్ని కార్యక్రమాలు చేయడానికి ఒక యాక్షన్ ప్లాన్ కూడా తయారు చేస్తున్నాము. వెల్స్ వలన ఎక్కువ హెక్టార్లకు నీరు రావడం లేదని కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చెప్పారు. అది ఎంత మాత్రం కరెక్ట్ కాదు. జూన్ 2000 సంవత్సరం వరకు 6,38,000 స్థలాలకు సంబంధించి ప్రభుత్వం ప్రైవేట్ ఏజెంట్ల ద్వారా వివిధ రకాల బావుల నిర్మాణం చేయడం జరిగింది. దీని వలన 1,34,512 హెక్టార్లకు సాగు నీటి సదుపాయం కల్పించడమైంది. ఇది భూగర్భశాఖ మాత్రం చేపట్టిన పనులని తెలియజేసుకుంటున్నాను. అంతేగాకుండా ఈ డిపార్ట్‌మెంట్‌లో ఎ.పి.ఐ.డి.సి. ద్వారా అనేక పనులు చేపట్టడం జరిగింది.

గౌరవ సభ్యులు హల్దీ ప్రాజెక్టు గురించి అడగడం జరిగింది. మెదక్ జిల్లాలో వున్న ఈ హల్దీ ప్రాజెక్టు ప్రారంభించినప్పుడు దాని పూర్తి స్థాయి ఆయకట్టు 2,900 ఎకరాలు వుండేది. అది కుడి కాలువ క్రింద కానీ, ఎడమ కాలువ క్రింద కానీ 1510 ఎకరాలు మాత్రం సాగు అవుతుంది. అది పూర్తి స్థాయిలో పని చేయడానికి ఏ విధంగా నిర్ణయం తీసుకోవలయునో ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇది వరకే ఇది ఎల్.ఎ.క్యు.లో ఆన్సర్ చేయడం జరిగింది. ఎ.పి. 3 ప్రాజెక్టులో కానీ ఎ.పి.ఆర్.బి. లో కానీ మిగిలిన పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వ సిద్ధంగా వున్నది. అద విధంగా డా. పి. శంకర్రావుగారు, చిన్నారెడ్డిగారు, గురునాథరెడ్డిగారు, కృష్ణారావుగారు, సాంబశివరాజుగారు, జగన్మోహనరావుగారు, ధర్మానప్రసాదరావుగారు, సన్యాసి

అప్పలనాయుడు గారు, శివన్నాయుడుగారు, ఇంద్రసేనారెడ్డిగారు, డి. శ్రీనివాస్‌గారు, సురేష్‌రెడ్డిగారు, సుదర్శనరెడ్డిగారు, గోవర్థనరెడ్డిగారు, కన్నా లక్ష్మీనారాయణగారు, జి. వెంకటరెడ్డిగారు, హనుమంతరావుగారు, కృష్ణమూర్తిగారు, రామచంద్రారెడ్డిగారు, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు, ప్రభాకరరెడ్డిగారు, తిప్పస్వామిగారు, కట్‌మోషన్స్ ఇవ్వడం జరిగింది. వీటిని ఉపసంహరించుకుని డిమాండ్ నెం.38ని దయతో అంగీకరించవలసినదిగా కోరుతున్నాను.

MADAM SPEAKER: Now I request the Minister for Major and Medium Irrgation to reply to Demand No.XXXVII, Irrigation. వెంకటేశ్వరరావుగారు క్లుప్తంగా సమాధానమివ్వండి.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, దాదాపు 10 శాతం సభ్యులు గం. 4-30 లు దీర్ఘంగా చెప్పిన దానికి తమరు క్లుప్తంగా సమాధానం చెప్పమంటున్నారు. ఎందుకు తమరు అలా చెబుతున్నారనేది ఇప్పుడు నాకు అర్థం అయింది. నేను కూడా వివరంగా చెబితే ఈ సభ్యులు కూడా వుంటారో, లేదో అనే అనుమానం నాకు కూడా వున్నది. కనుక ఇబ్బంది పెట్టకుండా చెబుతాను. ఈ నెల రోజుల నుంచీ క్వశ్చన్ల ద్వారా కానీ, 304ల ద్వారా కానీ అడుగుతూ వచ్చారు. అలాగే ముఖ్యమంత్రిగారు మేజర్ ఇష్యూల మీద సవివరంగా చెప్పారు. కాబట్టి నేను మొత్తం సబ్జక్ట్‌ను చెప్పవలసిన అవసరం లేదు. డిమాండ్స్‌లో విపులంగా దాదాపు 4o వేల కోట్ల రూపాయలు ప్రాజెక్టు వైజ్ వివరంగా వున్నది కాబట్టి వారికి అర్థం అవుతుంది. ఏమైన ఈ ప్రభుత్వం ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాలను, కరువు ప్రాంతాలను ప్రైయారిటీగా తీసుకుని ఇవ్వాలనే లక్ష్యంతోటి ప్రాజెక్టులనన్నిటిని తీసుకుని ముందుకు వెడుతున్నాము. అలాగే ఆల్‌రడీ తీసుకున్న ప్రాజెక్టులను దాదాపు 25, 30 సంవత్సరాల నుంచి ఫౌండేషన్ వేసిన ప్రాజెక్టులకు టాప్ ప్రైయారిటీ ఇచ్చి పూర్తి చేయాలని నిర్దిష్టమైన ప్రణాళికతోటి ముందుకు వెడుతున్నాము. అలాగే వివిధ స్థాయిలలో ఫండ్స్ మొబిలైజ్ చేసుకుని ప్రాజెక్టువైజ్ పెండింగ్ ప్రాజెక్టులను మేజర్ అండ్ మీడియం ప్రాజెక్టులను టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా తీసుకుని పూర్తి చేయడానికి ముందుకు వెడుతున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గోదావరీ జలాల విషయంలో రాష్ట్రం అంతటా కూడా గతంలో ఊహాజనకంగా వున్న ప్రాజెక్టులను ఈ రోజున ఆచరణ యోగ్యంగా వుండే విధంగా తీసుకు వచ్చిన విషయాన్ని నిన్న కూడా ముఖ్యమంత్రిగారు చాలా వివరంగా చెప్పారు. గతంలోకూడా గ్రావెటీతో వున్న అన్ని ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ఈ రోజున ఏ ప్రాజెక్టు పెట్టాలన్నా లిఫ్ట్ ద్వారానే సాధ్యం కాబట్టి ఈ రోజు వచ్చిన మోడరన్ టెక్నిక్‌తోటి, అవకాశాల తోటి, ఈ లిఫ్ట్ స్కీములు కంప్లీట్ చేసే కార్యక్రమం ఒక పాయింట్‌ను ఐడెంటిఫై చేసుకుని ఈ ప్రాంతాలకు ప్రత్యేకంగా బ్యాక్‌వర్డ్ ఏరియాస్ కవరయ్యే విధంగా తీసుకున్నాము. అలా అప్‌ల్యాండ్స్‌లో కానీ ఎక్కడైతే వేలాది మీడియం , మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు వున్నాయో వాటిని నాబార్డ్ క్రింద కానీ ఎ.పి.ఇ.పి. క్రింద కానీ తీసుకుని టైమ్ బౌండ్ క్రింద చేస్తున్నాము. తాతల రోజులలో లేకపోతే రాజుల రోజులలో వున్న ప్రాజెక్టులన్నీ కూడా క్రింద సిల్ట్ వేసి పైన కట్టలు పోతున్నాయనే మాటను చాలా మంది సభ్యులు గుర్తు చేశారు. క్రొత్త ప్రాజెక్టులకు ఫౌండేషన్ వేయడానికి సిద్ధంగా వున్నాము. ఎన్నో సంవత్సరాల నుంచీ ఇరిగేషన్‌ను పట్టించుకునే పరిస్థితి లేకుండా వున్నదనే విషయం నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. మరి ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు వచ్చిన తరువాత ఎ.పి.ఆర్.పి. క్రింద కానీ, లేకపోతే వాటర్ యూజర్స్ అసోసియేషన్ ద్వారా కానీ గ్యాప్ ఆయకట్టును కూడా ఐడెంటిఫై చేసుకోవచ్చనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అలాగే ఇంటర్ స్టేట్‌లో వుండే కాన్సెప్ట్‌ను తీసుకుని క్లియరెన్స్ తీసుకుని ప్రాజెక్టులు సత్వరంగా ముందుకు తీసుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో వున్నట్లు చెప్పారు. అలాగే చాలా మంది సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టెండర్ల ద్వారా అయితే ఏమీ, అధికార యంత్రాంగం ద్వారా అయితే ఏమి అవినీతికి అవకాశం వున్నదనే మాట వారు చెప్పారు. అందుకని మౌళికమైన కార్యక్రమాల్లో జరిగే టెండర్ ప్రాసెసింగ్‌లో ఈ రోజున ఎన్నో రకాలైన మార్పులు తీసుకురావడం జరుగుతోంది. గతంలో 200 శాతం కానీ, 150 శాతం కానీ తీసుకునే పరిస్థితులను అవగాహన చేసుకుని ప్రతి దగ్గర కూడా ఒక నిర్దిష్టమైన విధానంతో ఈ రోజున ప్రాజెక్టులను గ్రౌండ్ చేస్తున్నది వేరే చెప్పవలసిన అవసరం లేదు.

రా.9.20

ఇంకా కొన్ని చోట్ల చేయవలసి ఉంది. టెండర్స్‌విషయంలో జరిగే అవినీతిని తొలగించడానికి రాజకీయాలకు సంబంధం లేకుండా ప్రతిపక్షనాయకుల సహకారం కూడ తీసుకొని కొంతవరకు కంట్రోలు చేశాం . ఇంకా పూర్తి సహకారం తీసుకొని టెండర్స్ ఫైనలైజ్ చేసే విషయంలో కాని, ఇంజనీరింగ్ శాఖలోకాని అవకతవకలు జరగకుండా పూర్తిగా అరికట్టే అవకాశం ఉంది. తప్పకుండా మీ అందరి సహకారాన్ని ఈ సందర్భంగా ఆశిస్తున్నాను. అదే విధంగా క్వాలిటీ కంట్రోల్ శాఖను పకడ్బంధీగా నిర్వహించాలని చాల మంది గౌరవ సభ్యులు చెప్పారు. ఈ శాఖకు ప్రత్యేకమైనటువంటి అధికారాలు ఇచ్చి క్వాలిటీని పెంచాలని చాల మంది రెఫరెన్సులు మాకు ఇచ్చారు. జీరో బేస్డ్ బడ్జెట్ లో భాగంగా, ప్లాన్‌లో అయితేనేమి, నాన్--ప్లాన్‌లో అయితేనేమి వచ్చేటటువంటి ఖర్చులు తగ్గించుకొని ఆ నిధుల్ని కూడ వర్క్స్ మీద పెట్టే కార్యక్రమాన్ని పెద్దఎత్తున తీసుకున్నాం .అలాగే, డామ్ సేఫ్టీ విషయానికి చాల ప్రాముఖ్యత ఇచ్చి ఎప్పటికప్పుడు ప్రతి సంవత్సరం ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసి , వాళ్ల యొక్క సలహాలకు ప్రయార్టీ ఇచ్చి, నిధులు వెచ్చించి, డామ్ సేఫ్టీ నిర్వహిస్తున్నాం . అలాగే డ్రైయినేజ్ విషయంలో చాల మంది గౌరవ సిభ్యులు ఆవేదన ఇక్కడ వ్యక్తపరిచారు. అలాగే మొన్న వచ్చినటువంటి ఫ్లడ్స్ సమయంలో ప్రకాశం, గుంటూరు, కృష్ణా, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో డ్రైయిన్స్ బాగా దెబ్బతిన్నాయన్నారు. ఈ విషయమై రెండు నిపుణుల కమిటీలను వేసి, పర్మినెంట్ బేసిస్‌లో చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఆ కమిటీల ఇచ్చిన సూచనలను ఇంప్లిమెంట్ చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. ఈ విషయంలో గతంలో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీ మేరకు ఈడ్రైయినేజ్ ప్రాబ్లమ్ దూరం చేస్తాం . గతంలో కేటాయించిన నిధుల కన్నా రెట్టింపు నిధుల్ని కేటాయించిన విషయం మీ ముందు ఉంచిన బడ్జెట్ కాగితాల ద్వారా తెలుస్తుంది కాంగ్రెస్ హయాంలో 2379 కోట్ల రూ.లు ఇస్తే, ఈ రోజున 4729 కోట్ల రు.లు కేటాయించడం జరిగింది. అలాగే కొంలత మంది సభ్యులు మాట్లాడుతూ, మీరు ఎన్నో కొత్త పథకాలు పెడుతున్నారు అన్నారు నిజమే, ఇరిగేషన్ సెక్టార్‌కు ఎక్కువ నిధులివ్వడం జరిగింది. కిరణ్‌కుమార్‌రెడ్డిగారు మీడియం ఇరిగేషన్ గురించి ఒక మాట చెప్పారు. పోయిన సంవత్సరం వర్షాలు లేక ప్రాజెక్టుల్లో నీళ్లు తగ్గి ఉండవచ్చేమో కాని ఈ సంవత్సరం ఆ ప్రాబ్లమ్ లేదు. మీరు చెప్పినటువంటి క్యాగ్ రిపోర్టును పంపించిండి మా దగ్గర కూడ స్పష్టమైన ఇన్‌ఫర్మేషన్ ఉంది.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లోనే క్లియర్‌గా ఉంది మీరు కూడ చూసుకోండి.

శ్రీ ఎం .వేంకటేశ్వరరావు: మీడియం ఇరిగేషన్‌కు సంబంధించి కాంగ్రెస్ హయాంలో సుమారు 29,625 ఎకరాలను సాగులోకి తెస్తే, ఈ 5 సంవత్సరాల్లో 86,050 ఎకరాలను ఆయకట్టులోకి తీసుకొని రావడం జరిగింది. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్లకు సంబంధించి దాదాపు 2,00,905 ఎకరాల్ని వారి టైమ్‌లో సాగులోకి తీసుకొనివస్తే, ఈ 5 సంవత్సరాల్లో 3,99,110 ఎకరాలు కొత్తగా ఇరిగేట్ అయింది. ఇందులో 4 లక్షల 88 వేల ఎకరాల గ్యాప్ ఆయకట్టు కలపకుండా చెపుతున్నాను. అట్లాగే ఇందాక గోదావరి జలాల ఉపయోగం గురించి గౌ.సభ్యులు చెప్పారు. దీని విషయమై ఒ క కార్యాచరణ విధానాన్ని తీసుకొని ముందుకుపోతున్నాం . అట్లాగే, ఎస్.ఆర్.ఎస్.పి స్టేజ్ 2, ఫ్లడ్ ఫ్లో కెనాల్ గురించి అడిగారు ముఖ్యమంత్రిగారు రేపు టైమ్ ఇవ్వబోతున్నారు. లోయర్, మిడ్ అండ్ అప్పర్ మానేరు డ్యామ్ గురించి చాల విషయాలు చెప్పారు. అదే విధంగా వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ గురించి చెప్పారు.గతంలో నీటిపారుదల వ్యవస్థలో రైతాంగానికి ఎటువంటి పాత్ర ఉండేది కాదు.అంతా అధికారుల ప్రమేయంతోనే జరుగుతున్నది అని గగ్గోలు పెడుతున్న సమయంలో ఇరిగేషన్ విషయంలో రైతాంగానికి భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో 10,298 వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఏర్పాటు చేసి, ప్రతి కాలువ వద్ద, ప్రతి డిస్ట్రిబ్యూటరీ వద్ద ఏర్పాటు చేసి గ్యాప్ ఆయకట్టునంతా డెవలప్ చేస్తున్నాం ..ఎస్.ఆర్.ఎస్.పి గురించి కూడ చెప్పారు. దీనికి సంబంధించి డి--86 వద్ద జరుగుతున్న పనుల్ని వాటర్ యూజర్స్ సలహా మేరకు ఆపివేశారన్నారు. వాళ్లకోసం ఆపలేదు. లైనింగ్ చేయడం కోసం ఆ పనులు ఆపడం జరిగింది. ఈ విషయాన్ని అక్కడ ఉన్న సభ్యులకు చెప్పడం జరిగింది. ఈ వాటర్ యూజర్స్ అసోసియేషన్ వల్ల ఆ ప్రాంతంలో గతంలో ఉన్న ఇరిగేటెడ్ ఏరియాకు, ఇప్పుడు ఇరిగ్రేట్ అయిన ఏరియాకు లెక్కతీస్తే, గతంలోరెండున్నర లక్షల

ఎకరాలు సాగులో ఉంటే, , ఈనాడు ఈ సంఘాల సహాకారంతో అయితేనేమి, ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల అయితేనేమి-ఈ రోజు దగ్గర దగ్గర ఖరీఫ్‌లో నాలుగున్నర లక్షలు, రబీలో మూడున్నర లక్షల ఎకరాలు సాగయింది. అయితే ఎక్కడైనా నీటి సంఘాల్లో అవినీతి జరిగినట్లుగా తెలిసే, ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. ప్రభుత్వం యొక్క ఇంటర్‌ఫియరెన్స్ లేకపోయినా, రైతాంగం ముందుకు వస్తే, నీటి సంఘాల మెంబర్స్‌ను రీ--కాల్ చేసే హక్కు ఉంది. కాబట్టి రైతాంగాన్ని చైతన్యం చేసి, అటువంటి అవినీతిని అరికట్టవలసిన బాధ్యత అందరి మీద ఉంది అయితే బాగా పనిచేసే వాటర్ యూజర్స్ అసోసియేషన్స్‌ను నిరూత్సాహపరచవద్దని గౌరవ సభ్యుల్ని కోరుతున్నాను.అలాగే కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఇరిగేషన్ విషయంలో కూడ వరల్డ్ బ్యాంక్ నుండి అప్పులు తీసుకొనివస్తున్నారని విమర్శిస్తున్నారు, తీరా తెచ్చి ప్రాజెక్టులకు ఖర్చు పెడుతుంటే, మా దగ్గర పెట్టండి మా దగ్గర పెట్టండి అని చెపుతున్నారు. నర్సింహయ్యగారు బాండ్స్ గురించి చెప్పారు. ఈనాడు వెస్ట్‌బెంగాల్‌లో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా బాండ్స్ తీసుకొని ముందుకుపోతున్నారు...

(శ్రీ ఎన్. నరసింహయ్య నుండి అంతరాయం)

వెస్ట్ బెంగాల్‌ను కంపేర్ చేయాలని చెప్పడం లేదు ఈరోజున ఆ స్టేట్ సెంట్రల్ అసిస్టెన్స్ కింద కూడ ఎక్కువగా అప్పులు తీసుకొంటున్నారు. ఈ సంవత్సరం మనకు ఇరిగేషన్‌కు సంబంధించి 2600 కోట్ల రూ.లు గ్రాంట్ చెయబోతున్నారు. అందులో 1200 కోట్ల రూ.లు ఇంటరెస్టు కాంపోనెంట్ ఉంది. వరల్డ్ బ్యాంక్ ఇచ్చే అప్పులో 70 శాతం లోన్ కాంపోనెంట్ కాగా, 30 శాతం గ్రాంటు ఇచ్చే పరిస్థితి ఉంది ఈరోజున ఇంటరెస్టు రేటు 12 శాతం ఉన్నా, మనకు అన్నీ కలుపుకొంటే అది మనకు ఆరు,ఏడు శాతం మాత్రమే అవుతుంది. పెద్ద మొత్తం లో నిధులు వచ్చే అవకాశం ఉంది బ్యాంక్‌తోనూ, ఓ.ఇ.సి.ఎఫ్‌తోనూ మాట్లాడుతున్నాం . అయితే ఇరిగేషన్‌కు సంబంధించి తెచ్చే నిధుల విషయంలో ఎటువంటివి ఆపాదించవద్దని కోరుకొంటున్నాను నిధుల్ని మొబిలైజ్ చేసే విషయంలో సహకరించవలసిందిగా కోరుతున్నాను. రవీంద్రనాథ్‌రెడ్డిగారు మాట్లాడుతూ 19 టిఎంసిల నీటి సామర్థ్యంతో జూరాల ప్రాజెక్టు నిర్మిస్తే, అక్కడ 11 టిఎంసిల నీటిని కూడ అలొకేట్ చేయడం లేదన్నారు.ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటిలో 50 పర్సెంట్ వరకు యుటిలైజ్ అవుతున్నది. కాబట్టి జూరాలకు ఎటువంటి నష్టం రాదు. వారు చెప్పినట్లుగా ఈ సంవత్సరం 30 వేల ఎకరాల వరకు నీరు అందుతున్నది మొత్తం 70 వేల ఎకరాలకు నీరు అందించేందుకు గాను చర్యలు తీసుకొంటున్నాం . అదే విధంగా అతి పురాతనమైన ఆర్.డి.ఎస్.కెనాల్ ద్వారా టేయిల్ ఎండ్ ఏరియాలకు నీరు అందడం లేదని చెప్పారు. అందుకే ఈ ప్రభుత్వం ఇనీషియేట్ తీసుకొని మూడు కోట్ల రూ .లు ఖర్చు పెట్టి లింక్ ఛానల్‌ను రూపొందించింది. దానిని ఈ సంవత్సరం డిసెంబరులో ఇనాగరేట్ చేయడానికి నిర్ణయం తీసుకొన్నాం .చాల మంది బచావత్ అవార్డు ప్రకారం ఈ సంవత్సరం మే నెలతో కృష్ణా మిగులు జలాలు ఉపయోగించుకోవలసి ఉందని, అది చేయలేకపోతే కష్టం అని ఆందోళన వ్యక్తం చేశారు.వాటి వివరాల్లోకి పోకుండా, పెండింగ్ ప్రాజెక్టులన్నింటికి అనుమతి తీసుకొని పూర్తి చేయడానికి కార్యాచరణ పథకాన్ని రూపొందించింది. ఏ విధమైన ఇబ్బంది లేకుండా, ఏవయితే ఫౌండేషన్ స్టోన్స్ వేసామో, వాటన్నింటిని పూర్తి చేయడానికి కృషి చేస్తామని మనవి చేస్తున్నాను.

**రా.9.30**

అట్లాగే పోతర్లంక గురించి చెప్పారు . దీని క్రిందవచ్చే ఉప్పుటేరుఏదయితే ఉందో, దాని వల్ల రైతాంగానికి ఉపయోగంగా ఉంటుందని చెప్పి తీసుకొన్నాం ఈ స్కీమ్‌కు రివైజ్డ్ ఎస్టిమేట్ వేసి పూర్తి స్థాయిలో తొందరలోనే పూర్తి చేసి, నీళ్లు ఇవ్వడం జరుగుతుంది . అలాగే, నక్కిలేరు,కొల్లేరు , ఉప్పుటేరు విషయాలు గురించి సభ్యులు చెప్పారు. ఉప్పుటేరు గురించి అందరికీ తెలిసిందే. ఉప్పటేరు వల్ల ముంపు జరగకుండా ఉండేందుకుగాను, కొల్లేరులోకి వచ్చే నీటిని బయటకు పంపించడానికి కట్టలను ఉప్పుటేరులో కట్టడానికి చర్యలు తీసుకొంటున్నాం .అలాగే ఎర్రకాలువ గురించి చెప్పారు. దాని కోసం నిధులు వెచ్చించాలన్నారు. అయితే ఇక్కడ ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ ఉంది. నేను గౌరవ సభ్యులతో మాట్లాడి, శాశ్వత పరిష్కారం కోసం అక్కడ ఇరిగేషన్

సౌకర్యం వచ్చేందుకు తీసుకోవలసిన చర్యలను తీసుకొంటామని మీకు తెలియచేసుకొంటున్నాను. అలాగే వెలిగొండ గురించి వేరే చెప్పనవసరం లేదు . దీనిని తీసుకొనిరావాలని ఎన్నో సంవత్సరాల నుండి ఆలోచన ఉంది. ప్రత్యేకంగా అప్‌ల్యాండ్ ఏరియా అంతా ఇర్రిగేట్ చేయడం కోసం ఈ ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకొంటుంది.ఈ ప్రాజెక్టుకు సెంట్రల్ గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చింది. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో సర్వేలు చేయించడం జరుగుతున్నది .సభ్యులు కోరినట్లుగా రామతీర్థం, పంచలింగాల ప్రాంతాన్ని ఆయకట్టు పరిధిలోకి తీసుకొని రావడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అదే విధంగా ప్రకాశం జిల్లాలో డ్రైయినేజ్ సిస్టమ్ గురించి చెప్పారు. ఓగేరు, నక్కలవాగు డ్రైయిన్స్ గురించి చెప్పారు. ఇప్పటివరకు ఈ డ్రెయిన్స్ మీద దాదాపు 1000 కోట్ల రూ.లు ఖర్చు పెట్టారు, ఇంకా చేయవలసింది చాల మిగిలిపోయిందన్నారు. ఇందులో చాల అవినీతి చోటు చేసుకొందని అన్నారు. గతంలో సిఆర్ఇపి క్రింద 214 కోట్ల రూ.లు ఖర్చు పెట్టడం జరిగింది. అయితే ఆనాడు ఎక్సెస్ టెండర్స్ వేశారు.ఆ రోజున క్యూబిక్ మీటర్ కు 22 రూ.లు చొప్పున కోట్ చేస్తే, ఈనాడు 14 రూ లకే పనులు చేస్తున్నారు. ఆనాడు చేపట్టిన డ్రెయిన్స్ మేయిన్‌టెనెన్స్ గాని, మిగిలిన డ్రెయిన్స్ కాని ఎపిఇఆర్పి స్కీమ్ కింద క్లియర్ చేయడానికి ప్రభుత్వం ఒక కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తున్నది .అలాగే సత్యనారాయణగౌడ్‌గారు చేర్యాల విషయం చెప్పారు.దానిని ఏ విధంగా చేయగల్గుతామో తప్పకుండా ఆలోచించి చేస్తాం అని తెలియచేసుకొంటున్నాను.విశ్వేశ్వరావు కట్ట వద్ద ప్రాబ్లమ్ ఉందని చెప్పారు. ఇప్పటికే, గోదావరి నది నుండి 35 లక్షల క్యూసెక్కుల నీటిని డిస్‌ఛార్జ్ చేసే విషయంలో చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే ఒకేసారి 35 లక్షల క్యూసెక్కుల డిస్‌ఛార్జ్‌ని తట్టుకోవాలంటే, దాని క్రింది ప్రాంతంలో కొంత ఇబ్బంది ఏర్పడే పరిస్థితి ఉంది. అవుట్ ఫ్లో స్లూయస్ ప్రాబ్లమ్ ఉంది . వారు చెప్పింది మా దృష్టికి వచ్చింది. నీటి ప్రవాహం తగ్గేవరకు టెంపరరీగా కట్ట బాగు చేయడానికి తీసుకోవలసిన చర్యలు అన్నీ తీసుకోవడం జరుగుతున్నది . జి.ఎస్.రావుగారు కూడ చెప్పారు.వారు చెప్పిన దాంట్లో కొంతవరకు చేశాం మరొక్కసారి పరిశీలన చేసి పూర్తి చేయడం జరుగుతుంది .ఇంకా చాల చెప్పాలనుకొన్నాను. కాని సభ్యుల మనోభావాల్ని చూసి కన్‌క్లూడ్ చేస్తున్నాను. గౌరవ సభ్యులు చాల మంది కట్‌మోషన్స్ ఇచ్చారు .ఇప్పుడు ఇచ్చిన వివరణలను అర్థం చేసుకొని, అవగాహన చేసుకొని, వాటన్నింటిని విత్‌డ్రా చేసుకోమని కోరుతూ, ఈ ఇరిగేషన్ డిమాండ్స్ పాస్ చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు: అధ్యక్షా, ఈనాడు ఏ రకంగా అయినా అభివృద్ధి చెందాలంటే, విద్యుత్ అవసరమని మనందరికీ తెలుసు. ముఖ్యంగా పరిశ్రమలు కాని, వ్యవసాయం కాని , ఏ రంగంలో అయినా అభివృద్ధి చెందాలంటే, విద్యుత్ రంగం అభివృద్ధి చెందాలి. ఆ విధంగా ఈనాడు విద్యుత్ రంగం ప్రాధాన్యతను సంతరించుకుంది. దానిని దృష్టిలో పెట్టుకొనే ఈ సంవత్సరం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్‌లో మొట్టమొదటిసారిగా 3133కోట్ల ,76,లక్షల,92 వేల రూ లను పొందుపరచడం జరిగింది. అదే విధంగా పవర్ డిమాండ్ పెరుగుతున్నది, ఉత్పత్తి తగ్గిపోతున్నది. 1995--96 సంవత్సరం చూసినట్లయితే, 84..5 మిలియన్ యూనిట్లవిద్యుత్ వాడకం ఉంటే, ఈ రోజున అంటే 1999-2000 సం .లో 125 మిలియన్ యూనిట్ల వాడకం పెరిగింది.అంటే రమారమి 40 శాతంపైగా వినియోగం పెరిగింది. ఆ విధంగా పెరిగే డిమాండ్‌ను ఏ విధంగా తట్టుకోవాలి, ఏ విధంగా రైతులకు రోజుకు 9 గంటల చొప్పున కరెంట్ ఇవ్వాలి, డొమెస్టిక్‌కు ఏ విధంగా ఇవ్వాలిఅని ఆలోచించి, దానికి ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసుకొన్నాం . రాబోయే 5 సంవత్సరాల్లో సర్‌ప్లస్ పవర్ మన రాష్ట్రంలో ఉండేటట్లుగా విధానాలు రూపొందించుకొంటున్నాం . ఈ సంవత్సరం ముఖ్యంగా 770 మెగావాట్లు మనకు అదనంగా వచ్చే విధంగా టైఅప్ చేసుకోవడం జరిగింది . అందులో భాగంగా కొండపల్లి నుండి 350 మె.వా.శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ ప్రాజెక్టు నుండి 300 మె.వా, నైవేలి నుండి 115 మె.వా. ఈ సంవత్సరం మనకు యాడ్ అవుతుంది. అదే విధంగా 2001--02 సంవత్సరంలో 1120 మె.వా యాడ్ చేసుకొంటాం . ఇందులో శ్రీశైలం నుండి 300 మె.వా, సింహాద్రి నుండి 500 మె.వా, మినీ పవర్ ప్లాంట్స్ నుండి 100 మె.వా మనం యాడ్ చేసుకోవడం జరుగుతుంది. అదే విధంగా 2002-03 సంవత్సరంలో 1542 మె.వాట్ల విద్యుత్ అదనంగా తెచ్చుకొనే విధంగా కార్యక్రమం చేపట్టడం జరిగింది..

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: విద్యుత్ గురించి ఇంతకుముందే చాలసార్లు చర్చించుకొన్నాం . మేమేమి అవి అడగడం లేదు

శ్రీ కె..సుబ్బారాయుడు: సింపుల్‌గా చెపుతాను నేను చెప్పేదేమిటంటే, 20003--04 నాటికి మన రాష్ట్రం ఎలక్ట్రిసిటీ విషయంలో సర్‌ప్లస్ స్టేట్‌గా ఉండాలనే ఉద్దేశ్యంతో ముందుకు పోతున్నామని గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను అదే విధంగా 20004--05 సం .లో కూడ మన రాష్ట్రంలో సర్‌ప్లస్ విద్యుత్ ఉండే విధంగా అన్ని రకాలైన చర్యలు తీసుకొంటున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియపరస్తున్నాను.

**రా.9.40**

గౌరవ సభ్యులు పాపారావు గారు బిపిఎల్ ప్రాజెక్టు గురించి వివరణ కోరారు. ముఖ్యంగా దీని కెసిటీ 520 మెగావాట్లు. ఇది మెయిన్‌గా బొగ్గు నుంచి తయారు చేసేది. దీనికి అన్ని రకాలుగా అనుమతులు వచ్చాయి. సి.ఐ.అనుమతి మనకు లభించింది. 85శాతం పిఎల్ఎఫ్ ఇచ్చి దీనిని ఒప్పుకోవడం జరిగింది. రూ.2.18 దీనికి రేటు అవుతుంది. ఇప్పటివరకూ రమారమి రూ.125 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ముఖ్యంగా ఫైనాన్సు క్లోజరు అమలు కాలేదు. ఈ సందర్భంగా మనవి చేసేది, ఈనాడు చెప్పిన రిఫారమ్సు మూలంగా బాగా ఎఫెక్టివ్‌గా వెళ్లడం వల్ల కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అవసరం లేకుండా ఫైనాన్సు క్లోజరు కావడానికి ఈనాడు ఏర్పాటు చేసింది. ఆ విధంగా ఆంధ్రరాష్ట్రానికి, కర్ణాటకకు, మధ్యప్రదేశ్‌కు అవకాశం ఉంది. ఆ విధంగా త్వరలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా రవీంద్రనాథ్‌రెడ్డి గారు మాట్లాడుతూ ....

(అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– మేడమ్ స్పీకర్, ఇవన్నీ గతంలో చెప్పారు. అడిగిన క్లారిఫికేషన్సు మాత్రం చెప్పమనండి.

మేడమ్ స్పీకర్ :– ఇక్కడున్న సభ్యులు అడిగిన క్లారిఫికేషన్సు ఉంటే చెప్పండి .

శ్రీ కె. సుబ్బారాయుడు :– రవీంద్రనాథ్‌రెడ్డి గారు జూరాల ప్రాజెక్టు గురించి అడిగేరు. అది 221 మెగావాట్లు.

(అంతరాయం )

జూరాల మనకు కర్ణాటకకు 50 : 50 మీద జెన్‌కో ద్వారా చేస్తున్నాము. రామచంద్రరాజు గారు గారు ఆర్‌టిపిపి గురించి అడిగేరు. దీనిని చైనీస్ ఎయిడ్‌తో చేస్తున్నాము. ఈనాడు దేశంలోనే తక్కువ ధరకు దీనిని అగ్రిమెంటు చేయడం జరిగింది.

అదే విధంగా హెచ్‌టి, ఎల్‌టి లైన్సు నిష్పత్తి గురించి కిరణ్‌కుమార్‌రెడ్డిగారడిగేరు. అన్ని రకాలుగా ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నాం . ఆంధ్ర రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా 400 కెవి సబ్‌స్టేషన్సును ఏర్పాటు చేస్తున్నాము. ఈనాడు మామిడిపల్లి లో పూర్తి అయింది. కర్నూలులో ఓపెన్ కావడానికి సిద్ధంగా ఉంది. మెదక్ గజ్వేల్, నిజామాబాద్ డిచ్‌పల్లి, రాజమండ్రి , విశాఖపట్నంలలో 400 కెవి సబ్‌స్టేషన్సు చేయడం ద్వారా ట్రాన్స్‌మిషన్ లాసెస్ తగ్గించడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. ముఖ్యంగా కిరణ్‌కుమార్‌రెడ్డి గారు యూనిట్ 50 పైసలకు రైతులకు ఇస్తారా అని అడిగేరు. అలా ఇస్తామని మేము ఎక్కడా చెప్పలేదు. కామన్ మినిమం యాక్షను ప్రోగ్రాములో చెప్పడం జరిగింది. ఆనాడు ప్రధానమంత్రి గారు ముఖ్యమంత్రి గారు అనుకున్నారు. అది ఎక్కడా ఇంప్లిమెంటు చేయడం లేదు. మీకు తెలుసు. అగ్రికల్చర్‌లో మనము చాలా రాష్ట్రాల కన్నా కూడా తక్కువకు సప్లయి చేస్తున్నాము.

ఈ విషయాలన్నీ వివరంగా చెబుదామనుకున్నాను. కాని టైము లేదు. లోన్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నాం . వరల్డు బ్యాంకు లోన్‌ను తక్కువ వడ్డీకి తెచ్చాము. సమయం తక్కువ ఉంది. సభ్యులందరికీ పవర్ విషయంలో క్లారిటీ ఉంది. కాబట్టి సభ్యులిచ్చిన కట్‌మోషన్సును విత్‌డ్రా చేసుకుని ఈ డిమాండును ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి :- మేడమ్ స్పీకర్, కొండపల్లి పవర్ గురించి చెప్పారు. నాఫ్తా బేస్‌తో ప్రారంభించబోతున్నారా? హెచ్‌టి, ఎల్‌టి లైన్సు 1:1 నిష్పత్తి ఉంటే లైన్ లాసెస్ తగ్గుతుంది. అది మన బోర్డు చేయనందువల్ల మీరు ఆ భారం వినియోగదారుల మీద వేశారు, అది న్యాయం కాదు. ప్రస్తుతం దాని రేషియో 1:3 ఉంది. దీనిని ప్రభుత్వం 1:1 చేయాలని కోరుతున్నాను. మీరు చేసిన తప్పుకి వినియోగదారుల మీద వేయవద్దని నేను అడిగేను. 3 లక్షల 40 వేల పంపుసెట్సు విషయంలో అప్లికేషన్సు పెట్టుకుని వాళ్లు వెయిట్ చేస్తున్నారు. వీటికి ఎప్పుడు ఎనర్జీ ఇస్తారు? మీరు పెట్టిన నోట్ ప్రకారం 30 వేలు ఇచ్చామన్నారు. అది టోటల్‌గా తప్పు. చిత్తూరులో గత సంవత్సరం 2,700 ఇచ్చామన్నారు. నిజానికి 6,019 ఇచ్చారు. మిగిలిన వాటికి డబ్బు కట్టించుకున్నారు గాని ఎనర్జీ ఇవ్వలేదు. I have protested in that meeting. జనార్దనరెడ్డి గారు మీటింగులో ఉన్నారు. I have clearly stated that....మీరు అసెంబ్లీని మిస్‌లీడ్ చేస్తున్నారు, ఇది మంచి పద్ధతి కాదన్నాము. లేకపోతే డబ్బు కట్టించాము, ఇస్తామని చెప్పండి. But this is not the correct procedure. మీరు ఇచ్చే ప్రకారం 3 లక్షల 40 వేల కనెక్షన్సుకు ఇంకా 10 సంవత్సరాలు వెయిట్ చేయాలి. ఇప్పటికే 18 సంవత్సరాలు వెయిట్ చేశారు. కాబట్టి వీటిని ఎప్పుడిస్తారు. దయచేసి చెప్పండి.

శ్రీ పి. కిష్టారెడ్డి :- అధ్యక్షా, మీడియం ఇరిగేషనుకు సంబంధించిన విషయం ఇది. మెదక్ డిస్ట్రిక్ట్ నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో నల్లవాగు అని ఒక మీడియం ఇరిగేషను ప్రాజెక్టు ఉంది. ఇది 30 సంవత్సరాల క్రితం పూర్తయింది. దీని కింద 6 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. నిజామాబాదుకు పోవడానికి దీనికి లైనింగు జరిగింది. కాని ఇంకా 4,500 ఎకరాలు నీరు వచ్చే రైట్ కెనాల్‌కు నారాయణఖేడ్‌లో లైనింగ్ కావలసి ఉంది. దీని వల్ల చాలా వాటర్ వేస్టు అవుతోంది. మంత్రి గారిని అడుగుతున్నాను, ఎస్టిమేట్ ఉంది, ఎప్పుడు దీనిని తీసుకుంటారు? ఈ సంవత్సరం తీసుకుంటారా? నారాయణ్‌ఖేడ్‌లో డోర్నాల్, అమీరాబాద్, ఫుల్‌కుర్తి లిఫ్టు ఇరిగేషన్సును నాబార్డు కింద మంజూరైనవి స్టార్టు అయ్యేక ఆపివేయడం జరిగింది. వీటిని ఎపుడు స్టార్టు చేస్తారు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, విద్యుచ్ఛక్తి మంత్రి గారు కనీసం ఈరోజైనా ఒక మంచి ప్రకటన చేస్తారని, రాష్ట్ర ప్రజలందరూ ఆశించడం జరిగింది. మీకు తెలియంది కాదు. రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తలచినపుడు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సంస్కరణల పేరిట ఏ పరిస్థితులలోనూ వినియోగదారులపై భారం పెట్టే విధంగా విద్యుత్ ఛార్జీలను పెంచడం జరగదని గడచిన శాసనసభలో విశ్వాసం ప్రకటించారు. కాని దీనికి విరుద్ధంగా జరిగింది. ఒకవైపు కేవలం 15 శాతం మాత్రమే విద్యుత్ ఛార్జీలను పెంచడం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ గృహ వినియోగ రంగంలో, వ్యవసాయ రంగంలో 50 నుంచి 60 శాతం వరకూ సామాన్య వినియోగదారులపై భారం పడే విధంగా పెంచడం జరిగింది. పర్యవసానంగా గడచిన 100 దినాల నుంచి రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు ఉద్యమాలు చేస్తున్నారు.

MADAM SPEAKER : The Minister for Power has to give his reply. There is no time. So, please conclude your speech.

రా. 9.50

శ్రీ టి . జీవన్ రెడ్డి : మేడమ్, సామాన్య వినియోగదారులందరి పైన భారం పడే విధంగా గడిచిన 100 రోజుల నుండి రాజకీయాలకు అతీతంగా మీరు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేయడం జరిగింది . ఈ సందర్భంగా కోరేది ఇప్పటికయినా పట్టింపులకు పోకుండా వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పెంచిన విద్యుత్ చార్జీలను యధాతధంగా తేవాలని మీద్వారా గౌరవ విద్యుత్ శాఖ మంత్రిగారిని కోరుతూ, రెగ్యులరైజేషన్ ఆఫ్ అనాథరైజ్డు కనెక్షన్లు గురించి మిత్రులు కిరణ్‌కుమార్ రెడ్డిగారు అడగడం జరిగింది . పెంచిన విద్యుత్‌చార్జీలు తగ్గించమని ఒప్పించండి . నేను ఏమీ అడగను . ఈ పెంచిన విద్యుత్‌చార్జీలు తగ్గించాలని రాష్ట్రప్రజలంతా వేచి చూస్తున్నారు . దయచేసి మంత్రిగారిని ఆ పని చేయమనండి . ఇక ఏ సమస్యల జోలికిపోము . ఆ ఒక్కటీ చెప్పమనండి .

శ్రీ ఎ వివేకానంద రెడ్డి : అధ్యక్షా, మీద్వారా మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగారిని, పవర్ మినిస్టరుగారిని క్లారిఫికేషన్లు అడగదలచుకున్నాను . నాబార్డు నుండి 5 విడతలుగా రు 1524 కోట్లు మీరు విడుదల చేయించి అందులో కేలం రు 730 కోట్లు మాత్రమే వినియోగించిన పద్ధతిలో కనీసం ఇందులో 50 శాతమయినా వినియోగించకపోవడం శోచనీయం . మైనర్ ఇరిగేషన్‌కు సంబంధించి ఎత్తిపోతల పథకాలు ప్రస్తుతం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్నట్లుగా ఉంది . నీటికి వడ్డీలు పెంచుకుంటూ పోయే పరిస్థితిలో కనీసం ఒక్కొక్క పథకం రెండు సంవత్సరాలయినా పూర్తికాని పరిస్థితి వుంది . దీనిని చక్కదిద్దే పరిస్థితి ప్రభుత్వం వద్ద వుందా ? నీటి సంఘాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రు 900 కోట్లు ఖర్చు చేసినట్లు మాకు తెలుస్తున్నది . నీటి సంఘాలు 120 అడుగులు, 190 అడుగులు సిల్ట్ తీసినట్లు చెబుతున్నారు . ఇవి లోయలా, కొండచరియలా ఇవన్నీ క్లారిఫై చేయాల్సిన అవసరం ఉంది . ఈరోజు రోడ్ ట్రాఫిక్ ఎక్కువగా ఉండడం వలన జలవనరులను కూడా ఉపయోగించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది . ఈ స్మార్ట్ గవర్నమెంట్‌లో అటువంటివి తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది . జలవనరులకు సంబంధించి బకింగ్‌హ్యామ్ కెనాల్‌లో ప్రతి సంవత్సరం లక్షల రూపాయలు వెచ్చించి సిల్ట్ తీస్తున్నారు . ఈరోజు అందులో కనీసం తెప్ప వేసుకొని పోయే పరిస్థితి కూడా లేదు . ఈ పరిస్థితిలో జల మార్గాన్ని బాగుచేసే పరిస్థితి వుందా ?

మేడమ్ స్పీకర్: ఆ చేతిలో వున్న కాగితాలన్నీ అడుగుతారా ?

శ్రీ ఎ వివేకానంద రెడ్డి : మిమ్ములను ఇబ్బంది కలిగించవద్దని మీ మీది అభిమానంతో అన్నీ వదిలివేసి గమ్మునుంటే నన్ను ఈ మాదిరిగా చేయడం ధర్మమా అమ్మా ? అందరికంటే ముందు నాపేరు ఇచ్చాను . అయినా కూడా మీరు వచ్చి కూర్చోగానే గమ్మున అయ్యాను కల్వకుర్తి ఆయన ఉన్నాడు . అయనయితే గట్టిగా పట్టుకుందామనుకున్నాను . మీరు వచ్చిన తరువాత గమ్ముయ్యాను . మాభాష మీకయినా తెలుసు కాబట్టి మమ్ములను మీరయినా ఇబ్బంది పెట్టకండి .

మేడమ్, సంగం ఆనకట్ట నుండి నెల్లూరు ఛానల్ వరకు ఆనకట్ట వుంది . ఇది మొత్తం 36 కిలోమీటర్లు ఉంది . దీనికి ప్రధాన కాలువలు 4, 34 శాఖలు ఉండి దీనిక్రింద 12 వందల ఎకరాలు సాగులోకి వస్తున్నది . 36 కిలోమీటర్ల కాలువ పూడిపోయి దాదాపు 30 సంవత్సరాలయింది . ఏ సంవత్సరం కూడా సిల్ట్ తీసిన పాపాన పోలేదు . దీనికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు ? నెల్లూరు డివిజన్‌లో కాలువ సంఘం పేదరైతులకు దాదాపు రు 80 లక్షల రూపాయలు బకాయి పెండింగ్‌లో వుంది . అవి ఏమన్నా క్లియర్ చేసే పరిస్థితి వుందా ? ఈ జీరో బడ్జెట్‌లో వాటిని క్లియర్ చేస్తారా అని మైనర్ ఇరిగేషన్ మంత్రిగారిని అడుగుతున్నాను .

అలాగే పవర్ మినిస్టరుగారిని మెయిన్‌టెనెన్స్, ఆపరేషన్ రెండూ వేరు కావడంవలన ఈమధ్య నెల్లూరులో వున్న టవర్ పడిపోతే మూడు మండలాలకు 25 రోజులు పవర్ సప్లయి లేదు . ఇంతకు ముందు కూడా టవర్ పడిపోతే 2, 3 రోజులలో బాగుచేయడం జరిగింది . ఎపిఎస్ఇబి ని డివైడ్ చేసి ఆపరేషన్ వేరు, మెయిన్‌టెనెన్స్ వేరు గా చేయడం వలన వచ్చిన ప్రమాదకర పరిస్థితి ఇది .. దీనికి న్యాయం చేసే పద్ధతి మంత్రిగారి దగ్గర ఏదయినా ఉందా ?

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, రెండు ప్రశ్నలు మైనర్ ఇరిగేషన్, రెండు ప్రశ్నలు ఎలక్ట్రిసిటీ, ఒక ప్రశ్న ఎన్విరానమెంట్‌కు సంబంధించి అడుగుతున్నాను . ఇరిగేషన్‌కు సంబంధించి శ్రీశైలం ప్రాజెక్టు క్రింద మునిగిపోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు . లేకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు . ఈ సంవత్సరం ఆ రకమయిన ప్రపోజల్స్ చేస్తారా ? రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో చెరువు వుంది . ఆ చెరువు నిండడానికి రాచకాలువ అని వుంది . దానికి రిపేర్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా ?

ఎలక్ట్రిసిటీకి సంబంధించి కనెక్షన్లు చిత్తూరులో అప్లయి చేసినవారికి సీనియారిటీ ప్రకారం ఇవ్వడంలేదని చెప్పారు . మరి సీనియారిటీ లిస్ట్ ఎనౌన్స్‌చేసి దానిని మెయిన్‌టెయిన్ చేస్తారా ? ట్రాన్స్‌పార్మర్ల కొనుగోలులో కొంతమంది అధికారులు 1999-2000 లో ఇరెగ్యులారిటీకి పాల్పడ్డారని చెప్పారు . వారిపైన ఎటువంటి చర్యలు తీసుకుంటారు ?

ఎన్విరానమెంట్‌కు సంబంధించి హైదరాబాదు చట్టుప్రక్కల ఉన్న ఇండస్ట్రీస్ పొల్యూషన్ విషయంలో ఖచ్చితమైన యాక్షన్ ప్లాన్ ఈ సంవత్సరమయినా ఉందా ?

శ్రీ జి . నరసయ్య : అధ్యక్షా, మన మంత్రిగారు ఇంతకుముందు మాట్లాడుతూ, సభ్యులు చెప్పిన కొన్ని విషయాలు పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నానని చెబుతూ మా నియోజకవర్గంలో నేను అడిగిన మున్నేరు మీద ఆనకట్ట, తులారం ప్రాజెక్టు గురించి అసలు మర్చిపోయినట్లున్నారు . వీటికి డబ్బులు కేటాయించడం జరిగిందా ? లేక ప్రపంచబ్యాంకు షరతులలో కొత్తప్రాజెక్టులు చేపట్టవద్దనే షరతు ఉంది కాబట్టి వీటిని మర్చిపోయారా లేక చేపట్టలేదా చెప్పాలని కోరుతున్నాను . రైతులకు సంబంధించి ఎకరాలని రు 1000 నీటితీరువా వసూలు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది . దీనిని క్లారిఫై చేయాలని కోరుతున్నాను . ఇకపోతే ఎపిఐడిసి అనే డిపార్ట్‌మెంట్ ఉంది . అది కాగితాలకే పరిమితం చేశారా లేక రద్దు చేశారా ?

రా.10.00

విద్యుత్‌కు సంబంధించి మినిస్టర్‌గారు పవర్‌ఫుల్‌గా మాట్లాడడం జరిగింది. రు.1400.00 కోట్ల మేరకు విద్యుత్ బిల్స్ పెండింగ్‌లో వున్నాయి. ఎప్పటిలోగా వాటిని వసూలు చేస్తారు? ఆ వివరాలను సభ ముందుంచాలి. వ్యవసాయానికి సంబంధించిన రాయితీలను కొనసాగిస్తున్నారా లేదా అనేది స్పష్టం చేయాలని మీద్వారా విద్యుత్ శాఖా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.డేవిడ్ రాజు : అధ్యక్షా, మీద్వారా మైనర్ ఇరిగేషన్ మినిస్టర్ గారిని ఒకే ఒక ప్రశ్న అడుగుతున్నాను. 1985-89 సంవత్సరాల మధ్య కాలంలో ప్రకాశం జిల్లాలో రైతుల యొక్క కంట్రిబ్యూషన్‌తో, తెలుగు గ్రామీణ క్రాంతి

పథకం క్రింద 50%, 30% కంట్రిబ్యూషన్‌తో చాలా స్కీమ్స్‌ను చేయగా, చాలా మంచి ఫలితాలు వచ్చాయి. ప్రస్తుతం మా జిల్లాలో, మా ప్రాంతంలో ఏ విధంగా రైతుల యొక్క కంట్రిబ్యూషన్‌తో లిఫ్ట్ ఇరిగేషన్ కార్యక్రమం చేయడానికి ముందుకు వస్తున్నారు? నేను మినిస్టర్ గారిని కోరేది, అటువంటి ప్రతిపాదనలు ఏమైనా వస్తే మీరు శాంక్షన్ చేయడానికి సిద్ధంగా వున్నారా? అటువంటి ప్రతిపాదనలను మీ దృష్టికి తీసుకు రమ్మంటారా అని అడుగుతున్నాను.

MADAM SPEAKER: The Minister has already given the answer but you were not present at that time.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, ఇరిగేషన్ మినిస్టర్ గారిని నేను స్పెసిఫిక్‌గా డిమాండ్స్‌లో అడిగాను. ఎలక్ట్రిసిటీకి మీటర్ ఏర్పాటు చేసినట్లుగా వాటర్ వాడుకొనే రైతులకు కూడా మీటర్ ఏర్పాటు చేసి భవిష్యత్తులో నీటి పన్ను విధించబోతున్నారా లేదా? ఇంతకు ముందు లాభ నష్టాలను బేరీజు వేసే పద్ధతి లేకుండా ప్రభుత్వం ప్రాజక్టులు కట్టింది, కాలువలు త్రవ్వించింది. భవిష్యత్తులో అది లేకుండా బహుళ జాతి సంస్థలు నీటి సంబంధమైన ప్రాజక్టులను నిర్మాణం చేయబోతున్నాయి, రైతుల మీద భారం వేయబోతున్నాయి, అది నిజమా కాదా?

ఇప్పుడు నేను పవర్ మినిస్టర్ గారిని అడిగేది, మీరు అన్నీ చెప్పారు, మేము విన్నాము. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ప్రాజక్టులు కట్టిన తరువాత రైతు ప్రతి ఎకరానికి నీటి తీరువా చెల్లిస్తున్నాడు. రైతు ఇంతకు ముందు 1 హెచ్.పి.కి రు.25.00 చెల్లించేది, రు.200.00 అయింది, ఇప్పుడు రు.2000.00 అవుతుంది. భవిష్యత్తులో ఇంకా పెరుగుతుంది. 'ట్రాన్స్కో', 'జన్కో' ప్రైవేటుపరం కాకుండా చూస్తారా అని అడిగాను. దాని విషయంలో ఏమీ చెప్పలేదు. రైతు రు.50,000/- ఖర్చు పెట్టి మోటారు పెట్టుకుంటే, అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదన్నట్లుగా, రైతు చేసుకునే ఇరిగేషన్‌లో సగానికి సగం విద్యుత్‌కు అవుతుంది. వ్యవసాయం కుంటు పడిపోయే పరిస్థితి వుంది. మహాత్ముడు వచ్చిన తరువాత వారు వరి అన్నం తిన్నారు. ఇప్పుడు అది పోతుంది. దీని విషయంలో మీరు ఏమి చేస్తారని అడుగుతున్నాను.

శ్రీ బొమ్మా వెంకటేశ్వర్ : ఎక్కువ సమయం లేదు కాబట్టి పవర్ మినిస్టర్ గారిని డైరక్ట్‌గా రెండే రెండు ప్రశ్నలు అడగదలచుకున్నాను. దయచేసి వారిని ఉపన్యాసాలు ఇవ్వకుండా డైరక్ట్‌గా చెప్పమనండి. మీరు కొత్త కనెక్షన్లు ఇవ్వలేదు, గత 5,6 సంవత్సరాల నుంచి అనాథరైజ్డ్ కనెక్షన్లను రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు కాని చేయలేదు. ఈ మధ్య కాలంలో ఎలక్ట్రిసిటీ బోర్డు వారు విజిలెన్స్ రెయిడ్స్, పోలీసు రెయిడ్స్ చేసి, వివిధ కేసులలో బుక్ చేస్తున్నారు. నేను మంత్రిగారిని అడిగేది, అనాథరైజ్డ్ కనెక్షన్లను రెగ్యులరైజ్ చేయకపోతే, ఆ కేసులు బుక్ చేయబడిన వారిని, దొంగలుగా నేరస్తులుగా చూస్తారా? లేకపోతే కనెక్షన్లను రెగ్యులరైజ్ చేస్తారా? రామగుండంలో ప్రైవేటు సెక్టార్ క్రింద బి.పి.ఎల్. ప్రాజక్ట్, తెలంగాణా మొత్తానికి ఒకటే ప్రాజక్ట్ ఇస్తున్నారు. బి.పి.ఎల్. అంటే నాకు తెలిసినంతవరకు బిలో పావర్టీ లైన్ కాదు, బ్రిటిష్ ఫార్మాసూటికల్ లిమిటెడ్ కంపెనీ. వారు జుడిషియల్‌గాను, నాన్ జుడిషియల్ గాను ఫార్మాలిటీస్ అన్నీ కంప్లీట్ చేసారని అనుకుంటున్నాను.

మంత్రిగారు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. రు.40.00 కోట్లు ఖర్చు పెట్టారు, రు.120.00 కోట్లు ఖర్చు చేసారని అంటున్నారు. ఆ ప్రాజక్ట్‌ను ప్రభుత్వం వారు చేయలేదు, ప్రైవేటు కంపెనీ వారు చేసారు. అది వస్తే, తెలంగాణాలో విద్యుత్ సరఫరా నిరాటంకంగా వచ్చే అవకాశం వుంది. రామగుండంలో వున్న ఎన్.టి.పి.సి. దగ్గర పవర్ ప్లెంటీగా వుంది. మా దగ్గర వున్న నాచురల్ రిసోర్సెస్‌ను వాడుకుని మొత్తం సౌత్ ఇండియాకు పవర్‌ను ఎన్.టి.పి.సి. సప్లయ్ చేస్తోంది. దురదృష్టవశాత్తు, దీపం క్రింద చీకటి వున్నట్లు, అన్ని చోట్లా ఎలా వుందో, మా దగ్గరా అలాగే వుంది. 9 గంటలు కూడా కరెంటు సరిగా రావడంలేదు. సింహాద్రి ప్రాజక్ట్ నుంచి ఆంధ్ర ప్రదేశ్‌కు విద్యుత్

ఇచ్చినట్లుగా ఎన్.టి.పి.సి. పవర్ ప్రాజెక్ట్, రామగుండం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు పవర్ ఇచ్చేటట్లుగా చేస్తే బాగుంటుంది. ..........

(ఈ దశలో మైకు కట్ చేయబడింది)

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ మినిస్టర్ గారు మైనర్ ఇరిగేషన్ గురించి మాట్లాడలేదు. మేజర్ ఇరిగేషన్ మినిస్టర్‌గారికి నేను మనవి చేసేది, నేను 'కాగ్' రిపోర్టు గురించి మాట్లాడానని అన్నారు. కాదండీ, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు సప్లయ్ చేసిన ఎకనామిక్ సర్వేలో పేజ్ నెం.216 ను మీరు దయచేసి చూడండి. ఎంత ఇరిగేట్ చేస్తున్నారో వుంది. మీరు ఖర్చు పెట్టింది పేజ్ నెం.130 లో వుంది. మంత్రులను కొంచం మేము చెప్పేది విని మాకు సమాధానం చెప్పమనండి. ఒక మంత్రి ఒక విషయానికి సంబంధించి ఒక రకంగా సమాధానమిస్తే, మరొక మంత్రి అదే విషయానికి సంబంధించి మరొక రకంగా సమధానం చెబుతున్నారు. దయచేసి ఆన్సర్ చెప్పమనండి.

శ్రీ కె.విశ్వనాథం : అధ్యక్షా, మైనర్ ఇరిగేషన్ టాంకులను తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఇవ్వలేదు. ఈ సంవత్సరమైనా తప్పకుండా మైనర్ ఇరిగేషన్ టాంకులను మంజూరు చేసి, అప్‌ల్యాండ్స్‌ను బాగు చేయవలసిందిగా కోరుకుంటున్నాను. మేజర్ ఇరిగేషన్‌లో డిస్చార్జ్ ప్రాబ్లమ్ వుందని, లాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ వుందని అన్నారు. లాండ్ అక్విజిషన్‌కు సంబంధించి, నిధుల విషయంలో మేము సహకరించి, ఏ విధమైన ప్రాబ్లమ్ లేకుండా చేస్తాము. పవర్ మినిస్టర్‌గారు మా జిల్లా వాస్తవ్యులు. ఎప్పటినుండో వర్గీకరణను తొలగించాలని రైతులందరూ కోరుకుంటున్నారు.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

డా. డి.శివరామ్ : అధ్యక్షా, మంత్రిగారు వెలుగొండ, పాలేరు బాలన్సింగ్ రిజర్వాయర్ల గురించి ప్రస్థావని చేసినందుకు మీద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మా ప్రాంతంలో రెండు చెరువులు వున్నాయి. వాటిని అత్తా కోడళ్ల చెరువులు అంటారు. వాటికి సెపరేట్ ఛానల్స్ కావాలని గత 3, 4 ఏళ్లుగా అడుగుతున్నాము. అత్త కడుపు నిండితేనే కాని కోడలు కడుపు నిండడంలేదు. అత్త పూర్తిగా పంట పండించుకుంటోంది. కోడలు డ్రై ఏరియాగా వుంటోంది. గత మూడేళ్లుగా కోరుతున్నాము. కందుకూరు మండలంలో మోపాడు, మాచారం చెరువులు వున్నాయి. వి.ఆర్. ఆనకట్ట సిస్టమ్ క్రింద, ఇరిగేషన్‌కు వాటికి కూడా సెపరేట్ ఛానల్స్ కావాలని అడుగుతున్నాము. మేము సాగర్ నీటి విషయంలో వంచించబడ్డ వాళ్లం . మామీద బాగా దయ వుంచి మంత్రిగారు బడ్జెట్‌లో పెట్టి తగు ఏర్పాట్లు చేయించవలసిందిగా కోరుకుంటున్నాము.

శ్రీ జి.గడ్డెన్న : అధ్యక్షా, మేము ఎస్.ఆర్.ఎస్.పి. పొట్టలో వున్నాము కాబట్టి చాలా గ్రామాలు సబ్‌మెర్షన్‌లో వున్నాయి. ఆ వాటర్ వల్ల మా గ్రామాలకు అధిక నష్టము, కష్టము కలుగుతోంది కాబట్టి అక్కడ సర్వే చేయించాలి. సిల్ట్ అరెస్ట్ స్కీమ్స్‌పై వెంటనే తగిన చర్యలను చేపట్టాలి. బాసరలో లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి మోటార్లు రిపేర్లకు వచ్చి, వారి వరి పంట ఎండిపోతోంది. రైతులు బాధ పడుతున్నారు. రోజూ 20, 30 మంది వచ్చి మా ఇంటి ముందు కూర్చుంటున్నారు. వారి మోటార్లను వెంటనే రిపేర్ చేయిస్తే బాగుంటుంది. కరెంటు వల్ల ఒక్కొక్క ప్లేస్‌లో 20, 30 మోటార్లు నడిస్తే, ఒకటే ట్రాన్స్‌ఫార్మర్ వుండి, లో ఓల్టేజ్ వల్ల మోటార్లు కాలిపోతున్నాయి.
రా. 10.10

ట్రాన్స్‌ఫారమ్‌లు పాడైపోతే, వాటి మరమ్మత్తులను చేయడానికి వారం పది రోజులు పడుతోంది. వెంటనే బాగుచేయించి ఇచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- అధ్యక్షా, కృష్ణారెడ్డి గారు నారాయణఖేడ్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ గురించి అడగడం జరిగింది. ఆర్.ఐ.డి.ఎఫ్. రెండు, మూడు, నాలుగు, ఐదవ ఫేజస్‌లో 90 ఎత్తిపోతల పథకాలు మంజూరు చేయడంజరిగింది. వీటిలో 45 పథకాలు పూర్తి చేయడం జరిగింది. మిగిలిన 35ని మార్చి 2001కి పూర్తి చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. లిఫ్ట ఇరిగేషన్ స్కీమ్స్‌కి గాను బడ్జెటులో 73. 94 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఆనం వివేకనందరెడ్డి గార్కి మీ ద్వారా తెలియజేస్తున్నాను. బాసరలొ ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ కి సంబంధించిన మెటార్లు చెడిపోతున్నాయని శ్రీ గడ్డెన్న గారు చెప్పడం జరిగింది. అధికార్లను పంపించి వాటి విషయంలో వెంటనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇంద్రసేన రెడ్డిగారు ఇబ్రహింపట్నం లోని రాజుకాల్వ గురించి, ఏ ప్రోగ్రాంలో, ఎప్పుడు తీసుకొంటున్నారని అడగడం జరిగింది. మైనర్ ఇరిగేషన్ సెక్టారులో 2,934 ట్యాంకులను కనీస పునరావాసం పేరుతో రూ.48 కోట్ల వ్యయంతో తీసుకోవడం జరిగింది. మొదటి దశలో 838 చెరువులను తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- నేను స్పెసిఫిక్‌గా ఇబ్రహింపట్నం లో ఉన్న రాజుకాల్వ గురించి అడిగితే మంత్రిగారు అది చెప్పడం లేదు.

శ్రీ కె.ఇ. ప్రభాకర్ :- ఇబ్రహింపట్నంలోని రాజుకాల్వ గురించి ఎ.పి.ఆర్.ఎఫ్.లో కానీ, ఏ.పి. 2 లోకానీ, ఈ సంవత్సరమే తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :- నారాయణఖేడ్ ఎమ్.ఎల్.ఏ. శ్రీ కిష్టారెడ్డి గారు చెప్పినట్లు నల్లవాగు వారి జిల్లాలోనే కాకుండా బ్యాక్‌వర్డ్ ఏరియా అయిన నిజామాబాద్ క్రింద కూడా వస్తుంది. లైనింగ్ లేకపోవడం వల్ల ఇబ్బందౌతోంది. ఈ విషయం పరిశీలించడం జరుగుతుంది. వివేకానందరెడ్డి గారు ఎ.ఐ.బి.పి గురించి చెప్పారు. దీంటో 1170.85 కోట్ల రూపాయలు కతీసుకోవడం జరిగింది అందు 506 కోట్ల రూపాయలు డర్చు చేయడం జరిగింది. దీంట్లో టైమ్ ల్యాప్స్ అవడం కానీ, డిలే కానీ లేదు. మిగిలిన అమౌన్ట్‌ని షెడ్యూల్ పీరియడ్‌లో ఖర్చు చేయడం జరుగుతుంది. సంఘం ఆనకట్ట ఎ.పి.ఆర్.పి లో ఇంకా చేయాల్సి ఉంది. కొన్ని ఇబ్బందులునాయని చెప్పారు. వాటిని దష్టిలో పెట్టుకొని వీలైనన్ని నిధులతో చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వాటర్ యూజర్స్ బిల్స్ గురించి చెప్పారు. పాత బిల్స్ అన్ని క్లియర్ చేయడం జరిగింది. కొత్త గా ఇచ్చాము. వీటిలో లోకల్‌గా ప్రాబ్లమ్స్ ఏమైనా ఉన్నాయో ఏమో నాకు తెలియదు, మీరు స్పెసిఫిక్‌గా చెపితే పేమెంట్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇంద్రసేనారెడ్డి గారు ఒక మాట చెప్పారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ రావడం వల్ల అక్కడ చాలామంది ఇళ్లు కోల్పోయారని, ప్రాపర్టీస్ కోల్పోయారని చెప్పారు. అప్పట్లో ఆర్ అండ్ ఆర్ లేకపోవడం వల్ల, ఎంప్లయిమెంట్‌లో ఇవ్వడం జరిగింది. మొదటి నుంచి రెండు మూడు జి.ఓ.లు మారాయి. ఆ ప్రాజక్టు గురించి మిగతా సభ్యులు కోరారు. ఎల్లుండి ఆ జిల్లాకి సబంధించిన ఇద్దరు ఎం.ఎల్.ఏ. లతో మిటింగ్‌ని ఏర్పాటు చేశాము. సమగ్రంగా పరిశీలించి చర్యలు తీసుకొంటాము. గుమ్మడి నర్శయ్య గారు మున్నేరు ప్రాజక్టు విషయం చెప్పారు. ఇక్కడ డీటేల్స్ లేవు. ఆ ప్రాజక్టు తీసుకోవడం జరుగుతుంది. ఈయన నియోజకవర్గంలో ఎమ్.ఎల్. గ్రూప్స్ ఉన్నా, ఏ వరల్డ్ బ్యాంకు గానీ, అటువంటి ఏజన్సీలు గానీ, ఏ ప్రాజక్టుని తీసుకోవద్దని గానీ, అటువంటివి ఏమీ చెప్పలేదు. మీరు ప్రతి విషయంలో అనుమాన పడుతూ మీరే ఉలికి పడుతున్నారేమో అన్న అనుమానము నాకు కలుగుతోంది. ఇటువంటి చిన్న ప్రాజక్టులు '' నాబార్డు '' నుంచి '' ఎ.ఐ.బి.పి.'' నుంచి తీసుకొంటున్నాము. దీంట్లో నార్మ్స్ ఫిక్స్ చేయడం జరుగుతుంది. నాబార్డు వారు కొన్ని గైడ్ లైన్స్

ఇచ్చారు. అవి ఫిట్ అయితే తప్పక తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. నీటి తీరువని వెయ్యి రూపాయలకు పెంచుతున్నామనే మాట చెప్పారు. ఆ ఆలోచన మాకు రాలేదు. మీరేమైనా నిధులు పెంచుకోమని సలహా ఇస్తున్నారా ? మాకైతే ఆ ఆలోచన రాలేదని స్పష్టముగా చెపుతన్నాను. మీటర్స్ విషయం చెప్పారు. ప్రతిదానిని బూచిలాగా చూడడం కాదు. ఇంతకు ముందు సభ్యులు హనుమంతరావు గారు చెప్పారు. జోన్ 3లో నీరు రావడం లేదన్నారు. పాలేరులో కూడా నీరు రావడం లేదని చెపుతున్నారు. 11వేల క్యూసెక్కుల నీరు వదిలినా కూడా పైన ఉన్న వారికి నీరు రావడం లేదు. కొన్ని అనాథరైజ్డ్ మీటర్స్ ఉన్నాయి. అనాథరైజ్డ్ పైపులు ఉన్నాయి. ఇవన్నీ మీకు తెలియనివి కావు. అవన్నిటినీ చేయాలంటే రైతాంగం అడ్డు పడుతోంది. ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలు చేయాలని అందులో రైతులను భాగాస్వాములను చేసి కరెక్ట్‌గా రెగ్యులే ట్ చేస్తే, తూముల వారీగా ఇస్తే క్రింద ఉన్న వారికి నీరందుతుంది. మన కన్వీనియెన్స్ గురించే ఇది చేశామే తప్ప ఏ వరల్డ్ బ్యాంక్ డబ్బుల గురించో, నీటితీరువ మీటర్స్ పెట్టి తీసివేసే ఆలోచన లేదని తెలియజేస్తున్నాను. శివరామ్ గారు అత్తా కోడళ్ల విషయం చెప్పారు. అత్తా కోడళ్ల పోరులో మేము పోదలచుకోలేదు. వారు కోరినట్లు మరొక తూమిస్తే ఛానల్ ఇస్తే ఆ చెరువు నిండే అవకాశం ఉంటుంది. అది కూడా పరిశీలించి ఆ రెండు చెరువులను నింపడానికి చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను. గడ్డెన్న గారు ఎస్.ఆర్.ఎస్.పి సిల్ట్ అరెస్ట్ ట్యాంకుల గురించి చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎ.ఐ.బి.పి. క్రింద తీసుకోవడం జరిగింది. ల్యాండ్ అక్విజేషన్ పనుల దగ్గర కొంత ఇబ్బంది వస్తున్నది. దీనిని రెవ్యూ చేసి పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకొంటాము. ఆ చెరువుల క్రింద ఇరిగేషన్ చేస్తే బాగుంటుందని అన్నారు. సిల్ట్ అరెస్ట్ ట్యాంకుల క్రింద ఇరిగేషన్ అంటే మళ్లీ కొంత సిల్ట్ వచ్చే అవకాశం ఉంటుంది. అయినా కూడా మేజరు ప్రాజక్టు కి ఇబ్బంది లేకపోతే సిల్ట్ అరెస్ట్ క్రింద సాగు చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. గ్రామాలు మునిగిపోయిన చోట రిహాబిలిటేషన్ నిమిత్తం అక్కడున్న అడీషనల్ ప్యాకేజీలో ఒరిజినల్‌గా ఆర్ అండ్ ఆర్ లేకపోయినా చర్యలు తీసుకోవాలని చెప్పారు. దీనిని పరిశీలించడం జరుగుతుందని చెపుతున్నాను. సోదరుడు కిరణ్‌కుమార్ రెడ్డి పజీ నెంబరుతో సహా చెప్పారు. ప్రస్తుతం ఆ సమాచారం నా దగ్గర లేదు. అలాగే....

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఈ రోజు డిమాండ్స్ చర్చిస్తుంటే సమాచారం లేదంటారేమిటి?

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు :- నేను ఇందాక స్పష్టముగా చెప్పాను. ప్రతి సంవత్సరం ఐ.పి పెంచుకొని ఇయర్ వైజ్ బ్రేకప్‌లో ఇస్తామని చెప్పాను. మీరడిగిన డీటేల్డ్ రిపోర్టు, ఫ్యాక్ట్స్ ఇస్తున్నాము. వైట్ పేపర్ ఇస్తున్నాము.

**రా.10.20**

కిరణ్ కుమార్ రెడ్డిగారూ, నేను యిందాకే చాలా స్పష్టంగా చెప్పాను. క్లియర్‌గా చెప్పాను. ట్యాంక్స్‌లో వున్న నీటిని బట్టి, రైన్ ఫాల్‌ని బట్టి ఆ సంవత్సరం ఇరిగేషన్ తీసుకోవడంలో కొంత మార్పులు చేర్పులు వుంటాయి. ఇరిగేషన్ తెలిసిన పెద్దలందరికీ ఈ విషయం తెలుసు. అదేవిధంగా ఇయర్ వైజ్ ఐ.పి. పెరిగిందని చెప్పాను. ఓవరాల్‌గా పెరిగిందని చెప్పాను. 5 సంవత్సరాలలో ఎంత పెరిగిందన్న విషయమై క్లియర్‌గా ఆ ఫిగర్స్‌ను కూడా తమకు యివ్వడం జరిగింది. దాదాపు 3 లక్షల 88 వేల ఎకరాలలో ఐ.పి పెరిగింది. అదే మాట మీద నేను నిలబడతాను. ఐ.పి క్రియేషన్ పెరిగింది. అయితే వాటర్ రెగ్యులేట్ చేయడంలో కొంత మార్పులుండవచ్చు తప్ప ఐ.పి మాత్రం పెరిగింది. I will stand by my word.

శ్రీ కె.సుబ్బారాయుడు :- అధ్యక్షా, కిరణ్ కుమార్ రెడ్డి గారు యూనిట్‌కు 50 పైసలు తీసుకొనడానికి మేము నిర్ణయం తీసుకున్నామని చెప్పడం జరిగింది. మేము చాలా క్లియర్‌గా చెపుతున్నాము. అది వాస్తవం కాదు. ఈ రోజు 3 –హెచ్.పి. కి,

డి.పి.ఎ.పి కి రూ. 200, నాన్ డి.పి.ఎ.పి కి రూ.250 , 5–హెచ్.పి.కి డి.పి.ఎ.పి.కి రూ.400 తప్ప ఎక్కడా కూడా ఈ యూనిట్ 50 పైసలు లేదు. ఇది కామన్ మినిమమ్ ప్రోగ్రాములో 1996లో ప్రధాన మంత్రి గారు ముఖ్యమంత్రు లందరినీ పిలిచి పవర్ సెక్టారులో ఈ విధంగా పెడితే బాగుంటుందని సూచన చేశారు. దానిని మేము ఇప్పుడు ఇంప్లిమెంట్ చేయడం లేదని తెలియజేస్తున్నాను.

చిత్తూరు జిల్లా గురించి మీరు చెప్పారు. అక్కడ ఒక ట్రాన్స్‌ఫార్మర్ పాడయితే మనం చెపుతున్న విధంగా 48 గంటలలోపు బాగు చేయడం జరిగింది. అందుకుగాను అక్కడ 45 ట్రాన్స్‌ఫార్మర్స్‌ని అదనంగా పెట్టుకున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన ఈడుగపల్లి గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ పాడయిందనీ, అది ఎక్కువ రోజులు పెండింగులో వుందని చెప్పారు. వారు 1:1 ట్రాన్స్‌ఫార్మర్ మీద హెచ్.డి.పి. మీద చాలా స్ట్రెస్ చేసి చెప్పారు. నేను చాలా ఖచ్చితంగా చెపుతున్నాను. దానిని రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని . మీరు కూడా ఆ విధంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా మీరు అధికారంలో వున్న సమయంలో దీనిపై ఎంత దృష్టిని సారించారు? మేము ఏ విధంగా దృష్టిని పెడుతున్నామన్న విషయాలను మీరు ఆలోచించాల్సివుంది.

కిరణ్ కుమార్ రెడ్డిగారూ, మీరు ఒక ట్రాన్స్‌ఫార్మర్ గురించి, డిస్ట్రిబ్యూషన్ లాసెస్ గురించి చెప్పారు. మీ హయములో ఈ డిస్ట్రిబ్యూషను ఎక్కువ వుందా? మా హయాములో ఎక్కువ వుందా అన్నది ఒకసారి ఆలోచించాలని నేను ఖచ్చితంగా కోరుతున్నాను. మీరు అధికారంలో వున్నప్పుడు నిర్లక్ష్యం చేశారు కనుకనే ఈ లాసెస్ వచ్చాయని చెబుతున్నాను. డీటేల్స్ యిస్తాను. యిస్తానంటే వద్దంటారు. నేను ఒక విషయం చెపుతాను. మీరు ఒకసారి ఆలోచించి నట్లయితే, ట్రాన్స్‌ఫార్మర్స్ విషయంలోగానీ, డిస్ట్రిబ్యూషన్ విషయంలోగానీ, జనరేషన్ విషయంలోగానీ యావరేజ్‌గా సంవత్సరానికి ఎంతన్నది చెప్పగలను. సంవత్సరానికి సరాసరిగా వీటిపై మేము, మా ప్రభుత్వం రూ.750 కోట్లు ఖర్చు పెట్టాము. మీరు ఖర్చు పెట్టింది కేవలం రూ. 160 కోట్లు మాత్రమే. కనుక మీ నిర్లక్ష్యం వల్లనే ఇందులో లాసెస్ వచ్చాయి. అదే విధంగా ఈ రోజు ప్రపంచ బ్యాంకు నుంచి రూ.4,300 కోట్లు తెచ్చి వాటిని ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. డి.ఎఫ్.ఐ.డి నుంచి ఈ రోజు రూ.346 కోట్లు తీసుకుని డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఓ.ఇ.సి నుంచి రూ. 390 కోట్లు తీసుకుని చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. డి.ఎఫ్.సి. అండ్ ఐ.డి.బి.ఎ. నుంచి రూ.560 కోట్లు తీసుకుని చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. బి.ఎఫ్.సి నుంచి రూ.240 కోట్లు తీసుకుని చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎ.ఎఫ్.డబ్ల్యు. నుంచి జర్మనీ నుంచి కూడా రూ.1600 కోట్లు తీసుకుని చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. మొత్తం మీద రూ.9,602 కోట్లు పెట్టి.....

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– ఇప్పుడు మేము క్లారిఫికేషన్ అడుగుతున్నాము. వారు మేము అడిగిన దానికి డైరెక్టుగా సమాధానం చెబితే సరిపోతుంది. మీరు అవునా కాదా అన్న సమాధానం డైరెక్టుగా చెప్పండి. క్లారిటీ లేకపోతే మళ్లీ చెప్పమని అడుగుతాము.

శ్రీ కె.సుబ్బారాయుడు :– ట్రాన్స్‌ఫార్మర్స్ గురించి కూడా వారు అడిగారు. అందులో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. అటువంటివేమీ లేవు. ఏవైనా ఎక్కడయినా వుంటే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాము. అదేవిధంగా చిత్తూరు జిల్లాలో పంపు సెట్ల విషయాన్ని గూర్చి ఇష్టం వచ్చినట్లు యిస్తున్నారని అన్నారు. ఆవిధంగా ఎక్కడా జరగలేదు. సీనియారిటీని బట్టి చేయడం జరుగుతోంది. అలాగే ఆనం వివేకానంద రెడ్డిగారు 2.7.2000 తేదీ నాడు అక్కడ వున్న 220 కె.వి, 130 కె.వి మెయిన్ లైన్స్ మండిపోవడం జరిగిందనీ, 20 రోజుల వరకూ కరెంటు లేక అక్కడ ప్రజలు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. వారు సభను తప్పు త్రోవ పట్టిస్తున్నారు.

(అంతరాయం)

నేను చెప్పిన తరువాత మీరు మాట్లాడండి. 2.7.2000 తేదీన అది పాడైపోయింది. దానిని 7.7.2000 తేదీ నాడు రెక్టిఫైచేశాము. అంటే 5 రోజులలో రెక్టిఫై చేశాము. ఈలోగా వారికి ఆల్టర్నేట్ సప్లై యిచ్చాము.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి :– అది 20, 25 రోజులకు గానీ కాలేదు.

శ్రీ కె. సుబ్బారాయుడు:– సభను తప్పు త్రోవ పట్టించకండి. మీరన్నట్లు 20, 25 రోజులు గడవ లేదు. 5 రోజులలోనే బాగు చేయడం జరిగింది. బ్రేక్ అయిన మాట వాస్తవం . అయితే దానిని 5 రోజులలోనే రెక్టిఫై చేశాము. వీలైనంత ఆల్టర్నేట్ అరేంజ్‌మెంట్స్ కూడా చేశాము.

అలాగే నరసింహయ్య గారు ట్రాన్స్‌కో, జన్‌కో లను ప్రైవెటైజ్ చేస్తారా అని అడిగారు. ఎక్కడా కూడా......

(శ్రీ ఎ. వివేకానందరెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ కె. సుబ్బారాయుడు :– వివేకానంద రెడ్డిగారూ, మీరు ఖచ్చితంగా ఈ 220 కె.వి , 130 కె.వి లో మైన్ బ్రేక్ వచ్చిందని అన్నారు. 20, 24 రోజులు సప్లై లేకుండా పోయింది అన్నారు. ప్రజలు చాలా యిబ్బందులు పడుతున్నారన్నారు. కానీ బ్రేక్ వచ్చిన మాట వాస్తవం . అయితే 5 రోజులలోనే దానిని రెక్టిఫై చేయడం జరిగింది.

(అంతరాయం)

మీరు 20 రోజులు అక్కడ పవర్ సప్లై చేయలేదన్నారు. దానికి నేను మీరు సభను తప్పు త్రోవ పట్టిస్తున్నారన్నాను. మా వద్ద కూడా ప్రతి గ్రామానికి సంబంధించి ఇన్ఫర్మేషను వుంది.

నర్సింహయ్య గారు రైతులకు సబ్సిడీ యివ్వడాన్ని కొనసాగిస్తారా అని అడిగారు. రైతుల విషయంలో ఎప్పుడూ కూడా ఈ ప్రభుత్వం ముందుకు వస్తుంది. వాళ్ల సమస్యల పట్ల చాలా జాగ్రత్త వహిస్తుంది. ఈ 5 సంవత్సరాల కాలంలో రూ.13,653 కోట్లు సబ్సిడీ యివ్వడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.
రా.10.30

తొందర్లో ఎరియర్సు వసూలు చేస్తాము. ఎల్.టి.లో సర్‌చార్జీ కూడా పే చేయడానికి నిర్ణయం తీసుకున్నామని మీ ద్వారా తెలియచేస్తున్నాను. రైతుల విషయంలో కాని మిగిలిన విషయాలలో కాని అన్నీ రకాలుగా జాగ్రత్తలు తీసుకున్నామని మీద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ .రామనారాయణరెడ్డి: అధ్యక్షా, ఉన్నటువంటి సమయాభావం వల్ల క్లారిఫికేషన్ అడగాలని కూడా కొంతమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఇప్పటికే కాలాతీతం అయినది అంటే నేను క్లారిఫికేషన్ అడగలేదు. నేను మీ ద్వారా పర్మిషన్ తీసుకోడానికి ప్రయత్నం చేశాను. సోదరుడు వివేకానందరెడ్డిగారు మాట్లాడుతూ నెల్లూరు థర్మల్ పవర్ స్టేషన్లో టవర్ పడిపోవడంవల్ల అక్కడ పవర్ సప్లయి దెబ్బతిన్నది. టవర్ దెబ్బతినడంవల్ల దాదాపు 3 మండలాలలో 20 రోజుల వరకు రెక్టిఫై

చేయలేకపోయింది. గతంలో ఇదే విధంగా పొరపాటు జరిగితే కేవలం 4 రోజులలోనే అధికారులు రెక్టిఫై చేశారు. కాని ఈ సారి నిర్లక్ష్యం జరిగింది దీని మీదే మీ దృష్టికి తీసుకొచ్చింది. దీనిని మీరు సరిచేసే ప్రయత్నం చేయండి. మంత్రిగారు సభను తప్పుదోవ పట్టించామని చెప్పి మా మీద అపవాదు మోపే ప్రయత్నం చేయడం మాత్రం సమంజసం కాదు. విద్యుత్ బోర్డు జన్‌కో, ట్రాన్సుకో అని రెండు భాగాలుగా విడిపోవడంవల్ల ఈ పనిని వెంటనే చేయలదు. కొంత నిర్లక్ష్యం జరిగిందని మీ దృష్టికి తీసుకొని వచ్చాము. ఆల్టర్‌నేటివ్ అరేంజిమెంట్సు మాత్రం 7 రోజుల లోపల పూర్తి చేశారు. టవర్ పడిపోతే దానిని రిప్లేస్ చేయడమో రికన్‌స్ట్రక్షన్ వల్ల కాదు ఇతర సబ్ స్టేషన్సు నుంచి ఆల్టర్‌నేట్ అరేంజిమెంట్సు చేశారు. కాని టవర్ పడిపోతే దానిని మాత్రం 20 రోజుల వరకు రెక్టిఫై చేయలేదు. దీనికి మేము కట్టుబడి ఉంటాము. అధికారులు వారికి సరైన సమాచారం అందించ లేదు. ఇప్పటికైన మీరు సరైన సమాచారం తెప్పించుకోండి జరిగిన నష్టాన్ని మీరు సరిచేసే దానికి ప్రయత్నం చేయండి. దీనిలో కొంపలు మునిగిపోయే విధంగా ప్రతిష్టకుపోయి మాట్లాడ వద్దు. ఆ విధంగా మాట్లాడడం సమంజసం కాదు. ఈ సభను మేము తప్పుదారి పట్టించామని చెప్పే మాదిరిగా మంత్రిగారు మాట్లాడం సమంజసం కాదు. దానిని రెక్టిఫై చేసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మెదల్ జిల్లా రామాయంపేట మండలం, యుస్సాన్‌పుర గ్రామంలో ఒక అతను 15 వేల రూపాయలు కరెంటు బిల్లు కట్టలేదని ఊరంతా కరెంటు తీసివేశారు. ఆ గ్రామానికి వెంటనే కరెంటు సరఫరా చేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె .సుబ్బారాయుడు: అధ్యక్షా, వారు చెప్పినట్టుగా 2వ తారీఖున టవర్ పడిన మాట వాస్తవం ఓల్డు టైపులో ఉండడంవల్ల ఈ నాడు ఉన్న సిస్టమ్స్‌లో కరెక్టు చేయడానికి అన్నీ రకాలుగా ప్రయత్నాలు చేసి రెక్టిఫై చేయించాము. ఈ లోపల గ్యాప్ లేకుండా ఆల్టర్‌నేటివ్ అరేంజిమెంట్సు చేయగలిగాము ఇంటీరియర్ ఏరియాస్‌లో టైలెండ్ ఏరియాస్‌లో పోతే కొన్ని గ్రామాలు ఉంటే ఉండవచ్చు. ఆ విధంగా మేము పవర్ సప్లయి చేశాము. ఇంద్రసేనారె డ్డి గారు మెదక్ జిల్లా విషయం చెప్పారు ఏదన్న వుంటే ఒకసారి వెరిఫై చేయిస్తానని చెప్పి తెలియపరుస్తున్నాను.

The motion was negatived and the Cut Motions from 59 to 107 were rejected.

MADAM SPEAKER: The question is:

That the Government be granted a sum not exceeding Rs. 5,75,99,000/- under Demand No. XLV - Science, Technology and Environment.

That the Government be granted a sum not exceeding Rs. 258,34,20,000/- under Demand No. XXXVIII - Minor Irrigation.

That the Government be granted a sum not exceeding Rs. 3113,76,92,000/- under Demand No. XXXIX - Power Development and

That the Government be granted a sum not exceeding Rs. 2660,94,05,000/- under Demand No. XXXVII - Irrigation

(Pause)

The motion was adopted carried and the Demands were granted.

MADAM SPEAKER;- Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on Friday, the 15th September, 2000.

(The House then adjourned at 10.37 p.m. to meet again at 8.30 a.m. on Friday, the 15th September, 2000.)

***